05-08Pg1exHMNWJQE:Layout 1 8/5/22 12:12 AM Page 1

సాహిత్
గత వారంరోజుల్లో విశేషాలు

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

5-8-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 186, పేజీలు : 10+6 వెల : 6.50

విజయసాయికి దక్కిన అరుదైన అవకాశం 5లో

మోడీ, అమిత్‌షాలకు భయపడం: రాహుల్



# తెలుగు రాష్ట్రాల మెడలో 'భారతమాల'

రూ.600 కోట్లతో హైదరాబాద్-వైజాగ్ గ్రీన్ ఫీల్డ్ హైవే

ఖమ్మం-కొవ్వూరు నడుమ ఆరంభమైన పనులు

హైదరాబాద్ నుండి వైజాగ్‌కు తగ్గనున్న ప్రయాణ భారం

కృష్ణపట్నం, వైజాగ్ పోర్టులకు సరకు రవాణా ఇక సులభం

విజయవాడ-నాగపూర్ ఎక్స్‌ప్రెస్ హైవేకు శ్రీకారం

**ఖమ్మం, ఆగస్టు 4, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలోని ప్రధాన నగరాల నడుమ రవాణాను వేగవంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం భారతమాల పరియోజనలో భాగంగా చేపట్టిన గ్రీన్‌ఫీల్డ్ హైవేల నిర్మాణం ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు వరంగా మారింది. పాత కాలపు రోడ్లతో ప్రయాణ భారాన్ని మోస్తున్న వాహనదారులకు భారతమాల ప్రాజెక్ట్ ద్వారా భారం దిగినట్లయింది. దేశ వ్యాప్తంగా 22 గ్రీన్‌ఫీల్డ్ హైవేల నిర్మాణానికి నడుం బిగించగా అందులో రెండు ప్రాజెక్టులు ఆంధ్రా-తెలంగాణ నడుమ మరింత అనుసంధానతను పెంచబోతున్నాయి. ప్రధానంగా హైదరాబాద్ నుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదిత రాజధాని వైజాగ్ వరకూ చేపట్టిన గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులు 30శాతం వరకూ పూర్తయ్యాయి. హైదరాబాద్ నుండి సూర్యాపేట వరకూ ఇప్పటికే నేషనల్ హైవే ఉండగా సూర్యాపేట నుండి ఖమ్మం మీదుగా వైజాగ్‌కు రూ.600 కోట్లతో ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులు ప్రారంభమయ్యాయి. మొదటి దశలో సూర్యాపేట - ఖమ్మం నడుమ రూ.2వేల కోట్లతో 59 కిలోమీటర్లు నాలుగు వరుసలుగా రహదారి పనులు పూర్తయ్యాయి. అక్టోబర్ నాటికి ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్రారంభం కానుండగా ఖమ్మం-కొవ్వూరుల నడుమ కూడా కాస్త ఆలస్యంగా పనులు ప్రారంభమయ్యాయి. సూర్యాపేట-కొవ్వూరు హైవే పనులను మూడు విభాగాలుగా విభజిం ≫2

# కుప్పం సహా అన్నీ మావే


## ● అన్ని అసెంబ్లీ సీట్లలో విజయం సాధిస్తాం ● కుప్పం నుంచి భరత్ పోటీ ● ఆయనకు మంత్రి పదవి ఖాయం: సిఎం జగన్



**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను కార్యకర్తలు బలీయంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్లగలిగితే వచ్చే శాసనసభ ఎన్నికల్లో కుప్పంతో రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ స్థానాలను సునాయాసంగా గెలుస్తామని ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. విపక్ష నేత చంద్రబాబు ప్రాధాన్యత వహిస్తున్న చిత్తూరు జిల్లా కుప్పంలో తమ పార్టీ బలీయంగా ఉందన్నారు. మూడేళ్లుగా అక్కడ మనం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలే ఇందుకు ప్రబల కారణమన్నారు. మనం పనిచేస్తున్నాం, చేసింది ప్రజలకు వివరిస్తున్నాం, ఓట్లు అభ్యర్థిస్తున్నామన్నారు. కుప్పం తనకు సొంత నియోజకవర్గంతో సమాన మన్నారు. అక్కడ భరత్‌నుగనుక గెలిపిస్తే, ఆయనకు మంత్రి పదవి ఖాయమన్నారు. చంద్రబాబు హయంలో కన్నా కుప్పం నియోజకవర్గానికి ఎంతో మేలు జరిగిందన్నారు. గురువారం సాయంత్రం ఆయన వైకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో నియోజక వర్గాల వారిగా సమీక్షలు ప్రారంభించారు. ఇందులో భాగంగా కుప్పం కార్యకర్తలతో ఆయన మాట్లా డుతూ ఈ నియోజకవర్గంలో అన్ని స్థానిక సంస్థలు వైకాంగ్రెస్ పార్టీ సత్తా చాటిందంటే అందుకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు కారణమన్నారు. వాటిని బలీయంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్ళిన కార్యకర్తల కృషి ప్రశంసనీయమన్నారు. నియోజక వర్గాల వారి కార్యకర్తలతో సమావేశాలను కుప్పం నుంచే ప్రారంభించామన్నారు. అత్యధికంగా బీసీలు ఉన్న కుప్పంలో బలమైన సామాజిక వర్గానికి చెందిన మంచి వ్యక్తి, ఐఏఎస్ అధికారి చంద్రమౌళిని అభ్యర్థిగా నిలబెట్టి మనం అడుగులు ముందుకు వేసామన్నారు. దురదృష్టవశాత్తు భౌతికంగా చంద్ర మౌళి దూరమయ్యారన్నారు. అంతటితో ఆయన కుటుంబాన్ని వదిలేయకుండా, ఆయన కుమారుడు భరత్‌ను రంగంలోకి తీసుకుని వచ్చామన్నారు. పేదలందరికి సంక్షేమ పథకాల ప్రయోజనాన్ని కల్పించి తద్వారా దారిద్ర్యనిర్మూలన చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు.

ఇందులో భాగంగా అత్యధికభాగం సంక్షేమ కార్య క్రమాలని ఏస్సీ, ఏస్టీ, బీసీ, మైనార్టీలకు అంద జేస్తోందన్నారు. ఇందులో భాగంగా అధిక మహిళా, బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేస్తోందన్నారు. ప్రస్తుతం ఆయా వర్గాలకు అందుబాటులోకి తీసుకుని వచ్చిన సంక్షేమ పథకాలతో పాటుగా అగ్రవర్ణ పేదల కోసం జగనన్న ఇబిసి నేస్తం అందుబాటులో తీసుకుని వచ్చింది. ఆయా సంక్షేమ పథకాలను లబ్దిదారులకు అందిం చేందుకు నిరంతర ప్రక్రియ అర్హులైన లబ్దిదారుల నుంచి నిరంతర ప్రక్రియగా అమలు చేస్తోందని సిఎం జగన్మోహనరెడ్డి అన్నారు. బిసిల కోసం శాశ్వత కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ చట్టం చేసా మన్నాంచదువే నిజమైన ఆస్తి,సంపద అని నమ్మి విద్యా విధానంలో మార్పులు తీసుకుని వచ్చినట్లు తెలిపారు. ప్రతిపౌరుడు దేశభక్తి పెంచుకోవాల న్నారు. ప్రజాస్వామ్యంప్రకారం వ్యవస్థలు నడుచు కోవాలన్నారు. రాజ్యాంగం, చట్టప్రకారం నడుచు కుంటేనే అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. సామాజిక ఆర్థిక భరోసానురాజ్యాంగం కల్పించింది. ప్రజల కనీస అవసరాలు తీర్చాలన్న లక్ష్యంతో తమ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. రైతు భరోసా, చేయూత, అమ్మఒడి, ఆసరా పథకాలు తీసుకొచ్చా మన్నారు. పేదల సమస్యలను శాశ్వతంగా పరిష్క రించే దిశగా కార్పోరేషన్‌లుఏర్పాటు చేసామన్నారు. ఇందులో చైర్మన్లు, డైరెక్టర్లు వరకు స్త్రీలకు 50శాతం అవకాశం కల్పించామన్నారు.

పన్ను ఎగవేతలను నిరోధించేందుకు మరింత మెరుగైన పరిపాలన సమన్వయం, పర్యవేక్షణ కోసం విధానపరమైన చర్యలతోపాటు చట్ట సవరణ లకు సూచనలు చేయాల్సివుంటుంది. అవినీతి రహిత పారదర్శక పాలనను అందించే దిశలోనే రాష్ట్ర ప్రభుత్వం కార్యచరణను చేపట్టిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. గడపగడప కార్యక్రమం ప్రభుత్వ జవాబుదారీ తనానికి నిదర్శనంగా ఉండా ≫2



కొత్త సిజె పదవికి సిఫారసు చేసిన యుయు లలిత్‌తో సిజెఐ ఎన్వీ రమణ

## 'సుప్రీం' కొత్త చీఫ్‌గా జస్టిస్ యుయు లలిత్!

సిఫారసు చేసిన సిజెఐ ఎన్వీ రమణ

26న రిటైర్ కానున్న రమణ

**న్యూఢిల్లీ,ఆగస్టు 4:** సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఉదయ్ ఉమేష్ లలిత్ పేరును ప్రస్తుత చీఫ్‌జస్టిస్ ఎన్వీరమణ కేంద్రానికి సిఫారసుచేసారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో పని చేస్తున్న న్యాయమూర్తుల్లో జస్టిస్ రమణ తర్వాత సీనియర్ న్యాయమూర్తిగా యుయులలిత్ ఉన్నారు. కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరెన్ రిజిజుకు ఆయన పేరును సిఫారసుచేసారు. ఈనెల 26వ తేదీ జస్టిస్ రమణ రిటైర్ అవుతున్నారు. ఆ తర్వాత యుయు లలిత్ చీఫ్‌జస్టిస్‌గా బాధ్యతలు స్వీకరిస్తారు. సుప్రీం కోర్టు 49వ ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించనున్న లలిత్ పదవీకాలం కేవలం 74 రోజులు మాత్రమే. ఆయన వచ్చే నవంబరు 8వ తేదీతో 65 ఏళ్లు వస్తాయి. గత ≫2

## గోవిందుని బ్రహ్మోత్సవాల్లో పూర్తిగా సర్వదర్శనమే

9లక్షల లడ్డూలు నిల్వ

టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి

**తిరుమల,ఆగస్టు 4ప్రభాతవార్తప్రతినిధి:** రానున్న సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 5వరకు అంగరంగ వైభవంగా జరిపించనున్న ఏడుకొండల వెంకన్న వార్షిక సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో అన్ని దర్శనాలు రద్దుచేసి, పూర్తిగా సర్వదర్శనమే కల్పిస్తామని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి తెలిపారు. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు, ఆ దిశగా ఆలయంలో కార్యాచరణ సిద్ధంచేస్తున్నామని చెప్పారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో జరగనున్న స్వామివారి బ్రహ్మోత్సవాలకు భక్తులు అశేషసంఖ్యలో విచ్చేసే అవకాశం ఉన్నందున తిరుమలలోని రింగురోడ్డు పరిసరాల్లోకూడా పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేస్తామన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ముందుగానే 9లక్షల లడ్డూలు తయారు ≫2



ప్రమాణస్వీకారం అనంతరం ఏడుగురు నూతన న్యాయమూర్తులతో గవర్నర్ హరిచందన్

## ఏడుగురు కొత్త న్యాయమూర్తులు

ప్రమాణం చేయించిన గవర్నర్ హరిచందన్

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు నూతనంగా నియమితులైన ఏడుగురు న్యాయమూర్తుల చేత గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్ ప్రమాణ స్వీకారం చేయించారు. హైకోర్టు న్యాయమూర్తులుగా జస్టిస్ అడుసుమల్లి వెంకట రవీంద్రబాబు, జస్టిస్ డాక్టర్ వక్కలగడ్డ రాధాకృష్ణ కృపాసాగర్, జస్టిస్ బండారు శ్యాంసుందర్, జస్టిస్ ఊటుకూరు శ్రీనివాస్, జస్టిస్ బొప్పన వరాహ లక్ష్మీనరసింహ చక్రవర్తి, జస్టిస్ తల్లా ప్రగడ మల్లిఖార్జునరావు, జస్టిస్ దుప్పల వెంకటరమణలను భారతరాష్ట్రపతి ద్రౌపది మూర్ము నియమించారు. వారితో గురువారం విజయవాడ కళాక్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ప్రమాణ స్వీకారం చేయించారు. అత్యంత లాంఛనంగా న్యాయ సంప్రదాయాలకు అనుగుణంగా ≫2


# పేద విద్యార్థులకు విదేశీ విద్య

## ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఇబిసి, కాపు విద్యార్థులకు విదేశీ విద్యాదీవెన

టాప్ 100 విశ్వవిద్యాలయాల్లో సీట్లు సాధించిన వారికి పూర్తి ఫీజు రీ-యింబర్స్‌మెంట్: సిఎం జగన్

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్త ప్రతినిధి:** పేద,సామాన్య,మధ్య తరగతి విద్యార్థులకు వారి ప్రతిభ ఆధారంగా విదేశీ విద్యను ప్రభుత్వ ఖర్చుతో అందించాలని భావిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఈ పథకం గురించి విద్యార్థులందరికి అవగాహన కల్పించాలని సిఎం జగన్ అధికారులకు కీలకాదే శాలు జారీ చేసారు. ఆయన ఆదేశాలకు అనుగుణంగా జగనన్న విద్యా దీవెనకింద ఆర్థిక సహాయం పొందేందుకు అర్హులైన విద్యార్థులనుంచి ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఈ పథకంకింద ప్రపంచంలో టాప్200లోపు క్యూఎస్ వరల్డ్ ర్యాంకుల్లో ఉన్న విదేశీ విద్యాలయాలు/ విద్యాసంస్థల్లో పీజీ, పీహెచ్‌డీ, ఎంబీబీఎస్ అభ్యసించాలనుకునే ఏస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ, కాపు విద్యార్థులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తోంది. ఈ వర్గాలకు చెందిన 35 ఏళ్లలోపువారు జగనన్న విద్యాదీవెన దరఖాస్తు చేసుకోవచ్చునని ప్రభుత్వం స్పష్టం చేసింది. రాష్ట్ర విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీ పడే విధంగా అంతర్జాతీయ విద్యా ప్రమాణాలకు అనుగుణంగా వారిని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో 'జగనన్న విదేశీ దీవెన' పథకాన్ని నూతన మార్గ దర్శకాలతో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిందని సిఎం జగన్మోహనరెడ్డి అమలు చేస్తున్నదని స్పష్టం చేసారు. ఇందుకు సంబంధించి ఆయన విద్యాశాఖ, రాష్ట్ర సాంఘీక సంక్షేమ, మైనార్టీ, బీసీ, ఈబీసీ సంక్షేమశాఖ అధికార యంత్రాంగానికి కీలకాదేశాలు ఇచ్చారు. క్యూఎస్ ర్యాకింగ్ పొందిన 200 ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల్లో సీట్లు సాధించిన నిరుపేద విద్యార్థులు అందరికి ఈ పథకం వర్తిస్తుందన్నారు.

అయితే టాప్ 100 విశ్వవిద్యాలయాల్లో సీట్లు సాధించిన వారికి పూర్తి ఫీజు రీ-ఎంబర్‌మెంట్ చేయడం జరుగుతుందన్నారు. 100 పైబడి 200 ర్యాకింగ్‌లో ఉన్న విద్యాలయాల్లో సీట్లు పొందిన విద్యార్థులకు రూ.50 లక్షల వరకు ఫీజు రీ-యింబర్స్ మెంట్ చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. అపరిమితంగా సంతృప్తికర స్థాయిలో అర్హులు అందరికి ఈ పథకం వర్తించే విధంగా మార్గదర్శకాలను రూపొందించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి., మైనారిటీలతో పాటు అగ్రవర్ణాల నిరుపేద విద్యార్థులకు కూడా ఈ పథకాన్ని వర్తింపచేస్తున్నామని మంత్రి తెలిపారు. గతంలో ఈ పథకం అమలుకు ఆదాయ పరిమితి రూ.6.00 లక్షలుగా ఉండేదన్నారు. ఆ పరిమితిని తమ ప్రభుత్వం రూ.8.00 లక్షలకు పెంపు చేయడం జరిగిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. గత ప్రభుత్వ విదేశీ విద్యా పథకం అమల్లో పలు లోపాలు విజిలెన్సు అండ్ ఎన్‌ఫోర్సు మెంట్ విచారణలో బహిర్గతం.. గత ప్రభుత్వ హయాంలో విదేశీ విద్యా పథకం అమల్లో పలు లోపాలు ఉన్నట్లు విజిలెన్సు అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ విచారణలో గుర్తించడం జరిగిందని ముఖ్యమంత్రి జగన్ తెలిపారు. లబ్దిదారుల ఎంపికలో ఆదాయ పరిమితిని పాటించకపోవడం, ఒక కుటుంబంలో ఒకరికి మాత్రమే ఈ పథకం వర్తింపు అనే నిబంధనను ఉల్లంఘించడం, అధీకృత సంస్థకు సమాచారం ఇవ్వకుండానే కొందరు విద్యార్థులు చదువుతున్న విశ్వ విద్యాలయాలను, వెళ్లాల్సిన దేశాలను కూడా ≫2



కరోనా సమాచారం

| | |
|---|---|
| **ప్రపంచంలో** | |
| మొత్తం బాధితులు | 58.56కోట్లు |
| మరణాలు | 64.28లక్షలు |
| **దేశంలో** | |
| తాజా కేసులు | 19,893 |
| మరణాలు | 53 |
| **తెలంగాణలో** | |
| తాజా కేసులు | 1061 |
| మృతులు | 0 |

## హైకోర్టును మార్చే ప్రతిపాదన లేదు: కేంద్రం

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ హైకోర్టును మార్చే ప్రతిపాదన ఏదీ తమ వద్ద పెండింగ్‌లో లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. తెలుగుదేశం ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ రాజ్యసభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం హైకోర్టును కర్నూలుకు మార్చడంపై పూర్తి ప్రతిపాదన రావాలన్నారు. దీనిపై ఏపీ హైకోర్టు, ఏపీ ప్రభుత్వం తమ అభిప్రాయాలను కేంద్రానికి సమర్పించాలన్నారు. హైకోర్టు నిర్వహణ ఖర్చునే భరించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంటుందన్నారు. కర్నూలులో హైకోర్టు ఏర్పాటు విషయంపై రాష్ట్ర ప్రభుత్వంమే హైకోర్టును సంప్రదించి నిర్ణయం తీసుకుంటుందని పునరుద్ఘాటించారు.

# ఎంపి గోరంట్ల మాధవ్‌పై చర్య?

ఓ మహిళతో న్యూడ్‌గా మాట్లాడుతున్నట్లు వైరల్ అయిన వీడియో

జిమ్ వీడియోను మార్ఫింగ్ చేశారంటున్న ఎంపి గోరంట్ల మాధవ్

టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

జిల్లా ఎస్పీ, సైబర్ క్రైంకు ఫిర్యాదు

ఫోరెన్సిక్ ల్యాబ్‌కు సైతం వీడియో క్లిప్పింగులు

**అనంతపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త బ్యూరో :** ఉమ్మడి అనంతపురం జిల్లా హిందూపురం పార్లమెంట్ సభ్యులు, వైఎస్సార్సీ నేత గోరంట్ల మాధవ్ ఒక మహిళతో న్యూడ్‌గా వీడియో కాల్‌లో మాట్లాడుతున్నట్లు వీడియో ఒకటి గురువారం ఉదయం బయటికొచ్చింది. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. ఆ వీడియోలో న్యూడ్‌గా ఉన్న హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ మహిళతో మాట్లాడుతున్నాడు. మహిళతో సెక్సువల్‌గా మాట్లాడుతున్నట్లుగా సోషల్ మీడియాలో ప్రచారం సాగింది. హిందూపురం ఎంపి తీరును నెటిజన్లు తీవ్ర స్థాయిలో మండి పడుతున్నారు. ఒక పెద్ద పదవిలో ఎంపి ఇలాంటి పనులు చేసేదేంటి అని విమర్శలు కూడా వ్యక్తమవుతున్నాయి. వైఎస్సార్సీ నేతలు ఈ సంఘటనపై సమాధానం చెప్పుకోలేనిరీతిలో ఉన్నారు. అయితే టిడిపి నేతలైతే ఎంపి మాధవ్‌పైన కోపంతో ఉన్నట్లుగా విమర్శలు చేస్తున్నారు. గోరంట్ల మాధవ్‌పై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఎంపి పదవికి అనర్హుడంటూ టిడిపి నేతలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ఇది నిజమా కాదా అన్నది అధికారులు తేల్చాల్సి ఉంది. తాను జిమ్‌లో ఉండగానే తీసుకున్న ఫోటోలను వీడియోలను ఒక మహిళతో మాట్లాడుతున్నట్లుగా మార్ఫింగ్ చేశారని ఎంపి గోరంట్ల మాధవ్, వైఎస్సార్సీ నేతలు చెబుతున్నారు. ఈ సందర్భంగా జిమ్‌లో తాను తీసుకున్న ఫోటోలను కూడా సోషియల్ మీడియాలో పెట్టారు. జిమ్‌లో ఉండగా తీసుకున్న వీడియోలను మహిళతో సెక్సువల్‌గా మాట్లాడుతున్నట్లు మార్ఫింగ్ ≫2



## ఒక్కరోజులో 19వేలు దాటిన కరోనా కేసులు

మరో 53 మంది మృతి

**న్యూఢిల్లీ,ఆగస్టు 4:** ప్రపంచదేశాలతోపాటే భారత్‌లో కూడా కేసులు తగ్గినట్లేతగ్గి మళ్లీ పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 19,893 మందికి కరోనా సోకి 53 మంది చనిపోయారు. రికవరీలు కూడా ఒక్కరోజులో20,419వరకూ ఉన్నాయి. క్రియాశీల కేసులు కూడా 579 వరకూ ≫2

05-08Pg2exHMNWJQE:Layout 1 8/5/22 12:13 AM Page 1





గురువారం న్యూఢిల్లీలో రాహుల్‌తో భేటీ అయిన రేవత్ రెడ్డి

# జస్టిస్ యుయు లలిత్!

ఏడాది ఏప్రిల్ నెలలో ఎస్ఎ బాబ్డేనుంచి జస్టిస్ రమణ బాధ్యతలుస్వీకరించారు. 16 నెలలపాటు చీఫ్‌జస్టిస్‌గా పనిచేసిన సంగతి తెలిసిందే. జస్టిస్ లలిత్ తర్వాత వచ్చే ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ డివై చంద్రచూడ్ అవుతారని అంచనా. ఆయన తండ్రి జస్టిస్ వైవిచంద్రచూడ్ కూడా చీఫ్‌జస్టిస్‌గా పనిచేసారు. 1978 నుంచి 1985వరకూ ఆయనే సుప్రీం చీఫ్‌జస్టిస్‌గా పనిచేసారు. ఇప్పటివరకూ జస్టిస్ కమల్‌నారాయణ్‌సింగ్ 1991లో కేవలం 17 రోజులుమాత్రమే చీఫ్‌జస్టిస్‌గా పనిచేసారు. చీఫ్‌జస్టిస్‌గా రానున్న జస్టిస్ యుయులలిత్ కొల్లీజియంను కూడా పర్యవేక్షిస్తారు. న్యాయవ్యవస్థలో న్యాయమూర్తుల నియామకాలు ఇతర అంశాలకు సంబంధించి అత్యున్నత పర్యవేక్షణ సంస్థగా కొల్లీజియం వ్యవహరిస్తున్నది. 2014 ఆగస్టు 13వ తేదీ యుయులలిత్ సుప్రీం న్యాయమూర్తిగా బాధ్యతలుచేపట్టారు. అంతకుముందు ఆయన సీనియర్ న్యాయవాదిగాపనిచేసారు. ఆయన తండ్రి యుఆర్‌లలిత్‌కూడా న్యాయవాదిగానేపనిచేసి ఢిల్లీ హైకోర్టులో న్యాయమూర్తిగాపనిచేసారు. 1957లో జన్మించిన యుయులలిత్ న్యాయవాదిగా 1983లో ప్రాక్టీసు ప్రారంభించారు. బాంబే హైకోర్టులో 1985వరకూ ప్రాక్టీసుచేసిన ఆయన ఢిల్లీకి 1986లో తన ప్రాక్టీసును మార్చారు. సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాదిగా 2004లో ఎన్‌రోల్ అయ్యారు. తర్వాత పదేళ్లకు ఆయన సుప్రీం న్యాయమూర్తిగా పదోన్నతిపొందారు. గత ఏడాది జూన్‌లోనే ఆయన నేషనల్ లీగల్‌సర్వీసెస్ అథారిటీకి ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా వ్యవహరించారు. ట్రిపుల్ తలాక్ తీర్పులో కూడా జస్టిస్ లలిత్‌కూడా బెంచ్ న్యాయమూర్తిగాపనిచేసారు. ట్రిపుల్ తలాక్ అనేది రాజ్యాంగ విరుద్ధమని తీర్పుచెప్పిన న్యాయమూర్తుల్లో లలిత్‌కూడా ఉన్నారు.



గురువారం న్యూఢిల్లీలో ల్యాండ్ మేనేజ్‌మెంట్ వెబినార్‌లో మాట్లాడుతున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

# మాధవ్‌పై చర్చ?

చేశారని, ఇది టిడిపి నేతల కుట్ర అని తెలుగు దేశం పార్టీకి చెందిన చింతకాయల విజయ్, పొల్లూరు వంశీ, శివకృష్ణలు చేసిన కుట్ర అంటూ ఎంపి గోరంట్ల మాధవ్ ఆరోపణలు చేశారు. వీరితోపాటు ఇంకా ఎవరైనా టిడిపి నాయకులు ఉండవచ్చని విచారణచేస్తే వారి కుట్ర భయపటడుతుంద న్నారు. వీడియోలను మార్ఫింగ్ చేసి నన్ను అప్రతిష్టపాలు చేస్తే కుట్ర, కుతంత్రం జరుగుతోందని ఏ విచారణకైనా సిద్ధమని, ఇప్పటికే జిల్లా ఎస్పీ, సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎంపి గోరంట్ల మాధవ్ చెబుతున్నారు. ఆ వీడియో ఫోరెన్సిక్ టెస్టుకైనా సిద్ధమే అన్నారు. ఇదిలా ఉండగా సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియోలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు కూడా పోలీసులు పంపినట్లు తెలియవచ్చింది.

**టూ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు:**

ఎంపి గోరంట్ల మాధవ్‌ను అప్రతిష్టపాలు చేసేందుకు నగ్నంగా ఉన్నట్లు వీడియోలను మార్ఫింగ్ చేసి వైరల్ చేశారని, ఈ సంఘటనపై దర్యాప్తు చేసి అనంతపురం టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎంపి గోరంట్ల మాధవ్ అభిమానినంటూ వెంకటేశ్వర్లు అనే వ్యక్తికి పోలీసులకు ఫిర్యాదు చేశారు.వీడియో వైరల్ వెనుక ఎవరున్నారో.. పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని పోలీసులు వాస్తవాలు వెలుగులోకి తెచ్చి సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వెంకటేశ్వర్లు టూటౌన్ స్టేషన్లఓ ఫిర్యాదు చేశారు. వీడియో వైరల్ అయిన సంఘటనపై పూర్తి స్తాయిలో దర్యాప్తు చేస్తామనిఅనంతపురం టూటౌన్ సిఐ రాఘవన్ చెప్పారు. ఇదిలా ఉండగా ఎంపి గోరంట్ల మాధవ్ ఒక మహిళతో న్యూడ్‌గా వీడియో కాల్ చేసిన సంఘటన వైరల్ కావడంతో ఈసంఘటనపై నిజానిజాలు తెలుసుకునేందుకు జిల్లా పోలీసు అధికారులు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టారు. విచారణలో ఎంపి గోరంట్ల మాధవ్ తప్పు ఉందని తేలితే.. పార్టీ పరంగా కూడా కఠిన చర్యలు తీసుకుంటామని వైఎస్సార్సీ ప్రభుత్వం హెచ్చరిక చేయడం చర్చనీయాంశంగామారింది. హిందూపురం పార్లమెంట్ సభ్యులు గోరంట్ల మాధవ్ పలుసార్లు టిడిపినేతలపై విమర్శలు సంధించి చర్చనీయాంశంగామారాడు. తాడిపత్రి నియోజకవర్గం పెద్దపప్పూరు మండలం చిన్నపొలమడలోని ప్రబోదానందస్వామి ఆశ్రమంలో గతంలో జరిగిన సంఘటనలో అప్పటి ఎంపి జెసి దివాకర్‌రెడ్డి పోలీసులపై చేసిన అనుచిత వ్యాఖ్యలు అప్పట్లో చర్చనీయాంశంగా మారాయి. పోలీసుల వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసే విధంగా అప్పట్లో జెసి దివాకర్‌రెడ్డి వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఆ సమయంలో సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా ఉంటూ జిల్లా పోలీస్ అధికార సంఘంలో సభ్యుడిగా ఉన్న గోరంట్ల మాధవ్, తనదైన శైలిలో జెసి దివాకర్‌రెడ్డిపై స్టేట్‌మెంట్ ఇచ్చి చర్చనీయాంశంగా మారారు. ఇటీవల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్థాయి ప్లీనరీనిర్వహించి ఆ ప్లీనరీలో టిడిపిఅధినేత చంద్రబాబు నాయుడు యువనాయకుడు లోకేష్‌పై బహిరంగంగా అనుచిత వ్యాఖ్యలుచేసి సంచలనం సృష్టించారు. ఈ విధంగా తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులను ఎంపి గోరంట్ల మాధవ్ టార్గెట్ చేయడం వల్లే టిడిపి వర్గీయులు ఎవరైనా ఎంపి గోరంట్ల మాధవ్ జిమ్‌లో తీసుకున్న వీడియోలను ఇలా మార్ఫింగ్ చేసి వదిలారా అన్నది కూడా చర్చనీయాంశంగా ఉంది.

**ఎవరీ గోరంట్ల మాధవ్!**

హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్‌ది కర్నూలు జిల్లా. ఎస్ఐగా పోలీస్ శాఖలోచేరి శాఖా పరంగా మంచిపేరు తెచ్చుకున్నారు. గోరంట్ల మాధవ్ పని విధానం ప్రత్యేకం. నేరస్తులకు కౌన్సిలింగ్ చేయడం తనదైన శైలిలో చేసేవాడు. మామూలుగా ఎస్ఐ, సిఐల దగ్గర టేబుల్‌పై రూల్ కట్టె, నడుముకు బెల్టు,తలపై టోపీఉంటుంది. అయితే గోరంట్ల మాధవ్ ఎస్ఐగా, సీఐగా పని చేసినప్పుడు పక్కన కొరడా, సొలకాల లాంటివి ప్రత్యేక వస్తువులుకూడా పెట్టుకుని వాటి ద్వారా నేరస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చి హడల్ పుట్టించేవారు.

ఈ విధంగా వివిధ సంఘటనల ద్వారా పొగడ్తలతోపాటు విమర్శలు కూడా వచ్చాయి. 2019 ఎన్నికల సమయంలో గోరంట్ల మాధవ్ తన పదవికి వాలెంటరీ రిటైర్‌మెంట్ ప్రకటించి వైఎస్ఆర్‌సిపిలో చేరారు. కురుబ సామాజిక వర్గానికి చెందిన గోరంట్ల మాధవ్‌కు హిందూపురం లోక్‌సభ టికెట్టుని వైఎస్సార్సీ ఇవ్వడం, వైఎస్సార్సీ గాల్లో గోరంట్ల మాధవ్ హిందూపురం లోక్‌సభ సభ్యునిగా గెలుపొందడం చకచకా జరిగిపోయాయి. ఈ నేపథ్యంలో ఎంపి గోరంట్ల మాధవ్‌పై ప్రస్తుతం వీడియో సామాజిక మాద్యమాల్లో వైరల్ కావడం చర్చనీయాంశంగా మారింది. పూర్తి దర్యాప్తుచేస్తే అసలు విషయాలు బహిర్గతం అవుతుంది.

# సర్వదర్శనమే

చేసి నిల్వవుంచుతామన్నారు. బ్రహ్మోత్సవాల్లో కొండకు వచ్చిన భక్తులకు లడ్డూప్రసాదం లేదనే కొరత రానీయకుండా ముందుగానే సిద్ధం చేసుకుంటామన్నారు. ఆ దిశగా అధికారులు కూడా అన్ని చర్యలు తీసుకుంటారని ఛైర్మన్ వైవి తెలిపారు. సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఏర్పాట్లు, సౌకర్యాలపై గురువారం సాయంత్రం అన్నమయ్యభవనంలో టిటిడి అధికారులతో కలసి సమావేశం నిర్వహించారు. కరోనా కారణంగా రెండు సంవత్సరాలు దేవుని వాహనసేవలు భక్తుల మధ్య నిర్వహించలేని పరిస్థితి ఏర్పడిందని, ఈ ఏడాది స్వామివారి ఉత్సవాలను, వాహనసేవలను ఆలయ మాఢవీధుల్లో ఊరేగాలా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. సామాన్యభక్తులకు దర్శనంలో ప్రాధాన్యతనిచ్చేలా చూస్తూ అన్ని ప్రత్యేక దర్శనాలను, ఆర్జితసేవలను కూడా రద్దుచేయడం జరుగుతుందన్నారు. సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో సామాన్య భక్తుల దర్శనాలకే అధిక ప్రాధాన్యతనివ్వనున్నట్లు ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి వెల్లడించారు. ఉదయం వాహన సేవలను 8గంటలకే ప్రారంభించి 10 గంటల వరకు మాఢవీధుల్లో ఊరేగిస్తామన్నారు. రాత్రి వాహనసేవలు 7గంట లకే మొదలవుతాయని తెలిపారు. సెప్టెంబర్27వతేదీనుంచి జరిగే సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో తొలిరోజు 27నే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొని స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. అదేరోజు సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి 9గంటలకు పెద్దశేషవాహనసేవ జరుగుతుందన్నారు.

# న్యాయమూర్తులు

ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది.వాస్తవానికి న్యాయమూర్తులతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంతకుమార్ మిశ్రా ప్రమాణ స్వీకారం చేయించాల్సి వుంది.గవర్నర్ ఆయన తన అధికారాలను బదలాయించి,ఆయన చేతనే న్యాయమూర్తులతో ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని నిర్వహింపచేస్తారు.

అయితే ఆయనకు మాతృ వియోగం కలగడంతో శెలవుపై వెళ్లారు.దాంతో నూతన న్యాయమూర్తులతో గవర్నర్ హరిచందన్ తన విశిష్ట అధికారాలను అనుసరించి,తానే నేరుగా ప్రమాణ స్వీకారం చేయించారు.

# అన్నీ మావే

లన్నారు.కార్యక్రమం నిర్వహణలో అక్కడక్కడ ఇబ్బంది పెట్టే వాళ్ళు ఉంటారు.వారిని సమాధాన పర్చాలన్నారు.ప్రతి సంక్షేమ పథకంలోను మహిళలకు పూర్తి ప్రాధాన్యత ఉంది.ఆయా పథకాల అమలు వలన ఇంచుమించు నాలుగుకోట్ల మందికి లబ్దిచేకూరుతుందన్నారు.కుప్పంలో కార్యకర్తలంతా భరత్‌కు అండగా ఉండాలన్నారు.కుప్పం నుంచి గెలిచిన చంద్రబాబు ముఖ్యమంత్రిగా నియోజకవర్గానికి చేసింది ఏమీలేదన్నారు.

# కరోనా కేసులు

తగ్గాయి. దీనితో దేశంలో మొత్తం బాధితులు 4,40,87,037కి చేరుకోగా క్రియాశీలకేసులు 1,36,478కి చేరాయి. రికవరీలు 4,34,24,209కి చేరుకోగా 5,26,530కి మృతులసంఖ్య పెరిగింది. ఇక వివిధ రాష్ట్రాలవారీగాచూస్తే మహారాష్ట్రలో 1932మందికిసోకి ఏడుగురుచనిపోగా కేరళలో 1449మందికిసోకి 16మంది చనిపోయారు. కర్ణాటకలో 2136 మందికిసోకి ఇద్దరు చనిపోగా తమిళనాడులో 1288 మందికి సోకి ఒకరు చనిపోయారు. ఎపిలో 259, ఉత్తరప్రదేశ్‌లో 786, పశ్చిమబెంగాల్‌లో 911,ఢిల్లీలో ఒకేసారి 2073మందికిసోకి ఐదుగురుచనిపోయారు.

# విజయసాయిరెడ్డికి అరుదైన అవకాశం

## రాజ్యసభ అధ్యక్ష స్థానంలో సభా నిర్వహణ



**విశాఖపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త:** వైఎస్సార్సీ పార్లమెంటరీ పార్టీనేత, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డికి అరుదైన అవకాశం దక్కింది. రాజ్యసభ ఛైర్మన్ వెంకయ్యనాయుడు స్థానంలో విజయసాయిరెడ్డి సభను నిర్వహించే ఛాన్స్ దక్కింది. రాజ్యసభ ప్యానల్ వైస్ ఛైర్మన్ అయిన వి.విజయసాయిరెడ్డి గురువారం తొలిసారిగా రాజ్యసభ అధ్యక్ష స్థానంలో ఆశీనులైన గంటపాటు సభా వ్యవహారాలను విజయంతంగా నడిపించారు. రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో కాంగ్రెస్‌తో పాటు ఇతర ప్రతిపక్షాల సభ్యులు పెద్దఎత్తున నినాదాలు చేస్తూ సభా కార్యక్రమాలకు ఆటంకం కల్పించే ప్రయత్నం చేశారు. తొలిసారిగా అధ్యక్ష స్థానం అధిష్టించిన విజయసాయిరెడ్డి తొణుకూ బెణుకూ లేకుండా సభను నడిపించారు. ఆందోళన చేస్తున్న ప్రతిపక్షాలను హిందీ, ఇంగ్లీషు భాషలో సముదాయించే ప్రయత్నం చేస్తూ ప్రశ్నోత్తరాల్లో సభ్యులకు మంత్రులు ఇచ్చే సమాధానాలకు అంతరాయం కలగకుండా చేయగలిగారు. అంతకుముందు ఉదయం సభ ప్రారంభమైన కొద్ది నిమిషాలకే వాయిదా పడింది. వాయిదా అనంతరం మధ్యాహ్నం సభ సమావేశమైనప్పుడు కాంగ్రెస్, టిఎంసీ, శివసేన, ఆప్‌తో పాటు ఇతర ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వెల్‌లోకి దూసుకెళ్లారు. ప్రతిపక్ష నేతలే లక్ష్యంగా ప్రభుత్వం ఈడీతో పాటు ఇతర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నట్లు ఆరోపిస్తూ ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తెలిపారు. డీఎంకె, లెఫ్ట్ తదితర పార్టీల సభ్యులు పోడియం వద్ద నిరసనను కొనసాగించారు. ఈ నిరసనల మధ్య ఛైర్మన్ స్థానంలో ఉన్న విజయసాయిరెడ్డి ప్రశ్నోత్తరాలను కొనసాగించారు. ప్రశ్నోత్తరాలు కొనసాగుతుండగానే ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే, సభా నాయకుడు పియూష్ గోయల్ సభలో మాట్లాడేందుకు విజయసాయిరెడ్డి అవకాశం ఇచ్చారు. గోయల్ ఇచ్చిన వివరణకు సంతృప్తి చెందని విపక్షాలు తమ నిరసనను కొనసాగించాయి. ప్రశ్నోత్తరాల సమయంలో సభను అడ్డుకోవడం సముచితం కాదని ఆందోళన చేస్తున్న ప్రతిపక్ష సభ్యులు తమ తమ స్థానాల్లో కూర్చోవాలని, ప్రశ్నోత్తరాలను కొనసాగించేందుకు సహకరించాలని విజయసాయిరెడ్డి పదే పదే సభ్యులకు విజ్ఞప్తి చేశారు. సభలో విపక్షాల నిరసనలు కొనసాగుతున్నప్పటికీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానం ఇచ్చారు. ఈ గందరగోళం మధ్య ప్రశ్నోత్తరాల సమయాన్ని విజయసాయిరెడ్డి దిగ్విజయంగా పూర్తిచేసి ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన వెంటనే సభను వాయిదా వేశారు.

# ప్రభుత్వ సలహాదారుగా శ్రీనాథ్‌రెడ్డి కొనసాగింపు

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి గవర్నమెంటు అడ్వయిజర్ (ఐటి)గా దేవిరెడ్డి శ్రీనాథ్‌రెడ్డిని కొనసాగింపచేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది..ఆ మేరకు ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి ముత్యాలరాజు రేవు నియామక ఉత్తర్వులు జారీ చేసారు.ఈ నెల రెండు నుంచి అమలులోకి వచ్చే ఈ ఉత్తర్వులను అనుసరించి దేవిరెడ్డి.ప్రభుత్వానికి సాంకేతిక సమాచారం, ఎలక్ట్రానిక్స్,కమ్యూనికేషన్ సలహాదారుగా మరో ఏడాది కొనసాగుతారు.ఆయన 2019లో ఈ పదవిలో నియమితులయ్యారు.

## వారం - వర్జ్యం

**5-8-2022 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె ఆశ్లేష

అష్టమి రా.11-11; స్వాతి మ.3-13

వర్జ్యం రా.8-36 ల 10-08

రా.కా.ఉ.10-30-12.00

యమగండం మ.3-00 ల 4-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** శుభ కార్యాలకు హాజరవుతారు. క్రయ-విక్రయాలు లాభసాటిగా ఉంటాయి.

**వృషభం:** వివాదాలు తీరుతాయి. దేవాలయాలు సందర్శిస్తారు. గృహ యోగం.

**మిథునం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. ఆదాయానికి మించిన ఖర్చులుంటాయి.

**కర్కాటకం:** శత్రువులు మిత్రులవుతారు. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

**సింహం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**కన్య:** అకారణంగా మానసిక వేదనకు లోనవుతారు. తీర్థ యాత్రలు చేస్తారు.

**తుల:** ప్రతికూలతలు ఎదురైనా ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** ఉద్యోగులకు పనివత్తిడి అధికం. సంయమనం పాటించండి. ధన లాభం.

**ధనుస్సు:** కుటుంబంలో స్వల్ప మనస్పర్థలకు అవకాశం. క్రయ-విక్రయాలు బాగుంటాయి.

**మకరం:** వ్యాపారులకు సామాన్యం. నూతన వస్త్రాభరణాలు కొనుగోలు.

**కుంభం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. కోర్టు వ్యవహారాలు అసహనం కలిగిస్తాయి.

**మీనం:** వివాదాలకు దూరంగా వుండండి. చిరు వ్యాపారులకు లాభాలుంటాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# 'భారతమాల'

చగా తొలుత సూర్యాపేట- ఖమ్మం రహదారి పనులు పూర్తయ్యాయి. ఖమ్మం -దేవరపల్లి, దేవరపల్లి - కొవ్వూరు పనులు కూడా ప్రస్తుతం ప్రారంభ దశలో ఉన్నాయి. ఈ రోడ్ల నిర్మాణం పూర్తయితే వైజాగ్ -హైదరాబాద్‌ల నడుమ 50 కిలోమీటర్ల దూరం తగ్గడంతో పాటు వైజాగ్ విజయవాడల నడుమ ట్రాఫిక్ భారం తగ్గనుంది. మరోవైపు తెలంగాణ ప్రాంతం నుండి కృష్ణపట్నం, విశాఖపట్నం పోర్టులకు సరుకు రవాణా మరింత సులభం కానుంది.

అదలాఉండగా మరోవైపు విజయవాడ -నాగపూర్‌ల నడుమ రూ.14వేల 666 కోట్లతో చేపట్టిన ఎక్స్‌ప్రెస్ హైవే పనులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ ఊపందుకుంది. విజయవాడ నుండి ఖమ్మం వరకు భూసేకరణ పరంగా ఎటువంటి ఇబ్బందులు ఎదురు కానప్పటికీ ఖమ్మం -చంద్రాపూర్ మధ్యలో భూసేకరణలో కాస్త జాప్యం జరుగుతోంది. విజయవాడ వైపు నుండి ఈ ఎక్స్‌ప్రెస్ హైవేల పనులకు ఇప్పటికే శ్రీకారం చుట్టగా 2025 నాటికి పూర్తి చేయాలని కేంద్రం గడువు పెట్టింది. ఈ రహదారి నిర్మాణం విజయవాడ లోని జక్కంపూడి నుండి ప్రారంభం కానుండగా ఖమ్మం జిల్లాలోని ఎర్రుపాలెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, మంథని, మంచిర్యాల, ఆసిఫాబాద్ మీదుగా మహారాష్ట్రలోని చంద్రాపూర్‌వరకూ కొనసాగనుంది. ఈ రోడ్డు నిర్మాణంలో విజయవాడ - నాగపూర్‌ల నడుమ 160 కిలోమీటర్ల దూరం తగ్గనుండగా ఆంధ్రా-మహారాష్ట్రల నడుమ ప్రయాణం తెలంగాణలోని ఆరు జిల్లాల ప్రజలకు సులభతరం కానుంది. హైదరాబాద్-వైజాగ్, విజయవాడ- నాగపూర్‌ల నూతన రహదారులకు ఖమ్మం కనెక్టివిటీ కేంద్రంగా మారడంతో ఖమ్మం ప్రధాన కేంద్రం కాబోతోంది. ఈ రెండు రహదారుల నిర్మాణంలో ఖమ్మం వాసులకు ఎక్కువగా ప్రయోజనం చేకూరనుంది. ఇప్పటికే ఖమ్మం-సూర్యాపేట గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులు పూర్తి కావడంతో హైదరాబాద్‌కు మూడు గంటల్లో చేరుకునే అవకాశం లభించింది. మరోవైపు విజయవాడ-నాగపూర్ రహదారి పనులు పూర్తయితే తెలంగాణ రాష్ట్రంలోని 6 జిల్లాలకు అటు మహారాష్ట్ర, ఇటు విజయవాడకు ప్రయాణ భారం తగ్గనుంది.

# విదేశీ విద్య

మార్చుకున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఈ పథకం కింద కొందరు విద్యార్థులు డబ్బులు పొంది కోర్సు పూర్తి చేయకుండానే రాష్ట్రానికి తిరిగి వచ్చేయడం జరిగిందన్నారు. 2016-17 నుండి ఎంపికైన 3,326 మంది విద్యార్థులకు చెల్లించాల్సిన రూ.318 కోట్ల బకాయిలను గత ప్రభుత్వం చెల్లించలేదని మంత్రి తెలిపారు.ఈ పరిస్థితులన్నింటిని సమీక్షించుకుంటూ వాస్తవార్థతలున్న విద్యార్థులకు జగనన్న విదేశీవిద్యా దీవెన కింద సదుపాయాలను అందించాలన్నారు. డిగ్రీ,పీజీ, ఇంటర్మీడియెట్‌ల్లో 60శాతం మార్కులు,లేదా గ్రేడ్ కలిగి ఉన్న వాళ్ళు విదేశీ విద్యా దీవెన పథకానికి అర్హులు.ఎంబీబీఎస్ కోర్సుకు నీట్‌లో అర్హత సాధించాల్సి ఉంటుంది. ప్రపంచంలో టాప్100లోపు ర్యాంకు గల విశ్వవిద్యాలయాలు,విద్యా సంస్థలో ప్రవేశం పొందితే ప్రభుత్వమే 100శాతం ఫీజు చెల్లిసుంది.101 నుంచి 200లోపు ర్యాంకు కలిగిన వాటిలో అడ్మిషన్ పొందితే రూ.50లక్షలు లేదా 50శాతం ఫీజుల్లో ఏది తక్కువయితే ఇది ప్రభుత్వం భరిస్తోంది. అర్హులైన విద్యార్థులు సెప్టెంబరు 30లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి వుంటుంది.

## SINGAM KUIL VIOLET THURSDAY

DrawDate on:04/08/22

DAY - SINGAM SERIES Dr No:146
1st Prize Rs.100000/- 359117
2nd Prize Rs.7000/- 26952
3rd Prize Rs.3500/-
02710 11828 20938 42568 58422
69879 72902 77916 78964 89562
4th Prize Rs.200/-
1746 1763 3439 6640 8444 8832 9084
9433 9725 9795
5th Prize Rs.100/-
0478 1000 2640 6822 8578 8758 9334
9362 9648 9980
6th Prize Rs.50/-
0144 1893 3417 4678 6291 7624 9048
0479 1924 3485 4794 6509 7670 9161
0491 1951 3532 4875 6643 7715 9189
0588 2055 3580 5038 6646 7865 9224
0656 2121 3666 5208 6661 7954 9246
0671 2131 3774 5329 6713 7977 9325
0689 2244 3891 5679 6979 8172 9390
0933 2280 4007 5803 7065 8235 9558
0971 2371 4146 5827 7075 8291 9656
1041 2495 4167 5832 7101 8328 9741
1280 2699 4336 5904 7178 8483
1399 2765 4408 6042 7205 8657
1421 3153 4432 6043 7233 8660
1636 3301 4562 6228 7345 8707
1692 3355 4592 6267 7457 9042

DAY - KUIL SERIES Dr No:146
1st Prize Rs.100000/- 739929
2nd Prize Rs.7000/- 03397
3rd Prize Rs.3500/-
04068 12266 25824 35748 72710
85880 89165 90774 97547 99950
4th Prize Rs.200/-
0746 2802 3025 3689 5055 6754 6947
7386 7835 8849
5th Prize Rs.100/-
0307 0705 1184 2744 3538 3754 5086
6460 7842 9248
6th Prize Rs.50/-
0008 1921 3523 5159 6393 7492 9113
0203 1937 3770 5189 6407 7579 9126
0228 2204 3873 5380 6442 7644 9143
0565 2283 3885 5424 6513 7674 9332
0655 2307 3934 5426 6526 7990 9337
0939 2425 4135 5565 6622 8031 9537
0958 2438 4431 5684 6773 8271 9546
1147 2583 4468 5926 6807 8534 9731
1282 2611 4491 5971 6840 8545 9798
1391 2666 4616 5983 7008 8614 9819
1476 3161 4907 6037 7011 8666
1483 3198 4995 6152 7210 8752
1524 3302 5074 6161 7253 8812
1684 3319 5122 6274 7347 8826
1735 3427 5150 6370 7401 8925

## ROSA DEER PLATINUM THURSDAY

DrawDate on:04/08/22

DAY - ROSA SERIES Dr No:146
1st Prize Rs.100000/- 885630
2nd Prize Rs.7000/- 89194
3rd Prize Rs.3500/-
05489 09834 33928 42755 43598
61351 75879 77500 84028 92776
4th Prize Rs.200/-
0581 1056 3641 4170 4590 5070 6128
6939 7798 9669
5th Prize Rs.100/-
1153 3364 3462 3500 4568 5299 6108
7021 7178 9932
6th Prize Rs.50/-
0042 1831 3039 4419 5754 7244 8700
0113 1916 3068 4451 5796 7320 8744
0120 2029 3224 4488 5937 7444 9079
0475 2119 3319 4564 6038 7619 9187
0753 2253 3501 4680 6049 7740 9233
0769 2343 3636 4773 6366 7843 9481
0793 2365 3688 4784 6376 7975 9585
0822 2446 3716 5083 6498 8058 9729
1048 2448 3745 5092 6643 8123 9800
1079 2618 3887 5154 6833 8218 9851
1175 2633 3984 5191 6870 8328
1260 2713 4228 5249 6970 8380
1470 2750 4310 5419 7019 8497
1543 2945 4335 5443 7091 8564
1685 3017 4404 5709 7153 8587

DAY - DEER SERIES Dr No:146
1st Prize Rs.100000/- 672123
2nd Prize Rs.7000/- 05980
3rd Prize Rs.3500/-
11568 23826 24760 24890 25776
27560 31848 40138 49397 75263
4th Prize Rs.200/-
0426 0965 1862 2045 2368 3552 4489
6359 7003 7538
5th Prize Rs.100/-
0306 1363 4518 4802 5072 5280 6002
7071 8655 9808
6th Prize Rs.50/-
0048 1593 2655 4180 5311 7223 9050
0080 1627 3024 4204 5379 7246 9191
0083 1674 3034 4272 5446 7658 9258
0111 1677 3289 4313 5456 7800 9470
0199 1810 3416 4317 5531 7916 9485
0541 1922 3517 4374 5720 8025 9493
0552 2107 3539 4396 5750 8201 9705
0588 2206 3612 4438 5773 8256 9893
0771 2212 3890 4451 5795 8276 9969
0830 2228 3979 4843 5840 8318 9974
0929 2402 4026 4851 5984 8367
1012 2566 4099 4859 6152 8438
1237 2576 4103 4869 6268 8497
1453 2641 4134 4955 6424 8554
1496 2644 4147 5020 7110 8714

## THANGAM VAIRAM GAME THURSDAY

DrawDate on:04/08/22

DAY - THANGAM SERIES Dr No:146
1st Prize Rs.100000/- 587649
2nd Prize Rs.7000/- 18538
3rd Prize Rs.3500/-
11717 12560 22275 22707 33012
56909 58504 81252 85576 97567
4th Prize Rs.200/-
1426 2862 4783 5057 5089 6014 7400
8316 8476 9510
5th Prize Rs.100/-
1911 1965 2170 2439 4024 4883 5213
5868 8446 8694
6th Prize Rs.50/-
0347 2342 4482 5730 6491 8044 9480
0589 2410 4485 5776 6510 8085 9498
0667 2433 4509 5795 6516 8241 9513
0881 2448 4583 5925 6602 8438 9535
1171 2553 4646 5934 6609 8508 9576
1213 2654 4676 5979 6789 8556 9655
1304 2673 4850 5980 7094 8771 9669
1390 2857 4852 5981 7231 8794 9681
1588 3888 5039 6039 7232 8888 9813
1783 3922 5141 6062 7425 8952 9889
1912 4042 5156 6259 7451 8954
1983 4048 5325 6262 7546 8955
2008 4153 5362 6289 7548 8971
2055 4294 5497 6463 7648 9026
2134 4410 5515 6467 7944 9246

DAY - VAIRAM SERIES Dr No:5
1st Prize Rs.50000/- 279654
2nd Prize Rs.7000/- 31386
3rd Prize Rs.3500/-
07703 08640 11795 13707 20713
51543 54793 62145 80501 96770
4th Prize Rs.200/-
0241 0908 2438 4401 4484 6262 6586
7107 8083 8335
5th Prize Rs.100/-
0449 0977 2182 3531 3732 5276 6454
6600 6795 8094
6th Prize Rs.50/-
0011 1755 2694 4074 5734 7235 8506
0075 1834 2724 4104 5976 7393 8945
0171 1850 2781 4206 6155 7450 8979
0503 1853 3023 4442 6433 7511 9113
0559 1878 3046 4453 6460 7543 9396
0570 1888 3123 4735 6504 7613 9557
0892 1994 3204 4784 6720 7637 9663
0948 1995 3212 4833 6836 7781 9710
1121 2009 3388 4889 6858 7840 9728
1187 2222 3477 4993 6889 7903 9748
1341 2339 3513 5260 6934 7940
1349 2415 3770 5411 6956 8033
1601 2502 3904 5580 7093 8048
1646 2594 3930 5708 7102 8296
1709 2614 4012 5729 7112 8480

## NALLANERAM MANI GAME THURSDAY

DrawDate on:04/08/22

DAY - NALLANERAM SERIES Dr No:146
1st Prize Rs.50000/- 221198
2nd Prize Rs.7000/- 75480
3rd Prize Rs.3500/-
05466 09775 10614 16912 26273
43890 45052 48402 60169 97706
4th Prize Rs.200/-
1244 3288 4323 5268 5525 6230 6681
7327 8936 9057
5th Prize Rs.100/-
1301 2704 3079 4006 5334 6925 7194
8340 8492 8995
6th Prize Rs.50/-
0045 1658 3873 5356 6438 7512 9098
0164 1703 3975 5375 6502 7651 9119
0342 1714 4025 5457 6558 7846 9388
0636 1808 4039 5545 6700 7852 9419
0687 2160 4071 5584 6806 7874 9449
0835 2327 4100 5711 6881 8034 9620
0848 2379 4121 5752 6945 8151 9674
0965 2620 4194 5925 7056 8252 9778
0988 2625 4365 5928 7134 8289 9870
1303 2720 4513 6000 7265 8571 9925
1347 2737 4573 6026 7281 8688
1368 2834 4596 6060 7339 8793
1481 3194 4676 6238 7391 8944
1486 3416 5157 6263 7393 8962
1596 3759 5225 6409 7508 8971

DAY - MANI SERIES Dr No:5
1st Prize Rs.50000/- 543727
2nd Prize Rs.7000/- 88495
3rd Prize Rs.3500/-
17748 18229 23885 39939 45417
46403 54008 64951 79100 90409
4th Prize Rs.200/-
1967 4376 6376 6880 7899 8087 8770
8935 9599 9702
5th Prize Rs.100/-
0030 0407 0757 1731 2728 2771 3827
5839 5903 9025
6th Prize Rs.50/-
0066 2158 3538 5015 6121 7455 8717
0294 2184 3824 5064 6198 7654 8767
0514 2308 3939 5107 6485 7787 8783
0649 2459 4053 5221 6563 8152 8811
0683 2473 4076 5352 6721 8206 8825
0685 2703 4202 5377 6749 8211 8848
1149 2811 4281 5418 6879 8283 9022
1152 2934 4352 5419 6891 8350 9329
1252 3028 4412 5491 6947 8406 9561
1268 3075 4498 5748 7068 8440 9963
1664 3185 4519 5797 7122 8455
1764 3238 4693 5892 7191 8480
1902 3325 4767 6009 7198 8530
1917 3350 4827 6036 7235 8570
2069 3409 4856 6114 7386 8603

## KUMARAN VISHNU FIRE THURSDAY

DrawDate on:04/08/22

DAY - KUMARAN SERIES Dr No:146
1st Prize Rs.50000/- 937269
2nd Prize Rs.7000/- 26532
3rd Prize Rs.3500/-
05785 11443 25274 48415 49998
54548 61782 67432 77977 85307
4th Prize Rs.200/-
0071 0319 1003 1505 3166 5424 7723
7795 9383 9971
5th Prize Rs.100/-
0446 1201 3017 4407 6829 7598 7762
8457 8595 9603
6th Prize Rs.50/-
0050 1859 3057 4979 6523 8044 9042
0128 1877 3244 5218 6624 8047 9108
0202 1905 3329 5279 6650 8116 9160
0322 1945 3360 5346 6667 8270 9244
0388 2125 3448 5368 6843 8284 9440
0479 2280 3510 5426 7098 8380 9565
0498 2288 3534 5440 7152 8489 9752
0783 2336 3663 5551 7245 8492 9840
0940 2443 3928 5571 7248 8525 9851
0959 2447 3994 5632 7573 8533 9989
1037 2709 4074 5955 7576 8738
1073 2880 4187 6096 7659 8829
1108 2899 4217 6186 7709 8833
1628 2929 4506 6248 7831 8916
1747 3035 4766 6252 8041 9008

DAY - VISHNU SERIES Dr No:146
1st Prize Rs.50000/- 835262
2nd Prize Rs.7000/- 67927
3rd Prize Rs.3500/-
06849 17858 32635 41865 45305
57166 59360 59815 70706 89677
4th Prize Rs.200/-
0104 0147 2963 3537 4459 4629 6164
6286 7701 8970
5th Prize Rs.100/-
0708 5391 5542 6484 6533 7267 7505
8046 8327 9207
6th Prize Rs.50/-
0024 1440 3321 4798 6882 7766 9166
0221 1526 3340 4812 6979 7865 9167
0227 1528 3431 5209 7001 7914 9213
0230 1717 3469 5276 7044 8178 9337
0257 1808 3527 5338 7137 8195 9409
0268 1884 3623 5492 7150 8283 9433
0508 2195 3668 5572 7156 8299 9529
0841 2804 3875 5612 7162 8491 9776
1063 2876 4070 5922 7221 8612 9791
1107 2941 4129 6200 7244 8659 9955
1149 2966 4317 6324 7291 8696
1151 3033 4321 6366 7312 8745
1193 3239 4541 6410 7482 8758
1317 3311 4700 6464 7693 8885
1352 3312 4775 6597 7706 8980

## SWARNALAXMI LION SILVER THURSDAY

DrawDate on:04/08/22

SWARNALAXMI SERIES Dr No:146
1st Prize Rs.50000/- 192677
2nd Prize Rs.7000/- 57909
3rd Prize Rs.3500/-
13344 13979 24422 35109 35653
46209 57630 68809 79744 81921
4th Prize Rs.200/-
1751 2717 3673 4132 4358 4932 5157
6730 7177 7285
5th Prize Rs.100/-
1217 1789 1995 2970 3409 5921 6316
6555 6868 8363
6th Prize Rs.50/-
0033 1460 2937 4737 5828 7137 8796
0158 1517 2964 4954 6076 7292 9037
0162 1878 3057 4970 6164 7303 9326
0258 1883 3396 5128 6289 7466 9373
0476 1990 3422 5133 6369 7483 9528
0718 2015 3722 5197 6385 7635 9621
0765 2155 3821 5241 6543 7822 9801
0824 2309 3872 5558 6576 7836 9838
0957 2311 4002 5561 6636 7871 9896
0999 2386 4104 5569 6764 7911 9951
1008 2577 4110 5596 6846 8101
1019 2680 4208 5637 6864 8456
1144 2684 4241 5706 6937 8495
1223 2725 4510 5727 7097 8532
1445 2782 4688 5753 7136 8726

DAY - LION SERIES Dr No:5
1st Prize Rs.50000/- 434912
2nd Prize Rs.7000/- 45825
3rd Prize Rs.3500/-
12543 23929 34239 45441 56691
67823 78705 89860 89991 91504
4th Prize Rs.200/-
3295 4041 4111 6394 6473 6735 7257
8789 9156 9595
5th Prize Rs.100/-
0871 1512 3428 4504 6420 6466 7556
7737 8070 9923
6th Prize Rs.50/-
0019 1560 3081 4623 5735 7076 8328
0095 1573 3293 4817 5857 7383 8408
0173 1674 3464 4883 5871 7419 8510
0194 1675 3637 4889 5932 7512 8877
0247 1822 3795 5083 5956 7564 9268
0460 1843 4047 5162 6059 7655 9280
0642 1922 4187 5366 6167 7692 9335
0741 2158 4221 5489 6248 7697 9605
0758 2196 4241 5525 6289 7718 9741
0858 2263 4360 5528 6492 7943 9889
0955 2370 4368 5600 6599 7965
1209 2640 4382 5644 6779 8038
1276 2660 4438 5656 6797 8060
1387 2739 4460 5669 6973 8194
1501 2787 4622 5687 7020 8260

# దాతలకు మరింత ప్రోత్సాహకాలు

## వస్తురూపేణా విరాళమిస్తే సమాన ప్రయోజనాలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచప్రసిద్ధిగాంచిన హిందూ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం దాతలను ప్రోత్సహించే దిశగా కార్యాచరణ సిద్ధంచేసింది. భక్తులకు సేవలందించడమేగాక ప్రజలకు అవసరమైన వైద్యం.విద్య పరంగా మెరుగైన సేవలందించేందుకు టిటిడి ఇప్పటికే చొరవచూపుతోంది. ఇందుకోసం తిరుమల తిరుపతి దేవస్థానం అమలుచేస్తున్న పలు రకాల ట్రస్ట్‌లు, పథకాలను దాతల విరాళాలతోనే నిర్వహిస్తున్నారు.

ఎస్వీఅన్నప్రసాదం, ఎస్వీప్రాణదానం, విద్యాదానం, గోసంరక్షణట్రస్ట్, వేదపరిరక్షణట్రస్ట్, ఎస్వీ సర్వశ్రేయ ట్రస్ట్, బాలాజీ ఆరోగ్యవరప్రసాదిని ట్రస్ట్, కాటేజీ దాతల పథకం వంటి అనేక రకాల పథకాలు టిటిడి నిర్వహిస్తోంది. ఈ విభాగాలన్నిటికీ ఒక డిప్యూటీ ఇఓను నియమించి పర్యవేక్షిస్తోంది. వీటిల్లో ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్‌కు ఇప్పటికే దేశవిదేశాల్లోని కోటీశ్వరులైన, ధనవంతులైన భక్తులు దాతలుగా వేలకోట్లరూపాయలు విరాళాలుగా ఇచ్చారు. ప్రాణదానం ట్రస్ట్‌కు విరాళాలు అందుతున్నాయి. ఇదివరకు టిటిడి దాతలనుంచి నగదు రూపంలో (డిడిలు, చెక్కుల రూపంలో) మాత్రమే విరాళాలు సేకరిస్తోంది. ఇలా పెద్దమొత్తంలో విరాళాలిచ్చిన దాతలకు టిటిడి పలు రకాల ప్రయోజనాలను కల్పిస్తోంది. తిరుమలకు వచ్చిన దాతలకు ఏడాదిలో వసతి, శ్రీవారి దర్శనంలో ప్రత్యేక సౌకర్యాలు కేటాయిస్తుంది. ఇప్పుడు టిటిడి అధికారులు ఎంతో ప్రతిష్టాత్మకంగా తిరుపతిలో శ్రీపద్మావతిచిన్నపిల్లల సూపం



`స్పెషాలిటీ ఆస్పత్రిని సుమారు 240 కోట్ల రూపాయల అంచనాతో నిర్మించ నుంది. ఈ ఆస్పత్రి నిర్మాణానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఇలా వుంటే ఇప్పటికే తిరుపతిలోని బర్డ్ ఆస్పత్రి ప్రాంగణంలో పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం ఏర్పాటుచేసి సుమారు 500మంది చిన్నపిల్లలకు ఉచితంగా గుండె శస్త్రచికిత్సలు నిర్వహించారు. ఇప్పుడు నిర్మించనున్న పద్మావతి మల్టీ సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణంలో భాగంగా అవసరమైన వైద్యపరికరాలు విరాళంగా అందించినా ఆ దాతలకు ప్రయోజనాలు అందించేలా ప్రణాళికలు రూపొందించారు. వీటిని అమలుచేసేందుకు తాజాగా తిరుమలలో జరిగిన టిటిడి పాలకమండలి సమావేశంలో నిర్ణయం తీసుకుని వస్తురూపంలో విరాళాలిచ్చిన దాతలకు అన్ని రకాల ప్రయోజనాలు వర్తింపజేసేలా ఆమోదించారు.

ఇప్పటికే పలురకాల ట్రస్ట్‌లు, పథకాలకు వేలమంది దాతలు ఉన్నారు. ఈ దాతలను మరింతగా ప్రోత్సహించి గోసంరక్షణతోబాటు ప్రాణదానట్రస్ట్‌ను, ఆరోగ్యవరప్రసాదినిని మరింత బలోపేతం చేసి పటిష్టంగా అమలుచేయడానికి చూస్తున్నారు. ఇప్పటికే టిటిడి తిరుమల వెంకన్నకు గోఆధారిత వ్యవసాయంతో పండించిన పంటల ఆహార పదార్థాలతో తయారుచేసిన నైవేద్యం సమర్పిస్తోంది. ఈ నైవేద్యం భక్తులకు పంపిణీచేస్తున్నారు. ఇది రుచిగా కూడా ఉందని భక్తుల అభిప్రాయం వెల్లడించారు. ఇలా కొత్తగా పద్మావతి చిన్నపిల్లల మల్టీసూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రికి అవసరమైన అత్యాధునిక వైద్య పరికరాలు సమకూర్చిన దాతలకు కూడా పలు రకాల ప్రయోజనాలు అమలవుతాయి. దాతలు తమ విరాళాలను ఈ హుండీ ద్వారా, ఆన్‌లైన్‌లో, తమతమ బ్యాంకు అకౌంట్ల నుంచి కూడా పంపే సౌలభ్యం తీసుకువచ్చారు.



వరలక్ష్మీ వ్రత ఏర్పాట్లును పరిశీలిస్తున్న చైర్మన్

# నేడు సామూహిక వరలక్ష్మీ వ్రతం

## ఏర్పాట్లు పరిశీలించిన చైర్మన్

**శ్రీకాళహస్తి,ఆగస్టు 4 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని శుక్రవారం ఆలయానికి అనుబంధంగా ఉన్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించుటకు చర్యలు తీసుకున్నట్లు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. గురువారం ఆలయాధికారులతో కలసి ఏర్పాట్లును పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఏడాది సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని ప్రసన్న వరదరాజస్వామి ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో నిర్వహించే వారని అయితే ఆలయ జీర్ణోద్ధారణ క్రమంలో కళ్యాణ మండపాన్ని పడేసారని కాబట్టి ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేపట్టామని శ్రీనివాసులు వివరించారు.

వరుణుడు మబ్బులేసుకొని ఉండ టంతో వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. ముందుజాగ్రత్తగా రేకుల షెడ్డులను నిర్మించామని తెలిపారు.ఇప్పటికే చలువ పందిళ్లు ఏర్పాటు చేసామన్నారు.కుంభవృష్టి కురిసినా మహిళా భక్తులకుఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రశాంతంగా పూజలు జరుపుకోవటానికి ఏర్పాట్లు చేసామన్నారు. 5వేల మంది హాజరౌతారనే అంచనాలతో ఏర్పాట్లను చేపట్టామని వివరిం చారు. పూజలు శుక్రవారం ఉదయం 6గంటల నుంచే ప్రారంభిచుటకు సన్నాహాలు చేస్తున్నామని వివరించారు. ఇక మహిళా భక్తులు వేచి ఉండటా నికి ప్రత్యేకంగా ఏర్పాట్లు కుర్చిలు ఏర్పాటు చేసామని వివరించారు.స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సూచనలతో ఇక్కడ వ్రతాన్ని నోచుకునే మహిళా భక్తులకు వాయనాలు అందించేందుకు కూడా ఏర్పాట్లుచేసామన్నారు. మహిళలు పూజా మండపానికి రావటానికి, బయటకు వెళ్లటానికి రెండు మార్గాలు ఏర్పాటు చేసామని వివరించారు.రెండేళ్ళుగా కరోనా కారణంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని ఏకాంతంగా నిర్వహించామని ఈ ఏడాది మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాటు చేస్తున్నట్లు శ్రీనివాసులు వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో 'శ్రావణి లక్ష్మీ సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని' కొన్ని దశాబ్దాలుగా నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ ఏడాది తాము ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా ఉన్నపుడు నిర్వహించటం తన పూర్వ జన్మ సుకృతమన్నారు.

**అనుబంధ ఆలయాలకు ప్రాధాన్యత:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ఆలయాల్లో ఉత్సవాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఆదేశించారని ఈ మేరకు తాముచర్యలు తీసుకుంటున్నామని శ్రీనివాసులు తెలిపారు. ఈ నేపథ్యంలోనే వరదరాజస్వామి ఆలయ ప్రాంగణంలో పూజలు జరుగుతాయా? లేదా? అనే సందిగ్ధతను వీడి నిర్వహించుటకు ప్రత్యేక ఏర్పాట్లు చేసామని వివరించారు. ఆయనతో పాటు ఏర్పాట్లును ఆలయలయ డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఏసి మల్లికార్జున్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

# భక్తుల భద్రత, ఆలయ పరిరక్షణ బాధ్యత మాదే

## అర్బన్ సిఐ అంజూయాదవ్



పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న అర్బన్ సిఐ అంజూయాదవ్

**శ్రీకాళహస్తి, ఆగస్టు 4 ప్రభాతవార్త:** ప్రపంచంలో పేరెన్నికగన్న శైవక్షేత్రాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసినదక్షిణకైలాసం శ్రీకాళహస్తికి ప్రతిరోజు వేలాది మంది భక్తులు వస్తున్నారని వారి భక్తుల భద్రతతో పాటు ఆలయ భద్రత బాధ్యత పోలీసులదేఅని అర్బన్ సిఐ అంజూయాదవ్ స్పష్టం చేశారు. గురువారం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వరాలయంలో పోలీసుల పర్యవేక్షణ వద్దనడం అర్థరహితమన్నారు. ఆలయంలో ఏదైనా జరిగితే పాలకులు, ఉన్నతాధికారులు ముందు ప్రశ్నించేది పోలీసులనే అనే విషయం ఎవ్వరూ విస్మరించరాదన్నారు. ఆలయంలో సాగుతున్న భక్తుల నిలువు దోపిడీని అరికట్టేందుకు సాక్షాత్తు ఆలయ ఉన్నతాధికారే గతనెల 1న తమకు రాతపూర్వకంగా అభ్యర్థించారని వివరించారు. శ్రీకాళహస్తి పట్టణంలో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామన్నారు. ఇటీవలే వ్యాపారస్తులతో సమావేశాన్ని నిర్వహించి నిర్దేశించిన సమయంలో మూతవేయాలని, 100 మందిపైగా వచ్చే కస్టమర్లు ఉన్న దుకాణాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించినట్లు పేర్కొన్నారు. ఆలయానికి భక్తులు వెళ్లేందుకు నాలుగు ప్రధానగేట్లు ఉన్నాయని, 1, 2 గేట్లు మధ్యలో 4వ గేటు మధ్యలో రాత్రివేళల్లో వచ్చిన భక్తులు నిద్రిస్తుంటారని ఉదయం 3గంటల నుంచే దుకాణాల వ్యాపారస్తులు వారిని నిద్రలేపి దోపిడీకి గురిచేస్తున్నారన్నారు. భక్తులను నిలువుదోపిడీకి గురిచేయకుండా వ్యాపారాలు చేసుకోవాలని చెప్పామే తప్ప వారి పొట్టకొట్టాలని కాదన్నారు. ఆలయంలో కొబ్బరికాయలు కొట్టరాదని తెలిసినా భక్తులకు వ్యాపారస్తులు కొబ్బరికాయలు, పూలు అంటగడుతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారే స్వయంగా తమకు రాతపూర్వకంగా ఫిర్యాదుచేశారని ఆలయంలో జరిగే దోపిడీలు, దొంగతనాలపై తనకు స్వయంగా భక్తులే పిర్యాదుచేస్తున్నారని తెలిపారు. ఆలయంలో రాకూడదన్న అధికారం ఎవ్వరికీ లేదన్నారు. భక్తుల భద్రతతోపాటు ఆలయాన్నిపరిరక్షించాల్సిన బాధ్యత కూడా తమపై ఉందని వివరించారు.

దేవాలయం ఎవ్వరి సొత్తుకాదని దీనిపై పోలీసుల బాధ్యతకూడా ఉంటుందని ఆమెతేల్చిచెప్పారు. ఆడి కృత్తిక ఉత్సవాలను సిబ్బంది సహకారంతో విజయవంతం చేశామన్నారు. భక్తుల నుంచి ఏ పిర్యాదును వచ్చినా స్వీకరిస్తామని లాడ్జీల యజమానులు కూడా కొందరు భక్తులను మోసం చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని సెల్‌ఫోన్‌కౌంటర్లు వద్ద రేటు ఎంత తీసుకుంటున్నారో ప్లెక్సీలు ఏర్పాటు చేయాలని కోరామన్నారు. రూ.500, రూ.750 రాహు కేతు పూజలు ఎక్కడ జరుగుతున్నాయో ఆలయాధికారులు కూడా స్పందించి ప్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఛైర్మన్‌కు తెలిపామన్నారు. ఆలయంలోని రంగులగోపురం వద్ద టిక్కెట్ కౌంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. నాలుగుమాడవీధుల్లో వన్‌సైడ్ పార్కింగ్‌కు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. పట్టణంలో 2వేల ఆటోలు ఉన్నాయని వీటిలో వెయ్యికిపైగా షేర్ ఆటోలు ఉన్నాయన్నారు. ఆటోలను అద్దెకు ఇస్తున్న వారిపై చర్యలుతీసుకుంటున్నా మన్నారు. యువత గంజాయి, మద్యం మత్తులో ఉంటూ రాత్రివేళల్లో అల్లరిమూకలు ఆటలు అరికట్టిస్తామన్నారు. తల్లిదండ్రులు కూడా రాత్రి 11గంటల వరకు ఎందుకు ఇంటికి రాలేదో తమ బిడ్డలను ప్రశ్నించాలని లేదంటే వారిదే తప్పన్నారు. సిబ్బంది తక్కువగా ఉన్నా ఓవైపు ఆలయ భద్రత, మరోవైపు ట్రాఫిక్, ఇంకోవైపు కేసుల పరిష్కారం చేస్తున్నామన్నారు. ట్రాఫిక్‌లో తమకు ఎంతో సహకరిస్తున్న ఎఎస్‌ఐ రియాజ్‌భాషాను అభినందించారు.

# కోట్లల్లో అప్పులు తీసుకువచ్చారు..

# అభివృద్ధి మరిచారు

## ప్రభుత్వ వైఖరిపై నాదెండ్ల విమర్శ

**అమరావతి, ఆగస్టు 4, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం వివిధ మార్గాల ద్వారా లక్షల కోట్ల రూపాయలు అప్పుగా తీసుకవస్తోందని, అయితే దీనిని అభివృద్ధి కోసం కేటాయించకుండా పక్కదారి పట్టిస్తున్నారని జనసేన పార్టీ పిఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. మంగళగిరిలోని జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎపీ అభివృద్ధి కార్పొరేషన్‌ను 2020 ఆగస్టులో ప్రారంభించారని, పేదరిక నిర్మూలన కోసం కృషి చేస్తామని చెప్పి బ్యాంకుల నుంచి సుమారు 25 వేల కోట్ల రూపాయలు రుణాలుగా తీసుకువచ్చారని వివరించారు. ఎస్క్రో ఖాతాను తెరిచి రుణాలను చెల్లించడానికి పన్నులు వేస్తామని ఒప్పందం చేసుకున్నారని వివరించారు. అభివృద్ధి కార్పొరేషన్ రాజ్యాంగ విరుద్ధమని,ఆర్థిక క్రమశిక్షణకు విఘాతంగా ఉంటుందని కేంద్రం స్పష్టం చేసిందని ఆయన అన్నారు. ఈ నిధులలో 16 వేల కోట్ల రూపాయలు ఆసరా, అమ్మ ఒడి కింద పంచి పెట్టారని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా నిధులను వేరే కార్యక్రమాలకు మళ్లించారని వివరించారు. నిధుల వినియోగం, అప్పులపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి కార్పొరేషన్ నిధులు ఆరు వేల కోట్ల రూపాయలకు ఎక్కడకు మళ్లించారో వివరాలు వెల్లడి చేయలేదని నాదెండ్ల తెలిపారు. ఎపి అభివృద్ధి కార్పొరేషన్‌ను అప్పుల కార్పొరేషన్‌గా మార్చివేశారని ఆరోపించారు. భవిష్యత్తులో ఆదాయం వస్తుందని లెక్కలు చూపించి సుమారు 41వేల కోట్లరూపాయలు తీసుకువచ్చారని. మద్యం అమ్మకాలతో భారీగా నిధులు వచ్చి చేరుతున్నాయని ఇన్ని వేల కోట్ల ఆదాయం వస్తుంటే అభివృద్ధి మాత్రం కానరావడంలేదని విచారం వ్యక్తం చేశారు. జగనన్న కాలనీల్లో భారీ అవినీతి చోటు చేసుకుందని కోట్ల రూపాయలు చేతులు మారాయని ఆరోపించారు.

రాష్ట్రంలో ఏకంగా 840 బార్లకు లైసెన్సులు ఇచ్చారని, గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 40 శాతం అమ్మకాలు పెరిగాయని అన్నారు. 2025 ఆగస్టు నెల వరకు వర్తించే విధంగా బార్లకు లైసెన్స్‌లు మంజూరు చేశారని అన్నారు. మద్యపాన నిషేదం నినాదాలు ఇచ్చి దానికి భిన్నంగా వేల కోట్ల రూపాయలను మద్యంపై ఆర్జించే స్థాయికి చేరుకున్నారని ఆయన విమర్శించారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా ఎంతో అవసరమని, ఈ విషయాన్ని జనసేన పలుమార్లు గుర్తు చేసిందని ఆయన అన్నారు.

కేంద్రం ఏ నిర్ణయం చేసినా జగన్ ఒక్క మాట కూడా అనలేకపోతున్నారని విమర్శించారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో పవన్ కల్యాణ్ కేంద్రం నిర్ణయం సరికాదని జనసేన ప్రకటించిందని, ప్రజలకు, రాష్ట్రానికి మేలుజరిగే అంశాలపై జనసేన స్పంధిస్తుందని అన్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆరోగ్యం కుదుటపడిందని, వచ్చే వారం నుంచి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటారని నాదెండ్ల మనోహర్ తెలిపారు.



# ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.కోటి విరాళం

**తిరుమల, ఆగస్టు 4ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి విచ్చేస్తున్న లక్షలాదిమంది భక్తులు ఆకలితో అలమటించకుండా వుండేందుకు రుచిగా, శుచిగా అన్నప్రసాదాలు వడ్డిస్తున్న ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్ట్‌కు దాతలు భారీగా విరాళాలందిస్తున్నారు. ఈ విరాళాల వడ్డీతోనే ఈ అన్నప్రసాదం నడుపుతున్నారు. తాజాగా గురువారం ఉదయం సెల్‌కాన్ సంస్థ సిఎండి గురు దంపతులు కోటి రూపాయలు విరాళాల చెక్కును టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు. దాతలను ఇఒ ధర్మారెడ్డి అభినందించారు.

# రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్న జగన్ ప్రభుత్వం

## కేంద్రప్రభుత్వ పథకాలను తమవిగా చెప్పుకోవడం దుర్మార్గం: బిజెపి జాతీయ కార్యదర్శి వై సత్యకుమార్

**నెల్లూరు ఆగస్టు 4 ప్రభాతవార్త,వారనాధపురం:** రాష్ట్ర ప్రజలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దారుణంగా మోసంచేస్తున్నారని భారతీయ జనతాపార్టీ జాతీయ కార్యదర్శి వై.సత్యకుమార్ మండిపడ్డారు. ప్రజా వ్యతిరేక విదానాలను నిరసిస్తూ బిజెవైఎం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన యువసంఘర్షణ బైక్‌ర్యాలిని ఆయన శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరులో జెండాఊపి ప్రారంబించారు. తిరుపతిలో మంగళవారం ప్రారంబమయిన బైక్ ర్యాలీ గురువారం నెల్లూరుకు చేరుకుంది. ఈ సందర్బంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్రో యిచ్చిన ఏఒక్కహామీని నెరవేర్చలేదన్నారు. కేంద్రం 60నుండి 90శాతం నిధులను రాష్ట్రానికి అందిస్తుంటే ఆయానిధులను దారిమళ్ళిస్తున్నారని ఆరోపించారు. కేంద్రం అందిస్తున్న నిధులతో జగన్ విహార యాత్రలు సాగిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికలకు ముందు నిరుద్యోగుల జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి ఒక్క పోస్టుకునోటిఫికేషన్ విడుదల చెయ్యలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం వడ్డీలేనిరాయితీ రుణాలకోసం 33లక్షలమంది లబ్దిదారులకు రూ.10వేలు చొప్పున రుణాలు అందిస్తే ఎలాంటి వాటా యివ్వకుండా తమ ప్రభుత్వమే అందించినట్టు ప్రచారం చేసుకుంటురని చెప్పుకొచ్చారు. కేంద్రం రాష్ట్రానికి అనేక విశ్వవిద్యాలయాలను మంజూరు చేసినా అవి ప్రారంబానికి నోచుకోకపోవడం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్షానికి నిదర్శనమన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం నాలుగు సోలార్ పార్కులు, రెండు మెగా ఫుడ్ ప్రోసెంసింగ్ ప్రాజెక్టులు, మరో రెండు ఇండ్రస్ట్రియల్ కారిడార్‌లను ప్రధాని నరేంద్రమోడీ తీసుకొస్తే ఇప్పటి వరకు ఏఒక్కటి ప్రారంబించే ప్రయత్నం చెయ్యకపోవడం దారుణమన్నారు. నిరుద్యోగుల నోట్లో మట్టికొట్టే జగన్‌ను ప్రజలు తిరస్కరించే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. విద్యార్థులతో తాను మేనమామనని పిలిపించుకునే జగన్ పాఠశాలలను విలీనం చేసి వారిని సుదూర ప్రాంతాలకు నడిచి వెళ్లెలా చేస్తున్నారని విమర్శించారు. అదే తన పిల్లలను అంతదూరం నడిపిస్తారా అని ప్రశ్నించారు. జగన్‌ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజలకు తెలియజేసేందుకే యువ సంఘర్షణ ర్యాలీని నిర్వహిస్తున్నామన్నారు. ఈ బైక్‌ర్యాలీలో ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, కిసాన్ మోర్చా జాతీయ కార్యదర్శి సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సురేంద్రరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి, బిజేవైఎం జిల్లా అధ్యక్షుడు యశ్వంత్ సింగ్ తదితరలు పాల్గొన్నారు.

# పెంచలయ్య మృతిపై తల్లిదండ్రుల ఫిర్యాదు

**వెంకటాచలం(నెల్లూరు), ఆగస్టు 4, ప్రభాతవార్త :** గతనెల 31వ తేది ఆదివారంరాత్రి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని వెంకటాచలం మండల పరిధిలోని గుడ్లూరువారిపాళెం గ్రామానికి చెందిన మైలారపు పెంచలయ్య (35) తన ఇంటిలో ఉరి వేసుకుని మృతి చెందిన సంగతి విదేయమే. అయితే పెంచలయ్య మృతిపట్ల కుటుంబసభ్యులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ 3వ తేదీ వెంకటాచలం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో గురువారం వెంకటాచలం పోలీ సులు, తహసీల్దారు నాగరాజు నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ఆ ద్వ్ర ర్య ం లో మృతదేహాన్ని వెలికి తీసి శవపంచ నామా నిర్వహించారు. అనంతరం సిఐ జగన్మోహన్ రావు మాట్లాడుతూ పెంచలయ్య మృతిపై తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు విచారణ జరిపి పోస్టుమార్టం నిర్వహించారని, పోస్టుమార్టం నివేదిక ఆధారంగా దానిపై చర్యలు చేపడతామన్నారు. పెంచలయ్యను తన భార్య వివా హేతర సంబంధం కారణంగానే హత్యచేసి ఆత్మహత్యగా చిత్రీకరించిందని పెంచలయ్య తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. హత్యకు గల ఫోన్ సంబాషణ, కొన్ని వివరాలు ఫోన్‌లో నమోదై ఉన్నాయని, అదే గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుని ప్రణాళిక ప్రకారమే హత్య చేయించిందని బంధువులు తెలిపారు.


**MUNICIPAL CORPORATION : TIRUPATI**

The Commissioner, Municipal Corporation, Tirupati Invites Tender on e-Procurement platform from the **"eligible contractors"** for the following works.

| IFB No. | Name of the work | No.of works | ECV amount in Rupees in lakhs |
|---|---|---|---|
| IFB No.88/GEN /22-23/ To, Date: -08-2022 | Construction of Tirupati Municipal Commissioner Bunglow. | 1 Work | 131.95 |
| Total | | 1 Work | 131.95 |

For particulars please contact Municipal Engineer during office working hours (or) see e-Procurement market place : https:// tender. apeprocurement. gov.in

Sd/- Commissioner,
Municipal Corporation, Tirupati.


# శ్రీవారి ఆశీస్సులతోనే స్విస్ ఓపెన్ టైటిల్

## పివి సింధు తల్లిదండ్రులు



**తిరుమల,ఆగస్టు 4ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతోనే పివి సింధు 2022 స్విస్ ఓపన్ టైటిల్ గెలుచుకుందని ఆమె తల్లిదండ్రులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ టైటిల్ గెలుచుకున్న రెండో భారతీయ క్రీడాకారిణిగా సింధు గుర్తింపుపొందడం ఆనందంగా వుందన్నారు. పివి సింధు తల్లిదండ్రులు గురువారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు

# బుల్లి రాకెట్‌తోనే బహుళ ప్రయోజనాలు

## శ్రీహరికోటలో సరికొత్త రాకెట్ ప్రయోగానికి తుది ఏర్పాట్లు

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 4 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనలో ఎస్ఎస్ఎల్వీ పేరుతో సరికొత్త విప్లవానికి సమయం దగ్గర పడుతోంది. తక్కువఖర్చు, తక్కువసమయం, ఎక్కువ ఉపగ్రహాల ప్రయోగం, ఎక్కువ విదేశీ వాణిజ్య లాభాలను దృష్టిలో పెట్టుకొని ఎస్ఎస్ఎల్వీ పేరుతో ఇస్రో మరో తరం రాకెట్ నిర్మాణం చేపట్టింది. కేవలం 34 మీటర్లఎత్తు, రెండు మీటర్ల వెడల్పుతో కూడిన నాలుగు దశల 120 టన్నుల బరువుతో స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ రాకెట్లను తయారు చేయడం ప్రారంభించింది. ఈ సిరీస్‌లో ప్రయోగాత్మక రాకెట్ ఎస్ఎస్ఎల్వీ-డీ1ను ఈ నెల 7న తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి ప్రయోగిస్తున్నారు. ఈ రాకెట్ ప్రయోగానికి సంబంధించి తుది ఏర్పాట్లు షార్‌లో జోరందుకున్నాయి. నాలుగు దశల రాకెట్ అనుసంధానంతోపాటు శీర్షభాగాన రెండు ఉపగ్రహాలను అమర్చేపనిలో శాస్త్రవేత్తలుఉన్నారు. ఇందులో 145 కిలోల బరువు ఉన్న కర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్‌తో పాటు 8 కిలోల బరువు ఉన్న ఆజాద్ కి శాటిలైట్ ఉన్నాయి. మూడు ఘన ఇంధన మోటార్ల దశలు, ఒక ద్రవ ఇంధన వెలాసిటీ ట్రిమ్మింగ్ మాడ్యూల్‌తో కూడిన ఎస్ఎస్ఎల్వీ రాకెట్ 500 కిలోల కన్నా తక్కువ బరువు ఉన్న ఉపగ్రహాలను అంతరిక్షంలో ప్రవేశపెట్టడానికి అత్యంత అనుకూలంగా ఉంటుందని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. ఈ రాకెట్ నిర్మాణానికి తక్కువ రోజులు, తక్కువ ఖర్చు మాత్రమే అవుతున్న కారణంగా



రాకెట్లను శరపరంపరలుగా అంతరిక్షంలోకి పంపవచ్చని తలపోస్తున్నారు. ఇప్పటికి భారత్ వివిధ నిర్మాణాలలో చేపట్టిన రాకెట్ల ద్వారా శ్రీహరికోట నుంచి 427 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చి ఉన్నారు. ఇందులో వాణిజ్య లాభాల కోసం విదేశాలకు చెందిన 345 ఉపగ్రహాలను ప్రయోగించి ఉన్నారు. ఇకపై ఎస్ఎస్ఎల్వీ రాకెట్లు అందుబాటులోకి వస్తే ఎక్కువ విదేశీ ఉపగ్రహాలను అలవోకగా అంతరిక్షంలోకి పంపవచ్చని నమ్ముతున్నారు. ఇందులో భాగంగా ఈ నెల 7న జరగనున్న ప్రయోగం విజయం సాధించాలని శాస్త్రవేత్తలతో పాటు దేశప్రజలు ఆశిస్తున్నారు. 145 కిలోల బరువు ఉన్న ఇస్రో శాస్త్రవేత్తలు రూపొందించిన ఈవోఎస్-02 ఉపగ్రహం భూపరిశీలన కోసం ప్రయోగిస్తున్న రిమోట్ సెన్సింగ్ శ్రేణిలో ఒకటి. 8 కిలోల బరువు ఉన్న అజాద్ కి శాట్ ఉపగ్రహం స్టుడెంట్స్ నిర్మించినది.

ఆజాద్ కి అమృత్ మహోత్సవాల్లో భాగంగా ఈ బుల్లి శాటిలైట్‌ను దేశంలోని 750 మంది బాలికలు రూపొందించారు. మైక్రో నానో శాటిలైట్‌లను క్షేమంగా అంతరిక్షంలోకి చేర్చడానికి ఎస్ఎస్ఎల్వీ రాకెట్లు ఎంతో అను కూలంగా ఉంటాయని నమ్ముతున్న శాస్త్రవేత్తలు ఈ ప్రయోగ విజయంపై ధీమాగా ఉన్నారు. ప్రస్తుత ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆధ్వర్యంలో రాకెట్ ప్రయోగ ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ఈ నెల 7న ఉదయం 9.18 గంటలకు శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి రాకెట్‌ను ప్రయోగిస్తుండగా, ఈవోఎస్-02 ఉపగ్రహం 742 సెకన్లలోనే అంతరిక్షంలోకి ప్రవేశించనుంది. అనంతరం సరిగ్గా మరో 50 సెకన్లకు స్టుడెంట్ శాటిలైట్ ఆజాది శాట్ అంతరిక్షంలోకి చేరడంతో ప్రయోగం సఫలమవు తుందని శాస్త్రవేత్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

వార్త

నిజాయితీతో కూడిన శ్రమలోనే గౌరవం ఉంటుంది.

-హోమ్

# విద్యావ్యాపారాన్ని నియంత్రించలేమా?


'మేధస్సును పంచేవారు మనిషి. మనస్సును పంచేవాడు మహర్షి' అన్నారు పెద్దలు. మన విద్యాలయాల్లో మేధస్సును అందిస్తున్నారు. కానీ మనసును పంచేవారు కరవైపోతున్నారేమోననిపిస్తున్నది. అందుకే పరిస్థితులు వికటించి భావిభారత పౌరులుగా ఎదిగి ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉన్న అనేకమంది విద్యార్థుల జీవితాలను అంధకారం అల్లుకొని అర్ధాంతరంగా బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. విద్య ఒక వ్యాపార రంగంగా రూపాంతరం చెందినప్పటి నుండి ఈ దురదృష్టపు పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఇవి రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఒక పద్ధతి, క్రమం లేకుండా పాలకులు తీసుకుంటున్న నిర్ణయాలు కూడా ఈ పరిస్థితులకు మరింత దోహదం చేస్తున్నాయి. మారుతున్న కాలమాన పరిస్థితులకు అనుగుణంగా తల్లిదండ్రుల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన విద్యను అందించడంలో పాలకులు విఫలమవుతున్నారని చెప్పొచ్చు. ఇదేదో ఈ ప్రభుత్వాలు వచ్చిన తర్వాత జరుగుతున్నదని చెప్పడం లేదు. ఏనాటి నుంచో జరుగుతున్నది. అలాగని ప్రభుత్వరంగంలో నిధులేమి తక్కువ ఖర్చు పెట్టడం లేదు. తెలుగు రాష్ట్రాల్లో యేటా వేలాదికోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారు. విద్యాబోధన ప్రమాణాలు ఆశించిన మేరకు పెరగడం లేదు. ఇందుకు కారణాలు ఏమిటి? కారకులు ఎవరు? గాడితప్పుతున్న విద్యారంగాన్ని ఎలా సక్రమమార్గంలో పెట్టాలన్న ఆలోచన పాలకులు వస్తున్నా అవి ప్రకటనలకే పరిమితమవుతున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా పాఠశాలలో, కళాశాలలో ఏమి జరుగుతున్నది? పాఠాలు ఎలా చెబుతున్నారు? బోధనా సిబ్బందితో ప్రభుత్వమే ఇతర పనులు ఏమేమీ చేయిస్తున్నది? అందువల్ల విద్యార్థులకు జరుగుతున్న నష్టం అధ్యయనం చేసి లొసుగులు సరిదిద్దే పర్యవేక్షణా యంత్రాంగం దాదాపు లేదనే చెప్పాలి. దీనికితోడు ప్రభుత్వాలు మారినప్పుడు ముఖ్యమంత్రులు మారినప్పుడు విద్యా విధానంలో మార్పులు చోటుచేసుకుంటుండటం లాంటి కారణాలు కూడా ప్రభుత్వరంగంలో విద్యావిధానాన్ని నష్టపరుస్తున్నాయి. అందుకే ప్రభుత్వ పాఠశాలలో చేరితే చదువు రాదనే అభిప్రాయం బలంగా ఉంది. రెక్కాడితే కాని డొక్కాడని రోజువారీ కూలీలు సైతం ఏమాత్రం అవకాశం ఉన్నా ప్రైవేట్ విద్యపై మొగ్గుచూపుతున్నారు. మారుమూల గ్రామాల్లో ఉన్నవారు మరోమార్గం లేని పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలలకు పంపుతున్నారు. దీనిని అదునుగా తీసుకొని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు కొన్ని ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా అధికఫీజులు వసూలు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని పాలకులు పదేపదే ప్రకటనలు చేస్తున్నా అవేమీ పట్టించుకోకుండా అమ్మా అని స్పష్టంగా పిలవలేని మూడేళ్లు నిండని పసిపిల్లల కోసం ప్రీ స్కూల్స్ పేరుతో లక్షలాది రూపాయలు వసూలు చేసే కార్పొరేట్ పాఠశాలలు వెలిశాయి. పిల్లలనే కాదు వారి తల్లిదండ్రులను కూడా ఇంటర్వ్యూచేసి వారి ఆర్థిక స్తోమతను పూర్తిగా తెలుసుకున్న తర్వాతనే సీట్లు కేటాయిస్తున్నారు. ప్రాథమిక విద్య పరిస్థితి ఇలావుంటే ఇంటర్మీడియేట్ విద్య ఇందుకు భిన్నంగా లేదు. ఇంటర్మీడియేట్ అనేది విద్యార్థుల భవిష్యత్ నిర్ణయంలో ఎంతో కీలకపాత్ర వహిస్తున్నది. ఇంటర్ విద్య, పాఠశాల విద్యకు ఉన్నత విద్యకు వారధిగా ఉంది. ఈ స్థాయిలో విద్యార్థులు తమ గమ్యాన్ని ఎంచుకుంటారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుంటారు. ఈ దశలోనే పాలకులు ఒక స్పష్టమైన, నిర్దిష్టమైన, పటిష్టమైన విధానం ఉండాలి. గత రెండు, మూడు దశాబ్దాలుగా పరిశీలిస్తే విధానాలు ఎన్నిసార్లు మార్చారో లెక్కబెట్టలేం. ఇలాంటి మార్పులు చేర్పులతో విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారవుతున్నది. ఇంటర్‌స్థానంలో పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించలేక ఆనాడు ఎంసెట్ విధానాన్ని ప్రవేశపెట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్ దాదాపు రెండువేల కేంద్రాలకుపైగా పరీక్షలు నిర్వహిస్తుంటే ఎంసెట్ మూడువందలకు పరిమితం చేసి పకడ్బందీ పర్యవేక్షణతో అవకతవకలకు అవకాశంలేకుండా నిర్వహించాలని ఉద్దేశించారు. కానీ అందులో ఆనాటి పాలకులు ఘోరంగా విఫలమయ్యారు. ఎన్నిసార్లు ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయో చెప్పలేం. మొత్తానికి ఎంసెట్ అనేది ఎంతో కీలకంగా మారిపోయింది. దీనిని సొమ్ముచేసుకునేందుకు ప్రైవేట్ యాజమాన్యాలు పోటీ పడుతున్నాయి. ఆ తర్వాత ఇంటర్ మార్కులు కూడా కలిపే విధానానికి మళ్లీ శ్రీకారంచుట్టారు. అరకొర వసతులతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులు నష్టపోతారని ఎన్ని అభ్యంతరాలు వచ్చినా పట్టించుకోలేదు. ఒక దశలో ఎంసెట్ ఎత్తివేయాలని ప్రతిపాదనలు కూడా వచ్చాయి. ఇప్పుడు కేంద్రప్రభుత్వం మెడికల్‌కు సంబంధించి 'నీట్' పరీక్షా విధానాన్ని ప్రవేశ పెట్టింది. కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు తమ వ్యాపారం కోసం చదువుల పోటీలో పిల్లలపై పెడుతున్న ఒత్తిడి అంతాఇంతా కాదు. మానసిక ఒత్తిడి, అశాంతి భరించ లేక, అటు తల్లిదండ్రులను ఒప్పించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఒకరిద్దరు కాదు. యేడాదికి పదుల సంఖ్యలో బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో తాము ఎందుకు ఆత్మహత్యకు పాల్పడవలసి వచ్చింది స్పష్టంగా లేఖలు రాసి మరీ తనువు చాలిస్తున్నారు. ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా? తీసుకోనిస్తారా? ఈ దోపిడీని నివారించగలుగుతారా? అన్ని జవాబులేని ప్రశ్నలే. అందుకు ప్రధానకారణం విద్యావ్యాపార రంగంలో ప్రభుత్వం కీలకపాత్ర వహిస్తున్న కొందరు పెద్దలే భాగ స్వాములు కావడం. అందుకే ఎన్ని ఫిర్యాదులు చేసినా తల్లిదండ్రులు వీధుల్లోకి వచ్చినా లక్ష్యంనెరవేరడం లేదు. పిల్లుల తప్పులు ఎలుకలకు ఫిర్యాదు చేసినట్లుగా అవుతున్నదే తప్పా ఆశించిన ప్రయోజనాలు కలగడం లేదు. రాజకీయాలకు అతీతంగా అందరూ ఆలోచించాల్సిన తరుణమిది.

> తాము అజ్ఞానులమని ప్రజలు తెలుసుకోవడం కష్టం. ఎందుకంటే ఆ విషయం తెలుసుకోవడానికి విజ్ఞానం ఉండాలి.




జేమ్స్‌మిల్

> నిరాశానిస్పృహలకు లోనుకాకుండా ప్రయత్నం కొనసాగిస్తే మనం ఏ పనైనా సాధించగలం.



షేక్స్‌పియర్

# ప్రజావాక్కు



## పారిశుధ్యం అధ్వానం!

రాష్ట్రంలో నగరాలు, పట్టణాలు, పల్లెల్లో ఎక్కడ చూసినా పారిశుద్ధ్యం అధ్వాన్నంగా తయారైంది. రోడ్లపై కుక్కల, పందుల, పశువుల విసర్జితాలతో భీతావాహ పరిస్థితి నెలకొంది అంటే అతిశయోక్తికాదు. చెత్తపన్ను వేస్తున్నా, ఆస్తిపన్ను భారీగా విధిస్తున్నా, పారిశుద్ధ్యంమాత్రం ఏమాత్రం మెరుగుపడలేదు. మరో వైపు డ్రైనులన్నీ వ్యర్థపదార్థాలతో నిండి దుర్గంధం వెదజల్లుతున్నాయి. అధికవర్షాలు, దోమలతోవిషజ్వరాలు విజృంభించి ప్రజలు అల్లాడుతున్నారు. ప్రజలు ఉచితాల ప్రలోభాలకు ఆశపడి ఆరోగ్యంగాబతికేప్రాథమిక హక్కునువిస్మరించడం బాధాకరం.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## మ్యూజియంలోకి ఉచిత ప్రవేశం

స్వాతంత్ర్య అమృతోత్సవాల సందర్భంగా ఆగస్టు5 నుంచి 15వరకు భారత పురావస్తుశాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్నఅన్ని మ్యూజియంలు, స్మారక కట్టడాలు, ఇతర పర్యాటక ప్రాంగణాల్లోకి ఉచిత ప్రవేశం కల్పిస్తున్నట్లు కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ ప్రకటించింది. ఈ 11 రోజుల పాటు స్వదేశీయులతోపాటు విదేశీయుల నుంచి కూడా ఎలాంటి ప్రవేశ రుసుము వసూలు చేయడం జరగదు. పాఠశాలల, కళాశాలల విద్యార్థులు ఈ చక్కని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. అమృతోత్సవాల వేళ రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రసిద్ధ సందర్శన స్థలాలైన సాలార్ జంగ్ మ్యూజియం, గోల్కొండకోట, చార్మినార్, వేయిస్తంభాల గుడి, రామప్పగుడి, వరంగల్ కోట, ఉండవల్లి గుహలు, జిల్లా కేంద్రాలలో ఉన్న పురావస్తు సందర్శనశాలలను ఉచితంగా సందర్శించవచ్చు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## పెరుగుతున్న వ్యాధిగ్రస్తుల సంఖ్య

దేశంలో అసాంక్రామిక వ్యాధుల్లో అధిక రక్తపు పోటు బారిన గురైన వ్యాధిగ్రస్తులసంఖ్య నానాటికీ పెరుగుతుండడంపై ప్రపంచఆరోగ్యసంస్థ ఆందోళన వ్యక్తంచేసింది. ఎలాంటి ప్రాథమికలక్షణాలు కనిపించకపోయినా, చాపకిందనీరులా ప్రవహించి చివరకు గుండెపోటు, పక్షవాతం, మూత్రపిండాల వ్యాధులు, మానసిక సమస్యలు వంటి ప్రాణాంతక వ్యాధులకు గురి చేసి ప్రాణాలు తీసే ఈ మహమ్మారి పట్ల తగు శ్రద్ధ వహించాలని ప్రపంచ ఆరోగ్యసంస్థ మనదేశానికి హెచ్చరికలు పంపించింది. 2026 నాటికి ప్రపంచంలోనే అత్యధిక రక్తపుపోటు వ్యాధిగ్రస్తులు మన దేశంలోనే ఉంటారన్న సదరు నివేదిక పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం స్పందించాలి.

-ఎం.కనకదుర్గ, తెనాలి, గుంటూరుజిల్లా

## నగదు బదలీ అమలు ఎప్పుడు?

రేషన్ దుకాణాలలో లబ్ధిదారులకు ఉచితంగా రేషన్‌సరుకులు అందించే బదులు వారికి నగదు బదలీ చేయాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పిస్తోంది. అందుకు ప్రయోగశాలగా పుదుచ్చేరిని ఎంచుకొని గత మే నెల నుండి రేషన్ షాపుల ద్వారా సరకులు అందించడం మానివేసి తత్సమానమైన నగదును లబ్ధిదారుల బ్యాంకుఅకౌంట్లకు బదలీచేయడం ప్రారంభించింది. ఈ ప్రయోగం సఫలమైతే దేశవ్యాప్తంగా దశలవారీగా సదరు పథకాన్ని ప్రవేశపెట్టాలన్నది ప్రభుత్వ సంకల్పం. అయితే ఈ ప్రయోగం అంతగా సత్ఫలితాలను నివ్వలేదని క్షేత్రస్థాయి గణాంకాలు తెలియచేస్తున్నాయి. నగదువచ్చినా సరకులు ధరలు విపరీతంగా పెరిగిపోవడంవలన లబ్ధిదారులకు ఎలాంటి ఉపయోగం ఉండదంలేదు. ప్రజలకుఉచితంగా, సబ్సిడీ ధరలకుఅందించే బియ్యం, ఇతర ఆహార పదార్థాలు అందడం లేదు. శాశ్వత ఆదాయం లేని, రేషన్‌పైఆధారపడిన పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. రేషన్ వస్తువులకు బదులుగా నగదును అందించడమంటే కాలక్రమేణా ఆహార సబ్సిడీని పూర్తిగా నిలిపి వేయడమేనని గత అనుభవాలు తెలియచేస్తున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## విశ్వకర్మబీమా పథకం!

విశ్వబ్రాహ్మణులకు బీమా పథకం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలి. విశ్వబ్రాహ్మణ వృత్తులైన కమ్మరం, వడ్రంగం, కంచరి, శిలాశిల్పం, స్వర్ణకార సాంప్రదాయ వృత్తులతో జీవనం సాగిస్తున్న చేతివృత్తికార్మికులకు ప్రభుత్వం విశ్వకర్మ బీమాపథకాన్ని ప్రారంభించి అమలు జరపాలి. మల్టీ బ్రాండెడ్ కంపెనీలు తమ జీవనోపాధిని కొల్లగొడుతూ విశ్వకర్మీయులను ఆర్థికంగా దయనీయస్థితి లోకి నెట్టివేశాయి. ప్రస్తుత కాలానికి కావలసినంత సాంకేతిక పరిజ్ఞానం వినియోగించే స్తోమత లేని సాంప్రదాయ వృత్తులలో జీవనం సాగిస్తున్న విశ్వబ్రాహ్మణ వృత్తికార్మికులు జీవనోపాధి కరవై ఆత్మహత్యలే శరణ్యంగా బతుకుతున్నారు.

-ఉల్లి వెంకటేశ్వర్లు, వరంగల్

## జాడలేని రోడ్ల మరమ్మతులు

బండ్లగూడ జాగీర్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో మౌలిక వసతులకు పెద్దపీట వేస్తున్నామని తీర్మానం చేసి నిధులు కేటాయించినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉండడం గమనార్హం. ఎడతెరపి లేని ముసురు రోడ్లను కందకాలు చేసినా ప్రమాదాలకు గురి అయినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు. ప్రజలు నానాకష్టాలు పడుతున్నా పనులు ఇంతవరకు చేపట్టక పోవడం నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం.

-పూసాల సత్యనారాయణ, గంధంగూడ

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# 75ఏళ్ల స్వాతంత్ర్యం.. అసంపూర్ణ స్వప్నం!

**మనకంటే రెండేళ్ల తర్వాత స్వాతంత్ర్యం తెచ్చుకున్న చైనా ఒలంపిక్స్ నుంచి అంతరిక్షంవరకూ, విద్య, వైద్యం మొదలుకొని మహిళల అభివృద్ధివరకూ సాంకేతికరంగంలో సంచలనాలు సృష్టిస్తూ, జీవన ప్రమాణాల్లో, మానవాభివృద్ధి సూచికల్లో ఇలా అన్నిరంగాల్లో అమెరికాకు పోటీగా, అనేక అంశాల్లో దాన్నిమించిపోతూ పురోగమిస్తున్నది. పరాయిదేశం పరుగులు పెడుతుంటే మనదేశం ఇంకా అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. దేశంలోని ధనికులసంపద ఎప్పటికప్పుడు విపరీతంగా పెరిగిపోతుంటే సామాన్యుడి కనీసఅవసరాలు తీరని పరిస్థితిఉంది. అంతేకాదు ఈ 75ఏళ్ల భారతంలో ఇంకా ఆకలికేకలు వినిపిస్తుండడం విషాదకరం. నిరక్షరాస్యత, నిరుద్యోగం, అసమానతలు పెరిగిపోతుండడం దేశానికి సిగ్గుచేటుగా మారుతుంది. బాధ్యతలు, బాధలు ప్రజలవి. అధికారాలు, ఆడంబరాలు పాలకులవి.**

ముద్దం నరసింహా స్వామి

సమాజంలోని అన్ని రకాల అసమానతలను తొలగించాలనే సంకల్పంతో స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, లౌకికతత్వం, సామ్యవాదం పునాదులుగా ఏర్పడిన దేశం మనది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా భారత్ గౌరవాన్ని అందుకుంటున్నది. ఇదే సందర్భంలో స్వాతంత్ర్యం సాధించి డెబ్బైఐదేళ్లు అయిన సందర్భంగా దేశం 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' పేరిట ఉత్సవాలను జరుపుకొంటోంది. స్వాతంత్ర్య సమర యోధులకు ఘనమైన నివాళిగా కేంద్ర ప్రభుత్వం స్వాతంత్ర్య అమృత మహోత్సవాలను నిర్వహిస్తోంది. గతేడాది మార్చి 12( ఉప్పు సత్యాగ్రహం) నుంచి ఈ ఏడాది ఆగస్టు 15 (స్వాతంత్ర్య దినోత్సవం) వరకు సంకేతాత్మకంగా డెబ్బైఐదు వారాలపాటు మన సంగ్రామ చరిత్రలోని ప్రతిధ్వనులు ప్రతి ఒక్క భారతీయుడికి తలపునకు వచ్చే విధంగా ఒక సమగ్ర ప్రణాళికతో రూపొందించిన కార్యక్రమాలు దేశవ్యాప్తంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా ఏడున్నర దశాబ్దాల స్వతంత్ర భారతం సాధించింది ఏమిటి? అన్నది ఒక్కసారి ఆత్మవలోకనం చేసుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది. ఈ ఏడున్నర దశాబ్దాల్లో చెప్పుకోదగిన విజయాల్నే సాధించాం. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత వలస పాలనలో ఇంతస్థాయిలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టుకున్న దేశం మరొకటి లేదు. మనకు ఎప్పుడూ ఎన్నికైన ప్రభుత్వాలే ఉంటున్నాయి. ఆర్థిక వ్యవస్థ వృద్ధిచెందింది. అక్షరాస్యత పెరిగింది. జీవన ప్రమాణాలు పెరిగాయి. వైద్యవసతి పెరిగింది. కానీ ఈ రంగాలలో సాధించవలసిన లక్ష్యాలను సంపూర్ణంగా సాధించలేక పోయామనే అభిప్రాయం సర్వత్రా ఉంది. కానీ లోతుగా చూస్తే ఎన్నో వైఫల్యాలు కనిపిస్తాయి. స్వాతంత్ర్యం ఉందిగానీ, స్వపరిపాలన లేదు. ఓటుహక్కు ఉందిగానీ, వారసత్వ రాజకీయాల్ని అడ్డుకోలేం. రాజ్యాంగం ఉందిగానీ, సార్వభౌమాధికారం లేదు. అందరికీ ఒకే చట్టం అంటారు గానీ, ఉన్నవారికో న్యాయం, లేని వారికో న్యాయం. ఏ చిన్న సమస్యకు పరిష్కారం కావాలన్నా సంచలన, హింసాత్మక ఘటనలకు పాల్పడాల్సిందే. సమాచార హక్కు చట్టం చేసుకున్నాం. కానీ ప్రభుత్వాలు సమాచార కమిషనర్లను నియమించవు. సమాచారం అందించవు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం చేశాం. కానీ ఫిరాయింపులను నిస్సంకోచంగా, ప్రోత్సహిస్తాం. ఈనాటికీ 70 శాతం మంది కుల, మత, లింగ, వివక్షతల వల్ల ఉన్నత అవకాశాలను కోల్పోక తప్పటం లేదు. ప్రజాస్వామ్యం నాణ్యతపై నీలినీడలున్న మాట



నిజం. రాజకీయ పార్టీలు సొంత సామ్రాజ్యాలుగా మారిపోయాయి. ఆశ్రిత పక్షపాతం, బంధుప్రీతి, నేర, ధన రాజకీయాలు కలగాపులగం కావడం, వ్యక్తుల చేతిలో విపరీతమైన అధికార వికేంద్రీకరణ సమస్యలుగా ఘనీభవించిపోయాయి. స్వతంత్ర వ్యవస్థలు బలహీనం అయిపోతున్నాయి. వాక్‌స్వాతంత్ర్యం, వ్యక్తి స్వేచ్ఛ తీవ్ర ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయి. రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుల స్థిరీకరణ కోసం మొరటు హింసాత్మక, విభజనవాద వైఖరులు తీసుకోవడం పెను ప్రమాదంగా తయారైంది. న్యాయబద్ధ సమాజం అందని ద్రాక్షగా మారింది. పౌరులందరికీ సమానంగా స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు అందలేదు. ఆర్థికపతనం, వ్యవసాయ సంక్షోభం, గ్రామీణ ప్రజల దైన్యం, తారాస్థాయికి చేరిన నిరుద్యోగితా రేటు, జిడిపిలో ప్రతికూల వృద్ధి, దళితులు, మహిళలు, మైనారిటీలపై అణచివేత అఘాయిత్యాలు, అవినీతి, వంటి సమస్యలు దేశాన్ని పట్టిపీడిస్తూనే ఉన్నాయి. మన ప్రజాస్వామ్యం కీర్తించదగిన విజయగాథగానే మొదలైనా అసంపూర్ణ స్వప్నంగా మిగిలిపోయింది. రెండున్నర దశాబ్దాల క్రితం వరకు ప్రపంచంలోనే అధిక జనాభాలో దీనంగా ఉన్న చైనా దేశం ఇప్పుడు అగ్రరాజ్యాలకే ధీటుగా దూసుకుపోతోంది. మనకంటే రెండేళ్ల తర్వాత స్వాతంత్ర్యం తెచ్చుకున్న చైనా ఒలంపిక్స్ నుంచి అంతరిక్షం వరకూ, విద్య, వైద్యం మొదలుకొని మహిళల అభివృద్ధి వరకూ సాంకేతిక రంగంలో సంచలనాలు సృష్టిస్తూ, జీవన ప్రమాణాల్లో, మానవాభివృద్ధి సూచికల్లో ఇలా అన్ని రంగాల్లో అమెరికాకు పోటీగా, అనేక అంశాల్లో దాన్ని మించిపోతూ పురోగమిస్తున్నది. పరాయి దేశం పరుగులు పెడుతుంటే మనదేశం ఇంకా అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. దేశంలోని ధనికుల సంపద ఎప్పటికప్పుడు విపరీతంగా పెరిగిపోతుంటే సామాన్యుడి కనీస అవసరాలు తీరని పరిస్థితి ఉంది. అంతేకాదు ఈ 75 ఏళ్ల భారతంలో ఇంకా ఆకలికేకలు వినిపిస్తుండడం విషాదకరం. నిరక్షరాస్యత, నిరుద్యోగం, అసమానతలు పెరిగిపోతుండడం దేశానికి సిగ్గుచేటుగా మారుతుంది. బాధ్యతలు, బాధలు ప్రజలవి. అధికారాలు, ఆడంబరాలు పాలకులవి. ఈ పరిస్థితి మార్చడానికే మనం పోరాటం చేయాలి. అయితే బ్రిటిష్ వారి కాలంలో మాదిరిగా ఇప్పుడు మనం బానిసల్లా పోరాడాల్సిన పనిలేదు. సార్వభౌముల్లా మనలోని చెడును, వ్యవస్థలోని లోపాల్ని సవరించుకునేందుకు పోరాడాలి. మన లక్ష్యాలను సంపూర్ణంగా సాధించటంకోసం మరో 75ఏళ్లు ఆగాల్సిన పనిలేదు. ఇప్పుడు అవకాశాలు, సాంకేతిక పరిజ్ఞానం, మాధ్యమాలు అందుబాటులో ఉన్నాయి. యువత, ఆలోచనాపరులంతా నిజాయితీగా వ్యవస్థలో మార్పుకోసం ముందుకొచ్చి సంఘటితంగా కృషిచేయాలి. అలాగే ఓటు అనే ఆయుధాన్ని అస్త్రంగా మార్చుకోవాలి. అప్పుడే మనం సంస్కరించుకోగలం. దేశం గర్వంగా తలెత్తుకునేలా చేయగలం. ●

# గవర్నర్ వ్యవస్థ దుర్వినియోగం!



డా.సంగని మల్లేశ్వర్

బిజేపేతర రాష్ట్రాల్లో లేని సమస్యలు సృష్టించి పాగా వేసేందుకు తహతహలాడుతున్న బిజెపి, గవర్నర్ వ్యవస్థను పావుగా వాడుకుంటున్నది. రాజ్యాంగ పరిమితులను అతిక్రమించి ప్రజా ప్రభుత్వాన్ని గవర్నర్లు ఇబ్బంది పెట్టడం, కేంద్రంలోని రాజకీయ పార్టీకి ఏజెంట్ల మాదిరిగా పనిచేయడమనేది చాలా కాలంగా విమర్శకు గురవుతున్నది. ఇది గమనించి కేంద్రానికి, రాష్ట్రానికి సమన్వయం దెబ్బతినకుండా ఉండాలంటే ఆయా సంబంధిత రాష్ట్రాల ముఖ్యమంత్రులను సంప్రదించిన తర్వాతే నియామకం జరపాలని 1969లో మొదటి పరిపాలనా సంస్కరణల కమిషన్ సిఫారసు చేసింది. గవర్నర్‌గా నియమితుడయ్యే వ్యక్తి ఏదైనా ఒక ప్రముఖ రంగంలో నిష్ణాతుడై, ఒక ఉన్నతోన్నత వ్యక్తిగా, రాగద్వేషాలకు అతీతమైన వ్యక్తిగా, స్థానిక, రాష్ట్ర రాజకీయాలకు సంబంధం లేని వ్యక్తిగా ఉండాలనీ సర్కారియా కమిషన్ అక్టోబరు1987లో అప్పటి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో పేర్కొనడం జరిగింది. రాష్ట్రాల్లో ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీన పరుస్తున్నది గవర్నర్లేనని కమిషన్లన్నీ అభివర్ణించాయి. గవర్నర్ నియామకానికి తక్షణ పూర్వరంగంలో సాధారణ రాజకీయ కార్యకర్తగా కానీ, క్రియాశీలక రాజకీయ నాయకులు ఉండకూడదని కూడా సిఫార్సులో ఉంది. మరీ ఈ మధ్యకాలంలో గవర్నర్లను కరుడుగట్టిన బిజెపి కార్యకర్తలను నియమించడం వల్లనే మరీ వివాదానికి గురైందనక తప్పదు. రాజ్యాంగంలో పేర్కొన్నట్టు సమాఖ్య స్ఫూర్తిని కాపాడటంలో దేశానికి గవర్నర్ వ్యవస్థ అవసరమైనప్పటికీ దాని పరిధి దాటి, సమాంతర ప్రభుత్వం నడిపించడం, డా.బి.ఆర్‌అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానించడమే. సమాజంలో ఎప్పటికప్పుడు వస్తున్న మార్పులకు అనుగుణంగా వ్యవస్థలను సమీక్షించుకోవడంపైనే ప్రజాస్వామ్య చైతన్యం ఆధారపడి ఉన్నది. మనదేశంలో ఈ సూత్రం కనుమరుగైంది. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీని వ్యతిరేకించే బిజేపేతర ప్రభుత్వాలు కూలదోసి కేంద్రం మెప్పుపొందాలని అవకాశం కోసం గవర్నర్లను ప్రోత్సహించడం, దేశంలో బిజెపి పరిపాలిస్తున్న రాష్ట్రాల్లో ఎక్కడ లేని విధంగా గవర్నర్ వ్యవస్థను రాజకీయాలకు వాడుకోవడం, రాష్ట్ర ప్రభుత్వాలపై ఆర్టికల్ 356 ప్రయోగించడం చూశాం. ఉమ్మడి రాష్ట్రంలో 1984లో ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని నాటి గవర్నర్ రాంలాల్ కూలదోసిన సంగతి విదితమే.




గతంలో అనేకరాష్ట్రాల్లో కాంగ్రెస్‌పార్టీ గవర్నర్ల వ్యవస్థను ఇలాగే వాడుకున్నది. దీనిపై ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బిజెపి కూడా తీవ్ర విమర్శలు చేసింది. మోడీ ప్రభుత్వం అన్ని వ్యవస్థలతోపాటు గవర్నర్ వ్యవస్థను కూడా భ్రష్టుపట్టించింది. గవర్నర్లంటే కేంద్రంలోని రాజకీయ పార్టీకి ఏజెంట్లుగా పని చేస్తున్నారన్న అభిప్రాయం. అరుణాచల్‌ప్రదేశ్‌లో రాష్ట్ర ప్రభుత్వాన్ని పడగొట్టడం, కేరళ గవర్నర్ అరిఫ్ మహమ్మద్ ఖాన్ అక్కడి కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టారు. పశ్చిమబెంగాల్‌లో మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు గవర్నర్ జగదీప్ ధన్కర్ చేయని ప్రయత్నం లేదు. ఢిల్లీలో ఆప్ ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టేందుకు లెఫ్టినెంట్ గవర్నర్ అనీల్ బైజల్ చేసిన కుతంత్రాలు పని చేయక సింగపూర్ పర్యటనకు వెళ్ల డానికి అడ్డుపుల్ల వేయడం. ఇక మధ్యప్రదేశ్‌లో కమల్‌నాథ్ ప్రభుత్వాన్ని కూలదోయడానికి గవర్నర్ లాల్జీటాండన్‌ను వాడుకున్న విషయం తెలిసిందే. కర్ణాటకలో సైతం గవర్నర్ బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతోపాటు కాపాడుతున్నారు. ఇప్పుడు కొత్తగా మహారాష్ట్ర ప్రభుత్వం మార్పుకు, తమిళనాడులో అధికార దుర్వినియోగం మర్చిపోకముందే ఇటీవలి కాలంలో తెలంగాణలో గవర్నర్ డా.తమిళిసై రాష్ట్రంలో రాజకీయాలు మాట్లాడి వారి పరిధి దాటి రాజ్యాంగ వ్యవస్థను కించపరిచే విధంగా ప్రవర్తించడం కాంగ్రెస్, బిజెపిలు దొందుదొందేనని మేధావులు అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్య దేశాల రాజ్యాంగం ఒక స్థిరమైన, చలనం లేని డాక్యుమెంటులాగా కాకుండా ఎప్పటికప్పుడు మార్పులకు ఆలవాలం కావాలి. బహుశా అందుకేనేమో భారత రాజ్యాంగానికి అది అమల్లోకి వచ్చిన 1950 నుండి గత 72 సంవత్సరాలుగా వందకుపైగా సవరణలు వచ్చాయి. రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవాల్సిన గవర్నర్ తీరుతో రాజకీయ దుమారం రేగుతుంది. కెసిఆర్ ప్రభుత్వానికి సమాంతరంగా గవర్నర్ ప్రజాదర్బార్ నిర్వహించడం, రాజ్యాంగ పదవిలో ఉండి విపక్షనేతగా రాజకీయ వ్యాఖ్యలు చేయడం, టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలనే భావిస్తున్నారు. బిజెపి ప్రభుత్వానికి చేతకాక, అధికార దాహంతో బిజేపేతర రాష్ట్రాల్లో గవర్నర్‌తో రాజకీయాలు చేయిస్తున్నారనే విమర్శ ఉంది. బిజెపికి లబ్ధి చేకూర్చాలనే కుతుహలంతో గవర్నర్ రాజ్యాంగ వ్యవస్థను అవహేళన చేస్తుంది. ఆమె ఇంకా బిజెపి నాయకురాలిగానే ఆలోచిస్తున్నట్టున్నారు. రాష్ట్ర ప్రథమ పౌరులుగా ఉన్న గవర్నర్ రాష్ట్రంలో రాజకీయాలు చేయడం ఏమిటి? మేధావులు ప్రశ్నిస్తున్నారు. కెసిఆర్ జాతీయ రాజకీయాల్లోకి వెళతాడా?లేదా అనేది ఆయన వ్యక్తిగతం. రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలు జరుగుతాయా? లేదా అనేది టిఆర్ఎస్ పార్టీ అభిప్రాయం. గవర్నర్ కొంత కాలంగా అపహాస్యం చేసే విధంగా ఏదో ఒకరకమైన వివాదస్పద వ్యాఖ్యలు చేయడం వెనుకాల కేంద్ర ప్రభుత్వం కుట్రదాగి ఉందని, వారి నియామకంలో సమాఖ్య స్ఫూర్తి లోపించిందనేది జగద్విదితం. ●

# ఉపాధి రంగాలు బలోపేతం కావాలి

ఐ.ప్రసాదరావు

భారతదేశంలో అనాదిగా, ఇటీవలకాలం వరకు పెద్ద ఉపాధి అవకాశాలు కల్పించేరంగం వ్యవసాయం, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు. అల్ప ఉపాధి లేదా ప్రచ్ఛన్న నిరుద్యోగం ఈ రంగంలో గత ఎన్నో ఏళ్లుగా వెంటాడుతూనే ఉంది. బెంగళూరులోని ఒక యూనివర్సిటీలో పనిచేస్తున్న అమిత్ బోస్లే నివేదిక ప్రకారం గత మూడు దశాబ్దాలుగా వ్యవసాయ రంగంలో ఉపాధి అవకాశాలు తగ్గుతున్నాయి అని తెలిపారు. వాస్తవం కూడా. 1993–94 మధ్యకాలంలో మనదేశ జనాభాలో 62 శాతంజనాభా వ్యవసాయరంగంలో ఉపాధి అవకాశాలు పొందేవారు. తదుపరి కొంతమంది చదువుకుని ఇతర రంగాలలో చిన్న చిన్న వేతనాలు సంపాదించుకుంటూ ఇతర అసంఘటిత రంగంలో పనిచేయడానికి వెళ్లట జరిగింది. అందుచేతనే 'జాతీయ గణాంక కార్యాలయం ఎంప్లాయిమెంట్ ఆన్ ఎంప్లాయిమెంట్' నివేదిక ప్రకారం వ్యవసాయరంగంలో 1993 నుంచి 2019 మధ్యకాలంలో 62శాతం నుంచి 41.4శాతం వర్క్‌ఫోర్స్ తగ్గింది. వాస్తవంగాచెప్పాలంటే కేవలం 34 శాతం జనాభాకు మాత్రమే ఉపాధి అవకాశాలు ఉంటున్నాయి. మిగిలిన వారికి ఇతర పనులు లేక వ్యవసాయ రంగంలో పనిచేస్తున్నారు. దీనికితోడు కొవిడ్ కాలంలో మొదటి దఫా లాక్‌డౌన్ ప్రకటించడంతో దేశంలో ఇతర ప్రాంతాల్లో వివిధ ప్రదేశాల్లో వివిధ పనులు చేస్తున్న కార్మికులు బతుకు జీవుడా అంటూ వలసబాట పట్టి, సొంత ప్రాంతాలకు చేరారు. ప్రస్తుతానికి కూడా వారు తిరిగి ఆయా ప్రాంతాలకు వెళ్లలేదు. దీంతో అక్కడ పనులు స్తంభించడం జరగటం, ఇక్కడ వ్యవసాయం మీద ఆధారపడి కాలక్షేపం చేయడం జరుగుతుంది. దీనితో వీరి తలసరి ఆదాయం తరుగుట అదే సమయంలో జాతీయ ఆదాయం కూడా కుదేలవుతున్నది. ఇటువంటి పరిస్థితుల్లో ఇతర రంగాలు బోలపేతంగా ఉండాలి. అనగా స్ట్రక్చరల్ ట్రాన్స్‌ఫర్మేషన్ బలంగాఉండాలి. ఈ వ్యవస్థ మనదేశంలో బలహీనతగా ఉండుట వలన నిరుద్యోగం పెరుగుతుంది. ఆదాయాలు క్షీణించడం మొదలైంది. తయారీరంగం, గనుల తవ్వకం వంటి రంగాలు పుంజుకోవడం జరగాలి. ఇటీవల కాలంలో కొత్త పరిశ్రమలు స్థాపనలులేవు. సరికదా పవర్ హాలిడే, రివర్స్ మైగ్రేషన్ జరగక, పన్నుల భారం తదితర కారణాల వలన పరిశ్రమలు మూతపడ్డాయి. దీంతో కొందరు వ్యవసాయ రంగంలో ఉపాధి పొందేవారు కన్‌స్ట్రక్షన్ రంగంవైపు ప్రయాణం చేయడం ప్రారంభించారు. ఐ.టి, బిజెనెస్ ప్రాసెస్ ఔట్‌సోర్సింగ్, టెలీ కమ్యూనికేషన్, ఫైనాన్స్, హెల్త్‌కేర్, విద్యా, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ వంటి రంగాలకు మళ్లించారు. అయితే పనికితగ్గ వేతనాల సౌకర్యాలు లేక నిరుద్యోగంతో బాధపడుతున్నారు. దీనినే కుజ్‌నెట్ ప్రాసెస్ అంటారు. ధరలు పెరగడం, రష్యా, ఉక్రెయిన్ యుద్ధంతో నిత్యావసర వస్తువులు కూరగాయల ధరలు పెరగడంతో మోయ



లేని భారం పడుతుంది. బతుకులు చిందరవందర అవుతున్నాయి. ఇటువంటి క్లిష్టపరిస్థితుల్లో కూడా సర్వీసు సెక్టార్ అనగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఊపు అందుకుంది. ఇండియాలో ప్రముఖ ఐదు సాఫ్ట్‌వేర్ కంపెనీల హవా నడుస్తోంది. ఈ కరోనా కాలంలో సుమారు 36 శాతం ఉద్యోగాలు పెరిగాయి. 125లక్షల ఉద్యోగాల నుంచి 141 లక్షల ఉద్యోగాలు పెరిగాయి. అదేస్థాయిలో వేతనాలు పెరుగుటకొంచెం ఊరట లభించింది. రైల్వే ఉద్యోగాలు, త్రివిధ దళాల సిబ్బందితో సరిసమానంగా సాఫ్ట్వేర్ రంగంలో ఉద్యోగాలు పెరుగుదల గమనార్హం. దీంతో సాఫ్ట్‌వేర్ ఎగుమతులు 2019–20లో 84.64 బిలియన్ల అమెరికన్ డాలర్లు ఎగుమతులు మన దేశం నుంచి ఇతర దేశాలకు జరగగా, 2021–22లో 109.54 బిలియన్ అమెరికన్ డాలర్లు ఎగుమతులు జరిగాయి. శుభపరిణామం. సాఫ్ట్‌వేర్ రంగం మినహా, మిగిలిన రంగాలు ముఖ్యంగా తయారీ రంగం పరిశ్రమలు అనుకున్నంత స్థాయిలో ఉద్యోగాలు కల్పించుట లేదు. దీనికి ప్రధాన కారణం కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు నూతన పరిశ్రమలు స్థాపించడానికి ముందుకు రాకుండా, ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహించడం జరుగుతుంది. దిగుమతులపైనే ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. హర్‌ఘర్ తిరంగ్ కార్యక్రమం ఆర్భాటంగా ఈనెల ఒకటవ తేదీ నుంచి పదిహేనో తారీఖు వరకు జరపాలని, దీనిలో ముఖ్యంగా జాతీయ జెండా ప్రతీ ఒక్కరూ తమతమ ఇంటిమీద ఎగురవేయాలని ప్రభుత్వాలు కోరుతున్నాయి. అయితే మన జాతీయ జెండాలు అందరికీ సరఫరా చేయుటకు, మనదేశంలో తయారు చేయుటకు అవకాశం లేకపోవడంతో ఇతర దేశాల నుంచి ముఖ్యంగా చైనా నుండి దిగుమతి చేసుకుంటున్నాం. ఇది తాజా ఉదాహరణ. ఒకపక్క వ్యవసాయరంగం, మరో పక్క పారిశ్రామికరంగం, క్షీణించడం, మరోపక్క కరోనా, మంకీ ఫాక్స్ వంటి అనారోగ్యాల మధ్యదేశంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక చరిత్రలో ఎన్నడూచూడని సుమారు నాలుగు దశాబ్దాల కాలంనుంచి చూడని నిరుద్యోగం తారాస్థాయికి చేరుకుంది. ధరలు పెరిగి సామాన్య ప్రజల నడ్డివిరిచే పరిస్థితి ఏర్పడింది. దీనికితోడు ఈ ఐదు సంవత్సరాల కాలంలో సుమారు పదివేల పైబడిన బడా పారిశ్రామిక సంస్థలవేత్తలు సుమారు 10 లక్షల కోట్ల రూపాయలు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయారు. ప్రజల సొమ్మును తినేసి, బ్యాంకులను బురిడీ కొట్టించి, దేశాన్ని దివాలా తీయిస్తున్నారు. ఇటు కేంద్రప్రభుత్వం, అటు వివిధ రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకుపోయి, వచ్చిన ఆదాయం వడ్డీలకు చెల్లించే పరిస్థితి ఏర్పడింది. భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోంది. ఇక నుంచైనా ప్రభుత్వాలు ఉత్పత్తి రంగాన్ని బలోపేతం చేయాలి. ఉపాధి అవకాశాలు కల్పించాలి. దిగుమతులు తగ్గించుకోవాలి. ధరలు నియంత్రణ చేపట్టాలి. ఉచితాలకు స్వస్తి పలకాలి. ప్రభుత్వరంగానికి ఎక్కువ నిధులు మంజూరు చేయాలి. వ్యవసాయ, చేనేత రంగాన్ని ప్రోత్సహించాలి. విద్యవైద్యం కోసం ప్రజలు చేస్తున్న ఖర్చులకు ఫుల్‌స్టాప్ పెట్టే విధంగా ప్రభుత్వాలు చూడాలి. అనగా మానవ అభివృద్ధి సూచికలు మెరుగుపరచడానికి ఈ రెండు విద్యావైద్య రంగాలే కీలకం అని భావించి, వీటికి అధిక మొత్తంలో బడ్జెట్ కేటాయింపులు చేయాలి. స్కిల్ డెవలప్మెంట్‌కు పెద్ద పీట వేయాలి. నాణ్యమైన విద్య, మెరుగైనవిద్య అందుబాటులో ఉంచాలి. అప్పుడు మాత్రమే ప్రజల జీవితాలు, తలసరి ఆదాయం పెరుగుదల జరుగుతుంది. ఇతర రంగాలను బలోపేతం చేయడం ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడి భవిష్యత్తులో భారత్ ఉన్నత స్థాయికి చేరుకుంటుంది. ●

5-8Pg5:Layout 1 8/5/22 12:19 AM Page 1





# కేరళలో ఎనిమిది జిల్లాలకు రెడ్ అలర్ట్

## భారీ వర్షాలకు జలమయమైన లోతట్టు ప్రాంతాలు

**తిరువనంతపురం,ఆగస్టు 4:** భారీ వర్షాలు వరదల కారణంగా కేరళ ప్రభుత్వం శబరిమలై సందర్శనను నిలిపివేసింది. భక్తులను గురువారం మధ్యాహ్నం నుంచి దేవాలయ సందర్శనకు రావద్దని ఆంక్షలు విధించింది. శబరిమలైలో ఇప్పటికే ఉన్న భక్తులు సురక్షితప్రాంతాలకువెళ్లిపోవాలని, భారీ వర్షాలు కురిసే సూచనలున్నందున భక్తులకు దర్శనాలనునిలిపివేస్తున్నట్లు ఆలయ నిర్వాహక కమిటీ ప్రకటించింది. శబరిమలై, పంపా ప్రాంతాలకు భారీ వరదలు వచ్చే అవకాశాలున్నట్లు వాతావరణశాఖ హెచ్చరించింది.భారీ వర్షాల కారనంగా ఎర్నాకుళం జిల్లాలో విద్యాసంస్థలకు ఒకరోజు శెలవుప్రకటించారు. కలెక్టర్‌రేణురాజ్ ఈమేరకు ఉత్తర్వులు జారీచేసారు. క్షేత్రస్థాయి వాతావరణపరిస్థితులపై నివేదికలు అందినందున విద్యాసంస్థలకు శెలవుదినం ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలో ఆరెంజ్ ఉత్తర్వులనుంచి రెడ్ అలర్ట్ ఉత్తర్వులు జారీచేసారు. 2018లో వచ్చిన వరదల తరహాలోనే చాలకుడి నది పొంగిప్రవహిస్తోంది. వాతావరణం పూర్తిగా మారిపోవడంతో కోజికోడ్ ఎయిర్‌పోర్టువకుచ్చే మధ్యప్రాచ్యచదేశాల విమానాలను కొచ్చిన అంతర్జాతీయ విమానాశ్రయానికి తరలించారు. కోజికోడ్‌లో పూర్తిగా వాతావరణం మారిపోవడంతో విమానసర్వీసులన్నింటినీ కొచ్చిన్ ఎయిర్‌పోర్టుకు తరలించినట్లు ఎయిర్‌పోర్టు అధికారులు తెలిపారు. కేరళలో ఎనిమిది జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీచేయగా ఐదు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీచేసారు. పతనంతిట్ట, అలప్పుజ, కొట్టాయం, ఎర్నాకుళం, ఇడుక్కి, త్రిస్సూరు, పాలక్కడ్; కన్నూరు జిల్లాల్లో రెడ్ అలర్ట్ హెచ్చరికలుచేసారు. కొల్లం, మలాప్పురం, కోజికోడ్, వాయనాడు, కాసర్‌గాడ్ జిల్లాలకు యెల్లో అలర్ట్ జారీ అయిందని వాతావరణ శాఖ వెల్లడించింది. కేరళ కొండప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, రానున్న 24 గంటల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది.

# సౌదీ నుంచి బైడెన్‌కు మరో షాక్!

## అతి తక్కువ చమురు ఉత్పత్తి పెంపు



**న్యూఢిల్లీ,ఆగస్టు4:** బండ్లు ఓడలు.. ఓడలు బండ్లవుతాయని సామెత ఉంది. కొన్ని నెలల క్రితం వరకు హౌతి రెబెల్స్ దాడి చేస్తున్నారు. ఆయుధాలు ఇవ్వాలని సౌదీ అమెరికాకు విజ్ఞప్తి చేసింది. కానీ అమెరికా ఏవో సాకులు చెప్పి ఆయుధాల విక్రయం నిలిపివేసింది. కాలం మారింది. చమురు సంక్షోభం భగ్గుమంది. దీంతో ఇంధన ఉత్పత్తి పెంచాలని అమెరికా సౌదీని కోరింది. దీనికి అంగీకరించి పెంచింది. దాదాపు 40 యేళ్ల అతి తక్కువ పెంపు అదే కావడం అమెరికాను షాక్‌కు గురి చేసింది. ఉక్రెయిన్‌పై రష్యా దాడి మొదలుపెట్టడం ప్రపంచవ్యాప్తంగా చమురు సంక్షోభానికి ఆజ్యం పోసింది. దీంతో అమెరికాలో ద్రవ్యోల్బణం పతాక స్థాయిలో 9 శాతాన్ని దాటేసింది. మరికొన్నాళ్లలో అమెరికా మిడ్‌టర్మ్ ఎన్నికలు ఉండటంతో బైడెన్ సర్కారులో కంగారు మొదలైంది. ఈ నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా చమురు ఉత్పత్తి పెంచడం దాని లక్ష్యంగా మారింది. కానీ రష్యా బైడెన్ మాట వినదు. ఇక కొద్దో గొప్పో వినేది సౌదీనే. ఈ నేపథ్యంలో ఇటీవల సౌదీ పర్యటనకు వెళ్లిన బైడెన్ చమురు ఉత్పత్తి పెంచడంపై అక్కడి యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్‌తో చర్చించారు. అప్పటి వరకు మహమ్మద్ బిన్ సల్మాన్ పాలనలోని సౌదీని బైడెన్ కార్యవర్గం దూరం పెట్టింది. కానీ చమురు కోసం ఒక్కసారిగా దగ్గరయ్యేందుకు చేసిన యత్నం పెద్దగా ఫలితం చూపించలేదు. సౌదీ నేతృత్వంలోని ఒపెక్ బృందం కేవలం రోజుకు 1,00,000 పీపాల చమురు ఉత్పత్తి మాత్రమే తీర్చగలదని సిఎన్‌బిసి కథనంలో పేర్కొంది. బైడెన్ కార్యవర్గానికి ఇదో పెద్ద షాక్. అమెరికాలోనే 2021 లెక్కల ప్రకారం రోజువారి చమురు వినియోగం 19.78 మిలియన్ పీపాలుగా ఉందంటే తాజా పెంపు ఎంత తక్కువో అర్థం చేసుకోవచ్చు. 1986 నుంచి అతి తక్కువ చమురు ఉత్పత్తి పెంపుగా ఇది నిలిచిందని వాషింగ్టన్‌కు చెందిన కన్సల్టెంట్ గ్రూప్ ర్యాపిడాన్ ఎనర్జీ అధ్యక్షుడు బాబ్ మెక్‌నల్లీ పేర్కొన్నారు. వాస్తవానికి జులై, ఆగస్టు నెలల్లో రోజుకు 6,48,000 పీపాల చమురు ఉత్పత్తి పెంచుతామని జూన్‌లో ఒపెక్ పేర్కొంది. తాజా పెంపు వల్ల పెద్దగా ప్రయోజనం ఉండదని శ్వేతసౌధం కూడా పేర్కొంది. ఒపెక్ నిర్ణయాన్ని అమెరికా పత్రికలు బైడెన్ వైఫల్యంగా పేర్కొంటున్నాయి. బైడెన్ కార్యవర్గానికి ఇదో చెంపపెట్టు అని సిఎన్ఎన్ విశ్లేషకుడు మాట్ స్మిత్ పేర్కొన్నట్లు న్యూయార్క్ పోస్టు కథనం వెల్లడించింది. ఒపెక్ దేశాల సమావేశానికి కొద్ది గంటల ముందే బైడెన్ కార్యవర్గం కీలక నిర్ణయం తీసుకుంది. సౌదీ, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు కొన్ని నెలల నుంచి నిలిపివేసిన ఆయుధ విక్రయాలను పునరుద్ధరిస్తున్నట్లు ప్రకటించింది. ఈ డీల్ ప్రకారం 5 బిలియన్ డాలర్లు విలువైన క్షిపణి రక్షణ వ్యవస్థలు ఇతర పరికరాలు ఉన్నాయి. సౌదీలోని కీలక స్థావరాలను హౌతి రాకెట్ల నుంచి కాపాడేందుకు వీలుగా 3 బిలియన్ డాలర్ల విలువైన పేట్రియాట్ క్షిపణులు, యుఎఇకి 2.2 బిలియన్ డాలర్లు విలువైన హై ఆల్టిట్యూడ్ మిసైల్ డిఫెన్స్ వ్యవస్థను అందచేయనుంది. అత్యాధునిక థాడ్ గగనతల రక్షణ వ్యవస్థను విక్రయించనుంది. ఈ సందర్భంగా అమెరికా విడుదల చేసిన ప్రెస్‌నోట్‌లో కూడా అమెరికా విదేశాంగ విధాన లక్ష్యాలను సాధించడానికి, మిత్రదేశానికి రక్షణ కల్పించడం ద్వారా అమెరికా భద్రతను పెంపొందించుకోవడానికి ఉపయోగపడుతుంది. ఈ విక్రయాలు గల్ఫ్‌లో రాజకీయ స్థిరత్వాన్ని, ఆర్థిక వృద్ధికి దోహదం చేస్తాయి అని పేర్కొన్నారు.



'శివసేన' కోసం పోరు..

# ఉద్ధవ్ థాకరేకు సుప్రీంలో ఊరట

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** శివసేనలో చీలిక జరిగిన తర్వాత నుంచి ఆ పార్టీపై హక్కుల కోసం మాజీ సిఎం ఉద్ధవ్ థాకరే, ప్రస్తుత ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే మధ్య నెలకొన్న పోరులో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. థాకరే వర్గానికి సుప్రీంకోర్టులో కాస్త ఊరట లభించింది. తమ పార్టీనే అసలైన శివసేనగా గుర్తించాలంటూ షిండే వర్గం చేసిన వినతిపై ప్రస్తుతానికి ఎటువంటి నిర్ణయం తీసుకోవద్దని సర్వోన్నత న్యాయస్థానం ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఇక మహారాష్ట్ర రాజకీయ సంక్షోభంపై దాఖలైన పలు పిటిషన్లు రాజ్యాంగ ధర్మాసనానికి బదిలీ చేయాలా వద్దా అన్నదానిపై వచ్చే సోమవారం నిర్ణయం తీసుకుంటామని చీఫ్ జస్టిస్ ఎన్.వి.రమణ నేతృత్వంలోని ధర్మాసనం వెల్లడించింది. అసలైన శివసేన పార్టీ తమదేనని చెబుతూ షిండే వర్గం ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. పార్టీ నియంత్రణ, ఎన్నికల గుర్తు' విల్లు, బాణం' తమకే కేటాయించాలని కోరింది. అయితే దీన్ని థాకరే వర్గం వ్యతిరేకించింది. ఎమ్మెల్యేల అనర్హత, పార్టీ వ్యవహారాలకు సంబంధించి పలు అంశాలపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నందున షిండే వినతిపై తదుపరి చర్యలేమీ తీసుకోకూడదని థాకరే వర్గం విజప్తి చేసింది. ఈ నేపథ్యంలోనే కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల కీలక నిర్ణయం తీసుకొంది. దీంతో విల్లంబుల గుర్తు తమదేనని రుజువు చేసే పత్రాలను ఆగస్టు 8 కల్లా సమర్పించాలని షిండే, ఉద్ధవ్ వర్గాలకు ఇసి సూచించింది. శివసేనన శాసనసభా పక్షంతో పాటు పార్టీ సంస్థాగత విభాగ సభ్యుల మద్దతు లేఖలను కూడా ఇవ్వాలని రెండు వర్గాలను కోరింది. దీంతో థాకరే వర్గం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారం ఇంకా తేలలేదు. కనుక షిండే వర్గం పెట్టుకున్న అర్జీపై ఇసి చర్యలు తీసుకోకుండా నివారించాలని పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై నేడు విచారణ జరిపిన జస్టిస్ ఎన్.వి.రమణ నేతృత్వంలోని ధర్మాసనం ప్రస్తుతానికి షిండే వర్గం చేసిన వినతిపై ఎటువంటి నిర్ణయం తీసుకోవద్దని ఇసి స్పష్టం చేసింది.

# గుజరాత్ సిఎం అభ్యర్థి అమిత్‌షా?

## సోషల్ మీడియాలో ఆప్ సెటైర్లు

**అహ్మదాబాద్,ఆగస్టు 4:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకు వాతావరణం వేడెక్కుతున్నవేళ రాష్ట్రంలోని అధికార పార్టీ బిజెపిపై ఆమ్ ఆద్మీపార్టీ గురువారం సోషల్‌మీడియా వేదికగా ఓ సెటైర్ వేసింది. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో సిఎం అభ్యర్థిగా కేంద్ర హోంశాఖ మంత్రిని ఖరారుచేసినట్లుగా గుసగుసలు వినిపిస్తున్నాయని ఆప్ పోస్టుచేస్తూ ఈ వార్త నిజమేనా అంటూ తన ట్వీట్‌లో బిజెపిని ప్రశ్నించింది. ప్రస్తుతం గుజరాత్ సిఎంగా కొనసాగుతున్న భూపేంద్రపటేల్ నాయకత్వంపై బిజెపి అసంతృప్తిగా ఉందని తెలుస్తోందని ఈ మాటకూడా నిజమేనా అంటూ భూపేంద్రను ప్రశ్నించింది. మరో అడుగు ముందుకేసి ఆప్ గుజరాత్‌లో నానాటికీ బలోపేతమవుతున్న తమనుచూసి భయపడుతోందని ఆమ్ ఆద్మీపార్టీ వ్యాఖ్యలుచేసింది. మొత్తంగా తమ దినదినాభివృద్ధిని ఎలా అడ్డుకోవాలో అర్థంకాక బిజెపి తలపట్టుకుందని ఆప్ కామెంట్‌చేసింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 19,893, మృతులు 53

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,40,87,037

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్‌ఆగస్టు4:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 19,893 కేసులు నమోదయ్యాయి. 53 మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,40,87,037కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,34,24,029మంది కోలుకోగా 1,37,478మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,26,530కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.50 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 80,52,103కి చేరగా,78,91,665 మంది వరకు కోలుకున్నారు.1,48,117మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,24,917కి చేరింది.అందులో 66,41,693మంది కోలుకున్నారు.70,509మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,12,522కి చేరింది.అందులో 39,61,187మంది కోలుకున్నారు.40,150మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,48,195కి చేరింది.అందులో 34,98,770మంది కోలుకున్నారు.38,033మంది మరణించారు.

# అంచెలంచెలుగా ఎదిగిన ప్రధాని అభ్యర్థి లిజ్‌ట్రస్



**న్యూఢిల్లీ, ఆగస్టు4:** బ్రిటన్‌లో దాదాపు 40 యేళ్ల క్రితం ఓ పాఠశాలలో నిర్వహించిన నాటకంలో ఓ బాలిక మార్గరేట్ థాచర్ పాత్ర పోషించింది. ఆ నాటికలో ఉత్తుత్తి ఎన్నికలు నిర్వహించారు. దానికి ముందు అభ్యర్థులు ప్రసంగించాలి. ఆ బాలిక కూడా అలానే చేసింది. కానీ ఒక్క ఓటు కూడా ఆ బాలికకు రాలేదు. చివరికి తన ఓటు కూడా తనకు వేసుకోలేదు. దాదాపు 39 యేళ్ల తర్వాత ఆ బాలిక ఇప్పుడు బ్రిటన్ ప్రధాని రేసులో హాట్ ఫేవరెట్‌గా నిలిచింది. ఆమే లిజ్ ట్రస్! బ్రిటన్ ప్రధాని పదవి నుంచి బోరిస్ జాన్సన్ వైదొలగుతారని తేలగానే ఆయన వారసుడిగా తొలుత వినిపించిన పేరు రిషి సునాక్! కానీ ప్రధాని పదవి కోసం కన్జర్వేటివ్ పార్టీలో పోటీ ముదిరే కొద్దీ సునాక్ మెల్లగా వెనకబడుతూ వస్తున్నారు. తాజాగా రేసులో అందరికంటే ముందు నిలిచిన లిజ్ ట్రస్ ఇప్పుడు ప్రధాని పదవికి దగ్గరవుతున్నారు. పోటీ ముగింపు దశకు చేరేకొద్దీ పరిస్థితులు ఆమెకు అనుకూలంగా మారుతున్నాయి. 1975లో ఆక్స్‌ఫర్డ్‌లో వామపక్ష భావజాలం ఉన్న కుటుంబంలో లిజ్ ట్రస్ జన్మించారు. ఆమె తండ్రి లెక్కల ప్రొఫెసర్ కాగా తల్లి నర్స్. వారి కుటుంబం తర్వాత గ్లాస్గోకు వలసవెళ్లింది. ఆమె చిన్నప్పుడు తల్లితో కలిసి అణ్వాయుధ వ్యతిరేక ఉద్యమంలో పాల్గొంది. అప్పట్లో అమెరికా అణ్వాయుధాలను రాయల్ ఎయిర్‌ఫోర్స్ బేస్‌లో ఉంచాలని నిర్ణయించారు. ఆ తర్వాత రౌండ్‌లో స్కూల్ విద్యాభ్యాసం పూర్తి చేసి ఆక్స్‌ఫర్డ్‌లో చేరారు. అక్కడ ఫిలాసఫీ, పాలిటిక్స్, ఎకనామిక్స్‌ను ఎంపిక చేసుకున్నారు. విద్యార్థి రాజకీయాల్లో లిబరల్ డెమోక్రాట్ల తరఫున చురుగ్గా పాల్గొన్నారు. 1994 లో ఆమె పార్టీలో ప్రసంగిస్తూ రాజరికాన్ని అంతమొందించాలన్నారు. లిబరల్ డెమొక్రాట్లు అందరికీ అవకాశాలు ఇవ్వడాన్ని విశ్వసిస్తారని పేర్కొన్నారు. పాలించడం కోసమే కొందరు పుడతారనే దానిని విశ్వసించబోమని చెప్పారు. ఆ తర్వాత కొన్నేళ్లకే ఆమె కన్జర్వేటివ్ పార్టీకి మారారు. డిగ్రీ తర్వాత ఆమె అకౌంటెంట్‌గా పనిచేశారు. ఆ సమయంలో ఆమె హ్యూ ఓ లియారీని పెళ్లి చేసుకున్నారు. వీరికి ఇద్దరు సంతానం. 2001లో ఎన్నికల్లో కన్జర్వేటివ్ పార్టీ తరఫున ట్రస్ హెమ్స్‌వర్త్ నుంచి ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. మరోసారి 2005 ఎన్నికల్లో కాల్డర్ వ్యాలీలో పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత తొలిసారి ఆగ్నేయ లండన్‌లోని గ్రీన్‌విచ్ నుంచి కౌన్సిలర్‌గా విజయం సాధించారు. 2008లో రైట్ ఆఫ్ సెంటర్ రిఫార్మ్ థింక్‌ట్యాంక్‌లో డిప్యూటీడైరెక్టర్‌గా చేరారు. కన్జర్వేటివ్ పార్టీ నేత డేవిడ్ కేమరూన్ 2010లో జరిగిన ఎన్నికలకు ఆమెను అభ్యర్థిగా ఎంపిక చేశారు. ఆ ఎన్నికలలోల ఆమె నార్‌ఫోక్ నుంచి పోటీ చేయడానికి ఎంపికయ్యార. అక్కడ గెలిచారు. 2012లో విద్యాశాఖ మంత్రి అయ్యారు. ఈ క్రమంలో పాఠశాల సంస్కరణలపై డిప్యూటీ ప్రైమినిస్టర్ నిక్‌తో ఆమె గొడవపడ్డారు. 2014లో ఆమెను ప్రధాని కేమరూన్ తన కేబినెట్‌లో పర్యావరణ శాఖ సెక్రటరీ నియమించారు. బ్రిటన్ చరిత్రలో జరిగిన అత్యంత కీలకమైన బ్రెగ్జిట్‌ను ఆమె తీవ్రంగా వ్యతిరేకించారు. ఐరోపా సమాఖ్యలో కొనసాగడానికే ఆమె మొగ్గుచూపారు. 2016లో ఆమె థెరిసా ప్రభుత్వంలో జస్టిస్ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టారు. బోరిస్ జాన్సన్ ప్రధాని అయ్యాక ఇంటర్నేషనల్ ్ర ట్రేడ్ సెక్రటరీగా లిజ్‌కు బాధ్యతలు అప్పగించారు. ఆ తరువాత బ్రిటన్ విదేశాంగ శాఖ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించారు. అదే సమయంలో ఉక్రెయిన్‌పై రష్యా దాడి చేపట్టింది. లిజ్ ట్రస్ మాస్కోకు వ్యతిరేకంగా బ్రిటన్ తరఫున గళం వినిపించారు. కానీ ఇది ఐరోపాలో తీవ్ర సంక్షోభం కావడంతో ఆమె పాత్రను బోరిస్ ఎక్కువగా పోషించాల్సి వచ్చింది. ఫలితంగా ట్రస్‌కు అనుకున్నంత పేరు రాలేదని చెప్పాలి. కానీ బోరిస్ ప్రధాని పదవి నుంచి వైదొలగుతున్నప్పుడు లిజ్ ట్రస్ పేరు తెరపైకి వచ్చింది. రిషిపై జాన్సన్ గుర్రుగా ఉండటంతో ట్రస్‌కు తెరవెనుక మద్దతునిస్తున్నారు.



# నిన్న సంజయ్‌రౌత్ నేడు భార్య వర్షారౌత్

## సమన్లు జారీచేసిన ఇడి అధికారులు

**న్యూఢిల్లీ,ఆగస్టు 4:** భూలావాదేవీలకు సంబంధించిన కేసులో మనీలాండరింగ్ జరిగిందన్న ఆరోపణలపై శివసేన ఎంపి సంజయ్‌రౌత్‌ను అరెస్టుచేసిన ఇడి అధికారులు తాజాగా ఇపుడు ఆయన సతీమణి వర్షారౌత్‌ను విచారణకు హాజరు కావాలని సమన్లు పంపించారు. ఒక హౌసింగ్ ప్రాజెక్టులో మనీలాండరింగ్ జరిగిందన్న ఆరోపణలపై సంజయ్‌రౌత్‌ను ఇడి అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. అరెస్టు అనంతరం కోర్టుకు హాజరురచగా ఆయన్ను ఈనెల 8వ తేదీవరకూ ఇడి కస్టడీకి అనుమతించారు. అలాగే ఇదే కేసులో సంజయ్‌రౌత్ సతీమణి వర్షారౌత్‌పేరును కూడా దర్యాప్తు అధికారులు పదేపదే వెల్లడించినా ఇప్పటివరకూ ఆమెను విచారించలేదని తేలింది.

నాలుగు నెలలక్రితం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ పాత్రాచాల్ హౌసింగ్ ప్రాజెక్టులో వెయ్యికోట్లం రూపాయల కుంభకోణం జరిగిందని, ముంబయిలోని గోరేగాంవ్‌లో ఈప్రాజెక్టు నడిచిందని అభియోగాలు నమోదు చేసింది. ఇందుకు సంబంధించి వర్షారౌత్‌కు సంబంధించిన 11 కోట్ల విలువైన ఆస్తులను సంజయ్‌రౌత్ అసోసియేట్లకు చెందిన మరో ఇద్దరు అనుయాయుల ఆస్తులను కూడా జప్తుచేసింది. దాదర్‌లో వర్షారౌత్‌కు ఉన్న ఫ్లాట్, ఆలిబాగ్‌లో ఉన్న ఎనిమిది ఫ్లాట్లు జప్తుచేసారు. వీటిని స్వప్న పట్కార్‌తో కలిసి ఆమె అధీనంలో ఉంచుకున్నారు. సంజయ్ రౌత్ సన్నిహితుడు సుజిత్ పాట్కర్ సతీమణి స్వప్న అని దర్యాప్తు అధికారులు తేల్చారు. ఆమె ఈకేసులో సాక్షిగా ఉన్నారు. గతనెలలోనే తనను రేప్‌చేసి చంపేస్తామని బెదిరిస్తున్నారని కూడా ఆమె వెల్లడించింది. అయితే సంజయ్‌రౌత్ వీటన్నింటినీ ఖండించారు. పాత్రాచాల్‌ప్రాజెక్టులో సంజయ్‌రైత్ కుటుంబానికి కోటి రూపాయల వరకూ అక్రమ సొమ్ములు అందాయని, ఈప్రాజెక్టు నిరాఘాటంగా సాగేందుకు ఈ ముడుపులు ముట్టచెప్పారని ఇడి నమోదుచేసింది. అయితే సంజయ్‌రౌత్ తాజాగా తనకు ఎలాంటి వెలుతురులేని గదిలో ఇడి అధికారులు ఉంచారని ఆరోపించారు. అయితే ఇడి అధికారులు మాత్రం తాము సంజయ్‌రౌత్‌ను ఎసి గదిలో ఉంచామని అందువల్లనే ఎలాంటి కిటికీ ఉండదని తెలిపారు. 60 ఏళ్ల సంజయ్‌రౌత్ రాజ్యసభ సభ్యుడు శివసేన అధినేత ఉద్ధవ్‌థాకరేకు అత్యంత సన్నిహితుడు.

ఇడి చర్యలు కేవలం రాజకీయ కక్షలతోనే నడుస్తున్నాయని బిజెపి ఆధ్వర్యంలోని కేంద్రం ఇడిని వాడుకుని ప్రత్యర్థులపై కక్ష తీర్చుకుంటున్నదని ఆరోపించారు.

# ఒక్కరోజులోనే 4.85 లక్షల కేసులు

## ప్రపంచంలో 58.56 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు - 64.28 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా,ఆగస్టు 4:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో ప్రపంచంలో 4.85 లక్షలకేసులు వెలుగులోకి వచ్చాయి. ప్రతి పదిలక్షల జనాభాలో 75,129 మందికి కరోనాసోకి 825 మంది చనిపోతున్నారు. ప్రపంచదేశాల్లో గురువారం నాటికి 58.56 కోట్లమందికి వైరస్‌సోకి 64.28 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 55.61 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.30 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో 21.66 కోట్లమందికి కరోనాసోకి 18.81 లక్షలమంది చనిపోయారు. మరో 9251 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.72 కోట్లవరకూ ఉంటే మరో 75.14 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.11కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.06 లక్షలమంది చనిపోయారు. మరో 9939 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 10.37 కోట్లవరకూ ఉన్నాయి. మరో 58.22 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 17.14 కోట్లమందికి కరోనాసోకి 14.49 లక్షలమంది చనిపోయారు. మరో 12,772 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 16.27 కోట్లవరకూ ఉంటే మరో 72.20 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.24కోట్లమందికి కరోనాసోకి 13.17 చనిపోయారు. మరో 10,565 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 5.97 కోట్లకుపైగా నమోదుకాగా మరో 14.21 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.25 కోట్లకుపైగా కేసులునమోదుకాగా 2.57 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.17 కోట్లమందివరకూ కోలుకోగా మరో 5.70 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. 19 ద్వీపకల్ప దేశాల పరంగాచూస్తే మొత్తం 1.15 కోట్లమందికి కరోనాసోకి వారిలో 17,178 మంది చనిపోయారు. రికవరీలు 1.10 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.80 లక్షల మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. చిన్నదేశాల్లో నాలు గైదు దేశాలు మినహా మిగిలిన అన్నింటా ఐదునుంచి 95లక్షలవరకూ కేసులునమోదయ్యాయి.

మోడీ, అమిత్‌షాలకు

# భయపడే ప్రశ్నేలేదు



పార్లమెంటు ఆవరణలో ఎంపి రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ,ఆగస్టు 4:** ప్రధాని నరేంద్రమోడీకి భయపడేది లేదని, నేషనల్ హెరాల్డ్‌కేసులో ఇడి అధికారుల చర్యలకు జడిసి వెనుకంజవేసే ప్రశ్నేలేదని ఎఐసిసి మాజీ అధ్యక్షుడు వాయనాడు ఎంపి రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. ఇడిఅధికారులు ముందురోజు హెరాల్డ్ హౌస్‌లో ఉన్న యంగ్ ఇండియన్ కార్యాలయాన్ని సీల్‌చేయడం, పార్టీ కార్యాలయం, రాహుల్,సోనియాల నివాసాలముందు పోలీసులు పెద్ద ఎత్తున మొహరించిన సంఘటనలపై రాహుల్ పార్లమెంటు ఆవరణలో మీడియాతోమాట్లాడారు. ఈచర్యలు కేవలం భయభ్రాంతులకు గురిచేసేందుకేనని, ఇలాంటి చర్యలకు భయపడేదిలేదని, అలా అని నరేంద్రమోడీ అంటేఎలాంటి భయంలేదని చివరి వరకూ పోరాడతానని ఆయన అన్నారు. కాంగ్రెస్ అధీనంలోని నేషనల్ హెరాల్డ్ కార్యాలయం యంగ్ ఇండియాను ఇడి సీల్‌చేసిన తర్వాత మొట్టమొదటిసారిగా ఆయన మీడియా ముందుకువచ్చారు. వారేంచేయదలుచుకున్నారో చేసుకోవచ్చు. అదేమి పెద్ద చర్చకాదు. దేశసుస్థిరత, ప్రజాస్వామ్యపరిరక్షణకు మా కృషి కొనసాగుతూనే ఉంటుంది. శాంతిసామరస్య వాతావరణం ఏర్పాటుకే మా పోరాటం ఉంటుందని, తమకు వ్యతిరేకంగా ఏంచేయాలనుకున్నా చేసుకోనివ్వండి అంటూ ఆయన స్పష్టంచేసారు. వాస్తవాలకు సంకెళ్లు అడ్డంకులు వేయలేమని మీకిష్టం అయింది చేసుకోండి. నేనేమీ ప్రధానికి భయపడను. దేశశ్రేయస్సుకోసమే నేను పనిచేస్తా అని రాహుల్ ప్రకటించారు. ఒత్తిడి పెంచడంద్వారా తమను మౌనంగా ఉంచాలని చూస్తోందని, తమ వాణి వినిపిస్తూనే ఉంటామని, నరేంద్రమోడీ, అమిత్‌షాలకు వ్యతిరేకంగా తాము పనిచేస్తామని ప్రజాస్వామ్యవ్యతిరేక చర్యలను ఎండగడుతూనే ఉంటామని ఆయన అన్నారు. చట్టంనుంచి తప్పించుకోలేరన్న బిజెపి ప్రశ్నలపై ఆయన స్పందిస్తూ ఎవరు పరారయ్యారని, తామెప్పుడూ సిద్ధంగానే ఉన్నామని, చర్చించాలి రమ్మంటే వారే పరారవుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌పార్టీసభ్యులు ఉభయసభల్లోను ఇడి చర్యలపై ప్రశ్నలు లేవనెత్తారు. కొందరుసభ్యులు వాయిదా తీర్మానం నోటీసులు కూడా ఇచ్చారు. అయితే వీటిని ఛైర్మన్ అనుమతించలేదు.

# నామినేటెడ్ రాజ్యసభ ఎంపిల హాజరు కూడా తక్కువే!

**న్యూఢిల్లీ,ఆగస్టు 4:** రాజ్యసభకు నామినేట్ అయిన ఎంపిల్లో హాజరు కూడా అంతంతమాత్రంగానే ఉన్నట్లు తేలింది. గతనెలలోనే రాష్ట్రపతి ప్రముఖులును రాజ్యసభకు నామినేట్‌చేసారు. వారిలో పిటి ఉష, ఇళయరాజా, వీరేంద్ర హెగ్గడే, వి.విజయేంద్రప్రసాద్‌లు కూడా ఉన్నారు. సాహిత్యం, సైన్స్, కళలు, సామాజికసేవల్లో విస్తృతంగా పనిచేసిన వారి సేవలను గుర్తించి వారిని ఎంపిలుగా నామినేట్‌చేస్తారు. ఈసారి దక్షిణభారత్‌కు మోడీ ప్రాధాన్యతనిచ్చి నలుగురిని నామినేట్‌చేసిన సంగతి తెలిసిందే. వీరితోపాటు మొత్తం రాజ్యసభకు నామినేట్ అయిన సభ్యుల హాజరును చూస్తే జాతీయ సగటుకంటే తక్కువగా ఉంది. అఈందరు రాజ్యసభ సభ్యుల హాజరు 2009రనుంచి 79శాతంగా ఉంది. వీరిలో 20 నామినేటెడ్ రాజ్యసభ సభ్యుల హాజరుచూస్తే 79శాతంకంటే తక్కువగానే ఉంది. నటి రేఖ ఐదుశాతం, క్రికెటర్ సచిన్ టెండూల్కర్ ఎనిమిదిశాతం, మాజీ ఛీఫ్‌జస్టిస్ రంజన్‌గగోయ్ 25శాతంమాత్రమే హాజరయ్యారు. ఆరుగురు నామినేట్ అయిన ఎంపిలు 50శాతం కంటే తక్కువ హాజరు ఉన్నట్లు రాజ్యసభ సచివాలయ గణాంకాలు స్పష్టంచేస్తున్నాయి.

# బిజెపి తీర్థం పుచ్చుకున్న బిష్ణోయ్ దంపతులు



**ఛండీఘర్,ఆగస్టు 4:** హర్యానా కాంగ్రెస్‌నేత కుల్‌దీప్ బిష్ణోయ్ ఆయన సతీమణి రేణుకా బిష్ణోయ్‌లు భారతీయ జనతాపార్టీలో చేరారు. ఢిల్లీలో ఆయన కేంద్ర మంత్రి షెకావత్, హర్యానా సిఎం మనోహర్‌లాల్ ఖట్టర్‌ల సమక్షంలో బిజెపి సభ్యత్వం తీసుకున్నారు. హర్యానా అసెంబ్లీలో ఎమ్మెల్యేగాను, పార్టీ సభ్యత్వానికి కూడా ఆయన రాజీనామాచేసారు. నాలుపర్యాయాలు కాంగ్రెస్ ఎమ్మెల్యేగాను, రెండుపర్యాయాలు ఎంపిగాను బిష్ణోయ్ పనిచేసారు. భారతదేశ అత్యుత్తమ ప్రధానుల్లో నరేంద్రమోడీ ఒకరని ఆయన కొనియాడారు. ముఖ్యమంత్రిగా మనోహర్‌లాల్‌ఖట్టర్ తన ఎనిమిదేళ్ల కాలంలో ఎలాంటి మచ్చలేనిముఖ్యమంత్రిగా కొనసాగారని అన్నారు. ఇటీవలి రాజ్యసభ ఎన్నికల్లో బిజెపికి ఓటువేసారని కాంగ్రెస్ పార్టీ ఆయనపై వేటు వేయడంతో బిష్ణోయ్ తన వైఖరిని మార్చుకుని బిజెపికి మారారని తెలుస్తోంది. ఆయనతో బిజెపిలో చేరిన రేణుక కూడా మాజీ ఎమ్మెల్యే. ఎప్పటినుంచో బిజెపిలో చేరాలని భావిస్తున్నానని, కాంగ్రెస్‌పార్టీకి గడ్డురోజులేనని ఇకరానున్న కాలంలో మనుగడ కష్టం అవుతుందని అందువల్లనే తన మనుగడ రాజకీయ భవిష్యత్తు దృష్ట్యా తాను బిజెపిలో చేరాలని భావించినట్లు తెలిపారు. బిష్ణోయ్ ఒకప్పుడు హర్యానా మాజీ సిఎం స్థాపించిన హర్యానా జన్‌హిత్‌పార్టీని కూడా పర్యవేక్షించారు. రాష్ట్రముఖ్యమంత్రి భజన్‌లాల్ బిష్ణోయ్‌తండ్రి. మూడేళ్లపాటు బిజెపితో పొత్తులు నడిచాయి. ఆ తర్వాత 2014అసెంబ్లీ ఎన్నికలకుముందు వాటిని రద్దుచేసుకున్నారు. రాజస్థాన్‌లోని బిష్ణోయ్ కులస్తుల్లో కుల్‌దీప్‌కు మంచి పట్టు ఉంది.

5-8Pg6exHMNWJQE:Layout 1 8/5/22 12:25 AM Page 1



# దారి దోపిడి ముఠా అరెస్టు

## 11 లక్షల రూపాయలు స్వాధీనం: ఎస్పీ రిశాంత్‌రెడ్డి

**చిత్తూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త:** గంగాధరనెల్లూరు మండలం కాళేపల్లి సమీపంలో ఈ నెల 1వ తేదీ జరిగిన దారి దోపిడి కేసును పోలీసులు ఛేధించారు. ఈ కేసులో 9 మంది నిందితులను పోలీసులు అరెస్టు చేసి వారి నుండి 11 లక్షల రూపాయలను స్వాధీనం చేసుకొన్నారు. ఎస్పీ రిశాంత్‌రెడ్డి



గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఆగస్టు 1వ తేదీ ఉదయం జిడినెల్లూరు మండల కాళేపల్లి గ్రామ సమీపంలో చిత్తూరు-తచ్చూరు సిక్స్ లేన్ హైవే రోడ్డు నిర్మాణ పనులు నిర్వహిస్తున్న కెసిసి కన్‌స్ట్రక్షన్ కంపెనీ పిఆర్‌ఓ జాన్సన్ వెళ్తుండగా కొంతమంది దారి దోపిడి దొంగలు జాన్సన్‌పై దాడి చేసి అతని నుండి 12 లక్షల రూపాయలు దోచుకొన్నారన్నారు. జాన్సన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిడినెల్లూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారన్నారు. ఈ కేసు ఛేధనపై ప్రత్యేక దృష్టి సారించాలని తాను ఆదేశించడంతో చిత్తూరు నగర డిఎస్పీ సుధాకర్‌రెడ్డి పర్యవేక్షణలో చిత్తూరు రూరల్ ఈస్ట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ బాలయ్య, జిడినెల్లూరు ఎస్ఐ శ్రీనివాసులు, తాలుకా ఎస్ఐ రామకృష్ణలతో పాటు ఐడి పార్టీ సిబ్బంది రాజ్‌కుమార్, సుధాకర్, ఇతర సిబ్బంది కేసు ఛేధనకు రంగంలోకి దిగారన్నారు. ఈ క్రమంలో తిరుపతి-బెంగళూరు హైవే రోడ్డులో చెర్లోపల్లి గ్రామంకు ఎదురుగా వున్న నెమలికొండ సుబ్రమణ్యంస్వామి గుడి ఎదురుగా వున్న రోడ్డుపై గురువారం తెల్లవారుజాము 8 మంది మగ వ్యక్తులు, ఒక ఆడమనిషి నిలబడి వుండగా ఆ సమయంలో అటువైపు వెళ్ళిన పోలీసు వాహనాలను చూసి పారిపోవడానికి ప్రయత్నించారన్నారు. వీరిపై అనుమానించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని విచారించగా జిడినెల్లూరు మండలం కాళేపల్లి గ్రామ సమీపంలో ఆగస్టు 1వ తేదీ తెల్లవారుజాము దారి దోపిడికి పాల్పడిన వారుగా పోలీసులు నిర్ధారించారు. ఈ కేసులో ప్రథమ నిందితుడు భరత్ తన తల్లిదండ్రులు తేజశ్రీ, పరందామ నాయుడులు, స్నేహితులు రూపేష్, సాయిలతో ఒక ముఠాగా ఏర్పడినట్లు తెలిపారు. కెసిసి కంపెనీ కారు డ్రైవర్ విక్రమ్ కెసిసి కంపెనీ కన్‌స్ట్రక్షన్ పిఆర్‌ఓ జాన్సన్ చేసే నగదు లావాదేవిలను తెలుసుకొన్నారు.

పిఆర్‌ఓ జాన్సన్ నుండి నగదు దోపిడి చేయడానికి రూపేష్ అతని అనుచరులు పట్నం పవన్, సందీప్‌లను ఏర్పాటు చేసి సాయి అతని అనుచరుడు ధనరాజ్‌ను ఏర్పాటు చేసి పక్కా వ్యూహంను పిఆర్‌ఓ జాన్సన్‌ను అడ్డగించి అతని నుండి 12 లక్షల రూపాయలు తస్కరించారన్నారు. భరత్ తల్లిదండ్రులైన తేజశ్రీ, పరందామల దిశా నిర్ధేశం మేరకే ఈ దోపిడికి పాల్పడినట్లు నిందితులు పోలీసుల విచారణలో అంగీకరించారన్నారు.

ఈ మేరకు పోలీసులకు అందిన పక్కా సమాచారంతో దారి దోపిడికి పాల్పడిన 9 మంది నిందితులను అరెస్టు చేయడంతో పాటు వారి నుండి 11 లక్షల రూపాయల నగదుతో పాటు ఒక కారు, రెండు ద్విచక్ర వాహనాలు, నేరానికి ఉపయోగించిన నాలుగు ఇనుపరాడ్లు, నాలుగు కర్రలను పోలీసులు స్వాధీనం చేసుకొన్నారన్నారు.

ఈ కేసులో చిత్తూరు కొంగారెడ్డిపల్లి సులేమాన్ స్ట్రీట్‌కు చెందిన ప్రధాన నిందితుడైన ఎం.భరత్(19), పెనుమూరు మండలం గొల్లపల్లి గ్రామంకు చెందిన కె.విక్రమ్(23), చిత్తూరు కొంగారెడ్డిపల్లికి చెందిన రూపేష్, సాయి, పరందామనాయుడు, తేజశ్రీ, ధనరాజ్, సందీప్, తవణంపల్లి మండలం పట్నం పోస్టుకు చెందిన జి.పవన్‌కుమార్, యాదమరి మండలం వేపనలిపల్లికి చెందిన ఎ.చరణ్‌రాజు, ఎ.లవకుమార్, చిత్తూరు కొంగారెడ్డిపల్లి మురుగానిపల్లికి చెందిన కె.పవన్‌కుమార్, కొంగారెడ్డిపల్లి వెంకటేశ్వరకాలనీకి చెందిన వి.కృష్ణలను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.




# కాణిపాకంలో వైభవంగా నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠ

**కాణిపాకం, ఆగస్టు 4 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న నూతన ధ్వజస్థంభం ప్రతిష్ట గురువారం అత్యంత వైభవోపేతంగా జరిగింది. ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబుల ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్.బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాణిపాకం ఆలయంలో పెరుగుతున్న భక్తుల రద్దీ దృష్ట్యా సుమారు 10 కోట్లు రూపాయల వ్యయ అంచనాలతో ప్రవాస భారతీయుడైన విజయవాడకు చెందిన ఐకా రవి, గుత్తికొండ శ్రీనివాస్ అనే దాతల సహకారంతో ఆలయ పునర్నిర్మాణం చేపట్టి పూర్తి చేసిన విషయం విధితమే. అలాగే దాతలు బెంగుళూరుకు చెందిన రమణారెడ్డి సుమారు 7.50 లక్షల రూపాయల వ్యయంతో నూతన ధ్వజస్థంభంకు టేకు కొయ్యను అందిస్తుండగా సుమారు 2.70 కోట్లు రూపాయలను ధ్వజస్థంభంకు బంగారు తాపడం వేయడానికి హైదరాబాద్‌కు చెందిన మణి కుటుంబీకులు అందిస్తున్నారు. ఈమేరకు గురువారం ఉదయం నూతన ధ్వజస్థంభం ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో ఆలయ ప్రధాన ఆర్చకులు ధర్మేశ్వర్‌గురుకల్ ఆధ్వర్యంలో రుత్వికులు, వేదపండితులు శాస్త్రోక్తంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హోమ గుండం వద్ద ప్రత్యేకహోమాలు నిర్వహించారు. ఈమేరకు ఉదయం 8 గంటల నుండి అన్వేటిమండపంలో గణపతిహోమం, పుణ్యాహావాచనం, వాస్తుశాంతి, పరియఖీకరణ అనంతరం శుభ కన్యాలగ్నమందు యంత్ర ప్రతిష్ట గావించారు. అలాగే దీక్షాహోమం , పూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే ధ్వజస్థంభం ప్రతిష్ట కోసం ఏర్పాటు చేసిన గోతిలో నవరత్నాలు, నవదాన్యాలు, పంచలోహాలు, పాదరసంలను వేసి అప్పటికే సిద్దంగా వుంచిన నూతన ధ్వజస్థంభంను ప్రత్యేక భారీ క్రేన్‌ద్వారా ఆలయంలోని అన్వేటిమండపంలో ప్రతిష్ట గావించారు. అనంతరం అర్చకులు హోమగుండంలోని ప్రత్యేక కలశాలలోని పవిత్రజలంతో అభిషేకించి ప్రత్యేకపూజలు చేసి ధూపదీప నైవేద్యాలను సమర్పించారు. అలాగే భక్తులు తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్.బాబు, ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబు, రాష్ట్ర స్థపతి పరమేశ్వరప్ప, ఈఈ వెంకట నారాయణ, ఏసీ కస్తూరి, ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, సూపరెండెంట్‌లు కోదండపాణి, శ్రీధర్‌బాబు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాబు, రమేష్, స్థానిక సర్పంచ్ కెఎస్.శాంతిసాగర్‌రెడ్డి, ఉభయదారుల కమిటీ ఛైర్మన్ ఈశ్వర్‌బాబు,దాతలు రమణారెడ్డి, మణి కుటుంబీకులు, ఆలయ ఉభయదారులు, భక్తులు పాల్గొన్నారు. ఇదిలా వుండగా క్రేన్‌లో సాంకేతిక కారణాల వల్ల ధ్వజస్థంభం ప్రతిష్ట సుమారు గంటన్నర పాటు ఆలస్యమైంది. ఎట్టకేలకు కార్యక్రమం దిగ్విజయంగా పూర్తయింది.

# శ్రీశైలం నుండి సాగిపోతున్న కృష్ణమ్మ

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు04,ప్రభాతవార్త:** శ్రీశైలం రిజర్వాయర్‌కు వరద ప్రవాహం మరింత పుంజుకోవడంతో జలశయం గరిష్టస్థాయి నీటినిల్వలకు మించి డ్యాంకు వచ్చిచేరుతుండడంతో కృష్ణమ్మ పరవళ్ల త్రొక్కుతూ శ్రీశైలం డ్యాం నుండి వడివడిగా ముందుకు సాగిపోతుంది.ఈ నేపథ్యంలోనే ఎగువ ఉన్నా జలశయాల నుండి వచ్చిచేరుతున్న నీటిని జలవనరులశాఖ అధికారులు అంచనాలు వేస్తు అప్రమత్తంగా ఉన్నారు.కాగా వరద నీరు అత్యదిక క్యూసెక్కులు చేరడంతో డ్యాం జలకళను సంతరించుకోని నిండుకుండాల తోనికిసులాడుతుంది.ఈక్రమంలోనే శ్రీశైలంకు బారిగా వరద నీటి చేరికలు వచ్చిచేరుతుండడంతో అదికారులు శ్రీశైలం రెడియల్ ఒక క్రస్ట్‌గేటును 10 అడుగుల ఎత్తుమేరకు తేరచి దిగువ సాగర్‌కు నీటిని విడుదల చేయడం జరుగుతుంది.గత నెల జులై మాసంలో 22 వ తేదిన శ్రీశైలం



రిజర్వయర్‌కు వరద నీటి ప్రవాహం పెరగడంతో ఏపి జలవనరులశాఖ మంత్రివర్యులు అంబటి రాంబాబు,శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి,నంధ్యాల జిల్లా ఏంపి పోచాబ్రహ్మానందరెడ్డి,నంద్యాల జిల్లా సర్వోన్నతాదికారి మంజిరి జిలానీ,శ్రీశైలందేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్నలు సంయుక్తంగా కలసి శాస్త్రోక్తంగా గంగమ్మకు పూజలు నిర్వహించి తదనంతరం మూడు రెడియల్ క్రస్ట్‌గేట్లను తెరచి నీటిని విడుదల చేసారు.ఈక్రమంలోనే మూడు రోజులపాటు అదికారులు నీటిని గేట్ల ద్వారా దిగువకు విడుదల చేయడం జరిగింది.అదే విధంగా ఎగువ నుండి డ్యాంకు వరద నీరు తగ్గడంతో ఎట్టకేలకు జులై 25 వ తేదిన గేట్లను మూసివేశారు.కాగా డ్యాం నీటినిల్వలు మరోమారు పెరగడంతో రెండవ సారి శ్రీశైలం రెడియల్ ఒక క్రస్ట్‌గేటును తెరచి ఒక్క స్పిల్‌వే గుండా దిగువ సాగర్‌కు 27,662 క్యూసెక్కుల నీటిని దిగువ విడుదల చేయడం జరుగుతుంది.ఈక్రమంలోనే శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల గేట్లను తేరచి 40,670 క్యూసెక్కుల నీరు,విద్యుత్ ఉత్పత్తి ద్వారా 41,222 క్యూసెక్కుల నీరు,సుంకేసుల నుండి 1,16,062 క్యూసెక్కుల,హంద్రీ నుండి 250 క్యూసెక్కుల నీరు, మొత్తం 1,98,204 క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చి చేరుకుంది.కాగా శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా ఉంటుంది.ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వయర్ గురువారం సాయంత్రం 6 గంటల సమయానికి నీటిమట్టం 884.10 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 210.5133 టియంసిలుగా నమొదు అయింది.అదే విధంగా వచ్చిచేరుతున్న వరద నీటి ప్రవాహంతో తెలంగాణా రాష్ట్రం ఎడమ గట్టు జలవిధ్యుత్ కేంద్రాల్లో టి.ఎస్.జెన్-కో అదికారులు విధ్యుత్ ఉత్పత్తిని కోనసాగిస్తు ఉత్పత్తి అనంతరం దిగువకు 31,784 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.అదే విధంగా శ్రీశైలం కుడిగట్టు జలవిధ్యుత్ కేంద్రంలో ఉత్పత్తి చేస్తు 32,237 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.కాగా శ్రీశైలం డ్యాంకు ఇదే విధంగా బారిగా వరద నీరు వచ్చిచేరుతుంటే జలశయం అదికారులు గేట్ల సంఖ్యాను కూడా పెంచే అవకాశాలు ఉన్నాయి.



# పేదల సంక్షేమంపై చిత్తశుద్ధిలేని వైఎస్సార్సీ

## ఎస్సీ,ఎస్టీలను నిర్వీర్యం చేసే చర్యలు : బిజెపి జాతీయనేత సత్యకుమార్

**సచివాలయం, ఆగష్టు 4, ప్రభాతవార్త :** పేదల సంక్షేమంపై కనీసం చిత్తశుద్ధిలేని ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో అధికారం చెలాయించడం దురదృష్టకరమని భాజపా జాతీయ కార్యదర్శి సత్యకుమార్ తెలిపారు.గురువారం మనం మన అమరావతి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర భాజపా నాయకులతో కలసి తుళ్ళూరులోని సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 3ఏళ్ళుగా ఎస్సీ,ఎస్టీ,బిసీలను నిర్వీర్యం చేస్తూ ప్రభుత్వ ఆదాయాన్ని పక్కదారి మళ్ళిస్తూ చర్యలు చేపడుతున్నారని విమర్శించారు.భాజపా ప్రభుత్వం పేదలపట్ల రైతుల పట్ల నిజాయితీగా ఉంటుందని వారి ఆశయాలకోసం పనిచేస్తుందని తెలిపారు.ఢిల్లీలో రైతుల దీక్షలకు కేంద్రం వారి ఆశయాలకు విలువనిచ్చి కొన్ని పారదర్శక నిర్ణయాలు తీసు కొందని అదే ఈ రాష్ట్రంలో అసలు పట్టించుకోని పరిస్థితి 2ఏళ్ళుగా చూస్తున్నామని వివరించారు. అందుకే కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రపార్టీ నిర్ణయాల కనుగుణంగా మనం మన అమరావతి కార్యక్రమం తలపెట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు అధికారం ఉందని ఇష్టానురాజ్యంగా రైతులు,పేదలను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చెప్పేవిషయాలకు చేసే పనులకు పొంతన లేదని దీన్ని రాష్ట్ర ప్రజలు గుర్తుంచు కోవాలన్నారు. రాష్ట్రంలోని పేదల కోసం సొంతింటి కల నెరవేర్చేందుకు 4లక్షల టిడ్కో గృహాలకు కేంద్రం నిధులిస్తే రాష్ట్ర ప్రభుత్వం 3ఏళ్ళుగా ఆ గృహాలను పేదలకు ఇవ్వకుండా మోసం చేస్తున్నారన్నారు. అదేవిధంగా రాజధాని లోని అసైన్డ్ రైతులకు కౌలు చెల్లింపులు నిలిపివేయడం అసైన్డ్ భూములకు రైతులతో పాటు సమాన ప్యాకేజి ఇస్తామని వాగ్దానం చేసి మోసం చేసారన్నారు. నాయకులు కన్నా, కామినేని శ్రీనివాస్,జిల్లా నాయకులు,అమరావతి రైతులు పాల్గొన్నారు.

# అనంతలో కుమ్మరించిన వర్షం

## ప్రవహిస్తున్న పెన్నా, చిత్రావతి నదులు - పేరూరు డ్యాం గేట్లు ఎత్తివేత

**అనంతపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురంజిల్లాలో గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలతో వంకలు, వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. గురువారం రోజు ఉమ్మడి అనంతపురం జిల్లాలో వర్షాలతోపాటు ఎగువప్రాంతమైన కర్ణాటకలో వర్షాలురావడంతో పెన్నానది, చిత్రావతి నదులు కూడా పొంగిప్రవహిస్తున్నాయి. పెన్నానదిపై నిర్మించిన చాగల్లు జలాశయం నీటితో నిండటంతో బుధవారం రోజు తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి గేట్లు ఎత్తి నీటిని కిందికి వదిలారు. చాగల్లు రిజర్వాయర్‌లోకి 1000 క్యూసెక్కుల నీరు వస్తుండగా ఒక గేటు తెరిచి 2వేలక్యూసెక్కుల నీటిని పెన్నా నదిలోకి వదులు తున్నారు. వర్షం తగ్గితే.. 2000 క్యూసెక్కుల బదులు 1000 క్యూసెక్కుల నీటిని కిందికి వదలాలన్నారు. ఇదే సమయంలో రామగిరి మండలం పేరూరురిజర్వాయర్ కూడా నీటితో నిండింది. కర్ణాటకలో భారీ వర్షాలు రావడంతో పేరూరు ప్రాజెక్టు గేట్లను కూడా గురువారం రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి గేట్లు ఎత్తి నీటిని కిందికి వదిలారు. పేరూరుడ్యాం నీటితో నిండటంతో రైతుల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య గంగపూజ నిర్వహించారు. ఈ విధంగా పెన్నానది, చిత్రవతి నదులు నీటితో పారుతుండటం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వర్షపాత వివరాలు పరిశీలిస్తే.. గురువారం రోజు పెనుకొండలో 77.8, పుట్టపర్తిలో 72.6, నల్లమాడలో 69, అమడగూరులో 47, శింగనమలలో 46, ముదిగుబ్బఓ 44.6, పరిగిలో 40.4, బుక్కపట్నంలో 37.4, నంబులపూలకుంటలో 35.2, ఓడిసిలో 32.8, కదిరిలో 31.2, కొత్తచెరువులో 26.4, రొద్దంలో 24.6, గుడిబండలో 23.8, రామగిరిలో 23.2



మి.మీ వర్షం పడింది. కూడేరులో 44.2, కంబదూరులో 37.4, కణేకల్లు 27.2, శింగనమలలో 25, ఆత్మకూరులో 24, శెట్టూరు 18.4 మి.మీ వర్షం కురిసింది. ఈ విధంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఓ మోస్తారు భారీ వర్షాలు వివిధ మ ండలాల్లో కురిశాయి.

# మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తే సిఎం జగన్ సహించరు : సజ్జల

**విజయవాడ,ఆగస్టు 4,ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మహిళా పక్షపాతని ఏపీ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు.మహిళ పట్ల అనుచితంగా ప్రవర్తించిన వారు ఎవ్వరైనా సరే ఎంత మాత్రం ఉపేక్షించే స్థితిలో ప్రభుత్వం లేదన్నారు.ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఎంపీ గోరంట్ల మాధవ్‌పై వచ్చిన ఆరోపణలపై సజ్జల స్పందించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ మాధవ్‌పై వచ్చిన ఆరోపణలు,వైరల్ అవుతున్న వీడియోలు గురించి ప్రశ్నించడం జరిగిందన్నారు.అవన్నీ నిరాధారాలని, వాస్తవం కాదని తెలిపారన్నారు.ఈ వ్యవహారంపై ఆయన పోలీసు కేసు పెట్టినట్లు చెప్పారన్నారు. వాస్తవాలు తెలియాల్సి వుందన్నారు. ఈ విషయాన్ని తీవ్రంగానే పార్టీ, ప్రభుత్వం పరిగణిస్తాయన్నారు. వాస్తవాలు తెలుసుకునే దిశలో కార్యచరణ అమలవుతుందన్నారు. ఒక వేళ నిజంగా గోర్లంట్ల తప్పు చేసి ఉంటే చర్యలు తీసుకుంటామన్నారు. నకిలీ వీడియోలు,ఆడియోలు రూపొందించి వ్యక్తులను అల్లరి చేయాలని చూడటం. ఇతర విష ప్రచారం చేయడం విపక్షాలకు, వాటి అనుకూల మాధ్యమాలకు సర్వ సాధారణంగా మారిందన్నారు.ప్రభుత్వం మహిళల ఆత్మగౌరవ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రాష్ట్రంలో విలువలతో పనిచేస్తున్న పార్టీ తమదన్నారు.

# కుటుంబంపై పిడుగు పాటు

## ఒకరి మృతి, ఇద్దరికి తీవ్రగాయాలు

**డోన్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** డోన్ మండలంలోని కొండప్రాంత గ్రామమైన వలసలలో గురువారం సాయంత్రం పిడుగుపాటుకు ఒక కుటుంబంలో విషాదఛాయలు నెలకొన్నాయి. ఒకటే కుటుంబానికి చెందిన చిన్న పూజిత అనే 19ఏళ్ళ మహిళ తీరని షాక్‌కు గురై చికిత్సకు తరలించేలోగా మృతిచెందారు. అదే కుటుంబానికి చెందిన చిన్న వెంకటేశ్వర్లు, ఆయన భార్య లక్ష్మిదేవికి తీవ్రగాయాలై అపస్మారిక స్థితిలోకి వెళ్లిపోయారు. మెరుగైన వైద్యంకోసం డోన్‌లో ప్రాథమిక చికిత్సచేసిన అనంతరం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వివరాల్లోకి వెళ్తే... చీకటి పడే సమయంలో పొలంపని ముగించుకుని ఇంటికి వెళ్దామని అనుకుంటుండగా ఉరుములు, మెరుపులతో వర్షం రావడంతో వర్షం తాకిడిని తట్టుకోలేక చెట్టు కిందకు దాక్కునేందుకు అందరూ కలసి వెళ్లారు. ఉన్నఫలంగా ఒక్కసారిగా చెట్టుపై పిడుగు (విద్యుత్ వలయం)భూమిని తాకడంతో అక్కడ దాక్కునవారంతా షాక్‌కు గురయ్యారు. చికిత్సకోసం డోన్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి వైద్యం అందించేలోగా పూజిత మృతిచెందినట్లుగా డాక్టర్లు దృవీకరించారు. గాయపడ్డ వెంకటేశ్వర్లు,



గాయపడి చికిత్సపొందుతున్న వెంకటేశ్వర్లును పరామర్శిస్తున్న టిడిపి నేతలు

ఆయన భార్య లక్ష్మిదేవిల పరిస్థితి విషమంగా వుండటంతో కర్నూలు వైద్యశాలకు తరలించారు. పిడుగుపాటుకు మృతిచెందిన పూజితకు గత మే నెలలో వివాహం జరిగింది. డోన్ మండలంలోని దర్మారం గ్రామానికి చెందిన పూజితను రెన్నెళ్ళక్రితం వలసలలోని చిన్నవెంకటేశ్వర్లు కుమారుడికి ఇచ్చి వివాహం జరిపారు. కేవలం రెండు నెలల వ్యవదిలోనే ఆమె మృత్యుఒడికి చేరడంతో భర్తతోపాటు పుట్టినిల్లు దర్మారంకు చెందిన తల్లిదండ్రులు పడుతున్న వేదలన చూపరుల హృదయాలను కలచివేసింది. పరామర్శించిన దేశం నేతలు: గాయపడ్డ చిన్నలచ్చి వెంకటేశ్వర్లు, ఆయన భార్య లక్ష్మిదేవిలు డోన్ ప్రభుత్వ వైద్యశాలలో ప్రాథమిక చికిత్సను చేసారు. విషయం తెలిసిన వెంటనే వలసల గ్రామానికి చెందిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి మాజీ జడ్పీటిసి వలసల రామక్రిష్ణతోపాటు టిడిపి మండల అధ్యక్షులు సలీంద్ర వెంకటేశ్వర్లు, తెలుగుయువత డోన్ నియోజకవర్గ అద్యక్షులు గార్లదిన్నె సుదాకర్ తదితరులు వైద్యశాలకు వెళ్లి గాయపడ్డ వారిని పరామర్శించారు.



# ఖాళీల భర్తీ ప్రస్తావన తీసుకురావద్దు!

## - కార్మిక సంఘాల ప్రతినిధులతో రైల్వేపిసిపిఒ

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 04 ప్రభాతవార్త:** ఖాళీల భర్తీ అంశం గురించి ప్రస్తావించకుండా, కార్మికులకు సంబంధించిన ఇతర సమస్యలు, అంశాలపై చర్చిద్దామని దక్షిణ మధ్య రైల్వేప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ రాజీవ్ కిషోర్ కార్మిక సంఘాల ప్రతినిధులకు సూచించారు. అధికారిక పర్యటన నిమిత్తం గురువారం గుంతకల్లు రైల్వే డివిజన్‌కు విచ్చేసిన ఆయన డిఆర్‌ఎం కెవి.రమణారెడ్డి, ఎడిఆర్‌ఎం కె.సూర్యనారాయణ, సీనియర్ డిపిఓ అనురాగ్ వాద్వా, సంబంధిత అధికారులతో సమావేశమై సిబ్బంది సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి, రైల్వేకార్మికులకు చట్టబద్దంగా, న్యాయంగా రావాల్సిన ఫలాలను అలసత్వం వహించక తక్షణం కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖాళీల భర్తీ అంశం తమ పరిధిలో లేదని పేర్కొంటూ, ఇతర అంశాలపై చర్చించి పలు సలహా సూచనలుచేశారు. అనంతరం ఆయన కార్మిక, సిబ్బంది విభాగంలో విస్తృత తనిఖీలు చేశారు. సమావేశంలో డిపిఓ సయ్యద్ నూర్ ఉల్ హక్, ఎపిఓలు,కిషోర్‌కుమార్, సెల్వకుమార్, పర్సనల్ బ్రాంచ్ సిబ్బంది, కార్మిక సంఘాల ప్రతినిధులు ఎస్.విజయకుమార్, శ్రీనివాస్‌శర్మ, మస్తాన్, వలీ, కె.ఎండి గౌస్, మహిళా ప్రతినిధులు అశ్విని, సుశీల, రాధ, కె.ప్రభాకర్, మల్లికార్జున, రాజ్‌కుమార్‌లతోపాటు స్థానిక బ్రాంచిలకు చెందిన సంబంధిత కార్మిక సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న కుటుంబం వచ్చిందంటే పుష్కలంగా వర్షాలు

## - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

## - పేరూరు డ్యాం గేట్లు ఎత్తి దిగువ ప్రాంతానికి నీళ్లు వదిలిన ఎమ్మెల్యే

**అనంతపురం, ఆగస్టు 4 ప్రభాతవార్తబ్యూరో:** పేరూరు డ్యాంకు నీరు తీసుకొస్తామని 2009లో రాప్తాడులో జరిగిన సభలో దివంగతవైఎస్ రాజశేఖర్‌రెడ్డి మాట ఇచ్చారు. ఆఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో నీళ్ల తీసుకొచ్చామని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. గురువారం రామగిరి మండలం పేరూరు డ్యాం నుంచి దిగువ ప్రాంతానికి నీళ్ల వదలడానికి ఎమ్మెల్యే గేట్లు ఎత్తారు. ముందుగా డ్యాంలో గంగపూజ చేశారు. అనంతరం



ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేరూరు డ్యాంకు నీళ్ల తీసుకురావడం కోసం భగీరథ ప్రయత్నం జరిగితే భగవంతుడు ఆశీర్వదించాడన్నారు. డ్యాంకు నీరు రావడంతో రాజన్న కల నెరవేరిందన్నారు. హంద్రీనీవా నీళ్ల తురకలాపట్నం వద్ద వదిలి అక్కడి నుంచి పెన్నానది కాలువల ద్వారా 2020 నుంచి వరుసగా మూడేళ్ల డ్యాంకు నీళ్ల తీసుకొచ్చామన్నారు. పై నుంచి దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి ఆశీర్వాదం ఉంది కాబట్టే ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు పుష్కరలంగా పడుతున్నాయన్నారు. కర్ణాటక ప్రాంతంలో వర్షాలు భాగా కురుస్తుండటంతో నాగలపుడక మీదుగా పేరూరు డ్యాంకు నీళ్ల చేరుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. డ్యాం దాదాపు నిండిపోయిందన్నారు. 12 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. చరిత్రలో ఎన్నడూ కూడా రెండు రోజుల్లో పేరూరు డ్యాం నిండేంత నీళ్ల రాలేదన్నారు. నాగల మడక డ్యాం వద్ద 13 వేల క్యూసెక్కుల ఔట్ చూపిస్తోందన్నారు. జయమంగిరినది పినాకిని నదితో కలిసిందన్నారు. హగరి చెరువు మరువ పారుతోందన్నారు. రొద్దం బ్రిడ్జిపై నీళ్లు పోతున్నాయన్నారు. నాగలమడక చెక్ డ్యాం మీద నాలుగు అడుగుల మేర ఫ్లో అవుతోందన్నారు. కనీసం రెండు టీఎంసీల నీళ్ల పేరూరు డ్యాం కెపాసిటీ కంటే అదనంగా వచ్చే అవకాశం ఉందన్నారు. అందు కోసమే దిగువ ఉన్న పెన్నా నది గర్భంలోకి నీళ్ల వదిలామన్నారు. దీంతో కంబదూరు, బెళుగుప్ప, ఆత్మకూరు, కనగానపల్లి మండలాల్లో పూర్తిగా భూ గర్భ జలాలు పెరిగే అవకాశం ఉందన్నారు. చివరిగా పిఏబిఆర్ డ్యాంకు నీరు చేరుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో రాప్తాడు సీనియర్ నాయకులు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, ఛైర్మన్లు, డైరెక్టర్లు, మండల నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# బాలపల్లిరేంజిలో ఎర్రచందనం దుంగలు

**తిరుమల,ఆగస్టు 4ప్రభాత వార్తప్రతి నిధి:** శేషాచలం అటవీప్రాంతంలోని బాలపల్లి రేంజ్‌లో ఎర్రచందనం వృక్షాలను నరికి దుంగలను అక్ర మంగా రవాణాచేస్తున్నట్లు అంది న సమాచారంతో అటవీశాఖ టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు చేశారు. దాడుల్లో స్మగ్ల ర్లు పరారవగా 17 ఎర్రచందనం దుంగలు మాత్రం పట్టు బడ్డాయి. టాస్క్‌ఫోర్స్ ఎస్‌పి మేడా సుందరరావు,



డిఎస్పీ మురళీధర్,ఆర్ఐ సురేష్ కుమార్‌రెడ్డి సహకారంతో దుంగలను స్వాధీనం చేసుకున్నారు.

# 'ట్రాన్స్‌ఫర్మేటివ్ క్లైమేట్‌యాక్షన్' ప్రాజెక్టు కింద 'గ్రేటర్' ఎంపిక

## జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ లక్ష్మీశ వెల్లడి



విశాఖపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త

'ట్రాన్స్ ఫర్మేటివ్ క్లైమేట్ యాక్షన్' ప్రాజెక్టు కింద విశాఖనగరం ఎంపికైనట్టు జీవీఎంసీ కమిషనర్ జి.లక్ష్మీశ వెల్లడించారు. గురువారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయం నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఢిల్లీ, జర్మనీ ప్రభుత్వ ఐక్యరాజ్యసమితి విశ్వవిద్యాలయం (యుఎన్‌యు) ప్రతినిధులతో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, జర మ్మనీ ప్రభుత్వం ఐక్యరాజ్య సమితి విశ్వవిద్యాలయం నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అర్బన్ అఫైర్స్ కలిపి మన నగరాన్ని ఎంపిక చేసినట్టు తెలిపారు. భారత దేశంలోని పట్టణ స్థానిక సంస్థల సమగ్ర విధాన రూపకల్పన, పరివర్తనాత్మకమైన వాతావరణకు సంయుక్తంగా వారితో కలిసి పనిచేస్తామ న్నారు. ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం వాతావరణ విపత్తులను ఎదుర్కోవడం, పర్యావరణ పరిరక్షణ, వనరుల పరిరక్షణ, అభివృద్ధి, సుపరిపాలన తదితర మిగతా 11లో

# పెదపాటి వివాహ వేడుకల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి

పాయకరావుపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త

పాయకరావుపేటలో గురువారం జరిగిన రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్‌పర్సన్ పెదపాటి అమ్మాజీ, మేఘరంజన్ కుమార్తె దయానాచంద్రకాంతం వివాహానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హాజరయ్యారు. హెలికాప్టర్‌లో తునిలో దిగిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి మంత్రులు దాడిశెట్టిరాజా, ఆదిమూల సురేష్, పిన్నేవిశ్వరూప్. ఎంపి సత్యవతి, ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ వీరంతా జగన్‌ను కలిశారు. అక్కడనుంచి ప్రత్యేక కాన్వాయ్ మీద రోడ్డుమార్గం గుండా పాయకరావుపేటకు వస్తున్న జగన్‌కు దారిమార్గంలో ప్రజలు జగనన్న జగనన్న





అంటూ నినాదాలు చేశారు. జాతీయ రహదారి మీదుగా పేట పట్టణంలో వివాహం జరుగుతున్న జగతా అప్పారావు కాంప్లెక్సు వివాహ వేదిక వద్దకు ప్రత్యేక బందోబస్తుల నడుమ జగన్ విచ్చేశారు. పెదపాటి మేఘరంజన్ అమ్మాజీ దంపతుల కుమార్తె వివాహ కార్యక్రమం సందర్భంగా వధూవరులను ఆశీర్వదించారు. పెదపాటి అమ్మాజీ, మేఘరంజన్ వివాహానికి వచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అందరికీ జగన్ రెండు చేతులతో అభివందనం చేశారు. అధికారులు జగన్ చేతికి పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలియజేశారు.

# విజయసాయిరెడ్డికి దక్కిన అరుదైన అవకాశం

## రాజ్యసభ అధ్యక్ష స్థానంలో సభా నిర్వాహణ

## తొణుకూ బెణుకూ లేకుండా సభను నడిపించిన సాయన్న



విశాఖపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త

వైసీపీ పార్లమెంటరీ పార్టీనేత, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డికి అరుదైన అవకాశం దక్కింది. రాజ్యసభ ఛైర్మన్ వెంకయ్యనాయుడు స్థానంలో విజయసాయిరెడ్డి సభను నిర్వహించే ఛాన్స్ దక్కింది. రాజ్యసభ ప్యానల్ వైస్ ఛైర్మన్ అయిన వి.విజయసాయిరెడ్డి గురువారం తొలి సారిగా రాజ్యసభ అధ్యక్ష స్థానంలో ఆశీనులైన గంటపాటు సభా వ్యవహారాలను విజయంతంగా నడిపించారు. రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో కాంగ్రెస్‌తో పాటు ఇతర ప్రతిపక్షాల సభ్యులు పెద్దఎత్తున నినాదాలు మిగతా 11లో

# రింగు వలల సమస్య పరిష్కారానికి ముందుకు రావాలి

## మత్స్యకారులతో కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు

## రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి సిదిరి అప్పలరాజు వెల్లడి



విశాఖపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త

మత్స్యకారులందరూ రింగు వలల సమస్య పరిష్కారానికి ముందుకు రావాలని రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి సిదిరి అప్పలరాజు మత్స్యకారులకు సూచించారు. గురువారం సాయంత్రం మంత్రి సిదిరి, జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్, డీసీపీ సుమిత్ సునిల్ గరుడ్‌లతో కలిసి జిల్లా పరిషత్ హాల్లో మత్స్యకారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సిదిరి మాట్లాడుతూ, సమస్య పరిష్కారానికి జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన ఇరువర్గాల మత్స్యకారులతో కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేయడం జరు గుతుందన్నారు. కమిటీ సూచనల ప్రకారం సమస్యను పరిష్కరించుకోవాలని, దానికి అందరూ కట్టుబడి వుండాలని మంత్రి స్పష్టంచేశారు. ఈ సందర్భంగా రేపటి నుంచి చేపల వేట సాగించడానికి అనుమతి మంజూరు చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా అధికారి గోవిందరావు, పోలీసు అధికారులు, ఇరువర్గాల మత్స్యకారులు పాల్గొన్నారు.

# లోన్ యాప్స్ వలలో పడకండి

## విశాఖ సిటీ పోలీసుల విజ్ఞప్తి




(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

విశాఖ నగర ప్రజలు లోన్ యాప్స్ వలలో పడొద్దని విశాఖ సిటీ పోలీసులు గురువారం ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఇటీవల కాలంలో లోన్ యాప్స్ వలలో పడి అనేక మంది ప్రజలు వేధింపులకు గురికావడం జరుగుతుందన్నారు. లోన్ యాప్స్ అనేవి ఆర్బీఐ అనుమతులు గానీ, ప్రభుత్వం అనుమతులు గానీ లేకుండా అనధికారికంగా చలామణి అవుతున్నాయన్నారు. ఈ యాప్స్ ద్వారా ప్రొసెసింగ్ మిగతా 11లో

# విశాఖలో లిక్కర్ మాఫియా..!

## - రెచ్చిపోతున్న మద్యం, బార్ల నిర్వాహకులు - ఉదయం 5 గంటల నుంచే విక్రయాలు

## - డోర్ కొడితే చాలు ఎప్పుడైనా మద్యం - అధిక ధరలతో సామాన్యుల జేబుకు చిల్లు-

## మామూళ్ల మత్తులో విశాఖ ఎక్సయిజ్ అధికారులు


(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

విశాఖలో పొద్దు పొద్దున్నే పాల ప్యాకెట్లయినా సరిగ్గా దొరుకుతాయో లేదో కానీ మద్యం మాత్రం అన్ని వేళలా దొరుకుతోంది. సమయం ఏదైనా సరే తలుపు తట్టడమే ఆలస్యం అడిగిన మొత్తం చెల్లిస్తే ఏ బ్రాండ్ మద్యం కావాలన్నా చేతికందిస్తారు. సామాన్యుల వ్యసనాలను ఆసరాగా చేసుకుని ప్రభుత్వ నిబంధనలకు బేఖాతరు చేస్తూ విశాఖ నగరంలోని మద్యం దుకాణాలు, బార్ల నిర్వాహకులు రెచ్చిపోతున్నారు. అందిన కాడికి దోచుకోవడమే ధ్యేయంగా తమ వ్యాపారాన్ని సాగిస్తున్నారు.



### నిబంధనలకు తూట్లు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెప్పినట్టుగానే మద్యపాన నిషేధం దిశగా ఒక్కో అడుగు వేస్తోంది. విశాఖ నగరంతో పాటు జిల్లాలో 263 మద్యం దుకాణాలు, 126 బార్లు ఉన్నాయి. వీటన్నింటికీ జిల్లాలోని 2 ఐఎంఎల్ డిపోల ద్వారా మద్యం సరఫరా జరుగుతోంది. నగరంతో పాటు తగరపువలస, భీమిలి ప్రాంతాల్లోని దుకాణాలకు డిపో 1 ద్వారా, మధురవాడ, పెందుర్తితో పాటు గ్రామీణ ప్రాంతంలోని దుకాణాలు అన్నింటికీ డిపో 2 ద్వారా మద్యం సరఫరా జరుగుతోంది. ఇక అమ్మకాల విషయానికొస్తే మద్యం దుకాణాల నిర్వహణ సమయాన్ని ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు పొడిగించింది. బార్ల విషయానికొస్తే నిబంధనల ప్రకారం ఉదయం 10 నుంచి రాత్రి 11 గంటల వరకు మాత్రమే మద్యాన్ని విక్రయించాలి. ఎటువంటి పరిస్థితుల్లోనూ బార్లలో మద్యం బాటిళ్లను పార్శిల్ విధానం ద్వారా బయటకు ఇవ్వకూడదు. విశాఖలోని దాదాపు అన్నీ బార్ల నిర్వాహకులు నిబంధనలకు నీళ్లొదులుతున్నారు. అడిగినంత ఇస్తే చాలు మద్యం ఎప్పుడు కావాలన్నా సరే ఇచ్చేస్తున్నారు. ముఖ్యంగా మధురవాడ చుట్టు పక్కల ఉన్న ప్రాంతంలో మద్యం, బార్ల నిర్వాహకులు పూర్తిగా నిబంధనలను పట్టించుకోవడం లేదు. ఉదయం 5 గంటల నుంచి బార్లు దర్జాగా తెరచి వ్యాపారం చేస్తున్నారు. ఉదయాన్నే పాలు కూడా దొరకకపోవచ్చు. కానీ మద్యం మాత్రం అందుబాటులో ఉంటుంది. మరి కొందరైతే మద్యం దుకాణాలు బార్లు మూసి ఉంచి డోర్ కొడితే చాలు ఎప్పుడైనా మద్యాన్ని అందజేస్తున్నారు. ఈ వ్యవహారం సంబంధిత ఎక్సయిజ్ అధికారులకు తెలిసినప్పటికీ మౌనం వహిస్తున్నారు.





### కార్మికులే లక్ష్యంగా...

విశాఖ పర్యాటక, పారిశ్రామిక నగరంగా రూపాంతరం చెందింది. ఇక్కడ అనేక పరిశ్రమలు, పర్యాటక ప్రాంతాలు మిగతా 11లో



# నగరానికి శ్రావణ శోభ

## - కళకళలాడిన పూర్ణామార్కెట్



జగదాంబ, ఆగస్టు 4, ప్రభాతవార్త

శ్రావణమాసం రెండో శుక్రవారం సందర్భంగా గురువారం ఉదయం నుంచే నగరంలోని పలు మార్కెట్లు మహిళ భక్తులతో కిక్కిరిసిపోయాయి. దీనిలో భాగంగా పూర్ణామార్కెట్, రామాటాకీస్ రోడ్డు, నెహ్రూబజార్, ఎంవిపి రైతుబజార్ తదితర మార్కెట్లు మహిళలతో కిటకిటలాడాయి. దీంతో పాటు బంగారం షాపులు, వస్త్ర దుకాణాలు, నిత్యావసర సరుకుల వ్యాపారాలు సందడితో





నిండిపోయాయి. శ్రావణమాసం ఆరంభం అవ్వడంతోనే శుభముహుర్తాలు మొదలవడంతో పూలమార్కెట్లకు శ్రావణశోభ సంతరించుకుంది. దీంతోపాటు నోములు, వ్రతాలు, ముఖ్యంగా వివాహాది కార్యక్రమాల వంటి శుభకారా ్యలు జరుపుకునే సమయం రావడంతో ప్రజలు బంగారం, వస్త్రాలు కొనుగోలుచేయడానికి కుటుంబాలతో రావడంతో షాపులు బిజీగా మారాయి. దీంతోపాటు ఇదే అదనుగా ప్రత్యేక రేట్లతో విక్రయాలు చేశారు. ముఖ్యంగా పూల దుకాణాలకు మంచి గిరాకీ ఏర్పడింది. బయటి మిగతా 11లో

# ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ ప్రజా కవి వంగపండు విగ్రహా ఆవిష్కరణ

## మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి, సినీనటుడు ఆర్.నారాయణమూర్తి





అల్లిపురం, ఆగస్టు 4, ప్రభాతవార్త

సామాన్య కుటుంబం నుంచి వచ్చి ప్రజా గాయకుడుగా, రచయితగా వంగపండు ప్రసాద్ ఉన్నత స్థానానికి ఎదిగారని మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ప్రముఖ జానపద వాగ్గేయకారుడు దివంగత వంగపండు ప్రసాద్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర సృజనాత్మకత సంస్కృతి సమితి ఆద్వర్యంలో గురువారం సాయంత్రం బీచ్‌రోడ్డులో నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు, సినీనటులు దర్శకులు ఆర్ నారాయణమూర్తి కలిసి వంగపండు ప్రసాద్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ నేపథ్యంలో ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ వంగపండు ప్రసాద్ తన రచనలు, పాటలు ద్వారా గుర్తింపు పొందారని రాబోయే తరాలు వండపండు గురించి తెలుసుకునేలా విగ్రహాన్ని ఏర్పాటుచేయడం ఆనందంగా వుందన్నారు. రచనలు పాటలు ద్వారా ఆయన చేసిన మిగతా 11లో

# ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని సత్కరించిన ఎమ్మెల్యే బాబూరావు

పాయకరావుపేట, ఆగష్టు 4 ప్రభాతవార్త



గురువారం పాయకరావుపేటకు విచ్చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఎమ్మెల్యే గొల్లబాబూరావు, పుష్పగుచ్ఛాలు చేతికి అందించి అభినందనలు తెలియ చేసారు. చిరునవ్వుతోనే జగన్ వీరిని పలుకరించారు. ఎమ్మెల్యే గొల్లబాబూరావుతో పాటుగా ఆయన కుమారుడు గొల్లశ్రీసాయికార్తికేయ కూడా జగన్‌కు పుష్పగుచ్చాలు అందించడంతో చిరునవ్వుతోనే జగన్ వాటిని స్వీకరించారు.

# మత్స్యకారుల సమస్యల పట్ల కృషిచేయాలి

నక్కపల్లి, ఆగష్టు 4 ప్రభాతవార్త



ఉత్తరప్రదేశ్ కేబినెట్ ఫిషరీస్ మినిస్టర్ డాక్టర్ సంజయ్‌కుమార్ నిషాద్ విశాఖ పట్టణంలోకలిసారు. మత్స్యకారుల జీవనప్రమాణాలు భద్రత అలాగే మత్స్యకారుల సమస్యలు పరిష్కారాని కికృషిచేయాలని విన్నవించారు. జలజీవన్ మిషన్ కన్వీనర్ అలాగే జిల్లాసంపర్కు అభియాన్‌ప్రముఖ్‌పిక్కికామేశ్వరరావు, జాతీయమత్స్యకారులు సంఘం నాయకులు మోసా అప్పలరాజు, ఎన్ఎఫ్‌సెక్రటరీ జనరల్‌నగేష్‌బాబు, పూడిమడక వార్డుసభ్యులు ఒరువుల జయశంకర్ తదితరులుకలిసారు.

# జానకయ్యపేట హైస్కూల్లో విద్యార్థులకు యోగాశిక్షణ

నక్కపల్లి, ఆగష్టు 4 ప్రభాతవార్త




నక్కపల్లి మండలం జానకయ్యపేట జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థినీవిద్యార్థులకు గురువారం ఉదయంనుంచి యోగాశిక్షణ ప్రారంభించారు. వేంపాడు ఆయుర్వేద డిస్పెన్సరీహెల్త్ అండ్ వెలెనెస్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కెసీహెచ్ రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత యోగాశిక్షణను హైస్కూలు హెచ్ఎం కృష్ణారావు పిజికల్‌డైరెక్టర్ శ్యామ్‌ప్రారంభించారు. వేంపాడు ఆయుర్వేద డిస్పెన్సరీ యోగాట్రైనర్ దవరశింగి రాంబాబు పిల్లలకుపలు యోగాసనాలలో శిక్షణ ఇచ్చారు. బాల్యంనుండి యోగానేర్చుకోవడం వలన కలిగేప్రయోజనాల గురించి రాంబాబు వివరించారు. అజాద్‌కి అమృతోత్సవ్ హెల్త్‌అండ్ వెల్‌నెస్ కార్యక్రమంలో భాగంగా ఆయుష్‌శాఖ కల్పిస్తున్న ఉచిత యోగా శిక్షణను విద్యార్థులు సద్వినియోగపరుచుకోవాలని హెచ్ఎం కృష్ణారావు సూచించారు. ఈకార్యక్రమంలో జెడ్పీటిసి మాజీసభ్యులుకురందాసు నూకరాజు గ్రామపెద్దలు సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# వరి పొలాలలో క్షేత్ర పర్యటన

నక్కపల్లి, ఆగష్టు 4 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం డొంకాడ కాగిత దేవవరం గ్రామాలలో వరిపొలాలలో క్షేత్రపర్యటన చేసారు. రైతులకు వరినాట్లు వేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు నానో యూరియావలన ఉపయోగాలు కౌలురైతులకు వరినాట్లు వేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు కౌలురైతులు కౌలుపత్రాలు తీసుకోవడం వలన రైతుభరోసాలబ్ధి ఎరువుల యాజమాన్యం గురించి అలాగే రైతులకు కిసాన్ కాల్ సెంటర్ 155251 ద్వారా రైతులకు సలహాలుసందేహాలు నివృత్తిచేసుకునే విధంగా ఉపయోగించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలోవ్యవసాయఅధికారి ఉమాప్రసాద్, రైతుభరోసా సిబ్బంది రజిత, రాజేష్, ఏఈఓ సత్యనారాయణ రైతులు పాల్గొన్నారు.

# తుని, పాయకరావుపేటలో జగన్‌కు భారీ బందోబస్తు

## రెండు జంట పట్టణాల్లో అంతా పెక్సీలమయం

పాయకరావుపేట, ఆగష్టు 4 ప్రభాతవార్త



గురువారం పాయకరావుపేటలో జరిగే వివాహ వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన ముఖ్యమంత్రిజగన్మోహన్‌రెడ్డికి అధికారయంత్రాంగం భారీబందోబస్తు ఏర్పాటుచేసారు. గత 3ఏళ్ళ క్రితం పాయకరావుపేటకు అప్పట్లో ఎన్నికల్లో భాగంగా వచ్చారు. ఎన్నికల అనంతరం ముఖ్యమంత్రి అయిన మూడేళ్ళ తర్వాత పాయకరావుపేటలో వివాహకార్యక్రమానికి హాజరయ్యారు. ప్రతిపక్షనేతగా పాదయాత్రలో భాగంగా పాయకరావుపేటకు అప్పట్లో రావడం జరిగింది. ఈ నేపథ్యంలో పాయకరావుపేటకు వస్తున్న జగన్ ముందుగా తునిలో హెలికాప్టర్ దిగారు. అనంతరం ప్రత్యేక కాన్వాయ్‌లో తుని నుండి పాయకరావుపేటకు వస్తున్న జగన్‌కు దారిమార్గం అంతా పెక్సీలతో నింపివేసిస్వాగతించారు. అడుగడుగునా నియమిత ప్రత్యేక బద్రతా బలగాలను మోహరించారు. దారిపొడవునా ఇతరులు ప్రవేశించకుండా భారీగా బారికేడ్లు అమర్చారు. జగన్మోహన్‌రెడ్డి వచ్చిన అలాగే వెళ్ళిన సమయ ం అంతా భద్రతా బలగాల పర్యవేక్షణలోనే ఉంది. జగన్‌ను చూసేందుకునర్సీపట్నం జాతీయరహదారి అలాగే పాయకరావుపేట బైపాస్ వద్ద పలుచోట్ల జనంతో ఆప్రాంతంనిండిపోయింది. అందరికీ అభివాదం చేసుకుంటూనే జగన్‌కాన్వాయ్‌లో వచ్చి తిరిగివివాహవేడుకల అనంతరం వెళ్ళిపోయారు.

# గిరిజన కాలనీలో బోర్లు ప్రారంభించిన కార్పొరేటర్ పి.వి.నరసింహం

సింహాచలం, ప్రభాతవార్త



98వ వార్డులో పాత గోశాల జంక్షన్ వద్ద గల గిరిజన కాలనీలో జివిఎంసి నిధులతో ఏర్పాటు చేసిన నూతన రెండు బోర్లును 98వ వార్డు కార్పొరేటర్ పిసిని వరహనరసింహం ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో సమయంలో ఆయన జివిఎంసి నీటి కొళాయిలు రాని సమయంలో బోర్ ఉపయోగపడుతుందని, ఈ ప్రాంతంలో ఏ సమస్య ఉన్న నాకు తెలియజేసినట్టు అయితే వెంటనే ఆ సమస్యను పరిష్కరిస్తానని అక్కడ ఉన్న గిరిజన కాలనీవాసులకు కార్పొరేటర్ పిసిని వరహనరసింహం సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 98వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పంచదార్ల శ్రీనివాస్, భీమిలి నియోజకవర్గం తెలుగు యువత ప్రధాన కార్యదర్శి రౌతు రాంబాబు, వార్డు తెలుగు యువత ప్రెసిడెంట్ గుసిడి. అవినాష్, తాలాడ రాంబాబు, పండురీ. మురళీ, తాళ్ళ. వరహ నరసింహం, కాలనీ పెద్దలు గెద్దపు సన్యాసిరావు, కాశి నూకరాజు, తోకల శ్రీనివాస్, చిగిలి వెంకటం మణ, మహిళలు కాలనీ యువత తదితరలు పాల్గొన్నారు.

# విమల విద్యాలయం స్కూల్లో మధ్యాహ్న భోజనం అకస్మాత్తుగా నిలిపివేత

పెదగంట్యాడ,ఆగష్టు4,ప్రభాతవార్త



విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సంబంధించిన విశాఖ విమల విద్యాలయం బీసిరోడ్డు, టౌన్‌షిఫ్ స్కూళ్ళలో విధ్యార్థులకు మధ్యాహ్న భోజన పధకాన్ని ఆకస్తాత్తుగా నిలివేయడంతో విధ్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురిఅవ్వుతున్నారు. ఈరెండు బ్రాంచ్ స్కూలల్లో సుమారు 1200మంది పేద విధ్యార్థులు చదువుచున్నారు. వీరికి సిఎస్ఆర్ నిధుల నుంచి 2018 సంవత్సరంలో అక్షయపాత్ర వారితో ఒప్పందం కుదుర్చుకొని విధ్యార్థులకు మధ్యాహ్న భోజనం అందజేశావారు. గత రెండు రోజుల నుంచి ఆకస్మికంగా రెండు స్కూళ్లల్లో మధ్యాహ్న భోజన పధకాన్ని నిలిపివేశారు. ఈవిషయం తెలియడంతో విధ్యార్థుల తల్లిదం డ్రులు విధ్యార్థుల ఆహారవిషయంలో ఆందోళన చెందుతున్నారు. విశాఖ విమల విద్యాలయలల్లో పెదగంట్యాడ, టౌన్‌షిప్ పరిసరప్రాంతాలకు చెందిన కాంట్రాక్ట్ కార్మికులు, ఆటో కార్మికులు, దినసరి కూలీలగా పనిచేస్తున్న వారి పిల్లలు ఈస్కూల్‌లో చదువుచుడటం వలన స్టీల్‌ప్లాంట్ యాజమన్యాం సహాకారంతో నడుస్తున్న మధ్యాహ్న భోజన పధకం నిలిపి వేయడంతో మరల తల్లిదండ్రులకు పిల్లలకు మంచి ఆహారం అందించలేక పోతున్నామని బాధపడుతున్నారు. తక్షణమే స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం చోరవ చూపి మరల అక్షయపాత్ర వారితో ఒప్పందం కుదుర్చుకొని పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించాలని విధ్యార్థుల తల్లిదండ్రులు, ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు

# జగన్‌కు ఘనస్వాగతం

పాయకరావుపేట, ఆగష్టు 4 ప్రభాతవార్త



రాష్ట్రఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ పెద పాటిఅమ్మాజీ కుమార్తె వివాహానికి గురువారం ఉదయం కాకినాడ జిల్లా తునిలో రాజాప్రభుత్వజూనియర్ కళాశాల మైదానంలోఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌కు చేరుకున్న గౌరవ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డికి రాష్ట్రమంత్రులు శాసనమండలి ఎమ్మెల్యేలు జిల్లాఅధికారులు ఇతరప్రజా ప్రతినిదులురాజకీయప్రముఖులు ఘనస్వాగతం పలికారు. రాష్ట్రరవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్, రాష్ట్రరహదారుల భవనాలశాఖమంత్రి దాడిశెట్టిరాజా, రాష్ట్రపరిశ్రమలశాఖామంత్రి గుడివాడఅమర్నాద్, పంచాయితీరాజ్‌శాఖ మంత్రి బూడిముత్యాలనాయుడు అనకాపల్లిజిల్లాకలెక్టర్ రవిసు భాష్, పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్లబాబూరావు, పెందుర్తి శాసనసభ్యులు అన్నమరెడ్డి అదీప్, ఇతరప్రజా ప్రతినిధులు రాజకీయ ప్రముఖులు అలాగే జిల్లావ్యవసాయ సలహామండలిసభ్యులు చిక్కాల రామారావు, వీసంరామకృష్ణ, జనపరెడ్డిశేషారత్నం ఘనస్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

# సిఎం జగన్‌ను కలిసిన జెడ్‌పిటిసి రాజు

పరవాడ,ఆగష్టు4, ప్రభాతవార్త



మండలంలో పార్టీ పటిష్టానికి కృషి చేయాలని ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందే విధంగా చూడాలని సియం జగన్ సూచించారని స్థానిక జెడ్‌పిటిసి, జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటి సభ్యులు పైల సన్యాసిరాజు అన్నారు. గురువారం పాయకరావుపేట వచ్చిన సియం జగన్‌ను జెడ్‌పిటిసి రాజు పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్‌తో పాటు కలిసారు. ఈసందర్భంగా సియం జగన్ జెడ్‌పిటిసి పియస్ రాజును శాలువాతో సన్మానించారు. అనంతరం పరవాడ మండలంలో పార్టీ పరిస్థితిపై ఎమ్మెల్యే అదీప్‌రాజ్‌తో పాటు సియంకు వివరించారు. ఈసందర్భంగా జెడ్‌పిటిసి పియస్‌రాజు విలేఖర్లతో మాట్లాడుతు తాను సియం జగన్‌ను కలవడం షంతోషకరమని అన్నారు. పార్టీ పరంగా ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళుతున్నామని, సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా విధంగా చూస్తున్నామని సియంకు వివరించామని అన్నారు.

# నూతన రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి

పెదగంట్యాడ,ఆగష్టు4,ప్రభాతవార్త



జీవిఎంసీ 74వవార్డు పరిధి దల్లివానిపాలెం నుంచి వెంపళ్‌నగర్ వెళ్లే రహదారిలో 22అడుగుల నూతన రోడ్డు నిర్మాణ పనులు వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని గరువారం ప్రారంభించారు. ఈసందర్భంగా వంశీరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామిలను పూర్తి చేస్తున్నామన్నారు. అందులో భాగంగా ఈప్రాంతంలో సరైన రోడ్డు లేక అవస్థలు పడుతున్న ప్రజలకు ఈప్రాంతంలో సుమారు 22 అడుగుల రోడ్డును సుమారు 25లక్షల రుపాయలతో వేయడం జరుగుతుందన్నారు. వార్డులో మిగిలిపోయిన ఇతర పనులను పూర్తి చేసి వార్డును సంపూర్ణ అభివృద్ధి చేస్తానని వంశీరెడ్డి అన్నారు. కార్యక్రమంలో వార్డు వర్స్ ఇన్సెపెక్టర్ శ్రీహారి, గొందేశి సత్యరావు, పైడికొండ, సీతారం తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు తల్లిపాలే శ్రేష్ఠం

పెదగంట్యాడ,ఆగష్టు4,ప్రభాతవార్త



ప్రపంచ తల్లిపాలవారోత్సవాలు ఆగస్టు1 నుంచి 7వరకు అంగన్వాడీ కేంద్రాల్లో జరుగుతన్నాయని అంగన్వాడీ కార్యకర్త చోడపల్లి సోమేశ్వరి అన్నారు. ఐసిడిఎస్ పెందుర్తి ప్రాజెక్టు వారి ఆదేశాల మేరకు ఇస్లాంపేట సెక్టార్, చేపలపాలెం అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో కాబోయే తల్లులకు, గర్భిణీలకు తల్లిబిడ్డల జీవితాలలో తల్లిపాల ప్రాముఖ్యత దాని అవశ్యకత గురించి అవగాహన కల్పించడమే ఈవారోత్సవాల యొక్క ముఖ్యఉద్దేశ్యమన్నారు. తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని బిడ్డ శారీరక, మానసిక ఎదుగుదలకు అవసరమైన కొవ్వు పదార్థాలు, పిండి పదార్దాలు, ప్రోటీన్లు, విటమిన్లు వంటి పోషకాలన్ని తల్లిపాలలో సమతూకంలో ఉంటాయని అక్కడకు విచ్చేసిన గర్భిణీలకు, బాలింతలకు తెలియజేశారు. పిల్లలకు పాలు ఇవ్వడం వలన అందం తగ్గిపోతుందని కొంతమంది తల్లులు పాలుఇవ్వకుండా పట్టుపాలు ఇస్తుంటారని అటువంటి పిల్లలు తరుచుగా అనారోగ్యంతో భాదపడతారని ఆమె తెలిపారు. తల్లిపాలు తాగిన పిల్లలు రోగనిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారని తల్లులందరూ పిల్లలకు తప్పకుండా తల్లిపాలు ఇవ్వాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు చేపల లక్ష్మీ, అంగనాడీ హెల్పర్ చోడిపల్లి లక్ష్మీ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# బాలికల గురుకుల పాఠశాలల్లో ఇసుక నిల్వలు

## - ఏంపిక చేసిన అధికారుల తీరుపై విమర్శలు

పరవాడ,ఆగష్టు4, ప్రభాతవార్త



గురుకుల పాఠశాల్లో విద్యార్థులకు విద్య, వసతి ఏర్పాట్లుతో చక్కగా విద్యాభ్యాషం సాగుతున్న సమయంలో హటాత్తుగా పాఠశాలలనాడు-నేడు పనులకు ఉపయోగించే ఇసుకను గురుకుల పాఠశాల్లో నిల్వ చేయడంపై సర్వత్ర నిరశనలు వ్యక్తం అవుతున్నాయి. వివరాల్లోకి వెళితే పరవాడ మండలంలో గల తాణాం బాలికల గురుకుల పాఠశాల్లో 738 మంది విద్యార్థునులు పాఠశాల, కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్నారు. ఇంత మంది ఉండడానికి తాణాంలోనే అత్యంత కట్టుదిట్టంగా ప్రహారీ నిర్మించి పాఠశాలను నడుపుతున్నారు. అయితే ఆడపిల్లలు ఉన్న పాఠశాల కావడంతో ఇక్కడి ఉపాధ్యాయులు అనేక జాగ్రత్తలు తీసుకుంటు ఉంటారు. అనుమతి లేనిదే బయటి వ్యక్తులుకు లోనికి ప్రవేశం లేదు. ఇంత ఖటినంగా వ్యవహరిస్తున్న గురుకుల పాఠశాలకు పెద్ద కష్టం వచ్చింది. బాలికలు ఎక్కువగా ఉండే గురుకుల పాఠశాలను పరవాడ మండలంకు సంభందించిన పాఠశాలల్లో నాడు-నేడు పనులకు ఉపయెంచే ఇసుకను నిల్వ చేయడానికి గురుకుల పాఠశాలను ఏంపిక చేసారు. ఇసుక నిల్వల కోసం ఎంపిక చేసిన అధికారులు గత నాలుగు రోజులుగా పెద్ద పెద్ద లారీలతో ఇసుకను తాణాం ఇరుకు రోడ్లునుండి పాఠశాల్లోకి ఇసుక తరలించి అక్కడ నిల్వ చేస్తున్నారు. లారీల తాకిడికి పాఠశాల్లో చదువుతున్న విద్యార్థులు, గురుకుల పాఠశాల విద్యార్థునులు తీవ్ర భయాందోళనకు గురిఅవుతున్నారు. ఇసుక నిల్వలకు అనేక ప్రదేశాలు ఉంటండగా కేవలం తాణాంలో అత్యంత భద్రత మధ్య ఉండే గురుకుల పాఠశాలను ఎంపిక చేసిన అధికారుల తీరుపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా గురుకుల పాఠశాల్లో ఇసుక నిల్వల అనుమతిపై గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ యం అప్పలనాయుడును వివరణ కోరగా తమ పాఠశాల్లో విద్యార్థులకు రక్షణ కల్పించాల్సి ఉందని ఇక్కడ ఇసుక నిల్వల కేంద్రం ఏర్పాటు చేయవద్దని విద్యాశాఖ సిబ్బందికి తెలిపిన వారు వినకుండా అన్‌లైన్‌లో ఇసుక నిల్వ కేంద్రంను ఇక్కడ ఏర్పాటు చేయన్నారు కనుక ఇసుకను ఇక్కడే పాఠశాల్లో వెయ్యాలని అనడంతో ఎమి చేయలేకపోయామని అన్నారు. తమ పాఠశాల్లో వేసిన ఇసుక నిల్వల్లో ఇసుక గాలికి ఎగరడంవలన విద్యార్థులు ఇబ్బందులు పడతారని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఇప్పటికైనా పాఠశాల్లో వేసిన ఇసుక నిల్వలు తొలగించి భవిష్యత్‌లో గురుకుల బాలికల పాఠశాల్లో ఇసుక నిల్వలు వేయకుండా చూడాలని తాణాం ప్రజలు, గురుకుల పాఠశాల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులను కోరుతున్నారు.




# 9న పాడేరు రానున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్.?

## అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ వేడుకలకు సీఎం హాజరు

పాడేరు, ఆగస్టు 4,ప్రభాతవార్త:



ఈనెల 9వతేదీన పాడేరులో జరగనున్న అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిదిగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రానున్నట్టు తెలిసింది. రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటనకు సంబందించిన ఏర్పాట్లు చేసేందుకు అల్లూరిసీతారామరాజు జిల్లా యంత్రాంగం సన్నధం అయింది. సిఎం పర్యటన నిమిత్తం ఈనెల 5వ తేదీన అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పాడేరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా, డివిజన్ స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసారు. అంతర్జాతీయ ఆదివాసీదినోత్సవం వేడుకలను ప్రభుత్వం ప్రతీ ఏడాది అధికారికంగా నిర్వహిస్తున్న విషయం విధితమే. ఈ ఏడాది అల్లూరి జిల్లా కొత్తగా ఏర్పడటంతో పాటు జిల్లా కేంద్రమైన పాడేరులో నిర్వహించాలను పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి సిఎం వైఎస్ జగన్‌ను కోరడమే కాకుండా ఈ వేడుకలకు ముఖ్యఅతిధిగా హాజరుకావాలని రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్ ను కోరారు. దీంతో దాదాపుగా పాడేరులో జరగనున్న అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు సిఎం వైఎస్ జగన్ అంగీకరించినట్టు సిఎం పర్యటన కూడా ఖరారు అయినట్టు తెలిసింది. దీంతో అధికారికంగా సిఎం పాడేరు పర్యటన ఖరారు కాకపోయినా సిఎం ఖచ్చితంగా పాడేరుకు రానున్నారనే సమాచారంతో అల్లూరి జిల్లా ప్రభుత్వం యంత్రాంగం, ఐటిడిఎ అధికారులు అదిశగా సిఎం పర్యటనా ఏర్పాట్లు చేయడానికి నిమగ్నమయ్యారు. ఇటీవల పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి అరకులోయలో ఒక వివాహ వేడుకల్లో పాల్గొనడానికి సిఎం వైఎస్ జగన్ పర్యటన ఖరారు అయినా వర్షం కారణంగా సిఎం పర్యటన రద్దు అయింది. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం వేడుకల్లో పాల్గొనడానికి పాడేరు సిఎం జగన్ వస్తారని సమాచారం అందటంతో అధికారులు ఏర్పాట్లు చేసేందుకు సిద్ధంఅయ్యారు. గతంలో సిఎం పర్యటన కోసం వర్తనాపల్లి పొలాల్లో హెలీప్యాడ్ ను అధికారులు ఏర్పాటు చేయడమే కాకుండా కొత్తగా తారు రోడ్డును కూడా నిర్మాణం చేసారు. అప్పుడు సిఎం పర్యటన రద్దు అయింది. ఈ పర్యటనలో సిఎం హెలీకాప్టర్ దిగే ప్రదేశం మార్పు చేసేఅవకాశాలు ఉన్నాయి. ఈనెల 5వ తేదీకి పూర్తిగా సిఎం పర్యటనపై సమాచారం వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిసింది. ఏదిఏమైనాపాడేరులో అంతర్జాతీయ ఆదివాసీదినోత్సవం వేడుకలకు సిఎం వైఎస్ జగన్ వస్తారనే సమాచారంతో అధికారుల్లో హైరానా మొదలయింది.



కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం విచ్చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. గాజువాక, ప్రభాతవార్త.

# ఆజాదికా అమృతా మహోత్సవ్

గాజువాక, ఆగస్టు4, ప్రభాతవార్త.



ఆజాదికా అమృతా మహోత్సవ్ సంబరాల్లో భాగంగా అక్కిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో దేశ భక్తి జీతాల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు హెచ్ఎం ఆర్. సుభాషిణి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటువంటి పోటీలు పెట్టడం వలన దేశ భక్తి పెరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణవేణి, పద్మజ, రాజ్యలక్ష్మీ, అనురాధ, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# అసంఘటిత కార్మికుల సమస్యలను భేషరతుగా పరిష్కరించాలిఃప్రసాదుల శ్రీనివాస్

గాజువాక, ఆగస్టు4, ప్రభాతవార్త.



మున్సిపల్ అసంఘటిత కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికితగిన రీతిలో బుద్ధి చెబుతామని కార్మికులను వర్గాలుగా విభజించకుండా మానవీయ కోణంలో ప్రతి ఒక్క మున్సిపల్ అవుట్‌సోర్సింగ్ కార్మికునికి భేషరత్తుగా జీవో నెంబర్ 109అమలుపరచాలని గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ డిమాండు చేశారు. గురువారం దీనిని వ్యతిరేకిస్తూ జీవీఎంసీ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే విషయమై జెడ్సీకి కూడా వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం కింద పని చేసే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు పరిణయం చేస్తామని హామీ ఇచ్చి ఎన్నికల అయిన తర్వాత కనీస వేతనాలు కూడా ఇవ్వకపోవడం వైకాపా ద్వంద్వ వైఖరికి నిదర్శనమని అన్నారు. కార్యక్రమంలో గుమ్మడి నరేంద్ర, వియ్యపు అప్పలనాయుడు, గొలగాని వెంకన్నబాబు, నమ్మి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధురాలి ఇంటికే పింఛను

గాజువాక, ఆగస్టు4, ప్రభాతవార్త.



జీవీఎంసీ 68వ వార్డు అక్కిరెడ్డి పాలెంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వృద్ధురాలి ఇంటికి ఆ వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష, వార్డు వైసీపీ ఇంచార్జి గుడివాడ లతీష్‌లు వెళ్లి ఫించను అందజేశారు. గ్రామానికి చెందిన అచ్చయ్యమ్మ వృద్ధాప్య ఫించనును గురువారం ఇరువురు స్వయంగా వెళ్లి ఆమె బాగోగులు అడిగి తెలుసుకొని ఫించను ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గతకొన్ని సంవత్సరాలుగా కాల్వల్లో పేరుకుపోయిన మట్టిని తొలగించిన సర్పంచ్ కూడా శ్రీలక్ష్మి,కార్యదర్శి అమృత


పాడేరు,ఆగస్టు 4,ప్రభాతవార్త:



గత కొని న్ సంవత్సరాలుగా కాల్వల్లో మట్టిపేరుకు పోయి వర్షం పడితే చాలు పాడేరు మండలం కిండంగి పంచాయితీ సేరిబయలు దిగువ నివాసం ఉంటున్న కూడా బొజ్జయ్య ఇంటిలోకి ఎగువ నుంచి వర్షపు నీటితో పాటు చెత్తా చెదారం ఇంట్లోకి కొట్టుకు వస్తూ దుర్వాశన వెదజల్లుతూ నానా ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో ఈ సమస య్ పాడేరు డివిజనల్ పంచాయితీ అధికారి పిఎస్ కుమార్ దృష్టికి బాధితుడు బొజ్జయ్య తీసుకువెళ్లడంతో వెంటనే స్పందించి కిండంగి పంచాయితీ కార్యదర్శి అమృతకు పాడేరు డిఎల్‌పిఒ పిఎస్ కుమార్ తక్షణమే కాల్వల్లో పేరుకుపోయిన మట్టి, చెత్తాచెదారాలను తొలగించి ఈ సమస్య పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించారు. దీంతో గురువారం కిండంగి సర్పంచ్ కూడా శ్రీలక్ష్మి పంచాయితీ కార్యదర్శి అమృత ఎసిబితో కాల్వల్లో పేరుకుపోయిన మట్టి, చెత్తాచెదారాలను తొలగించి కాల్వల్లో వర్షపు నీరు పారేలా వీలుగా పనులు చేపట్టి పూర్తి చేసారు. ఈ సమస్యను పరిష్కరించిన స్థానిక కార్యదర్శి అమృత, సర్పంచ్ కూడా శ్రీలక్ష్మి, డిఎల్‌పిఒ పిఎస్ కుమార్‌లకు కూడా బొజ్జయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.



# సీఎం జగన్మోహన్‌రెడ్డిని పాయకరావుపేటలో మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు



యలమంచిలి, ఆగస్టు 4, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పాయకరావుపేట నియోజకవర్గంలో ఒక వివాహ వేడుకకు విచ్చేసిన సందర్భంగా యలమంచిలి శాసనసభ్యులు యు.వి. రమణమూర్తిరాజు (కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ (వర్మ) తేజ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సీఎంను పూలబోకేతోనూ, శాలువాతోను ఘనంగా సత్కరించారు.



# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## ఇంజనీరింగ్ అధికారులతో జరిగిన సమీక్షలో జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఆదేశం



విశాఖపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త

మహా విశాఖలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ జి.లక్షీశ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలో చేపడుతున్న వివిధ పనుల పురోగతిని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జీవీఎంసీ పరిధిలో ఏర్పడిన గుంతలను 98 శాతం పూర్తయ్యాయని, మిగిలిన రెండు శాతం గుంతలను త్వరితగతిన పూర్తిచేయాలని, కొత్తగా ఏర్పడిన గుంతలు ఉండే వాటిని కూడా వెంటనే పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. జీవీఎంసీ పరిధిలో చేపడుతున్న 42 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఇప్పటికే 21 కేంద్రాలు పూర్తయ్యాయన్నారు. మిగిలిన వాటిలో 15 కేంద్రాల్లో ఈ నెల చివరి నాటికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోనికి తేవాలని, ఆరు కేంద్రాలపై ఉన్న అభ్యంతరాలను త్వరితగతిన పరిష్కరించి, వచ్చే నెల నాటికి పూర్తిచేయాలని ఆదేశించారు. వాటి అభివృద్ధి ప్రణాళికలో 948 పనులు చేపట్టాల్సి వుందని, అందులో 511 పనులు టెండర్ స్టేజ్‌లో వున్నాయన్నారు. మిగిలిన పనులు రెండు వారాల్లో టెండర్లు పలిచి పనులు మొదలు పెట్టాలని అధికారులను ఆదేశించారు. 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో వచ్చిన ఇంజనీరింగ్ సమస్యలను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. స్పందనలో వచ్చినన సాధారణ సమస్యలైన వీధి దీపాలు, తాగునీరు తదితర ఫిర్యాదులు, అదే రోజు పరిష్కరించాలని ఆదేశించారు. ఆర్థికపరమైన అంశాలు వుంటే వెంటనే అంచనాలు తయారు చేసి ఆమోదం కోసం ఫైల్స్ పంపాలని ఆదేశించారు. ఈ సమీక్షలో ప్రధాని ఇంజనీర్ రవికృష్ణ రాజు, ఎస్ఈలు, ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలో బీహార్ రాష్ట్ర మహిళల చేరిక

## విశాఖ బిజేపి పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర



అల్లిపురం, ఆగస్టు 4, ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో గురువారం సాయంత్రం బీజేపీ విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర సమక్షంలో బీహార్ రాష్ట్రం నుంచి వచ్చి విశాఖలో స్థిరపడిన వాళ్ళు కొంతమంది మహిళలు భారతీయ జనతా పార్టీలో చేరి బీజేపీ సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్రమోడీ పరిపాలన విధానాలకు ఆకర్శితులై పార్టీలో చేరామని తెలుపుతూ జిల్లాలో బీజేపీ బలోపేతానికి తమవంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ బలోపేతానికి తమవంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార యదర్శి రాజ్‌కుమార్ శర్మ, అన్యభాష సెల్ కోకన్వీనర్ సీతారాం శర్మ తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో గాంధీమ్యూజియం సందర్శనకు ఆహ్వానం

రుషికొండ, ఆగస్టు 4, ప్రభాతవార్త



అజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ హ్యూమేనిటిస్, సోషల్ సైన్సెస్‌లో ఏర్పాటు చేసిన గాంధీ మ్యూజియంను పాఠశాలల విద్యార్థులు నగర ప్రజల సందర్శనకు ఈనెల 15వ తేదీ వరకు తెరిచి ఉంచుతున్నట్లు డైరెక్టర్ ప్రొఫెసర్ బి.నళిని తెలిపారు. స్వాతంత్ర సమరంలో గాంధీ మహాత్ముడు పాల్గొన్న వివిధ ఉద్యమాలు గురించి చారిత్రక ఘట్టాలతో ఛాయాచిత్ర ప్రదర్శనను ప్రతి ఒక్కరు వీక్షించవచ్చునని తెలిపారు. గాంధీ ఛరఖా, గాంధీ మహాత్ముని లేఖలు, భారతీయ సంప్రదాయ చేనేతలు తదితరాలను గాంధీ మ్యూజియంలో ఉంచామన్నారు. అజాదీకా అమృత మహోత్సవంలో భాగంగా ఏర్పాటుచేసిన ఈ ప్రదర్శన ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తెరిచి ఉంటుందన్నారు.

# శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో రెండవ శుక్రవారం కార్యక్రమాలు నేడు

జగదాంబ, ఆగస్టు 4, ప్రభాతవార్త

శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో శ్రావణమాసంలో రెండవ శుక్రవారం 5వ తేదీ న జరిగే కార్యక్రమాల వివరాలు: భక్తుల సౌకర్యార్థం ఈనెల 5వ తేదీ ఉదయం 5 గంటల నుండి 7 గంటల వరకు శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారికి ప్రత్యేక క్షీరాభిషేకం, అనంతరం మూలవిరాట్టుకు బంగారుచీర అలంకరణలో దర్శనం. నాన్ ఎసి హాల్లో ఉన్న ఉత్సవ విగ్రహానికి నిమ్మకాయలతో అలంకరణ, ఉదయం 8 గంటలు ప్రత్యేక పూజలు, ఉదయం 10.30 గంటల నుంచి 11 గంటల వరకు మహిళలచే సామూహిక లలితా సహస్రనామ పారాయణం, ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు మహిళలచే శ్రీచక్రసహిత కుంకుమ పూజలు జరుగుతాయని కన్యకాపరమేశ్వరీ దేవాలయం పిఆర్‌ఓ వి.బాబూరావు తెలిపారు. భక్తులు ఈ విషయాలను గుర్తుంచుకొని పూజల్లో పాల్గొనాల్సిందిగా కోరారు.

# 7న భువనేశ్వరీదేవి అమ్మవారికి తమ్మిపత్రితో అధివాసమహోత్సవం

జగదాంబ, ఆగస్టు 4, ప్రభాతవార్త



సబ్బవరం మండలలో వేంచేసి ఉన్న శ్రీభువనేశ్వరీ దేవి అమ్మవారికి తమ్మి పత్రితో అదివాస మహోత్సవాన్ని నిర్వహించనున్నట్టు శ్రీభువనేశ్వరీ దేవిఆరాధన పీఠం ఈనెల 7వ తేదీ ఆదివారం దశమి, అనూరాధ నక్షత్రం, శుభయోగమున తమ్మి పత్రితో అధివాసమహోత్సవం జరపనున్నట్టు ఆయన తెలిపారు. తమ్మిపత్రితో అధివాసము, దేహబాధల్ని తొలగించి, శుద్ధిపరచబడుతుందన్నారు. ఇంటి శాంతికి, ఇది సర్వ ఔషదపత్రి, దీని పత్రి, ఫలం దైవాంశ సంభూతమైనదిగా వివరించారు. యధావిధిగా దివ్యజ్ఞులైన పండితులు, పెద్దలు నిర్ణయించారని, అమ్మవారికి మంగళస్నానం, దివ్య పంచామీతములతో పాలు తదితర కర్పూరాది సుగంధి, గంధాదాదులతో చేయించి, శుదిదచేసి అలంకరణ చేసి అర్చనాది కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందడానికి భక్తులందరిని ఆహ్వానిస్తున్నామన్నారు.

# గడప గడపకు మన ప్రభుత్వం

## 72వ వార్డులో ప్రతీ ఇంటికీ వెళ్లిన ఎమ్మెల్యే తిప్పల

గాజువాక, ఆగస్టు 4, ప్రభాతవార్త



గాజువాక నియోజకవర్గంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం విజయవంతంగా సాగుతుందని ప్రతీ గడప గడపకు ప్రజలు సాదరంగా ఆహ్వానిస్తున్నారని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తెలిపారు. గురువారం జీవీఎంసీ పరిధి 72వ వార్డులో ప్రతీ ఇంటికీ వెళ్ళి ప్రజలను ఈ మూడేళ్లపాలనలో ఎంత లబ్ది చేకూర్చామో వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ నేపధ్యంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డితో పాటుగా గాజువాక వైసీపీ ఇంచార్జ్ తిప్పల దేవన్‌రెడ్డి కలిసి పర్యటించారు. స్థానిక ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన ప్రతీ సమస్యలను వెంటనే పరిస్కరించేలా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అధికారులకు ఆదేశాలిస్తున్నారు. ప్రతీ ప్రాంతంలోను ప్రజల స్పందన చాలా బాగుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ వాసు, సచివాలయ సిబ్బంది, స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ విద్యా సంబంధాలపై గీతం దృష్టి

## ఆస్ట్రేలియా వర్సిటీ ప్రతినిధులతో గీతం ప్రో-వైస్ ఛాన్సలర్




రుషికొండ, ఆగస్టు 4, ప్రభాతవార్త

బోధన పరిశోధనలలో పరస్పర సహకారం ద్వారా ఉన్నత విద్యా ప్రమాణాలను నెలకొల్ప డానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ విద్యా సంబంధాలపై దృష్టి సారించిందని విశ్వవిద్యాలయం అకడమిక్ ప్రో–వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జయశంకర్ వారియర్ పేర్కొన్నారు. ఆస్ట్రేలియాకు చెందిన ప్రముఖ విశ్వవిద్యాలయాల ప్రతినిధులతో గురువారం జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. ప్రపంచ శ్రేణి విశ్వవిద్యాలయాల ఎదగడానికి గీతం ప్రణాళికాయుతంగా ముందుగా సాగుతోందని ఆయన వెల్లడించారు. గీతం విద్యార్థుల వివిధ దేశంలో తమ ప్రతిభ చాటుతున్నారని వారితో నిరంతర సంబంధాలను తాము మెరుగుపరచుకుంటున్నామని ఆమన పేర్కొన్నారు. గీతం రిజిస్ట్రార ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ మేనేజ్‌మెంట్ కళాశాల డీన్ ప్రొఫెసర్ అమిత్ భద్ర, సైన్స్ కళాశాల డీన్ ప్రొఫెసర్ ఎమ్.బాలకుమార్, ఫార్మశీ కళాశాల డీన్ ప్రొఫెసర్ రామారావు, గీతం కెరీర్ సర్వీసెస్ సహయ డీన్ కమాండర్ గురుమూర్తి గంగాధరన్, ఎ శ్రీరామ్, డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఆస్ట్రేలియా నేషనల్ యూనివర్సిటీ, సిడ్ని యూనివర్సిటీ, న్యూ సౌత్‌వేల్ యూనివర్సిటీ, క్వీన్స్ లాండ్ యూనివర్సిటీ మోనాష్ యూనివర్సిటీ, ట్రినిటి కాలేజ్ ఆఫ్ దర్భన్, సింగపూర్ జేమ్స్ కుక్ విశ్వవిద్యాలయం యూనివర్సిటీ ఆఫ్ వెస్ట్రన్ ఆస్ట్రేలియా ప్రతినిధులు గీతం విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించి వారి సందేశాలు నివృత్తి చేశారు. విదేశీ విద్యను అభ్యసించాలనుకునే వారికి పాస్‌పోర్ట్ సేవలపై అవగాహనకు ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయం ఏర్పాట్లు చేయగా, స్టేట్ బ్యాంక్ ఇండియన్ బ్యాంక్ యూనియన్ బ్యాంక్‌లు విద్యారుణాలపై అవగాహన కలిగించాయి.

# ప్రభుత్వ మహిళా కళాశాలలో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్



అల్లిపురం, ఆగస్టు 4, ప్రభాతవార్త

విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్ర మంలో భాగంగా ఎన్ఎస్ఎస్ హెల్త్ క్లబ్, ఎన్‌సిసి, వైఆర్‌సి సంయుక్తంగా అపోలో హస్పిటల్స్ వారిచే అవయవ దాన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, రీజనల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ శోభారాణి మాట్లాడుతూ అవయవ దాన ప్రాముఖ్యతను తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన డాక్టర్ సమి ప్రతి ఒక్కరూ అవయవ దానం చేయ్యాలని చేయకపోవడం వలన కలిగే అనర్థాలను విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అపోలో హస్పిటల్ సిబ్బంది వి ఉషశ్రీ, పి.దివ్యవాణి, ఎన్ఎస్ఎస్ పిఓలు డాక్టర్ ఏ హెచ్‌డి పుష్పలత, ఎన్‌వి పద్మకుమారి, ఎస్ అనురాధ, సిహెచ్ తేజస్వి ఎజీఓ డాక్టర్ క్రి సుధ, హెల్త్ క్లబ్ సెక్రటరీ ఏ జ్యోతి, డి.లక్ష్మణ్ణాయుడు, డాక్టర్ కె గీతాంజలి, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ టిక్కెట్ బిసిలకు కేటాయించాలి

జగదాంబ, ఆగస్టు 4, ప్రభాతవార్త



పట్టభద్రుల ఎమ్మెల్సీ టిక్కెట్ బిసిలకు కేటాయించాలని విశాఖపట్నం పార్లమెంట్ టిడిపి పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు బిసి నాయకులు గొర్లె శ్రీనివాస నాయుడు గురువారం వినతిపత్రం అందజేశారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ స్థానం నుంచి పోటీచేసేందుకు తనకు అవకాశం కల్పించాలని గొర్రె శ్రీనివాసనాయుడు పల్లా శ్రీనివాసరావును కోరారు. ఉత్తరాంధ్ర జిల్లాలో అత్యధిక జనాభా గల వెనుకబడిన తరగతులకు చెందిన తనకు పార్టీ తరుపున అవకాశం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ బిసి సంఘం నాయకులు, దక్షిణ నియోజకవర్గ నాయకులతో కలిసి వినతిపత్రంను అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలరాజు, సత్యనారాయణ, డొకరరమణ, ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు కామన వెంకటసుబ్బారావు, బిసి పార్లమెంట్ అధ్యక్షులు పల్లారమణ తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద సంస్థలో మహిళలకు బంగారు కాసులు, పట్టుచీరల పంపిణీ

జగదాంబ, ఆగస్టు 4, ప్రభాతవార్త

శ్రావణమాసంలో ప్రతి ఇంట భక్తిశ్రద్దలతో నిర్వహించే వరలక్ష్మీ వ్రతం మహిళలకు అత్యంత మంగళకరం అనిప్రముఖ సంఘసేవకులు, వివేకానంద సంస్థ గౌరవాధ్యక్షులు డాక్టర్ జహీర్‌అహ్మద్ అన్నారు. గురువారం వన్‌టౌన్‌లోని వివేకానంద అనాధ, వృద్ధాశ్రమంలో అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు సమకూర్చిన బంగారుకాసులు, పట్టుచీరలు సంస్థలోని మహిళా సభ్యులకు అతిథుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సంఘ సేవకులు, వైద్యులు డాక్టర్ జహీర్ అహ్మద్ హాజరై ఇక్కడ ఉన్న అనాధ వృద్ధులకు, అనాధలకు నిరంతరం సేవలందిస్తున్న మహిళా సభ్యుల సేవలు ప్రశంసనీయమన్నారు. కరోనాఇలో సైతం వీరు నిరంతరంప్రాణాలు ఎదురొడ్డి ఎంతో మందికితమ సేవలందించారన్నారు. వృద్ధులు, అనాధలను అక్కున చేర్చుకుని నిరంతరం మత తల్లిదండ్రుల వలే ఇక్కడ మహిళా సభ్యులు వారికి ఆదరించడం ఎంతో గొప్పవిషయమని అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, రౌండ్ టేబుల్ సంస్థ అధ్యక్షుడు ముస్తాక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసీతారామచంద్రా స్వామి దేవస్థానం అభివృద్ధి పనుల నిమిత్తం విరాళం



అల్లిపురం, ఆగస్టు 4, ప్రభాతవార్త

శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దత్తత దేవాలయం శ్రీ సీతారామచంద్రాస్వామి వారి దేవస్థానం అభివృద్ధి పనుల నిమిత్తం విశాఖ వాస్తవ్యులైన కొయ్య ప్రసాదరెడ్డి అంబికాబాగ్‌నకు ఆలయ అభివృద్ధి నిమిత్తం రూ. 1,01001/–లు విరాళం చెక్కు రూపంలో ఆలయ కార్యనిర్వహాణాధికారి కె.శిరీష వారికి అందజేశారు. వీరికి శ్రీస్వామి దర్శనం అనంతరం ప్రసాదం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ కె సింహాచలం, ధర్మకర్తలు ఎస్ సతీస్, ఎన్ఎస్ఎస్ సుబ్రహ్మణ్యం, ఆలయ ఉపకార్యనిర్వాహక ఇంజనీరు సిహెచ్‌వి రమణ, సహాయ కార్యనిర్వహణాధికారి పి.రామారావు తదితరులు పాల్గొన్నారు.



పాయకరావుపేట నియోజకవర్గంలో ఓ వివాహా వేడుకల్లో పాల్గొనేందుకు విచ్చేసిన సీఎం జగన్మోహన్‌రెడ్డిని రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్, ఉత్తరాంధ్ర జిల్లా గ్రాడ్యుయేషన్ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం జగన్మోహన్‌రెడ్డితో పలు అంశాలపై సుధాకర్ చర్చించారు. (ప్రభాతవార్త-విశాఖపట్నం)

# ఒత్తిడి లేని విద్యావిధానాన్ని అందిస్తున్నాం

## కంప్యూటర్ సైన్స్‌లో రూ. 1.10 కోట్ల వ్యయంతో మౌళిక వసతులు ఏర్పాటు

## విద్యార్థులకు ఉపయుక్తంగా రూఫ్‌టాప్ ఓపెన్ ఆడిటోరియం : వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి

ఏయూ, ఆగస్టు 4, ప్రభాతవార్త



ఏయూలో ఒత్తిడి లేని విద్యా విధానాన్ని అందిస్తున్నామని ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి అన్నారు. కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో నూతనంగా దాదాపు రూ. 1.10 కోట్ల వ్యయంతో నిర్మించిన తరగతి గదుల సముదాయం, రూఫ్‌టాప్ ఓపెన్ ఎయిర్ ఆటిటోరియం క్యాంటీన్ సముదాయాలను ఆయన విద్యార్థులతో కలిసి ప్రారంభించారు. అనం తరం వీసీ ప్రసాదరెడ్డి మాట్లాడుతూ ఆనందా యకంగా విద్య బోధన అభ్యసనం ఉండాలనే ఉద్దేశంతో మౌళిక వసతులు కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అదేవిధంగా నాడు–నేడు స్పూర్తితో విద్యార్థులకు అవసరమైన టాయిలెట్స్, విద్యార్థినులకు అదనపు టాయిలెట్స్, రెస్టరూమ్‌లు సైతం చేశామన్నారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో గత సంవత్సరం ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ కోర్సును ప్రారంభించామని ఈ విద్యా సంవత్సరం ఫుడ్ టెక్నాలజీ కోర్సును ప్రారంభిస్తున్నామన్నారు. మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ ఉన్ఫర్మేషన్ టెక్నాలజీ కోర్సును సైతం ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటిగ్రేటెడ్ ఇంజనీరింగ్ విద్యార్థులకు మరొక మంచి అవకాశం ఇస్తున్నామన్నారు. ఇక్కడ ఇంజనీరింగ్ చేరే విద్యార్థులు ఆస్ట్రేలియాలో వెస్ట్రన్ ఆస్ట్రేలియా యూనివర్సిటీలో అమెరికాలోని పరు యూనివర్సిటీలో చదువుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. రెండేళ్లు ఏయూలో మిగిలిన రెండు సంవత్సరాలు వెస్ట్రన్ ఆస్ట్రేలియా వర్సిటీ, పర్దు వర్సిటీలలో చదివే ఆవకాశం ఇస్తామన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రపంచంలో అత్యుత్తమ విశ్వవిద్యాలయాలలో చదువుకునే అవకాశం కల్పిస్తున్నామని ఈ దిశగా త్వరలో ఏంఓయూ చేసుకుంటున్నామన్నారు. ఇటీవల వెస్ట్రన్ ఆస్ట్రేలియా విశ్వవిద్యాలయం ప్రతినిధులు ఏయూను సందర్శించి సంయుక్తంగా కోరు ్సల నిర్వహణకు ప్రతిపాదన చేశారన్నారు.

# శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవాలయంలో భక్తులతో ప్రత్యేక సమావేశం

అల్లిపురం, ఆగస్టు 4, ప్రభాతవార్త



నగరంలోని బురుజు పేటలో వేంచేసిన శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో ఆలయ అభివృద్ధి, సుపరిపాలన విషయంలో ఆసక్తి గల దాతలు, భక్తుల నుంచి సలహాలు సూచనలు స్వీకరించుటకు గాను భక్తులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిందన్నారు. ఈ ప్రత్యేక సమావేశం ఈనెల 9వ తేదీ మంగళవారం సాయంత్రం 4 గంటలకు శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం అన్నదాన భవనం హాలు నందు నిర్వహించబడునని తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ అధికారులు, చైర్మన్, ధర్మకర్తలు కూడా పాల్గొనాలని కావున ఆసక్తి గల భక్తులు పాల్గొని దేవస్థాన అభివృద్ధికి సలహాలు, సూచనలు ఇవ్వవలసినదిగా దేవాలయ కార్యనిర్వహణాధికారిణి కె.శిరీష ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో శ్రావణ మాసం సందర్భంగా జరుగుతున్న శ్రావణలక్ష్మీ పూజలు గురువారం 6వ రోజు శ్రీ అమ్మవారికి విశేష పూజ నిర్వహించారు. ఈ పూజలో ఆరుగురు భక్తుల పేరున పూజ నిర్వహించి వారికి ప్రసాదాలు పంపుట జరిగింది. ఈ పూజకు కావలసిన పూజా సామాగ్రిని దేవస్థానం వారే సమకూర్చేదరు. పూజా రుసుము రూ. 400/– ఇతర వివరాలకు 0891–2566514, 2711725లను సంప్రదించాలని కోరారు.



# మిస్సోరీ స్టేట్ యూనివర్సిటీతో ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కోర్సు నిర్వహణ

## ఒక సంవత్సరం ఇండియాలో రెండో సంవత్సరం మిస్సోరిలో చదవాలి

## తక్కువ ఖర్చుతో అమెరికాలో ఎంఎస్ చేసే అవకాశం కల్పిస్తున్నాం

## వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి

ఏయూ, ఆగస్టు 4, ప్రభాతవార్త



అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయం మిస్సోరి స్టేట్ యూనివర్సిటీతో ఎంఎస్ ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ కోర్సును నిర్వహిస్తున్నట్టు ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి తెలిపారు. డిగ్రీ, బిటెక్ కోర్సులు పూర్తిచేసిన వారు ఈ కోర్సులో చేరడానికి అర్హులన్నారు. మొదటి సంవత్సరం ఆన్‌లైన్ విధానంలో భారత్‌లో పూర్తి చేయాలని రెండవ సంవత్సరం మిస్సోరి స్టేట్ యూనివర్సిటీలో చదవాల్సి ఉంటుంది. బిబిఏ, బికాం, బిసిఏ, బిటెక్ చదివిన వారు ఈ కోర్సులో చేరడానికి అర్హులు అమెరికాలో విద్యను పూర్తిచేసిన తరువాత మూడు సంవత్సరాలు అమెరికాలో ఉద్యోగం చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. కోర్సు ఫీజుగా మొదటి సంవత్సరం రూ. 3.6 లక్షలు రెండువ సంవత్సరం 6.1 లక్షల చెల్పించాలన్నారు. నాక్ ఏ గ్రేడ్ కలిగిన విశ్వవిద్యా లయాలకు చెందిన ప్రధమశ్రేణిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అర్హులన్నారు. పూర్తి వివరాలను ఏయూ అంత ర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్ కార్యాలయం నుంచి పొందవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాసరావు, అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్యఇఎన్ ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

## రాత్రి పారిశుధ్య పనుల నిర్వహణపై

# 'గ్రేటర్' కమిషనర్ ఆకస్మిక తనిఖీలు

(ప్రభాతవార్త-విశాఖపట్నం)



నగరంలోని జోన్–4 పరిధిలో పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనుల నిర్వహణపై గురువారం రాత్రి జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా కోర్టు, జగదాంబ, సూపర్‌బజార్, డాబాగార్డెన్స్, సరస్వతి పార్కు తదితర ప్రాంతాల్లో రాత్రి పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్మికులు వివరాలు, వారి హాజరును పరిశీలించి ఏ ఏ పాయింట్‌లో ఎంత మంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారనేది ఆరా తీశారు. రాత్రి పారిశుధ్య కార్మికులకు నిర్దేశించిన పాయింట్లలో విధిగా వుండాలని, ఆ ప్రాంత పారిశుధ్యం పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. ఆయా దుకాణాదారులు తమ దుకాణాల ఎదుటే చెత్తను వదిలేస్తున్నారని, దుకాణాలు మూసివేసే ముందు ఆ ప్రాంతాన్ని శుభ్రం చేసే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. పగలు రోడ్లు రద్దీగా వున్నందున పారిశుధ్య పనులు సరిగా నిర్వహించడం జరగదని, రాత్రి పారిశుధ్య కార్మికులు ప్రధాన రోడ్లను శుభ్రం చేయాలని ఆదేశించారు. వీధి దీపాలు పూర్తిస్థాయిలో వెలిగే విధంగా చూడాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. దీర్ఘకాలంగా పార్కింగ్ చేసి ఉన్న వాహనాల కింద చెత్త అధికంగా వుంటుందని, అటువంటి వాహనాలను తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ఈ ఆకస్మిక తనఖీల్లో అదనపు కమిషనర్ వై.శ్రీనివాసరావు, డీసీఆర్ ఫణిరామ్, జోనల్ కమిషనర్ చక్రవర్తి, ఎంహెచ్ఓ డాక్టర్ కిషోర్, శానిటరీ సూపర్‌వైజర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలే బిడ్డకు ఎంతో ఆరోగ్యదాయకం

**అంగన్వాడి సెక్టార్ -1 టీచర్ డి.సుజాత**

**ముంచంగిపుట్టు, ఆగస్టు 4 ప్రభాతవార్త**



తల్లిపాలే బిడ్డకు ఎంతో ఆరోగ్యకరమనిముంచింపు మండల కేంద్రం అంగన్వాడీ సెంటర్-1 టీచర్ డి.సుజాత అన్నారు. గురువారం ఉదయం మండల కేంద్రంలో గల సెక్టార్ అంగన్వాడి సెంటర్-1లో బాలింతలు గర్భిణులు చిన్నారులతో కలిసి తల్లిపాల వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ బాలింతలు గర్భిణులు తీసుకోవలసిన జాగ్రత్తలను వారికి వివరించారు. అదేవిధంగా ప్రభుత్వం గర్భిణులకు బాలింతలకు అవసరమైన అన్ని రకాల నిత్యావసర సరుకులు అందిస్తున్నారని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అదేవిధంగా పుట్టిన ప్రతి బిడ్డకు పుట్టిన వెంటనే తల్లిపాలను అందించాలని అలా అందించడం ద్వారా తల్లిపాలు సేవించిన చిన్నారులు ఆరోగ్యంవంతంగా ఉంటారని రోగ నిరోధక శక్తి పెంపొందడమే కాకుండా వారి ఎదుగుదలకు మానసిక ఎదుగుదలకు ఎంతగానో దోహదపడుతుందని ఆమె అన్నారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలు బాలింతలు విధిగా ఆకుకూరలు పోషక విలువలు గల ఆహారాన్ని కచ్చితంగా తీసుకోవాలని అలా తీసుకున్న నాడే ఆరోగ్యవంతమైన బిడ్డలు జన్మిస్తారని ఆమె అన్నారు. అదేవిధంగా బాలింతలు అయితే పౌష్టికాహార విలువలు గల ఆహారాన్ని తీసుకోవడం ద్వారా పిల్లలకు పోషక విలువలు గల పాలను అందించిన వారు అవుతారని అంతేకాకుండా ప్రభుత్వంలో అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషక విలువలు గల సరుకులను క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రానికి వచ్చి తీసుకోవాలని అదేవిధంగా నిత్యం పాలు గుడ్లు తీసుకోవాలని అప్పుడే తల్లి బిడ్డ ఆరోగ్యకరంగా ఉంటారని ఆమె అన్నారు. అనంతరం అంగన్వాడి సెంటర్ పరిధిలోగల గర్భిణీ స్త్రీలకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ పరిధిలోగల అంగన్వాడీ కార్యకర్తలు టీచర్లు ఆశా కార్యకర్తలు మహిళా పోలీసులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. వీరితోపాటు గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లిపాల వారోత్సవం కార్యక్రమంలో అంగన్వాడి సెంటర్లో ఏర్పాటు చేసిన పోషక విలువలు గల కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో సెక్టార్ పరిధిలోగల అంగన్వాడీ కార్యకర్తలు సత్యాలమ్మ పద్మ పార్వతి భరణి చంద్రకళ సువర్ణ రాధ, మహిళా పోలీస్ మాధవి వైద్య సిబ్బంది ఏఎన్ఎం మహేశ్వరి సిహెచ్ డబ్ల్యు చంద్రకళతో పాటు వెలుగు సిబ్బంది దేవమ్మ భవాని తదితరులు పాల్గొన్నారు.

# జంతర్ మంతర్ వద్ద గళమెత్తిన బీసీ నేతలు

**విశాఖపట్నం, ఆగస్టు 4 ప్రభాతవార్త**



బిసి సామాజిక హక్కుల కోసం జాతీయ స్థాయిలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద రెండు రోజులుగా బీసీ నేతలు ధర్నా నిర్వహించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ నాయకుడు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళరావు యాదవ్, విశాఖ జిల్లా అధ్యక్షులు డబ్బెరు కుమారు స్వామి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్నా బీసీలకు రాజ్యాధికారం అందలేదని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గత కొంత కాలంగా బీసీల అభ్యుదయం కోసం పోరాటాలు చేస్తోందని, కేంద్ర ప్రభుత్వం బీసీలకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పితాని ప్రసాద్, రాష్ట్ర అధ్యక్షుడు నమ్మి అప్పారావు, రాష్ట్ర కార్యదర్శి అన్నాజీరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు భరణికాన బాబురావు, శ్రీకాకళం జిల్లా అధ్యక్షుడు పి.చంద్రపతి రావు మహిళ నాయకులు ఈశ్వరి, పద్మ పాల్గొన్నారు.

# కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలి

**గొలుగొండ, ఆగస్టు 4 ప్రభాతవార్త**



గొలుగుండ మండలం పంచాయితీ పారిశుద్ధ్యం కార్మికులు బకాయి వేతనాలు కోసం జరుగు పోరాటంలో మూడో బిక్షాటన చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి సాపిరెడ్డి నారాయణమూర్తి మాట్లాడుతూ మూడు రోజులుగా కార్మికులు ఆందోళన చేస్తున్నా కనీసం పట్టించుకోవడంలేదు. జీతాలు ఇవ్వక కార్మికులు, గ్రామాలలో పారిశుద్ధ్య పనులు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ఎపిడిఓ, ఈఓఆర్డి పట్టించుకోకపోవడం చాలా అన్యాయ్యం అన్నారు. ఏపీ పంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు వై.రాజు, దేవత, అర్జున్, లోవరాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో అజాదికా అమృత్ మహోత్సవం

**పాడేరు, ఆగస్టు4, ప్రభాతవార్త**




పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్, టు ఆధ్వర్యంలో అజాదికా అమృత్ మహోత్సవం సందర్భంగా కళాశాలలో గురువారం విద్యార్థినీ విద్యార్థులకు దేశభక్తి గేయాలపై పోటీలు నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.వనము చిట్టబ్బాయి మాట్లాడుతూ యువత దేశభక్తిని అలవర్చుకోవాలని స్వాతంత్రం వచ్చి 75 సం.లు పురస్కరించుకొని విద్యార్థినీ విద్యార్థులు అందరూ ప్రజలకు జాతీయ సమైక్యతను ఇనుమడింప చేయాలని వారికి అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ జి.గౌరీ శంక ర్రావు పి.రమేష్ మాట్లాడుతూ కళాశాలలో నేటి నుంచి విద్యార్థినీ విద్యార్థులకు దేశభక్తిపై ప్రత్యేక ప్రదర్శనలు ఊరేగింపులు చిత్రలేఖనము చర్చ వక్రత పోటీలు దేశభక్తిపై సాంస్కృతిక కార్యక్రమాలు పోస్టర్ మేకింగ్ వంటి అంశాల నిర్వహణ హెరిటేజ్ వాక్ క్రీడా పోటీలు కళాకారులు ప్రజలతో కలిపి జెండా ప్రదర్శన నిర్వహించడం జరుగునని తెలియజేశారు. చరిత్ర విభాగం వారు ఆధ్వర్యంలో బిఏ విద్యార్థినీ విద్యార్థులు చిత్రలేఖనం ద్వారా స్వాతంత్ర సమరయోధుల ఫోటోలు ప్రదర్శించారు. కళా శాల వైస్ ప్రిన్సిపాల్ డా.టి.ఎన్.రసూల్ డా.ఎస్.చంద్రకళ సి.అనిత జి.గోవింద రాజు సిహెచ్ అచ్యు తరావు వినీల వరిజ సునీతాదేవి ఇవి జయలక్ష్మి విజయలక్ష్మి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నారా లోకేష్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని అరెస్టు చేయాలి

**మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్**

**పాడేరు, ఆగస్టు4, ప్రభాతవార్త**



అరకు నియోజకవర్గం హుకుంపేట మండల కేంద్రంలో అరకు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మండల టీడీపీ నాయకులతో కలిసి వైసిపికి చెందిన సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గుర్రంపాటి దేవేందర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడంపై తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అరకు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ హుకుంపేట పోలీస్ స్టేషన్‌లో గుర్రంపాటి దేవేందర్ రెడ్డిని తక్షణమే అరెస్ట్ చేయాలని సబ్ ఇన్స్పెక్టర్ పాపినాయుడుకి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల మరణించిన స్వర్గీయ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కుమార్తె కంటమానేని ఉమా మహేశ్వరి చావుకు కారణం నారా లోకేష్ అంటూ సోషల్ మీడియాలో ట్విటర్ వేదికలో వైసిపి సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గుఱ్ఱంపాటి దేవేందర్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం చాలా దుర్మార్గమని ఆంధ్ర రాష్ట్రంలో ప్రజాదరణ పొందుతున్న నారా లోకేష్‌పై ఇటువంటి వ్యాఖ్య లు చేయడం వైసిపి ప్రభుత్వనిది దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని అవాస్తవాలు ప్రచారం చేసిన గుర్రంపాటి దేవేందర్ రెడ్డిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శీర్గం సూర్యా కాంతం, టిఎన్ఎస్ఎఫ్ అరకు పార్లమెంట్ అధ్యక్షుడు తమర్ల సత్యనారాయణ టీడిపి సీనియర్ నాయకులు శెట్టి లక్ష్మణుడు, బాకురు సర్పంచ్ వెంకటరమణ రాజు, దారెల సర్పంచ్ పాండురంగ స్వామి, హుకుంపేట ఎంపీటీసీ కొమ్మ రమ, అరకు పార్లమెంట్ మహిళ ప్రధాన కార్యదర్శి సాగర సత్యవతి, టీడిపి నాయకులు శుకురు చందర్‌రావు, త్రినాథ్, ఐటీడీపీ కో కన్వీనర్ శివ సాగర్ మురళి రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తున్న పాడేరు ప్రాజెక్టు అధికారి

**ఏబీవిపి జిల్లా నాయకులు అల్లంగి మహేష్ బాబు**

**పాడేరు, ఆగస్టు4, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా పాడేరు ఐటిడిఏ గిరిజన ప్రాంతంలో అల్లూరి జిల్లా పరిధిలో చదువుతున్న గిరిజన విద్యార్థుల సమస్యల పరిష్కారంలో స్థానిక ఐటీడీఏ ప్రాజక్టు అధికారి తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని ఎబివిపి జిల్లా నాయకులు అల్లంగి మహేష్ బాబు, గెమ్మెలి కళ్యాణ్ ఆరోపించారు. గురువారం పాడేరు ఏపి.ఆర్.టీ.డబ్ల్యు బాలికల కళాశాల, పాఠశాల వద్ద కూలిపోయిన ప్రహరీ గోడ నిర్మించాలని, అలాగే గురుకుల కళాశాలల్లో ఇంటర్ మీడియట్ ప్రవేశాలకు త్వరగా ప్రవేశాలు కల్పించాలని వినతి పత్రం అం దించడానికి వెళ్లగా ప్రాజెక్ట్ అధికారి స్పందన సరిగ్గా లేదన్నారు. గతంలో కూడా పాడేరు గురుకుల కళాశాల ప్రహరీ నిర్మించాలని అనేక మార్లు వారి దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ ఇప్పటికీ సమస్య పరిష్కారం చేయలేదన్నారు. గురుకుల కళాశాలల్లో ఇంటర్ ప్రవేశాలు ఆలస్యం అవటం వలన గిరిజన విద్యార్థులు ఆందోళనకు గురై స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేరుతున్నారని వీటిగురించి పీఓని వివరణ అడగగా ముక్తసరిగా సమాధానం ఇస్తున్నారని అన్నారు. గురుకుల కళాశాల ప్రహరీ నిర్మించక పోతే కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని చెప్పగా ఏంచేసుకుంటారో చేసుకోండనీ అన్నారని వాపోయారు. గిరిజన ప్రాంతాల్లో సమస్యలు పరిష్కరించడానికి ప్రాజెక్ట్ అధికారి ఉన్నారా, లేక చూసి చూడనట్లు వుండటానికా అనీ ప్రశ్నించారు. పై సమస్యల పరిష్కా రానికి అధికారులు చర్యలు తీసుకోకపోతే విద్యార్థులతో కలిసి భారీ ఆందోళన కార్యక్రమం నిర్వహి స్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి నాయకులు అంగనైని ఆనంద్, పి.ఉపేంద్ర, సీసా సత్తిబాబు, కిముడు మల్లేష్ తదితరులున్నారు.

# చొంపి రహదారి దుస్థితి పాలకులకు పట్టదా

**అభివృద్ధి చేయాలని శాంతకుమారి డిమాండ్**

**అరకులోయ, ఆగస్టు 4, ప్రభాతవార్త**



అరకలోయ మండల కేంద్రం నుండి చొంపి గ్రామానికి వెళ్లే రహదారి గోతుల మయంగా మారిందని తక్షణమే పాలకులు అధికారులు స్పందించి అభివృద్ధి చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాచిపెంట శాంతకుమారి డిమాండ్ చేశారు. గురువారం చొంపి పంచాయితీలో పర్యటించిన ఆమె రహదారి దుస్థితిపై విలేకరులతో మాట్లాడారు. అరకులోయ నుండి చొంపి పంచాయతీ కేంద్రానికి వెళ్లే రహదారి అధ్వాన్నంగా మారి వాహన చోదకులు, పాదచారులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. అధ్వానంగా మారిన రహదారి దుస్థితి పాలకులకు పట్టదా అని ఆమె ప్రశ్నించారు. గోతులు మయంగా మారిన రహదారిలో ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులు ప్రమాదానికి గురవుతున్నారని తెలిపారు. అరకు వ్యాలీ మండల కేంద్రానికి కూతవేటు దూరములో ఉన్న చొంపి గ్రామ రహదారి పరిస్థితి అధ్వానంగా ఉంటే మారుమూల గిరిజన పల్లెల పరిస్థితి రహదారి ఏ విధంగా ఉంటుందోనని అన్నారు. ఈ రహదారి మీదుగా చొంపి, బస్కి, మాడగడ, సిరగం పంచాయితీల ప్రజలు ప్రయాణిస్తున్నారని చెప్పారు. వారంతా అధ్వాన్న రహదారితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. అలాగే ఈ రహదారి పక్కనే ప్రమాదకరమైనటువంటి పాడుబడ్డ నుయ్యి ఉందని, ఇక్కడ కనీసం ప్రమాద హెచ్చరిక బోర్డు కూడా ఏర్పాటు చేయలేదని ఆమె ఆవేదన చేశారు. ఇప్పటికైనా పాలకులు అధికారులు స్పందించి రహదారిని అభివృద్ధి పరచాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయి మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి శెట్టి భగత్ రాం, నాయకులు గుంజుడి సుబ్బారావు, కోర్ర పోతురాజు, జంపరంగి వెంకట్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఊరంతా ఆనందం.. గడపగడపకు సంక్షేమం : ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

**అరకులోయ, ఆగస్టు 4, ప్రభాతవార్త**



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమ పాలనలో ప్రజలందరికి మేలు జరుగుతోందని అరకులోయ శాసన సభ్యులు చెట్టి పాల్గుణ అన్నారు. గురువారం మండలంలోని సుంకరమెట్ట పంచాయతీ పరిధిలో ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజా సంక్షేమ పథకాలను వివరించారు. అలాగే ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఊరంతా ఆనందం, గడప గడపకు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాల్ని చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సచివాలయ పరిధిలోని పిరిబంద, పాతబోయి గుడ, కొత్త బోయిగూడ, ఎస్.కొత్తవలస, కిన్నంగుడ గ్రామాల్లోని 195 గడపలను సందర్శించిన ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు, గ్రామస్తుల సమస్యలను అడిగి తెకుసుకుని సంబంధిత ప్రభుత్వ అధికారుల ద్వారా తక్షణ పరిష్కారానికి ఉత్తర్వులు జారీ చేశారు. పిరిబంద గ్రామంలో శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే అక్కడికక్కడే ఐటీడీఏ పీఓతో మాట్లాడి నూతన పాఠశాల భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే గ్రామస్తుల ద్వారా పలు వినతులను స్వీకరించిన ఎమ్మెల్యే సీసీ రోడ్లు, మినీ అంగన్ వాడీ భవనాల నిర్మాణం, మంచినీటి వసతుల రూపకల్పనపై కార్యాచరణ చేపట్టాలని అధికారుల ఆదేశాలను జారీ చేశారు. ఈ కార్యక్రమంకు విచ్చేసిన ఎమ్మెల్యే వద్ద ప్రజలు ప్రభుత్వ పనితీరుపై హర్షాన్ని వ్యక్తం చేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో తామంతా ఆనందంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రంజపల్లి ఉషారాణి, వైస్ ఎంపీపీ కొర్ర సుమాంజలి, మండల అధ్యక్షులు కొర్రా గాసి, మార్కెట్ యార్డు చైర్మన్ కిల్లో రాజా రమేష్ బోస్, పీఏసీఎస్ చైర్మన్ బూర్జ హస్తిన కుమార్, వార్డు సభ్యులు ఎల్బీ కిరణ్ కుమార్, మాధురి శివ, షేక్ యాసిన్, ఎంపీడీఓ రాంబాబు, ఎమ్మార్వో వేణుగోపాల్, వైసిపి సీనియర్ నాయకులు సమర్డి రఘునాథ్, శెట్టి అప్పాలు, కార్తికో అరుణ కుమారి, సమర్డి గులాబీ, అప్పలస్వామి, గుబాయి శ్రీరాములు, హనోక్ (శివ), మన్య ప్రగతి చారిటబుల్ ట్రస్ట్ కో-ఆర్డినేటర్ బురిడీ రామరాజు, గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్దేరు ద్వారా ఖరీఫ్ సాగునీరు విడుదల

**మాడుగుల ఆగస్టు 4 ప్రభాతవార్త**



మాడుగుల మండలం పెద్దేరు జలాశయం ద్వారా గురువారం ఖరీఫ్ సాగునీరు విడుదల చేశారు. జలాశయం పరిధిలో మొత్తం 15, 105 ఎకరాలకు సంబంధించి ఈ సాగునీరును విడుదల చేశారు. మాడుగుల జెడ్పీటిసి కె.రమణమ్మ మండల ఉపాధ్యక్షుడు టివి రాజారామ్ చేతుల మీదుగా ఈ సాగునీరు విడుదల చేశారు. పెద్దేరు ఏఈ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రతినిధులు రైతులు జెడిపేట సర్పంచ్ కృష్ణమూర్తి పలు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్ఎంసి ద్వారా 40 క్యూసెక్కులు రాచకట్ట ద్వారా మరో 40 క్యూసెక్కులు నీరు విడుదల చేశారు.

# గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే

**యలమంచిలి, ఆగస్టు 4 ప్రభాతవార్త**



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా యలమంచిలి మండలం రేగుపాలెంలో గురువారం నాడు ఎమ్మెల్యే రమణమూర్తి రాజు, డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ పాల్గొన్నారు. ఎమ్మెల్యే రమణ మూర్తి రాజు (కన్నబాబు) గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం నుండి వస్తున్న సంక్షేమ పథకాలు అందరికి అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తక్షణమే పరిష్కరిస్తానని తెలిపారు. గ్రామంలో రోడ్లు, కాలువల నిర్మాణం గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీంతో వెంటనే ఎమ్మెల్యే కన్నబాబు స్పందించి తక్షణం అవసరమైన చోట రోడ్లు, కాలువలు నిర్మాణాలు చేపట్టాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోవింద్, సర్పంచ్ మహాలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరావు తహశీల్దార్ రాణి అమ్మాజీ, యలమంచిలి పట్టణ వైసీపీ అధ్యక్షుడు దొర రూరల్ అధ్యక్షుడు త్రినాథ్ ప్రభుత్వ అధికారులు రూరల్ ఎస్సై సన్నీబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో సంక్షేమ పథకాలు అమలు : ఎమ్మెల్యే

**పాడేరు, ఆగస్టు4, ప్రభాతవార్త**





ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన దగ్గర నుంచి రికార్డుస్థాయిలో గడప గడపకులోనూ సంక్షేమ పథకాలు అందుతున్నాయని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో పాడేరు మండలం డోకులూరు గ్రామ సచివాలయంలో పరిధిలోని గొట్టుపల్లి, మండిపట్టు గ్రామాల్లో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యకర్తలు, నాయకులు, గ్రామ సచివాలయ అధికారుల మధ్య ఎంతో ఉత్సాహభరితంగా సాగిన ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు గడప గడపకూ వెళుతూ ప్రభుత్వం ఈ మూడేళ్లలో పేదలకు అందించిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఒక్కో కుటుంబానికి ఇప్పటి వరకూ ప్రభుత్వం ఎంతమొత్తంలో సంక్షేమ పథకాల రూపంలో డబ్బులను అందజేసిందో వివరించారు. ఎమ్మెల్యే భాగ్యాలక్ష్మి వెళ్లిన ప్రతి గడపలోనూ సాదర స్వాగతం లభించింది. ఏ ప్రభుత్వమూ ఇప్పటి వరకూ ఈ స్థాయిలో కుటుంబంలో ఉన్న అందరికీ సంక్షేమ పథకాలు ఇచ్చిన దాఖలాలు లేవని ప్రజలే స్వయంగా చెప్పడం ఎంతో సంతోషాన్నిస్తుందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పట్ల ప్రజలకు గౌరవం పెరిగిందని ప్రజల్లో ఆయన తండ్రి తర్వాత మహానేతగా జగన్ మారిపోయారని అర్హత ఉండీ కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందని వారితో మాట్లాడి ఈ పథకాలను ఎలా పొందాలో అవగాహన కల్పించారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో అర్జీ రూపంలో వచ్చిన సమస్యలను అక్కడిక్కడే పరిష్కరించే ప్రయత్నం చేశారు. దీర్ఘకాలంలో పరిష్కారం అయ్యే సమస్యలపై అధికారులతో చర్చించి త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైస్ ఎంపీపీ కుంతూరు కనకాలమ్మ, డోకులూరు సర్పంచ్ సన్నిబాబు, డి.గొందూరు సర్పంచ్ సీదరి రాంబాబు, కించూరు సర్పంచ్ రాంబాబు, కుజ్జలి సర్పంచ్ చిట్టిబాబు, కుజ్జలి ఎంపీటీసీ నరసింహమూర్తి, నగిసిపల్లి ఎంపీటీసీ పాత్రుడు, సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ సీదరి మంగళన్న దొర, మాజీ సర్పంచ్ సూరిబాబు, సీనియర్ నాయకులు కన్నపాత్రుడు, సచివాలయం అధికారులు భారీ సంఖ్యలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేగుపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

**యలమంచిలి, ఆగస్టు 4 ప్రభాతవార్త**



యలమంచిలి మండలంలో రేగుపాలెం గ్రామంలో గడపగడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం ఎమ్మెల్యే కన్నబాబు పర్యటించారు. ఈ సందర్భంగా కరోనా కారణంగా అర్జున్‌రావు అనే వ్యక్తి మరణించారు. ఆ కుటుంబం చాలా ఆర్థికంగా ఇబ్బందులకు గురైందని ఇది తెలుసుకున్న ఎమ్మెల్యే కన్నబాబు వెంటనే పదివేల రూపాయలు నగదును మృతుని కుటుంబానికి అందజేశారు. ఎమ్మెల్యే కన్నబాబు అందించిన సహాయంపై గ్రామ ప్రజలు అందరూ హర్షం వ్యక్తం చేశారు.



# హర్ ఘర్ తిరంగాలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

**చింతపల్లి(నర్సీపట్నము) ఆగస్టు 4 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మండలంలోని ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని జెడ్పిటిసీ పోతురాజు బాలయ్య గురువారం అన్నారు. ఈ నెల 11 నుంచి 15 వరకూ 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతీ ఒక్కరి గృహంపై జాతీయ పతాకాన్ని ఎగురవేయాలన్నారు. జాతీయ జెండా రూప కర్త పింగళి వెంకయ్య ఆశయ సాధనకు ఇవే మనమిచ్చే ఘనమైన నివాళులన్నారు.



**అనకాపల్లి జిల్లా పాయకరావుపేట ఎస్సీ కార్పొరేషన్ చైర్‌పర్సన్ పెదపాటి అమ్మాజి కుమార్తె డయానా చంద్రకాంతం-సుధీర్ కుమార్ వివాహ వేడుకకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి హాజరవుతున్న నేపథ్యంలో గురువారం తుని గవర్నమెంట్ కాలేజ్ హెలిప్యాడ్ గ్రౌండ్ నందు ముఖ్యమంత్రి జగన్‌కు స్వాగతం పలికిన అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డా.సత్యవతమ్మ, ఆమెతోపాటు ఎస్.రాయవరం ఎంపీపీ బొలిశెట్టి శారదా దేవి తన భర్త గోవిందు ముఖ్యమంత్రిని కలిసి కొన్ని విషయాలను ఆయన దృష్టికి తీసుకెళ్లి దృశ్యం (ప్రభాతవార్త-నక్కపల్లి)**

# ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ శిక్షణ తరగతులు



విశాఖపట్నం, ఆగస్టు 4 ప్రభాతవార్త

జిల్లా వైద్యా ఆరోగ్య శాఖాధికారి విశాఖపట్నం వారి కార్యాలయంలో డా.కె. విజయలక్ష్మి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆధ్వర్యంలో రెండు రోజుల ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ శిక్షణ తరగతులను నిర్వహించడం జరిగిందని తెలిపారు. 2న 5 బ్యాచులు మొత్తం 290 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని 3న 2 బ్యాచ్‌లు 110 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని వారిలో 10 మంది వైద్యాధికారులు 54 మంది ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పర్యవేక్షణ అధి కార్లు, 9 మహిళా ఆరోగ్య కార్యకర్తలు, 40 మంది ఎంఎల్‌హెచ్‌పీలు ఐసీడీ ఎస్ డిపార్ట్‌మెంట్ నుంచి ఒక సీడీపీఓ ఇద్దరు అంగన్వాడీ కార్యకర్తలు శిక్షణ పొందారన్నారు. మొత్తం రెండు రోజులకు కలిపి 400 మంది ఆరోగ్య సిబ్బంది శిక్షణ పొందారని వీరికి కుటుంబ డాక్టర్ విధానంనందు శిక్షణ ఇచ్చుటకు రాష్ట్ర నోడల్ అధికార డా.ఎల్‌బిహెచ్‌ఎస్, ఒక రోజు విజయవాడలో శిక్షణ పొందిన ప్రోగ్రాం అధికారులు అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.మధుసూధన ప్రసాద్, ఎస్‌పీహెచ్‌ఓ డా.రామిరెడ్డి మహిళా సంరక్షణ అధికారి డా.బి.ఉమాపతి, డా.బదరీ నారాయణ పాల్గొన్నారు. కుటుంబ డా.విధానం ఆగస్టు 15 నుంచి అన్ని ఆరోగ్య కేంద్రంలోనూ ప్రారంభించ బడుతుందని శిక్షణ పొందిన వారు తమ ఆరోగ్య కేంద్రాల్లో విధిగా చెప్పిన విషయాలు అన్ని ఆచరించాలని డా.కె.విజయలక్ష్మి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి శిక్షణా తరగతుల ముగింపు సమావేశంలో తెలిపారు.

## విశాఖలో వినూత్న పట్టణాభివృద్ధి ప్రభావాలపై
# ఫోటోగ్రఫీ పోటీ పోస్టర్ ఆవిష్కరణ

విశాఖపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త



నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ అఫైర్స్ (ఎన్‌ఐయుఎ) ఆధ్వర్యంలో సిటీస్(సిఐటిఐఐఎస్) కింద పౌరుల దృక్కోణంలో దేశంలోని వినూత్న ఆవిష్కరణలతో నడిచే పట్టణాభివృధి, వాటి ప్రభావాలను వివరించే ఉద్దేశంతో 'సిటీస్ ఆఫ్ టుమారో' అనే ఫోటోగ్రఫీ పోటీని నిర్వహిస్తోందని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ లక్ష్మీశ వెల్లడించారు. ఈ పోటీకి సంబంధించిన పోస్టర్‌ను నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ లక్ష్మీశ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఎస్ఎస్ వర్మ, సీఈ రవికృష్ణ రాజుతో పాటు జీవీఎంసీ అధికారులు, ఎన్ఐయుఎ ప్రతినిధులు, స్మార్ట్‌సిటీ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్లు మాట్లాడుతూ, ఈ ఫోటోగ్రఫీ పోటీలో బహిరంగ ప్రదేశాలు, సస్టెయిన్‌బుల్ మొబిలిటీ, ఈ-గవర్నెన్స్, సామాజిక ఆవిష్కరణ అనే 4 థీమ్స్ నుంచి ఆహ్వానాలను స్వీకరిస్తున్నారన్నారు. ఈ నాలుగు థీమ్‌ల్లో ఏ థీమ్ నుంచి అయిన 3 ఫోటోస్‌లను ఈ పోటీకి పంపించాల్సి వుందని పేర్కొన్నారు. ప్రఖ్యాత ఫోటోగ్రాఫర్లు రఘురాయ్, కేతకీ సేత్, మిష్టర్ సౌనక్ బెనర్జీలతో కూడిన ప్యానెల్ ఆధ్వర్యంలో ఎంపిక జరుగుతుందని, మొదటి బహుమతి రూ.50 వేలు, రెండవ బహుమతి రూ.25 వేలు, మూడవ బహుమతి రూ.10 వేలు చొప్పున బహుమతులుగా అందజేయనున్నారని పేర్కొన్నారు. విజేత ఎంట్రీలు అక్టోబర్ 2022లో న్యూఢిల్లీలోని ఇండియా హాబిటాట్ సెంటర్‌లో జరిగే పబ్లిక్ ఎగ్జిబిషన్‌లో కూడా ప్రదర్శించబడతాయని వివరించారు. ఈ పోటీలో పాల్గొనేందుకు చివరి తేదీ ఈ నెల 26 అని వివరించారు.

# మానవత్వం లేకుండా మాట్లాడుతున్నారు.. దారుణం : అయ్యన్న
## వైసీపీ సోషల్ మీడియాపై టీడీపీ ఫిర్యాదు

విశాఖపట్నం, ఆగస్టు 4,ప్రభాతవార్త



స్వర్గీయ ఎన్టీఆర్ కూతురు ఆత్మహత్య చేసుకుంటే, మానవత్వం లేకుండా మాట్లాడడం దారుణమని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్న పాత్రుడు ఆంధ్రుల ఆరాధ్య దైవం డాక్టర్ నందమూరి తారకరామారావు చిన్న కుమార్తె మరణంపై తప్పుడు వార్తలు సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నా వైసీపీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేవేంద్రరెడ్డిపై విశాఖ డీసీపీ గౌతమ్ గార్గ్ టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు బృందం గురువారం ఫిర్యాదు చేసింది. విశాఖ, అనకాపల్లి పార్లమెంటరీ నాయకులు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. వైసీపీ నాయకులు సోషల్ మీడియాలో అవాకులు, చవాకులు మాట్లాడుతున్నారని ఆయన దుయ్యబట్టారు. నారా లోకేష్‌పై నకిలీ పోస్టుల ద్వారా టార్గెట్ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మనోభావాలు దెబ్బతీసి భావోద్వేగాలు కలిగిన స్తున్నారన్నారు.



ప్రజలలో నారా లోకేష్ ప్రతిష్టను తగ్గించాలని ఉద్దేశ్యంతో పెట్టిన పోస్టింగ్‌లపై చర్యలు తీసుకోవాలని ఆయన వినతిపత్రం అందజేశారు. ప్రచురించడం, సోషల్ మీడియా ప్లాట్ ఫారమ్‌లో ప్రసారం చేయడం ద్వారా ఈ తప్పుడు పుకారు వ్యాపిస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వ భూ రికార్డు ప్రకారం జూబ్లీహిల్స్ రోడ్డు నెంబరు 45లో 273,274,275,276 సర్వే నెంబర్లులో భూమి లేదనేది వాస్తవమన్నారు. నిరాధారమైన ఆరోపణలతో తుప్పుడు ప్రచారాలుచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్లాట్ నెంబరు 3, రోడ్డు నెంబరు 12, బంజారాహిల్స్, ఎమ్మెల్యే కాలనీ, హైదరాబాద్ నుంచి దుష్ప్రచారం సాగుతోందని ఆయన తెలియజేశారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, విశాఖ పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగుదేశం మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత, అనకాపల్లి పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగజదీశ్వరరావు, దక్షిణ నియోజకవర్గ ఇన్‌చార్జి గండి బాబ్జీ, అనకాపల్లి ఇన్‌ఛార్జి పీలా గోవింద్, యలమంచలి ఇన్‌ఛార్జి ప్రగడ నాగేశ్వరావు, భీమిలి ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్, పట్టాబి, పోతన్న రెడ్డి, ఆళ్ల శ్రీనివాసరావు,గాడు అప్పలనాయుడు, ప్రణవ్‌గోపాల్, విల్లూరి చక్రవర్తి, దాసన సత్యనారాయణ, జి.వాసు, సత్య, షేక్‌రామ్ తుల్లా తదితర్లు పాల్గొన్నారు.

# 6వ ప్రత్యేక సినీసంగీత విభావరి



జగదాంబ, ఆగస్టు 4, ప్రభాతవార్త

ఘంటసాల స్పోర్ట్స్ అండ్‌కల్చరల్ అసోసియేషన్, ఎస్పీబాలు సంగీత సేవా ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 6వ తేదీన సాయంత్రం 6 గంటలకు ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో నిర్వహించనున్నట్లు ఘంటసాల స్పోర్ట్స్ అండ్‌కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు చెన్నా తిరుమలరావు తెలిపారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను గురువారం ఉదయం లాసన్స్‌బే కాలనీలోని విశాఖ ఎంపి ఎంవివి సత్యనారాయణ తనక్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చెన్నా తిరుమలరావు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాకు చెందిన గాయకులు పలు సినీ గీతాలు ఆలపిస్తారని తెలిపారు. సంగీత ప్రియులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తిరెడ్డి, సంగీత సంస్థల చైర్మన్ కొణతాల రాజు, ఉపాధ్యక్షులు బొమ్మిడి సత్యనారాయణ, ఎస్పీబాలుసంగీత సేవా ట్రస్టు అధ్యక్షురాలు మధుపాడరమణిలు పాల్గొన్నారు.

# దుప్పిను అటవీ శాఖకు అప్పగింత

ఆరిలోవ, ఆగస్టు 4, ప్రభాతవార్త



కొయ్యూరు మండలం అటవీ ప్రాంతం నుండి కితలోవ గ్రామంలోకి చుక్కలు దుప్పి రావడంతో పాటు పశువుల మందలో కలిసి మూడు రోజులుగా తిరుగుతుండడంతో గ్రామ నివాసి నూకరాజు గమణించి గురువారం ఆటవీ శాఖ అధికారులకు సమాచారం అందజేశారు. దీంతో బంగారం పేట భీటు ఆఫీసర్ గౌరేష్ సిబ్బందితో కలిసి దుప్పను పట్టుకొని అక్కడ నుండి విశాఖ జంతు ప్రదర్శన శాల(జూ) కూ తీసుకొని వెళ్ళారు. అనంతరం అక్కడ వైద్యులు దుప్పిను పరీక్షించి ఆరోగ్యంగానే ఉందని నిర్ధారించి ఆటవీశాఖ అధికారులు అనుమతి మేరకు కంబాల కొండ ఎకో టూరిజం పార్కులో వదిలివేసినట్లు ఆటవీశాఖ అధికారులు తెలిపారు.

# మహిళ ఆత్మహత్య



ఆరిలోవ, ఆగస్టు 4, ప్రభాతవార్త

స్థానిక 10వ వార్డు ఆదర్శనగర్ వద్ద సుందర్‌నగర్ ప్రాంతంలో ఓ మహిళ ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఆరిలోవ సీ.ఐ. ఇమ్మాన్యుయేల్‌రాజు తెలిపిన వివరాలు మేరకు సిరిశెట్టి రోజాంబిక(23) అనే మహిళ గత ఏడాది శేఖర్ అనే వ్యక్తితో వివాహం జరిగింది. అయితే వీరిద్దరూ మధ్య ఒకరిపై ఒకరుకి అనుమానాలు రావడంతో కలహాలు ఏర్పాడ్డాయని, దీంతో ఆమె మనస్థాపం చెంది గురువారం ఉదయం ఇంట్లో ఎవరూలేని సమయం చూసి ఫ్యానుకు ఉరివేసుకున్నట్లు సీఐ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కె.జి.హెచ్‌కు తరలించారు. మృతురాలు తల్లి విమల ఫిర్యాదు మేరకు ఈ కేసు సీ.ఐ. ఇమ్మాన్యుయేల్‌రాజు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి శాంతిభద్రతల ఎస్.ఐ. అప్పారావు ధర్యాప్తు చేస్తున్నారు.

# డీఆర్‌హెచ్‌పీ దరఖాస్తు చేసిన ఎస్ఎస్‌బీఏ ఇన్నోవేషన్స్

అల్లిపురం, ఆగస్టు 4, ప్రభాతవార్త

ఎస్ఎస్‌బీఏ ఇన్నోవేషన్స్ లిమిటెడ్ (ట్యాక్స్‌బడ్డీ) తమ డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డీఆర్‌హెచ్‌పీ)ను సెబీ వద్ద సమర్పించింది. భారతదేశంలో తమ ప్లాట్‌ఫామ్‌పై నమోదు చేస్తున్న వ్యక్తులు, హెచ్‌యుఎఫ్, ప్రొఫెషనల్స్, సంస్థలు, కంపెనీలకు ట్యాక్స్ ప్లానింగ్, ఫైలింగ్, వ్యక్తిగత పెట్టుబడుల సలహాలను సమగ్రమైన ఆర్థిక పరిష్కారాలను అందించడంపై దృష్టి సారించిన సాంకేతికాధారిత ఫైనాన్సియల్ సొల్యూషన్స్ సంస్థ ఎస్ఎస్‌బీఏ ఇన్నోవేషన్స్ లిమిటెడ్ (ట్యాక్స్‌బడ్డీ) గత కొద్ది సంవత్సరాలుగా ఇది ఆన్‌లైన్ ట్యాక్స్ ప్లానింగ్ ఫ్లాట్‌ఫామ్ నుంచి సమగ్రమైన పన్ను పరిష్కారాలను అందించడం కోసం ఒన్‌స్టాప్ షాప్‌గా అందుబాటు ధరలలో ఆర్థిక సేవలనందించే సంస్థగా నిలిచింది. ఈ కంపెనీతమ తొలి పబ్లిక్ ఆఫరింగ్ ద్వారా 10 రూపాయల ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేర్లను తాజాగా జారీ చేయడం ద్వారా 105 కోట్ల రూపాయలను సమీకరించనుంది.

# 'ట్రాన్స్‌ఫర్మేటివ్ క్లైమేట్ యాక్షన్' ప్రాజెక్టు కింద 'గ్రేటర్' ఎంపిక

7వ పేజీ తరువాయి

అంశాలుంటాయని పేర్కొన్నారు. ఈ సమస్యలపై జీవీఎంసీ ఎప్పటికీ పనులు చేయడంలో ముందంజలో వుంటుందన్నారు. ఇప్పటికే వివిధ పనులు చేపడుతున్నామని, ప్రతినిధులందరూ విశాఖకు విచ్చేసి ఈ పనులన్నీ పర్యవేక్షించి తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని కమిషనర్ వారిని ఆహ్వానించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రతినిధులు గాంధీ, శేఖర్, ఆర్.శ్రీవత్సలా మహేష్ పాల్గొనగా, జీవీఎంసీ నుంచి యుఎన్‌డిపి సభ్యులు పాల్గొన్నారు.

# విజయసాయిరెడ్డికి దక్కిన అరుదైన అవకాశం

7వ పేజీ తరువాయి

చేస్తూ సభా కార్యక్రమాలకు ఆటంకం కల్పించే ప్రయత్నం చేశారు. తొలిసారిగా అధ్యక్ష స్థానం అధిష్టించిన విజయసాయిరెడ్డి తొణుకూ బెణుకూ లేకుండా సభను నడిపించారు. ఆందోళన చేస్తున్న ప్రతిపక్షాలను హిందీ, ఇంగ్లీషు భాషలో సముదాయించే ప్రయత్నం చేస్తూ ప్రశ్నోత్తరాల్లో సభ్యులకు మంత్రులు ఇచ్చే సమాధానాలకు అంతరాయం కలగకుండా చేయగలిగారు. అంతకుముందు ఉదయం సభ ప్రారంభమైన కొద్ది నిమిషాలకే వాయిదా పడింది. వాయిదా అనంతరం మధ్యాహ్నం సభ సమావేశమైనప్పుడు కాంగ్రెస్, టిఎంసీ, శివసేన, ఆప్‌తో పాటు ఇతర ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వెల్‌లోకి దూసుకెళ్లారు. ప్రతిపక్ష నేతలే లక్ష్యంగా ప్రభుత్వం ఈడీతో పాటు ఇతర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నట్టు ఆరోపిస్తూ ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తెలిపారు. డీఎంకె, లెఫ్ట్ తదితర పార్టీల సభ్యులు పోడియం వద్ద నిరసనను కొనసాగించారు. ఈ నిరసనల మధ్య ఛైర్మన్ స్థానంలో ఉన్న విజయసాయిరెడ్డి ప్రశ్నోత్తరాలను కొనసాగించారు. ప్రశ్నోత్తరాలు కొనసాగుతుండగానే ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే, సభా నాయకుడు పియూష్ గోయల్ సభలో మాట్లాడేందుకు విజయసాయిరెడ్డి అవకాశం ఇచ్చారు. గోయల్ ఇచ్చిన వివరణకు సంతృప్తి చెందని విపక్షాలు తమ నిరసనను కొనసాగించాయి. ప్రశ్నోత్తరాల సమయంలో సభను అడ్డుకోవడం సముచితం కాదని ఆందోళన చేస్తున్న ప్రతిపక్ష సభ్యులు తమ తమ స్థానాల్లో కూర్చోవాలని, ప్రశ్నోత్తరాలను కొనసాగించేందుకు సహకరించాలని విజయసాయిరెడ్డి పదే పదే సభ్యులకు విజ్ఞప్తి చేశారు. సభలో విపక్షాల నిరసనలు కొనసాగుతున్నప్పటికీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానం ఇచ్చారు. ఈ గందరగోళం మధ్య ప్రశ్నోత్తరాల సమయాన్ని విజయసాయిరెడ్డి దిగ్విజయంగా పూర్తిచేసి ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన వెంటనే సభను వాయిదా వేశారు.

# విశాఖలో లిక్కర్ మాఫియా..!

7వ పేజీ తరువాయి

ఉన్న సంగతి తెలిసిందే. అంతేకాకుండా ఇక్కడకు పనుల నిమిత్తం వలస వచ్చేవారి సంఖ్య కూడా ఎక్కువే. మధురవాడ పరిసర ప్రాంతాల్లో ఎక్కువగా క్వారీ పనులు చేసుకొనే వాళ్ళు, ఇతర కూలి పనులు చేసుకొనే కార్మికులు కూడా అధికంగానే ఉంటారు. ఆ విధమైన కార్మికులనే లక్ష్యంగా చేసుకొని బార్ల నిర్వాహకులు తమ దందాను కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ మద్యం దుకాణాలు తెరవని సమయాల్లో ఒక్కో క్వాటర్ బాటిల్‌పై రూ. 50 నుంచి రూ. 70 వరకు అధికంగా వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నట్టు మందుబాబులు ఆరోపిస్తున్నారు.

### మామూళ్ల మత్తుల్లో ఎక్సయిజ్ అధికారులు :

విశాఖనగరంలో దాదాపు అన్నీ మద్యం దుకాణాలు, బార్లలో ఎప్పుడు కావాలన్నా మద్యం సిద్ధంగా ఉంటుంది. ఉదయం, రాత్రి అన్న తేడా లేకుండా మద్యం విక్రయాలను కొనసాగిస్తున్నా ఎక్సయిజ్‌తో పాటు నగర పోలీసులు కూడా చూసిచూడనట్టే వ్యవహరిస్తున్నారు. కొన్నిసార్లు మాత్రం హడావుడి చేసి తర్వాత మిన్నకుండిపోతున్నారన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా బార్ల నిర్వాహకుల నుంచి భారీగా మామూళ్లు వసూలు చేస్తుండటంతోనే సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదన్న ఆరోపణలున్నాయి. దీనిపై వివరణ కోసం సంబంధిత ఎస్ఈబి ఏడిసిపి అధికారికి ఫోన్ చేయగా స్పందించకపోవడం గమనార్హం. ఏదిఏమైనా విశాఖలో మాత్రం మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్స్ నిర్వాహకుల దోపిడీకి ప్రజలు బలౌతుంటే అన్నీ తెలిసిన ఎక్సయిజ్ అధికారులు మామూళ్లు కావచ్చు లేదా తాయిలాలు కావచ్చు ఇంకా ఏవైనా వాటికి లొంగిపోయి చూస్తూ ఉంటున్నారనేది జగమెరిగిన సత్యమని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# లోన్ యాప్స్ వలలో పడకండి

7వ పేజీ తరువాయి




ఫీజు, అధిక వడ్డీలతో పూర్తిగా మోసగిస్తారనీ, లోన్ యాప్స్ డౌన్లోడ్ చేసుకున్న వెంటనే తమ వ్యక్తిగత సమాచారం (కాంటాక్ట్స్, ఫోటోలు, వీడియోలు, మైక్రో ఫోన్, కెమెరా మొదలైనవి) మొత్తం వారి చేతుల్లోకి వెళ్ళిపోతుందనీ, తద్వారా తమ ఫోటోలను మార్ఫింగ్ చేసి వాటిని అసభ్యంగా గానీ అశ్లీలంగా గానీ తమ కాంటాక్ట్స్‌కు పంపడం లాంటి బెదిరింపులకు పాల్పడడం జరుగుతుందన్నారు. లోన్ యాప్స్ అన్నీ కొద్దిరోజులు పాటూ గూగుల్ ప్లే స్టోర్‌లో అనధికారకంగా చలామణి అయి ఏవైనా కంప్లైంట్స్ వస్తే కనుమరుగవుతాయని పేర్కొన్నారు. కావున నగర ప్రజలు సులభంగా లోన్ వస్తుందని, సమయానికి లేదా తొందరగా డబ్బులు వస్తాయని ఇతర ఆకర్షణలకు లోనై ప్రమాదకరమైన లోన్ యప్స్ వలలో పడొద్దని సూచించారు. వ్యక్తిగత సమాచారం ఇచ్చి వారితో పాటు తమ కుటుంబ సభ్యుల, ముఖ్యంగా మహిళల, స్నేహితుల, ఇతర శ్రేయోభిలాషుల సమాచారాన్ని ప్రమాదంలో పెట్టొద్దని సూచించారు.




# నగరానికి శ్రావణ శోభ

7వ పేజీ తరువాయి



నుంచి పూలు కొనుగోలుచేసి ఇక్కడకు తీసుకురావడంతో మరింత రేట్లు పెంచి పూలవిక్రయదారులు సొమ్ము చేసుకున్నారు. పూలు విడివిడిగా అమ్మకుండా వందల లెక్కల్లోను, కేజీల తూకంతో అధిక ధరలకు విక్రయించారు. ఈ సందర్భంగా మల్లిపూలు, గులాబీలు, చామంతి, కాగడాలు, లిల్లీ, బంతిపూలు తదితర పూజకు పనికివచ్చే పూలను విక్రయించారు. శ్రావణమాసం రెండో శుక్రవారం రావడంతో మార్కెట్లకు ప్రజలు అధికసంఖ్యలో రావడంతో వాహనదారులకు ట్రాఫిక్ ఎక్కడికక్కడే నిలిచిపోవడంతో కొంత ఇబ్బందులకు గురయ్యారు. పోలీస్‌లు ప్రత్యేకంగా దృష్టిసారించి ట్రాఫిక్ నియంత్రణ చేశారు.

# ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ ప్రజా కవి
# వంగపండు విగ్రహా ఆవిష్కరణ

7వ పేజీ తరువాయి

సేవలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గుర్తించి వంగపండు పేరున అవార్డు, బీచ్‌రోడ్డులో విగ్రహం ఏర్పాటు చేయటం ఆనందదాయకం అని అన్నారు. సామాన్య ప్రజల కష్టసుఖాలు వండపండు రచనలు పాటల్లో కనిపిస్తాయన్నారు. పరిస్థితులకు అనుగుణంగా అప్పటికప్పుడే రాసి పాటలు పాడే గొప్ప కళాకారుడు వంగపండు అని కొనియాడారు.

## టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్‌పై
## తప్పుడు ఆరోపణలు చేసిన గుర్రం దేవేందర్‌పై పాడేరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

పాడేరు,ఆగస్టు 4,ప్రభాతవార్త:



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, టిడిపి వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు కుమార్తె శ్రీమతి కంఠమనేని ఉమా మహేశ్వరి ఆత్మహత్య చేసుకుని మృతిచెందిన విషయం తెలిసిందే. మాజీ సిఎం నారాచంద్రబాబునాయుడు కుమారుడు టిడిపిజాతీయ ప్రధానకార్యదర్శి నారాలోకేష్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తున్న గుర్రం దేవేందర్‌రెడ్డిపై కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని పాడేరు పోలీస్ స్టేషన్‌లో తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గబ్బాడ సింహాచలం, టిడిపి టిఎన్ఎస్ఎఫ్ నాయకులు కె.శ్రీను,వి.నానిబాబు, బి.శ్రీనివాసరావు,తెలుగుయువత నాయకులు దుంబేరి విశ్వనాధం, నాయకులు కార్యనిర్వాహక కార్యదర్శి కోడా సురేష్‌కుమార్ గురువారం పాడేరు సబ్‌ఇన్‌స్పెక్టర్ లక్ష్మణరావుకు ఫిర్యాదు చేసారు.ఈ సందర్భంగా టిడిపిఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గబ్బాడ సింహాచలం మాట్లాడుతూ లోకేష్‌పైతప్పుడు ఆరోపణలు చేసిన దేవేందర్ రెడ్డిపై తక్షణమే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని సింహాచలం హెచ్చరించారు. టిడిపి అధినాయకుడుపైతప్పుడు ఆరోపణలు చేయడమేకాకుండా మనోభావాలు దెబ్బతీసే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని కావునా గుర్రం దేవేందర్‌రెడ్డిపై చర్యలు తక్షణమే తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్టు ఎస్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి గబ్బాడ సింహాచలం డిమాండ్ చేసారు.

# ఆజాదీ క అమృత్ మహోత్సవంలో భాగంగా ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన




అల్లిపురం, ఆగస్టు 4, ప్రభాతవార్త

ఆజాదీ క అమృత్ మహోత్సవాల్లో భాగంగా ప్లాస్టిక నిషేధంపై ఇంటింటికి అవగాహన కల్పిస్తున్న చైతన్య ఇంజనీరింగ్ కాలేజ విద్యార్థులు కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన ఆజాదీక మహోత్సవ్‌లో భాగంగా కొమ్మాదిలోని చైతన్య ఇంపజనీరింగ్ కాలజీ విద్యార్థులు కొమ్మాదిలోని ప్రతి ఇంటింటికి వెళ్లి ప్లాస్టిక్ వాడకము నిషేధించి పర్యావరణ పరిరోణకు జంతు ఆరోగ్య సంరక్షణ పరిరక్షణకు జంతు ఆరోగ్య సంరక్షణకు సహకరించాలని అన్నారు. ప్లాకార్డ్స్ చేపబట్టి ప్లాస్టిక్ నిషేదమునకు ప్రజలు తమ సహకారం అందించాలని కోరారు. ఈసందర్భంగా ఇంజనీరింగ్ విద్యార్థి గేదెల శ్రీహరి మాట్లాడుతూ భారత దేశము స్వచ్ఛత వైపు ముందడుగు వేస్తుందని ప్రజలు సామాజిక వేత్తలు రాజనీతిజ్ఞులు సహకరించాలని కోరారు. విద్యార్థి లాభాల దినేష్‌కార్తీక్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌లను తిని అనేక పశువులు మరణిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కిరణ్, శ్రావణ్, నవ్య, శ్రావణి, మేఘన, ఐశ్వర్య, సోను లావణ్య, మురళి, అధిక సంఖ్యలో ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొని ప్లాస్టిక్ వాడకంనిషేదంపై అవగాహన కల్పించారు.

# రాష్ట్రంలో 12 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు
## ఏపీ హైకోర్టులో ఆరు జడ్జీల ఖాళీలు : ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త

అత్యాచారం కేసులు, చిన్నారులపై జరిగే లైంగిక అత్యాచారం కేసులను త్వరగతిన పరిష్కరించే లక్ష్యంతో రాష్ట్రంలో 12 ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టుల ఏర్పాటు చేసినట్టు కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్‌రిజిజు తెలిపారు. రాజ్యసభలో గురువారం వైఎస్సార్సీపీ సభ్యులు విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి రాత పూర్వకంగా సమాధానమిచ్చారు. క్రిమినల్ లా చట్టానికి అనుగుణంగా అత్యాచారం, పోక్సో కేసుల పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వ ప్రయోజిత పథకం కింద దేశంలో 1023 ఫాస్టు ట్రాక్ స్పెషల్ కోర్టులు ఏర్పాటు చేయాలని 2019 అక్టోబర్‌లో న్యాయ మంత్రిత్వ శాఖ నిర్ణయించిందన్నారు. ప్రస్తుతం దేశంలో 728 ఫాస్టుట్రాక్ ప్రత్యేక కోర్టులు పనిచేస్తున్నట్టు ఆయన తెలిపారు. 2023 మార్చి 31 వరకు వీటిని కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ ఏడాది జూన్ నాటికి దేశంలో అన్ని ఫాస్టు ట్రాక్ ప్రత్యేక కోర్టులలో కలిపి లక్షకు పైగా కేసులను పరిష్కరించినట్టు మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. నేషనల్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ నివేదిక ప్రకారం మొత్తం పోక్సో కేసుల్లో 17.64 శాతం కేసులలో శిక్షలు విధించామన్నారు. ప్రత్యేక కోర్టులు మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు ఆన్‌లైన్ మానిటరింగ్ పద్ధతి ద్వారా నెలవారీ సమీక్షలు, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్, ప్రభుత్వ అధికార్లుతో తమ మంత్రిత్వశాఖ తరుచుగా వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తున్నట్టు మంత్రి తెలిపారని విజయసాయి రెడ్డి చెప్పారు. ఏపీ హైకోర్టులో ఆరు న్యాయమూర్తులు ఖాళీలు భర్తీ చేయాల్సి ఉందని ఎంపీ విజయసాయి రెడ్డి తెలిపారు. విజయసాయిరెడ్డి అడిగిన మరో ప్రశ్నకు కేంద్ర న్యాయ శాఖ మంత్రి ఈ విధంగా సమాధానమిచ్చారు. హైకోర్టులో ఆమోదించిన శాశ్వత, అదనపు న్యాయమూర్తుల సంఖ్య 37 మాత్రమే అన్నారు. అందులో ఆగస్టు 1 నాటికి 24 మంది న్యాయమూర్తులు ఉన్నారన్నారు. దీంతో హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 31కి చేరిందన్నారు. మిగిలిన ఆరు ఖాళీలకు సంబంధించి హైకోర్టు కోలీజియం నుంచి ఎలాంటి సిఫార్సులు ప్రభుత్వానికి అందలేదని కేంద్రమంత్రి సమాధానమిచ్చారు. రాష్ట్ర హైకోర్టులో న్యాయమూర్తుల భర్తీని త్వరగతిన పూర్తి చేస్తామని కేంద్రమంత్రి, ఎంపీ విజయసాయిరెడ్డి ప్రశ్నకు వివరించారు.

# స్మార్ట్ సిటీ కోసం పాటుపడుతున్న కమిషనర్
# 22వ వార్డు పారిశుద్ధ్యంపై దృష్టిసారించాలి

జగదాంబ, ఆగస్టు 4, ప్రభాతవార్త



విశాఖ నగరం ఎంతో అభివృద్ధి చెందుతుందని, విశాఖను స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దాలంటూ జివిఎంసి కమిషనర్ ఎంతో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వార్డుల పర్యటనలు, కార్పొరేటర్లతో సమావేశాలు, కిందిస్థాయి సిబ్బందికి పలు సూచనలు చేస్తున్నా కిందిస్థాయి సిబ్బంది నిర్లక్ష్య వైఖరికి పలు వార్డుల్లోని పారిశుద్ధ్యం అత్యంత దయనీయస్థితిలో ఉన్నాయి. జివిఎంసి కమిషనర్ డాక్టర్ లక్ష్మీశ ఆయన పాల్గొనే ప్రతి కార్యక్రమంలోను ప్లాస్టిక్‌ను నిరోధించాలని కోరుతూ గుడ్డ సంచులు పంచడం, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని కోరుతు విజ్ఞప్తి చేస్తున్నారు. కొద్దిరోజుల క్రితం వరకు జివిఎంసి పారిశుద్ధ్య కార్మికుల సమ్మె కారణంగా ఎంతో కంపుతో ఉన్న నగరాన్ని సమ్మె విరమణతో పరిశుభ్రంగా ఉంచాలన్న ఉద్దేశ్యంతో వెంటవెంటనే ప్రొక్లయిన్‌లు, ఇతర యంత్రాలతో చెత్తలు తొలగించారు. జివిఎంసి పరిధిలో గల 22వ వార్డు డాక్టర్స్ కాలనీ, మంగాపురం కాలనీల్లో ప్రముఖులు ఉండే ఈ ప్రాంతాల్లో పారిశుధ్య పరిస్థితి కంపుకొడుతుంది. ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే దివంగత ద్రోణంరాజు శ్రీనివాస్ నివాసం వెనుకగల పూసపాటి టవర్స్, ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ హాస్టల్ ప్రాంతాల్లోని రోడ్డు మురికి కుంపటిగా మారింది. ఈ ప్రాంతంలోనే వాహనాల నిలుపుదల, ఆవులు, గేదెలను కట్టడం, రోజువారీ చెత్తలు ఎత్తకపోవడం, ఒకవేళ చెత్త ఎత్తినా సగం సగంగా చేస్తున్నారు. రోడ్లపైనే చెత్తలు అటు ఇటు కుప్పలు తెప్పలుగా వేసేస్తుండడంతో ఈ చెత్తను తినడానికి వచ్చే ఆవులు, గేదెలతో ఈ ప్రాంతం దుర్గంధ భరితంగా మారింది. ఈ ప్రాంతంలోని ఇళ్ళకు ఎవరైనా బంధువులు రావాలంటేనే భయపడిపోతున్నారు. ఏదో మురికివాడలో ఉన్నట్టుగా చెత్తలు, గేదెలు, రోడ్డుపక్కగా వాహనాల నిలిపివేతతో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందరితో పాటు ఇళ్ళకు టాక్స్‌లు కడుతున్నామని, ఇంటి పన్నులు, రోడ్డుపన్నులు, వాహనపన్నులు అందరితో సమానంగా ఈ ప్రాంత ప్రజలు కూడా కడుతున్నామని, మరెందుకు ఈ ప్రాంతంలోని జివిఎంసి కిందిస్థాయి పారిశుద్ధ్య సిబ్బంది పనిలో నిర్లక్ష్యం చూపిస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. జివిఎంసి కమిషనర్ డాక్టర్ లక్ష్మీశ వార్డు పర్యటనల్లో భాగంగా 22వ వార్డు రిజర్వాయర్ వెనుకగల డాక్టర్స్ కాలనీ, మంగాపురం ప్రాంతాన్ని సందర్శించి ఇక్కడి పారిశుధ్య పరిస్థితిని సమీక్షించి విశాఖ స్మార్ట్ సిటి ఎంత అందంగా ఉందో తెల్సుకుని చర్యలు తీసుకోవాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.



# పౌష్టికాహారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

అల్లిపురం, ఆగస్టు 4, ప్రభాతవార్త

ప్రస్తుతం పరిస్థితులు మంచి ఆరోగ్యం పొందడానికి ప్రతి ఒక్కరూ పౌష్టికాహారాన్ని విధిగా తీసుకోవాలని న్యూట్రిషన్ వెల్‌నెస్ కన్సల్టెంట్ సీలా కృష్ణస్వామి అన్నారు. గురువారం జరిగిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ చిరు ధాన్యాలు అల్పాహారాన్ని ఎంపిక చేసుకోవలని పోషకాహార పోషకాలు ఎక్కువగా కలిగిన బాదములను తీసుకుకోవాలన్నారు. రానున్న రక్షాబంధన్‌కి ఇచ్చే బహుమతులలో బాదములు ఉండేలా చూసుకోవాలన్నారు. కీలకమైన పోషకాలు అయినటువంటి ప్రొటీన్, ఫైబర్, చక్కటి ఫ్యాట్స్ విటమిన ఈ కాల్షియం, మెగ్నీషియంతో పాటు ఇతర పోషకాలు ప్రతి 30 గ్రాముల బాదములతో లభిస్తాయన్నారు. పలు పరిశోధనా అధ్యాయనాల వెల్లడించే దాని ప్రకారం మధుమేహం, బరువు నియంత్రణ, కార్డియోవాస్కులర్ వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలకు తగిన పరిష్కారాలనూ బాదమలు అందించగలవని చెప్పారు.

# భారతీయ భాషల్లో 11 పేమెంట్ నోటిఫికేషన్లు

జగదాంబ, ఆగస్టు 4, ప్రభాతవార్త

ఫోన్‌పే స్మార్ట్‌స్పీకర్ 11 భారతీయ భాషల్లో పేమెంట్ నోటిఫికేషన్లను అందిస్తుంది. బ్యాటరీ లైఫ్ నాలుగురోజుల వరకు ఉంటుంది. ఏభై రూపాయల ప్రారంభ సెటప్ ఖర్చులతో నెలకు ఏభై రూపాయల అద్దెతో షాపువద్దే నేరుగా ఇన్‌స్టాల్ చేయబడుతుంది. ప్రారంభ ఆఫర్‌కింద నెలకు 25కు పైగా లావాదేవీలను జరిపిన మర్చంట్లకు ప్రారంభసెటప్, నెలవారీ అద్దె 1రూపాయకే లభిస్తుంది.తయారీ లోపాలు ఏమైనాఉంటే, జీవితకాలంపాటు ఉచిత మార్పిడీ అవకాశం కూడా ఉంది.

# ఏపీలో పీఎంవైఏ కింద ఐఐఎఫ్ఎల్ హెచ్ఎఫ్ఎల్ 25 కోట్ల రుణాలు

అల్లిపురం, ఆగస్టు 4, ప్రభాతవార్త

ప్రధానమంత్రి ఆవాజ యోజన పథకం కింద ఐఐఎఫ్ఎల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఏపీలో ఇప్పటివరకు 25 కోట్ల రుణాలు అందిజేసినట్టు ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ది చెందుతున్న మొదటి డిజిటల్ హోమ్ ఫైనాన్స్ కంపెనీ గా ఐఐఎఫ్ఎల్ హెచ్ఎఫ్ఎల్ నిలుస్తుందన్నారు. ఏపీ, తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్ర పంజాబ్, హర్యానా రాజస్థాన్, కర్ణాటక, గుజరాత్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లో ఆగస్టు 1 నాటికి వందకి పైగా బ్రాంచ్‌లకు విస్తరించిందని ఐఐఎఫ్ఎల్ హెచ్ఎఫ్ఎల్ ఈ విస్తరణతో మొత్తం బ్రాంచ్ నెట్‌వర్క్ జూన్ నాటికి 16 రాష్ట్రాలలో 268 బ్రాంచ్లకు విస్తరించిందన్నారు. ప్రముఖ హోమ్ లోన్ సంస్థ వచ్చే ఆర్థిక సంవత్సరం నాటికి మొత్తం 350 బ్రాంచ్‌లు 2025-26 ఆర్థిక సంవత్సరం నాటికి 500 బ్రాంచ్‌లకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు.

## లిట్టిగుడ రహదారికి మోక్షం ఎప్పుడు...

**అరకులోయ, ఆగస్టు 4 ప్రభాతవార్త**



అరకులోయ మండలానికి కూతవేటు దూరంలో ఉన్న లిట్టిగుడ గ్రామ రహదారికి పాలకులు మారుతున్న మోక్షం మాత్రం లభించడం లేదని గిరిజన సంఘం నాయకులు కె కృష్ణ, కె లక్ష్మణ్ లు అన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ పెదలబుడు పంచాయతీ పరిధిలోకి వచ్చే లిట్టిగుడ గ్రామాన్ని ఎన్నో ఏళ్లగా రహదారి సమస్య వెంటాడుతుందన్నారు. ప్రభుత్వాలు మారుతున్న లిట్టిగుడ గ్రామ రహదారి సమస్య మాత్రం పరిష్కారం కాకపోవడంతో ఆ గ్రామ గిరిజనులు తీవ ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. వర్షాకాలంలో వారి కష్టాలు మరింత ఎక్కువ అవుతున్నట్లు తెలియజేశారు. అరకులోయ-విశాఖపట్నం ప్రధాన రహదారిలో కూతవేటు దూరంలో ఉన్న ఈ రహదారి ప్రస్తుతం అధ్వానంగా దర్శనమిస్తుందని చెప్పారు. కాగా లిట్టిగూడ గ్రామం గత ప్రభుత్వం దత్తత తీసుకున్న గ్రామమని, అయినప్పటికీ అభివృద్ధి మాత్రం కాన రాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా ఈ రహదారి సమీపంలోనే పలు కళాశాలలు కూడా ఉన్నాయన్నారు. ఇప్పటికైనా పాలకులు అధికారులు లిట్టిగూడ గ్రామ సమస్యపై స్పందించి పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

### పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు

**అరకులోయ, ఆగస్టు 4 ప్రభాతవార్త**



వర్షాలు విపరీతంగా కురుస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అప్పుడే అంతా ఆరోగ్యంగా ఉండగలమని పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు అన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. మనకు స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రతి భారతీయుడిలో జాతీయతను నింపాలన్న ఉద్దేశంతో ప్రధానమంత్రి మోడీ ఇచ్చిన పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ దోమలు విపరీతంగా పెరిగిపోయాయని పరిసరాల పరిశుభ్రతతోనే వాటి నివారణ సాధ్యమని ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. దోమలు సంఖ్య విపరీతంగా పెరగడంతో వ్యాధుల బారిన పడుతున్న వారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతుండడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దోమల దాడి నుంచి తప్పించుకోవడానికి వ్యక్తిగత జాగ్రతలు తీసుకోవాలని, దోమ తెరలను తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

**ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల పంపిణీ**

పెదలబుడు పంచాయతీ పరిధిలో ఉన్న లబ్ధిదారులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలను పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు పంపిణీ చేశారు. మొత్తం 200 మందికి పైగా పోడు పట్టాలను పంపిణీ చేశారు. ఇంకా అర్హులుంటే వారిని గుర్తించి త్వరంలో వారికి అందజేసే ప్రయత్నం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పెదలబుడు-1 వీఆర్ఓ కళ్యాణ్, గ్రామ సచివాలయం కార్యదర్శి ప్రసాద్, పెదలబుడు ఎంపీటీసీ-1 భీమ్‌రాజ్, ఎంపీటీసీ-3 శత్రుఘ్న, వైస్ సర్పంచ్ విజయనిర్మల, వార్డు సభ్యులు చందు, సోమరాజు, లక్ష్మణరావు, త్రినాథ్, భగత్‌రామ్, సుమిత్ర, టీడీపీ నాయకులు కిల్లో నాగరాజు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ కా తిరంగా కార్యక్రమం

**అరకులోయ, ఆగస్టు 4 ప్రభాతవార్త**



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా కళాశాలు జాతీయ సేవా పథకం యూనిట్ 1,2 ఆధ్వర్యంలో ఆజాద్‌కా అమృత్ మహోత్సవంలో భాగంగా ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు ఈ నెల 13,14,15 తేదీల్లో ప్రతీ ఇంటిపైన విధిగా భారతీయులం దరూ జెండా ఎగురవేసి మనదేశ గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేయాలన్నారు. దీనిపై ప్రజలలో అవగాహన కలిగించుటకు కళాశాలల ప్రిన్సిపాల్ డా.కె.భరత్‌కుమార్ నాయక్, డా.సిహెచ్ రామకృష్ణతో కళాశాలల నుంచి భారీ ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ అరకువేలీ వరకు వెళ్లి మానవహారంగా ఏర్పడి దేశ గొప్పతనాన్ని ప్రతిబింబించేలా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా.బి.సుజాత, అరకువేలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.డి.బాబు, ఎన్ఎస్ఎస్ పీఓలు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డా.పి.కొండబాబు, పోలీస్ సిబ్బంది అధ్యాపకులు డా.కె. పుష్పరాజు, పి.సుందరిరాణి, ఏవిఆర్ ప్రసాదరావు, ఎన్.నాగేశ్వరరావు, ఎం.అనితకుమారి, బి.గుర్రయ్య, వి.కామేశ్వరరావు, ఎస్.అప్పారావు, గోపాలకృష్ణ, ఎస్.అన్నపూర్ణ, శోభన్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, పి.ప్రవీణ్‌లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాలువలు శుభ్రపరచండి

### పలు వార్డుల్లో కాలువల్లో పేరుకుపోతున్న నిల్వలు

**మాధవధార, ఆగస్టు 4 ప్రభాతవార్త**



స్థానిక 51వ వార్డు పరిధిలోని కళింగనగర్‌లో గత 15 రోజుల నుంచి కాలువలు శుభ్రం చేయకపోవడం వలన ఎక్కడ చెత్త అక్కడ కాలువలలో నిలువ ఉండిపోతుంది. దీంతో దోమలు, ఈగలకు నిలయంగా ఆ ప్రదేశాలు మారుతున్నాయి. జీవీఎంసీ అధికారులు ప్రతి శుక్రవారం డ్రైడే పాటించండని దాని వలన దోమలను తగ్గుతాయని దాని వల్ల మలేరియా, డెంగ్యూ వంటివి రావని విస్తృత ప్రచారం చేస్తున్నారు తప్పా ప్రతీవారం కాలువలో నిల్వను తొలగించాలని సిబ్బందితో పూర్తిగా దృష్టి సారించి శుభ్రపరచటం లేదని పలువురు ప్రభాతవార్త ముందు వాపోయారు. అసలే వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న తరుణంలో కాలువలను శుభ్రపరచకపోవడం వల్ల దోమల మరింతగా పెరిగే అవకాశం ఉందని దీని వల్ల ప్రజలు జ్వరాల బారిన పడే అవకాశం ఉందని తక్షణమే అధికారులు స్పందించి రోజు తప్పించి రోజైనా కాలువలను శుభ్రం చేయాలని కోరుకుంటున్నారు. చెత్త సేకరించడంలో ఉన్న శ్రద్ధ కాలువలను, రోడ్లను శుభ్రపరచడంలో ఉండట్లేదని ప్రస్తుతం కార్పొరేటర్లు వార్డుల్లో పర్యటించి స్థానిక సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తే గడపగడపకు వైఎస్ఆర్‌సిపి కార్యక్రమంలో విమర్శలు తగ్గుతాయని స్థానికులు తెలియజేస్తున్నారు.

## 10 వరకు ఈకేవైసీ పొడిగింపు

**మాడుగుల ఆగస్టు 4 ప్రభాతవార్త**



కేంద్ర ప్రభుత్వం ఖరీఫ్‌లో వ్యవసాయ పెట్టుబడి నిమిత్తం పీఎం కిసాన్ కింద ఏడాదికి మూడు విడతలుగా అందించే రూ.6000 పొందేందుకు ప్రతి రైతు ఈకేవైసీ విధిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎం. వాసుదేవరావు చెప్పారు. అయితే ఈకేవైసీ చేసుకున్నందుకు జూలై నెలాఖరు వరకు గడువు ఇచ్చినప్పటికీ సకాలంలో వెబ్‌సైటు అందుబాటులో లేకపోవడంతో రైతుల కోరిక మేరకు ఈనెల 10వ తేదీ వరకు ఈ కేవైసీ చేసుకున్నందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది అన్నారు. కాబట్టి ఇప్పటికీ ఈ కేవైసీ పూర్తి చేయనివారు ఈనెల 10వ తేదీలోగా పూర్తి చేయాలన్నారు. గురువారం మాడుగుల మండలం కేజే పురం రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించి అక్కడ రైతులతో మాట్లాడి ఖరీఫ్ సీజన్లో అనుసరించాల్సిన విధానాలను వివరిస్తూ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రతినిధులు ఆర్‌బికే సిబ్బంది పాల్గొన్నారు.

## వాడవాడలా అజాద్ కా అమృత్ మహోత్సవాలు

**మాడుగుల ఆగస్టు 4 ప్రభాతవార్త**



దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా అజాద్ కా అమృత మహోత్సవాలు కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుంది. దానిలో భాగంగా ఈనెల ఒకటో నుంచి 15వరకు హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నాలుగో రోజున గురువారం పాఠశాలలో విద్యార్థులకు దేశభక్తి పోటీలు వ్యాస రచన పోటీలు నిర్వహిం చారు. మాడుగుల మండలంలో గల అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోనూ ఈ కార్యక్రమాలు నిర్వహిం చారు ఔరవాడ పంచాయతీ ఏ వీర నారాయణ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు జై.బుల్లినాయుడు ఆధ్వర్యంలో విద్యార్థులకు దేశభక్తి పాటలు పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించే విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సింహాచలం పాల్గొని విద్యార్థులు చిన్ననాటి నుంచి దేశభక్తిని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎనర్జీ అసిస్టెంట్ శ్యాం, మహిళా పోలీసు సంధ్యారాణి ఉపాధ్యాయులు రోజా, మౌనిక, శ్రావణి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాలను సందర్శించిన ఏడి

**యలమంచిలి, ఆగస్టు 4 ప్రభాతవార్త**



యలమంచిలి మండలంలోని లైన్ కొత్తూరు, బయ్యవరం రైతు భరోసా కేంద్రాలను గురువారం వ్యవసాయ అధికారి వేణుగోపాల్ సందర్శించారు. లైన్ కొత్తూరు కేంద్రములో ఈ పంట నమోదు డేటాను పరిశీలించి ఆర్‌బికె సిబ్బందికి తగిన సూచనలు చేశారు. నాలుగు మండల రైతు భరోసా కేంద్రాలకు కంప్యూటర్స్ సరఫరా చేయడం జరిగిందని దీని వలన ఫీల్డ్ లెవెల్ లో జరిగే కార్యక్రమాలను త్వరగా పై అధికార్లకు పంపుటకు ఆస్కారం ఉంటుందని అన్నారు. అనం తరం బయ్యవరంలో కొత్తగా నిర్మిస్తున్న రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించారు. కాంట్రాక్ట్‌కి త్వరగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బికె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆజాద్ కా అమృత్ మహోత్సవం

**యలమంచిలి, ఆగస్టు 4 ప్రభాతవార్త**



75 సంవత్సరాల స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా యలమంచిలి మునిసిపా లిటీ పరిధిలో ఆజాద్ కా అమృత్ కార్యక్రమంలో భాగంగా గురువారం డిగ్రీ కళాశాల మైదానంలో మున్సిపల్ సిబ్బందికి కౌన్సిలర్లకు మధ్య క్రికెట్ పోటీ నిర్వహించడం జరిగింది. ముందుగా 10 ఓవర్లో 75 పరుగులు చేయగా మున్సిపల్ సిబ్బంది జట్టు 9 ఒక్క ఓవర్‌లో 76 పరుగులు సాధించి విజయం సొంతం చేసుకున్నారు. మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి ఎంపీపీ గోవింద్ మున్సిపల్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, వైసీపీ పట్టణ అధ్యక్షుడు దొర త్రినాథ్ కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## లైనుకొత్తూరులో తల్లి పాల వారోత్సవాలు

**యలమంచిలి, ఆగస్టు 4 ప్రభాతవార్త**



తల్లి పాల వారోత్సవాలలో భాగంగా యలమంచిలి మండలం లైను కొత్తూరు గ్రామంలో సచివాలయం పరిధిలో గర్భిణులకు శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ గోవింద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తల్లిపాలు పట్టడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం గర్భిణులకు శ్రీమంతాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మహాలక్ష్మి కొల్లి త్రినాథ్ మరి రాజు సచివాల సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రామరాయుడు పాలెంలో బాదుడే బాదుడు

**యలమంచిలి, ఆగస్టు 4 ప్రభాతవార్త**



బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా గురువారం యలమంచిలి మున్సిపాలిటీలో రామ రాయుడు పాలెంలో గురువారం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కాగడాల ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ప్రజలను అన్ని విధాల పన్నులతో విపరీతంగా బాధపెడుతుందని, కరెంటు దగ్గర నుండి ఆర్టీసీ చార్జీల వరకు ప్రతినిత్యం ఉపయోగించే నిత్యావసర వస్తువుల మీద కూడా పన్నులు వేసి ప్రజలను చాలా ఇబ్బందులు గురిచేస్తుందని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ టౌన్ ప్రెసిడెంట్పొర్ల నానాజీ, రూరల్ ప్రెసిడెంట్ రాజు, ఆర్డర్ రమణబాబు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోటార్ సాంబమూర్తి కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ ఐటిడి పి.రామకృష్ణ గొర్ల బాబూరావు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆల్ పొలిటికల్ పార్టీ సమావేశం

**యలమంచిలి, ఆగస్టు 4 ప్రభాతవార్త**



స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గురువారం ఆల్ పొలిటికల్ పార్టీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి కాన్సన్టెన్సీ ఈఆర్ఓ.లక్ష్మణమూర్తి ఆధ్వర్యంలో ఓటర్ కార్డు ఆధార్ అనుసంధానం మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అన్ని రాజకీయ పార్టీ నాయకులకు ఓటర్ కార్డు, ఆధార్ అనుసంధానం పూర్తిగా వివరించారు. తహశీల్దార్ రాణి అమ్మాజీ వైఎస్సార్సీపి పార్టీ నుంచి ఎంపీపీ గోవింద్ మున్సిపల్ వైస్ చైర్మన్ నాగేశ్వరరావు పట్టణ వైసిపి అధ్యక్షుడు దొర రూరల్ అధ్యక్షుడు త్రినాథ్ తెలుగుదేశం పార్టీ నుంచి రమణ బాబు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పక్కదోవ పడుతున్న రేషన్ బియ్యం

**యలమంచిలి, ఆగస్టు 4 ప్రభాతవార్త**



యలమంచిలి పట్టణంలో ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్ బియ్యం ప్రక్కదోవ పడుతుంది. యలమంచిలి పట్టణంలో భూలోకమాంబ గుడి సమీపంలో గురువారం సరఫరా చేసే వాహనం వచ్చింది అక్కడ రేషన్ విడిపించుకున్న కొందరు రేషన్ బియ్యాన్ని అక్కడే ఉన్న ఒక దళారుకు అమ్ముతున్నారు. ఒక ప్రక్క ప్రభుత్వం తెల్లరేషన్ కార్డు ఉన్నవారికి రేషన్ బియ్యం సరఫరా చేస్తుంటే మరోపక్క రేషన్ బియ్యం విడిపించుకున్న వెంటనే ఆ పక్కనే ఉన్న దళారులకు విక్రయం జరగడంతో దీనిపై వెంటనే స్థానిక తహశీల్దార్ రాణి అమ్మాజీకి సమాచారం పంపగా ఎమ్మార్వో తక్షణం స్పందించి వీఆర్వో అని పంపించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పాఠశాల కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన సర్పంచ్

**ఎస్.రాయవరం. ఆగస్టు 4 ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం తిమ్మాపురం మేజర్ పంచాయతీ శివారు గోకులపాడు గ్రామంలో గల మండల పరిషత్ ఉన్నత పాఠశాల నందు టాటా రిలీఫ్ కమిటీ, గ్రామ స్వరాజ్య సమితి వారి సౌజన్యంతో పది లక్షల విలువగల కంప్యూటర్ లాబ్ ప్రారంభోత్సవం గురువారం గ్రామ సర్పంచ్ కర్రి సత్యనారాయణ, టాటా ప్రాజెక్ట్ మేనేజర్ సతీష్ దేశ్‌పాండే చేతులమీదుగా జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ కర్రి సత్యన్నారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు కంప్యూటర్ విజ్ఞానం అనేది ఎంతో ముఖ్యమైనదని, నేటి పోటీ ప్రపంచంలో కంప్యూటర్ అనేది వృత్తి నైపుణ్యాన్ని ఉద్యోగావకాశాలని పెంపొందించేందుకు ఎంతో దోహద పడుతుందని ఇటువంటి ప్రాజెక్ట్ చేపట్టిన టాటా గ్రూపు వారికి కృతజ్ఞతలు తెలియజేకుంటున్నామన్నారు. టాటా ప్రాజెక్టు మేనేజర్ సతీష్ దేశ్ పాండే మాట్లాడుతూ ప్రతీ ఒక్క విద్యార్థికి ప్రత్యేకించి ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ఉన్నతమైన కంప్యూటర్ పరిజ్ఞానం అందించడమే లక్ష్యంగా టాటా కంపెనీ ఈ ప్రాజెక్టు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని కే.ఎల్, ఎలిజబెత్, పి.ఎం.సి సభ్యులు నక్కా శ్రీనివాసు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకటేష్, గ్రేడ్5 పంచాయితీ సెక్రెటరీ శ్రీను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మేరిగి కుటుంబాన్ని పరామర్శించిన టీడీపీ శ్రేణులు

**నక్కపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త**



మండలంలోని పెదతీనార్ల ఎంపీ టీసీ మేరుగు నాగేశ్వరరావు కుటుంబాన్ని మండలంలోని ఉన్న టీడీపీ శ్రేణులు పరామర్శించారు. నాగేశ్వరరావు మామయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ శ్రేణులు గురువారం తన ఇంటికి వెళ్లి పరామర్శించారు. మండల టీడీపీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, గోసల చినతాతారావు, మండల మహిళా అధ్యక్షురాలు ఆకేటి శాంతి, మీగడ సత్యనారాయణమూర్తి, అకేటి సత్యనారాయణ, బొందు దేముడు, తదితరులు పరామర్శించారు.

## సీపీఎం నాయకులు అరెస్ట్






**నక్కపల్లి,ఆగస్టు 4 ప్రభాతవార్త**

ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసులు మండలంలోని సీపీఎం నాయకులను అరెస్ట్ చేసి స్టేషన్లో బంధించిన సంఘటన. పాయకరావుపేట నియోజకవర్గమైన పాయకరావుపేటలో ఒక వివాహ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఇక్కడకు వస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటనలో భాగంగా ముందస్తుగా సీపీఎం నాయకులు మనబాలరాజేష్, ఎం.సత్యనారాయణలతో పాటు పలువురిని బుధవారం రాత్రి నుంచే అదుపులోకి తీసుకున్నారు. ఎక్కడైనా ఎటువంటి ఆందోళనలు చేపడతారనే ఉద్దేశ్యంతో అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఒక ప్రైవేటు కార్యక్రమాలకు వస్తున్న సమయంలో ఎలా ఆందోళనకు పాల్పడతామని ఇది కూడా గ్రహించకుండా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించడం దారుణమని రాజేష్ ఆవేదన వ్యక్తం చేశారు.

## ముఖ్యమంత్రికి పెళ్లి ఆహ్వానాన్ని అందజేసిన వైకాపా నేత వీసం

**నక్కపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త**



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి తన కుమారుడు వీసం సురేష్ వివాహానికి రావాలని కోరుతూ పెళ్లి ఆహ్వానాన్ని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ సీనియర్ వైకాపా నేత వీసం రామకృష్ణ అందజేశారు. గురువారం తూర్పుగోదావరి జిల్లా తుని, అనకాపల్లి జిల్లా పాయకరావుపేటకు వచ్చిన ముఖ్యమంత్రిని వీసం రామకృష్ణ హెలిప్యాడ్ వద్ద లంచ్‌లో కలిసి ఆహ్వానాన్ని అందజేసి నక్కపల్లిలో ఈనెల 16న జరిగే కుమారుడు వివాహానికి రావాలని చెప్పగా తప్పనిసరిగా వస్తానని పెళ్లి కి సంబంధించి రాష్ట్ర మంత్రులైన గుడివాడ అమర్‌నాథ్, బూడి ముత్యాలనాయుడు, విప్ కరణం ధర్మశ్రీ, మంత్రి దాడిశెట్టి రాజాలకు ముఖ్యమంత్రి రామకృష్ణ అన్నకు అండగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా నక్కపల్లిలో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలను ముఖ్యమంత్రి దృష్టికి వీసం తీసుకెళ్లగా పార్టీ కోసం కష్టపడిన వారికి ఎప్పుడూ అన్యాయం జరగదని, అన్న వీసం కు ఎప్పుడు సహకారులుగా ఉండి అన్ని సర్ధుకునే విధంగా కృషి చేయాలని అమర్, ముత్యాలనాయుడు, ధర్మశ్రీ, రాజాలకు ముఖ్యమంత్రి సూచించినట్లు తెలిసింది. ముఖ్యమంత్రిని కలిసి అన్ని విషయాలను వివరించగా క్షుణ్ణంగా ముఖ్యమంత్రి వినటం స్పందించడం ఆనందంగా ఉందని వీసం రామకృష్ణ అన్నారు.

## ఎంపీడీవో దెందుకూరి పనులు పరిశీలన

**నక్కపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త**



ప్రతిష్టాత్మకంగా నిర్మాణమవుతున్న మండలంలోని కాగిత సచివాలయం భవనాన్ని ఎంపీడీవో దెందుకూరి సీతారామరాజు గురువారం పరిశీలించారు. ముందుగా సచివాలయ భవనాన్ని పరిశీలించిన ఆయన గ్రామంలో ఉన్న పారిశుద్ధ్యాన్ని, గ్రామంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా చెత్త ఉంటే క్షమించేది లేదని హెచ్చరించారు. భవన నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశించారు. కార్యదర్శి నర్సింహరావు, పివిపి రాజశేఖర్, సర్పంచ్‌లు రాజేష్, రెడ్డి వరహాలు ఉన్నారు.

## జగనన్న గృహ నిర్మాణాలు సకాలంలో పూర్తి చేయాలి

**నక్కపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త**



మండలంలోని ప్రతిష్టాత్మకంగా నిర్మాణాలు జరుగుతున్న జగనన్న గృహ నిర్మాణాలను సకాలంలో పూర్తి చేసే విధంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని నిర్లక్ష్యం పని చేయరాదని ఎంపిడీవో దెందుకూరి సీతారామరాజు ఆదేశించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్స్‌తో సమీక్ష నిర్వహించారు. గ్రామాల వారీగా పూర్తయిన గృహ నిర్మాణాలు, లబ్ధిదారులకు సంబంధించిన అకౌంట్స్‌లో జమ అయిన సొమ్ము వివరాలు పూర్తి స్థాయిలో చర్చించారు. లబ్ధిదారులు గృహాలను నిర్మించుకునేటట్టు వారికి అవగాహన కల్పించే విధంగా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ డిఇ, జెఇ, సచివాలయ కార్యదర్శులు శ్రీనివాసరావు, పివిపి రాజశేఖర్‌లు ఉన్నారు.

## చెరువును తలపిస్తున్న రహదారులు

**నక్కపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త**



మండలంలోని కొన్ని గ్రామాల్లో రహదారులు వర్షం పడితే చెరువుల ను తలపించేటట్టు దర్శనమిస్తున్నా యి. మండలంలోని గురువారం కురిసిన వర్షానికి వేంపాడు గ్రామంలోకి వెళ్లే ప్రధాన రహదారిలో ఒక్కసారిగా పైనుంచి వచ్చిన వర్షపు నీరుకు నడుములోతులో నీరు నిలి చిపోవడంతో గ్రామస్తులు, వాహన దారులు ఆశ్చర్యపోయే పరిస్థితి. చేరిన వర్షపు నీరు వల్ల వాహన దారులు నానా అవస్థలు పడటం ఒక భాగమైతే రహదారికి ఇరువైపులా ఉన్న ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. తక్షణమే ఈ రహదారి మీదుగా వర్షపు నీరు పోయేటట్టు కల్వర్టు నిర్మించాలని ఎంపీటీసీ, కుంచే మధుబాబు కోరుతున్నారు. దీనిపై ఆర్ అండ్ బి అధికారులను జిల్లా కలెక్టర్‌ను కలుస్తానన్నారు. తక్షణమే స్పందించి వర్షపునీరు నిల్వ ఉండకుండా చూడాలని కోరారు.

## నవజాత శిశుమరణాలు అరికట్టాలి

### గిరిజన సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి కూడ రాధాకృష్ణ

**పాడేరు, ఆగస్టు 4, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా ఆస్పత్రిలో నవజాత శిశువుల మరణాలు అరికట్టాలని, ఆసుపత్రిలో మరణించిన నవజాత శిశువులకు ఐటీడీఏ తక్షణమే అంబులెన్స్ కేటాయించాలని గిరిజన సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి కూడా రాధాకృష్ణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్లూరి జిల్లా ఆదివాసి ప్రాంతమైన 11 మండలాల గర్భిణులు డెలివరీ నిమిత్తం వైద్య సేవల కోసం పాడేరు జిల్లా ఆస్పత్రికి వస్తూ ఉంటారని అయితే ఈ మధ్యకాలంలో ఎక్కువగా నవజాత శిశువులు మృత్యువాత పడుతున్నారని, దానికి కారణాలు ఏమిటో అమాయక ఆదివాసులకు అంత చిక్కడం లేదని, అందులో నవజాత శిశువులు ఎక్కువ మృత్యువాత పడుతున్నారని అధికారులు ప్రభుత్వం స్పందించి నవజాత శిశు మరణాలను అరికట్టాలని, జిల్లా ఆసుపత్రిలో నవజాత శిశువులు మృతి చెందితే తక్షణమే అంబులెన్స్‌ను కేటాయించాలని, నవజాత శిశువులు మరణిస్తే అంబు లెన్స్ ఇవ్వక డెడ్ బాడీని వారి స్వగ్రామానికి తీసుకొని వెళ్లాలంటే నరకయాతన పడుతున్నారని అన్నారు. వెంటనే ఐటీడీఏ అధికారులు, ప్రభుత్వం స్పందించి అంబులెన్స్ కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.

## నాడు -నేడులో ఐదు పాఠశాలలకు నిధులు మంజూరు

**నక్కపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త**

మండలంలోని నాడు నేడు ద్వారా శిథిలావస్థలో ఉన్న ఎలిమెంటరీ పాఠశాలలకు నూతన భవనాలు నిర్మించేందుకు నిధులు మంజూరయ్యాయి. వేంపాడు కొత్తూరు, పెదతీనార్ల 1,2,3 పాఠశాలలు వేంపాడు కొత్తూరులో పాఠశాలలకు సంబంధించిన ఉత్తర్వులు విడుదలయ్యాయి.

శ్రీకాకుళం వార్త
శుక్రవారం 05 ఆగస్టు 2022

## విద్యుత్ సమస్యలపై మండల సమావేశంలో సభ్యుల ధ్వజం



**ఇచ్ఛాపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త :**
మండలంలో పలు గ్రామాల్లో విద్యుత్ సమస్యలపై సభ్యులు ధ్వజమెత్తారు. ఎంపిపి బోర పుష్ప అధ్యక్షతన మండల సర్వసభ్య సాధారణ సమావేశం జరిగింది. ఎలక్ట్రికల్ ఎఇ గోవిందరావుపై సభ్యులు ధ్వజమెత్తారు. భిర్లంగిలో రైతులకు కరెంటు అందడం లేదని ఎంపిపి బోర పుష్ప ప్రశ్నించారు. కొఠారిలో విద్యుత్ స్తంభాలు లేవని సర్పంచ్ ప్రతినిధి దుక్క ఆనంద్ ప్రశ్నించారు. మండపల్లిలో స్తంభాలు మార్చమని విద్యుత్ లైన్లు మార్చమని పలుమార్లు చెబుతున్నా పట్టించుకోవడం లేదని సర్పంచ్ ప్రతినిధి పిట్ట మామయ్య ప్రశ్నించారు. ఐదేళ్ల క్రితం చిన్నారి చేతికి గాయమైందని అయినా స్పందించడం లేదని నిలదీశారు. కేశుపురంలో 40 సంవత్సరాల నుంచి స్తంభాలు మార్చడం లేదని సర్పంచ్ గుజ్జు జోగారావు ప్రశ్నించారు. తేలుకుంచిలో ఎండోమెంట్ స్థలంలో స్తంభాలు వేసి రాజకీయ నాయకుడి ఇంటికి విద్యుత్ సరఫరా ఎలా చేశారని సర్పంచ్ పాతిర్ల రాజశేఖర్‌రెడ్డి ప్రశ్నించారు. టి.బరంపురంలో ఉపాధ్యాయుల కొరత అధికంగా ఉందని వెంటనే తీర్చాలని ఎంపిపి బోర పుష్ప కోరారు. కేశుపురం పాఠశాలను నాడునేడులో చేర్చాలని సర్పంచ్ గుజ్జు జోగారావు కోరారు. కేదారిపురం పాఠశాలను నాడునేడులో చేర్చాలని ఎంపిటిసి నీలాపు సారధి ప్రశ్నించారు. మండలంలో 50కోట్ల రూపాయలతో నాడునేడు ద్వారా విద్యాశాఖలో అభివృద్ధి పనులు జరిగాయని, తొలివిడతలో 23 పాఠశాలలు, రెండో విడతలో 19 పాఠశాలలకు అభివృద్ధిచేశామని, మిగిలిన పాఠశాలలను 3వ విడతలోపూర్తి చేస్తామని ఎంఇఓ కె.అప్పారావు చెప్పారు. 9 పాఠశాలలను మాత్రమే విలీనం చేశామని చెప్పారు. ఉపాధిహామీ పథకం బిల్లులు చెల్లించకుండా పాత ఎస్ఎస్ఆర్ రేట్లుతో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ షెడ్లును ఎలా పూర్తి చేస్తామని ఈదుపురం సర్పంచ్ నర్తు ప్రసాద్, తేలుకుంచి సర్పంచ్ పాతిర్ల రాజశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపిపి దువ్వ వివేకానందరెడ్డిలు ప్రశ్నించారు. మండలంలో జలకళ పథకం కింద ఒక్క బోరు కూడా వేయలేదని సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి, ఉపాధిహామీ ఎపిఎం భాస్కరరావును ప్రశ్నించారు.సచివాలయానికి 20లక్షలు చొప్పున మండలానికి 3.20 కోట్ల రూపాయలు నిధులు విడుదలయ్యాయని ఈ మొత్తం నిధులతో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వచ్చిన విజ్ఞప్తి మేరకు రోడ్లు, కాలువలు, మంచినీటి సదుపాయం, మౌళిక వసతులు, ప్రభుత్వ భవనాల మరమ్మతులు చేపడతామని పంచాయతీరాజ్ జేఈ భగీరథ దొళాయి చెప్పారు. ఈ సమావేశంలో జెడ్పీటిసి ఉప్పాడ నారాయణమ్మ, ఎంపిడిఓ కె.రామారావు, సీనియర్ అసిస్టెంట్ పాణిగ్రాహి పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యం



**కొత్తూరు, ఆగస్టు 3 ప్రభాతవార్త**
ఇరవై మూడేళ్ల వివాహిత పుట్టినరోజు పేరుతో శ్రీకాకుళంలో ఉన్న స్నేహితులను కలిసి వస్తానంటూ ఈ నెల 1వ తేదీన ఇంటి వద్ద నుంచి బయటకు వెళ్లి రెండు రోజులు గడచినా ఇంత వరకు ఇంటికి చేరని ఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లగా కొత్తూరు మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన నెలిరోతు భాస్కరరావు కుమార్తె ద్రాక్షాయణికి అదే గ్రామానికి చెందిన బర్రి గణేష్‌తో ఈ యేడాది మే నెలలో వివాహమైంది. ఆషాడమాసం కారణంగా పుట్టింటికి వచ్చిన ద్రాక్షాయణి ఈ నెల ఒకటో తేదీ తన పుట్టిన రోజు అంటూ ఇంట్లో చెప్పి శ్రీకాకుళంలో ఉన్న తన స్నేహితుల ఇంటికి వెళ్లి వస్తానని చెప్పి ఇంట్లో నుంచి బయటకు వెళ్లింది. బయటకు వెళ్లిన కూతురు ఎప్పటికీ రాకపోవడంతో భయాందోళనలు చెందిన తండ్రి భాస్కరరావు పోలీసులను ఆశ్రయించి జరిగిన విషయాన్ని తెలిపి బుధవారం తన కూతురు కనిపించడం లేదంటూ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఫిర్యాదు అనంతరం కొత్తూరు ఎస్సై మురపాక గోవింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు విలేకర్లకు వెల్లడించారు.

## భావనపాడులో అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ



**సంతబొమ్మాళి, ఆగస్టు 4 ప్రభాతవార్త :**
సంతబొమ్మాళి మండలం భావనపాడు గ్రామ పంచాయతీలో గురువారం జెడ్పీటిసి పాల వసంతరెడ్డి చేతులు మీదుగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదు లక్షల వ్యయంతో రచ్చబండ, ఏడు లక్షలతో మూడు సిసిరోడ్లు, మూడు లక్షలతో సామాజిక మరుగుదొడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జెడ్పీటిసి మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యానికి సార్థకం చేయాలని లక్ష్యంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బుడ్డా రాజ్యలక్ష్మి, సర్పంచ్ బుడ్డా మోహన్‌రెడ్డి, వైస్ ఎంపిపి ప్రతినిధిలు నక్క భీమారావు, పొందల రామకృష్ణ, పల్లి ధర్మారావు, కారాడ చిన్నబాబు, గ్రామపెద్దలు, సచివాలయ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులకు ఊతమిస్తున్న జగనన్న తోడు

**– ఎమ్మెల్యే రెడ్డి శాంతి**



**పాతపట్నం, ఆగస్టు 4 ప్రభాతవార్త**
నియోజకవర్గ కేంద్రంలోని పంచాయతీరాజ్ బంగ్లా ప్రాంగణంలో గురువారం స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి జగనన్న తోడు పథకం లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాతపట్నం మండలంలో 336 మందికి 33 లక్షల 60 వేల రూపాయలు వారి బ్యాంకు ఖాతాల్లోకి ప్రభుత్వం జమచేసిందన్నారు. నియోజకవర్గ పరిధిలో 948 మందికి గాను 94 లక్షల 80 వేల రూపాయలు జమచేయడం జరిగిందన్నారు. అనంతరం వైఎస్ జగన్మోహనరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఆమెతో పాటు జెడ్పిటిసి లింగాల ఉషారాణి, ఎంపిపి దొర సావిత్రమ్మ, వైస్ ఎంపిపి సవిరిగాన ప్రదీప్, పాతపట్నం మేజర్ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి శిర్ల జోగారావు, ఎంపిటిసి కొండాల ఎరకయ్య, వైసిపి నాయకులు గురాడి అప్పన్న, పలు గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెదేపాతోనే రాష్ట్ర భవిష్యత్తు : నిమ్మక జయకృష్ణ



**సీతంపేట,ప్రభాతవార్త ఆగస్టు 4ః**
తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని పాలకొండ తెదేపా నియోజకవర్గ బాధ్యులు నిమ్మక జయక్రిష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తెదేపా పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేయాలని అన్నారు.బాదుడే-బాదుడు కార్యక్రమం ద్వారా వైకాపా ప్రభుతం వైఫల్యాలను గ్రామస్థాయిలో ప్రజలకు తెలుయజేస్తున్నామన్నారు.ప్రతీ గిరిజన గ్రామంలో ఇంటింటికి వెళ్లి వైకాపా వైఫల్యాపాలనను వివరించాలని సూచించారు.తెదేపా నాయకులు,కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి పాలకొండ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేలా కృషిచేయాలని కోరారు.ఈ సమావేశంలో తెదేపా మహిళా అధ్యక్షురాలు బిడ్డిక దమయంతినాయుడు,అరకు ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు సవరతోట మొఖలింగం, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిడ్డిక చంద్రరావు,మాజీ జెడ్‌పిటిసి రాజబాబు,నాయకులు నాగేశ్వరరావు,సర్పంచ్ పాలక మన్మధరావు,మండంగి ప్రకాశం,సవర సూర్యారావు,నీలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపైనా జెండా రెపరెపలాడాలి : కమిషనర్



**పాలకొండ, ఆగస్టు 4 ప్రభాతవార్త :**
పాలకొండ నగరపంచాయతీ పరిధిలో ఈనెల 13, 14, 15 తేదీల్లో ప్రతి ఇంటిపైనా జాతీయ జెండాను రెపరెపలాడించాలని కమిషనర్ నడిపేన రామారావు కోరారు. గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో అజాది కా అమృత్ మహోత్సవ్, హర్ ఘర్, తిరంగా కార్యక్రమంపై వాలంటీర్లు, వివిధ విభాగాల సెక్రటరీలు, మెప్మా సిబ్బంది, ఓత్సాహిక విద్యార్థులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ప్రాముఖ్యతను, విశిష్టతను తెలిపారు. షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అలాగే పాఠశాలల విద్యార్థులచే దేశభక్తి గేయాలపై పోటీలు నిర్వహించారు. సచివాలయాల పరిధిలో ఉన్న ప్రతి వర్తక, వాణిజ్య వ్యాపారులందరూ తమ షాపులను జాతీయతా భావాన్ని పెంపొందించేలా లైటింగు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిరిస్కూల్, వివేకానంద, ఆర్‌సిఎం స్కూల్, పెదకాపు వీధి పాఠశాల, తంపటాపల్లి జెడ్‌పిహెచ్ఎస్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హుస్సేన్‌పురంలో డెంగ్యూ కేసు నమోదు

**– మెడికల్ క్యాంప్ నిర్వహించిన వైద్య బృందం**



**వీరఘట్టం, ఆగస్టు 4 ప్రభాతవార్త :**
మండలంలోని బిటివాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో హుస్సేన్‌పురం గ్రామంలో డెంగ్యూ కేసు నమోదైంది. బొమ్మాళి దసరా అనే వ్యక్తి ఈనెల 2వ తేదీన పాలకొండ ఏరియా ఆసుపత్రిలో వైద్యం చేయించుకోగా పరీక్షలలో డెంగ్యూ వ్యాధిగా నిర్ధారణ అయినట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.ప్రశాంత్‌కుమార్ విలేకర్లకు తెలిపారు. విషయం తెలుసుకున్న వైద్య బృందం గురువారం గ్రామంలో మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వేను చేపట్టారు. గ్రామాల్లో శానిటేషన్ చేయించడంతో పాటు యాంటీ లార్వల్ ఆపరేషన్‌తో పాటు పెద్దఎత్తున పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించారు. ఫీవర్ టెస్టులు, మేజేషన్ చేయించారు. 65 మందికి ఓపి చూడగా ఇందులో ఆరుగురికి జ్వరాలు ఉన్నట్లు గుర్తించారు. వీరి నుంచి రక్త నమూనాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ ఇందిరాదేవి, ఎంపి హెచ్ఇఓ కెకె శ్రీనివాస్, చిన్నబాబు, తిరుమల, ఎఎన్ఎం లక్ష్మి, లావణ్య, పంచాయతీ కార్యదర్శి జి.షన్ముఖరావు సచివాలయ సిబ్బంది వలంటీర్లు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ



**సారవకోట, ఆగస్టు 4 ప్రభాతవార్త**
సారవకోట మండలం 108 వాహనాన్ని టెక్కలి డివిజన్ ఓఇ నాగేశ్వర రావు ఆకస్మిక తనిఖీ చేశారు. వాహనంలో ఉన్నటువంటి ఆక్సిజన్, వెంటిలేటర్, మానిటర్, ఇతర వైద్య పరికరాలను పరిశీలించారు. అలాగే సిబ్బంది యొక్క పనితీరు, రికార్డులను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సిబ్బందికి సూచనలు చేశారు. అంబులెన్స్ సిబ్బంది ఇఎంటి మల్లేశ్వరరావు, పైలట్ గోవింద డ్యూటీలో ఉన్నారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవ ఏర్పాట్లు వేగవంతం చేయండి



**సీతంపేట,ప్రభాతవార్త ఆగస్టు 4 :**
ప్రపంచ ఆదివాసీ దినోత్సవ ఏర్పాట్లు వేగవంతం చేయాలని ఐటిడిఎ పీవో బి నవ్య ఆదేశించారు.గురువారం స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల మైదానాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా పీవో అధికారులకు పలు సూచనలు చేసారు.నూతనంగా ఏర్పడిన పార్వతీపురం మన్యం జిల్లా పరిధిలో ఈ నెల 9వ తేదిన నిర్వహించనున్న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు. సభాస్థలితో పాటు అన్ని శాఖలకు చెందిన స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.గిరిజన సంస్కృతి,సాంప్రదాయాలు ఉట్టిపడేలా ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఎంతో ఘణంగా నిర్వహించాలని,దానికి తగ్గ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఈ పరిశీలనలో పీవోతో పాటు ఏపీవో రోస్‌రెడ్డి,టిడబ్ల్యు ఇఇ జి మురళీ,పాతపట్నం డిఇ రవికుమార్,స్పోర్ట్స్ ఇన్‌చార్జ్ జాకబ్ దయానంద్,డిపీవో సతీష్ తదితరులు ఉన్నారు.

## పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ చేయాలి



**ఇచ్ఛాపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త**
అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీలకు, బాలింతలకు చిన్నారులకు పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ జరగాలని 8వ వార్డు కౌన్సిలర్ పల్లంటి మధుమూర్తి కోరారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా వార్డు పరిధిలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, సచివాలయం సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయ, సుహాసిని, యామిని, తదితరులు పాల్గొన్నారు. 21వ వార్డు గొల్లవీధి మెర్జింగ్ సెంటర్‌లో కౌన్సిలర్ ప్రతినిధి కాళ్ల జయదేవ్ తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టి.సుమతి, రామలక్ష్మి, జయమ్మ, ఢిల్లేశ్వరి, ఉమారాణి, తదితరులు పాల్గొన్నారు.

## రూ.3లక్షలు విలువ చేసే మద్యంను ధ్వంసం చేసిన పోలీసులు



**రాజాం, ఆగస్టు 4 ప్రభాతవార్త :**
రాజాం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సుమారుగా మూడు లక్షలకు పైగా విలువ గల మద్యాన్ని విజయనగరం అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ శైలజారాణి, పట్టణ సిఐ రవికుమార్‌ల ఆధ్వర్యంలో 1610, 2020, 2021కు సంబంధించిన వివిధ అక్రమ మద్యం కేసుల్లో సీజ్ చేసిన మద్యం సీసాలను డ్రైనేజీలో గురువారం పారబోసారు. రాజాం పట్టణంలో సీజ్ చేసిన మద్యం సీసాలు 295, వంగరకు సంబంధించి 1050 మద్యం సీసాలు, సంతకవిటికి సంబంధించి మద్యం సీసాలు 265 బ్రేక్ చేసినట్లు సిఐ రవికుమార్ మీడియాతో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంతకవిటి వంగర ఎస్సైలు, ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.

## 'ఆశా'లకు జీతాలు పెంచాలని ధర్నా



**సంతకవిటి, ఆగస్టు 4 ప్రభాతవార్త :**
సంతకవిటి మండలంలో గురువారం ఆరోగ్య కేంద్రం దగ్గర ఆశా వర్కర్లు ధర్నా చేయడం జరిగింది. ఆశాలకు జీతి 21వేలు పెంచడం కోసం, పనిభారం తగ్గించడం కోసం ప్రభుత్వంలో సమానంగా సెలవులు కావాలని, అలాగే రిటైర్‌మెంట్ సమయంలో ఆశాలకు బెనిఫిట్ కల్పించాలని ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు లీడర్ రామ్మూర్తినాయుడు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

**– జెడ్‌పి చైర్మన్ విజయసాయిరాజు**



**కవిటి,ఆగస్టు4ప్రభాతవార్త:**
రాష్ట్రాబివృద్ధి ముఖ్యమంత్రి జగనన్నతోనే సాధ్యమౌతుందని జెడ్‌పి చైర్మన్ విజయసాయిరాజులు అన్నారు. ఈమేరకు గురువారం మండలం కొజ్జిరియా పంచాయితీ కొజ్జిరియా గ్రామములో మాజీ ఎంపిటిసి, ఉపసర్పంచ్ పిట్ట దేవేంద్రరెడ్డితో పాటు పలువురు వ్యక్తులు దేశంపార్టీనుంచి వైసిపి పార్టీలోకి చేరారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులు విచ్చేసిన విజయసాయిరాజు,గ్రీన్ అండ్ భ్యూటీషియన్ చైర్మన్ నర్తు రామారావు,మండలపార్టీ అధ్యక్షులు కడియాల ప్రకాష్‌లతోపాటు పలువురు మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా కుల,మత,వర్గ తారతమ్యాలు లేకుండా అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే ఘనత ముఖ్యమంత్రి జగనన్నదేనంటూ కొనియాడారు.అందుకే ఈ రోజు దేశంపార్టీ వీడి పలువురు నేతలు,కార్యకర్తలు అభిమానులు వైసిపి పార్టీలో చేరుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమములో కంచిలి ఎంపిపి పైల దేవదాస్‌రెడ్డి, ఇచ్ఛాపురం ఎంపిపి ప్రతినిధి కారంగి మోహనరావు,వజ్జ మృత్యుంజయరావు,ఎఎంసి చైర్మన్ సుజాత తులసీదాస్‌రెడ్డి,సర్పంచ్‌లు పూడి లక్ష్మణరావు,మురపాల లచ్చయ,బద్రి ప్రకాష్, మండలకోప్షన్ పాండవ చంద్రశేఖర్,నేతలు బర్ల నాగభూషణం,ఎలమంచి నీలయ్య, పొల్లాయి నీలాచలంలతోపాటు పలువురు నేతలు కార్యకర్తలు,మహిళాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రతీ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతున్నారు



**పలాస, ఆగస్టు 4 ప్రభాతవార్త**
ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధే ధ్యేయంగా ప్రతీ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్ది ఆ గ్రామానికి కావాల్సిన అన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు మంత్రి అప్పలరాజు అన్నారు. మందస మండలం నాతుపురం బొడ్లూరు గ్రామానికి ప్రస్తుతం మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు చొరవతో రోడ్లుతో పాటు అనేక అభివృద్ధి అవకాశాలు కల్పించి రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం గ్రామస్తులు సంబరం మాదిరిగా మంత్రి అప్పలరాజుకు స్వాగతం పలికి సత్కరించడం నిజంగా ఆనందకరమైన విషయం.

## తోటాడలో దోమల నివారణ చర్యలు



**సంతబొమ్మాళి, ఆగస్టు 4 ప్రభాతవార్త :**
సంతబొమ్మాళి మండలం తోటాడ గ్రామ పంచాయతీలో గురువారం పాగింగ్ మిషన్‌తో దోమల నివారణ చర్యలు చేపట్టారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ యార్లగుల సునీత రామరాజు ఆధ్వర్యంలో వీధుల్లో ఫాగింగ్ కార్యక్రమం జరిగింది. సచివాలయం సెక్రటరీ మల్లేశ్వరరావు, పంచాయతీ సెక్రటరీ తిరుపతిరావు ఆధ్వర్యంలో మురికి కాలువలు పెంటకుప్పలు తదితర ప్రాంతాల్లో పాగింగ్ నిర్వహించారు. అలాగే ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా స్థానికులకు అవగాహన కల్పించారు.

## ఫీవర్ సర్వే వేగవంతం చేయండి



**మెళియాపుట్టి, ఆగస్టు 4 ప్రభాతవార్త**
మండలంలోని చాపర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది మరియు ఆశా, ఎఎన్ఎంలతో ఆశాడే నిర్వహించి పలు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై చర్చించడం జరిగిందని ఆరోగ్య కేంద్రం వైద్యులు మరియు టెక్కలి డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్ఓ గేదెల గణపతిరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాల్లో ఎక్కువగా జ్వరం పీడిత కేసులు నమోదు అవుతున్నాయని, ఆశా, ఎఎన్ఎంలు తమ పరిధిలో గల ఇళ్లల్లో విధిగా ఫీవర్ సర్వే చేయాలని, మలేరియా, డెంగ్యూ కేసులు వచ్చిన వెంటనే రక్తపూత తీసి ప్రారంభ దశలోనే గుర్తించినట్లయితే మరణాలు సంభవించకుండా చూడవచ్చని పేర్కొన్నారు. గర్భిణీలు ఆరోగ్యంపై శ్రద్ధపెట్టాలని, మాతృ శిశు మరణాలు జరగకూడదని, హాస్పిటల్‌లో డెలివరీ సురక్షితం అని పుట్టిన బిడ్డకు గంటలోపూ తల్లిపాలు పట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఆసుపత్రి సిబ్బంది, ఎఎన్ఎంలు మరియు ఆశాలు పాల్గొన్నారు.

## కృషి విజ్ఞాన కేంద్రంలో గిరిజన యువ అనుసంధాన కార్యక్రమం



**ఆమదాలవలస, ఆగస్టు 4 ప్రభాతవార్త**
ఆమదాలవలసలోని కృషి విజ్ఞాన కేంద్రంలో గిరిజన ఉపప్రణాళిక కింద గిరిజన యువ అనుసంధాన కార్యక్రమం జరిగింది. గురువారం ఈ కార్యక్రమంలో కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ కె.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గిరిజన రైతులు వ్యవసాయంలో సాగు మెరుగు మెలకువలు నేర్చుకుని మిగిలిన రైతు సోదరులకుకూడా ఈ అనుసంధాన కార్యక్రమం ద్వారా నేర్చుకున్న అంశాలను వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా మిగిలిన గిరిజన రైతులకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో అమృత శాస్త్రవేత్త డాక్టర్ జె.జగన్నాధం మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లోపండించే పంటలలో సేంద్రీయ వ్యవసాయంలో పాటించాల్సిన కీలక యాజమాన్య పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిహెచ్.బాలకృష్ణ, గిరిజన మండలాల నుంచి వచ్చిన రైతులు పాల్గొన్నారు.

## ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు



**కోటబొమ్మాళి, ఆగస్టు 4 ప్రభాతవార్త**
ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎరువుల దుఖాణాల యజమానులకు జిల్లా వ్యవసాయాధికారి కె.శ్రీధర్ హెచ్చరించారు. గురువారం కోటబొమ్మాళిలోని ఎరువుల దుఖాణాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎరువుల నిల్వల రికార్డులను పరిశీలించారు. ఈ తనిఖీల్లో ఎడిఎలు భవానీశంకర్, బి.వి.తిరుమలరావు, స్థానిక వ్యవసాయాధికారి ఎస్.గోవిందరావులు పాల్గొన్నారు.

# సరికొత్త రికార్డు క్రియేట్

నితిన్ హీరోగా , కృతిశెట్టి హీరోయిన్‌గా నటించిన చిత్రం మాచర్ల నియోజకవర్గం.. ఈచిత్రానికి ఎఎస్ రాజశేఖర్‌రెడ్డి దర్శకత్వం వహించారు. ఈచిత్రం నుంచి రీసెంట్‌గా విడుదలైన ట్రైలర్‌కు అనూహ్య స్పందన వచ్చింది. అయితే ఈసినిమాలో మేకర్స్ ప్లాన్ చేసిన క్రేజీ రీమిక్స్ సాంగ్ 'రారా రెడ్డి..'+ అనే పాట చార్ట్‌బస్టర్‌గా నిలిచింది.. ఈ పాటకు సోషల్‌మీడియాలో మంచి స్పందన వచ్చింది.. ఈ సాంగ్‌కు యూట్యూబ్ సహా అన్ని సోషల్‌మీడియా యాప్స్‌లో ఏకంగా



500 మిలియన్ వ్యూస్ రాబట్టుకుంది.. సోషల్‌మీడియాలో ఈసాంగ్‌కు అదిరిపోయే స్పందన వస్తోంది. ఈచిత్రానికి మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు. శ్రేష్ట్ మూవీస్ నిర్మాణం వహిస్తోంది.

# 4 ప్రత్యేక టీంలతో ముందుకెళ్తున్నాం



తెలుగు ఫిలిం ఛాంబర్ తరపున, ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ తరపున అందరి నిర్మాతల సహకారంతో సినిమా షూటింగ్‌లను నిర్విరామంగా జరుపుతూ ముందుకు వెళుతున్నామన్నారు.. ఇందులో బంద్‌లో స్ట్రైక్‌లు లేవు అన్నారు.. మన నిర్మాతలందరికీ ఒక విన్నపము మీరు గిల్డ్ అనో,, ఇంకొకటి అనే లేదన్నారు.. తెలుగు ఫిలిం ఛాంబర్ అని రాయండి అన్నారు. అది మా పేరెంట్ బాడీ అన్నారు. ఈ పేరెంట్ బాడీలోనే అన్ని జరుగుతున్నాయన్నారు.. దిల్‌రాజుగారు వారి పూర్తి సమయం వెచ్చించి పనిచేస్తున్నారని అన్నారు. ఆయన ఓవర్ లాప్ చేసి చేస్తున్నారని అనుకుంటున్నారని అన్నారు. అలాంటిదేమీ ఏదీ లేదన్నారు. ఛాంబర్ జనరల్ సెక్రటరీ , కౌన్సిల్ జనరల్ సెక్రటరీ పనులు డివైడ్ చేసుకుని ముందుకు వెళ్తున్నామన్నారు.. తెలంగాణ ఛాంబర్ సెక్రటరీ అనుపమ రెడ్డి హోమ్ డిపార్ట్‌మెంట్ లో మీటింగ్ ఉండటం వల్ల రాలేకపోయారన్నారు.. మీడియా పూర్తి సహ కారం తెలుగు ఫిలిం ఇండస్ట్రీకి కావాలని కోరామన్నారు.. నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ, కళ్యాణ్‌గారు చెప్పినట్టు ఆగస్టు 1 నుంచి మా షూటింగ్‌లు ఆపుకుంటున్నామని, మేం ఒక నాలుగు టీమ్ లుగా చేసుకుని ముందుకెళ్తున్నామన్నారు. ఒకటి ఓటిటి, ఇది ఎన్ని వారాల్లో సినిమాను ఓటిటికి ఇవ్వాలన్న దానిపై కమిటీ వేసుకున్నామని తెలిపారు ఆ కమిటీ ఓటిటికు సంబంధించిన విషయంపై పనిచేస్తుందన్నారు.. అలాగే విపిఎఫ్ చార్జీలు చిన్న సినిమాకు , పెద్ద సినిమాకు ఎలా ఉండాలి అనే దానిపై ఒక కమిటీని వేశారన్నారు. ఆ కమిటీ ఎగ్జిబిటర్స్ వారితో మాట్లాడుతుందన్నారు. మూడో పాయింట్ ఫెడరేషన్ వర్కర్స్ వేజెస్ పెంపు అనే విషయంపై నేనే ఈ కమిటీకి చైర్మన్‌గా ఉంటూ దీనికి సంబంధించిన సమస్యలను చర్చించు కుంటున్నా మని తెలిపారు. అలాగే నిర్మాతలు ఉదయం షూటింగ్ మొదలుకొని రాత్రి వరకు జరుగుతున్న దాంట్లో వేస్టేజ్ ఏమున్నదో తెలుసుకో వటానికి కమిటీ వేశామన్నారు.. తెలుగు ఫిలిం ఛాంబర్, మరి యు తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్, మరియు తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఇవన్నీ మెయిన్ బాడీస్ . మేం కొంతమంది గిల్డ్ అనే సంస్థను పెట్టుకున్నామని, అందులో నిర్మాతల సమస్యలను మాట్లాడుకోవటం జరుగుతుందన్నారు.. ఏది ఏమైనా ఫైనల్‌గా తెలుగు ఫిలిం ఛాంబర్‌కు వచ్చి సమస్యలను పరిష్కరించుకుం టామన్నారు.. షూటింగ్‌లు ఆపితే నిర్మాతలకు నష్టం కాబట్టి సమస్యయను ఒక్కొక్కటి పరిష్కరించుకుం టున్నామన్నారు. చాలా మంది నా పేరు వాడుతున్నారని, నాకేం ఇబ్బంది లేదన్నారు. ఇక్కడ దిల్‌రాజుకు పర్సనల్ ఎజెండా లేదన్నారు.. నేను మన అందరి సినిమాల కోసం మీరందరూ ఇచ్చే సపోర్ట్‌తో అందరితో డిస్కస్ చేసుకుని పని చేస్తున్నానని అన్నారు. ఇక్కడ వ్యక్తులు ముఖ్యం కాదని, సినిమా వ్యవస్థ ముఖ్యం అన్నారు. అంతేగానీ మేం ఇవాళ ఇక్కడుంటామని, రేపు వెళ్లిపోతామన్నారు.. మేం అందరి సినిమా కోసమే పనిచేస్తామని, త్వరలో రిజల్ట్ కూడ చెబుతామన్నారు. కార్యక్రమంలో తెలుగు ఫిలిం ఛాంబర్ కార్యదర్శి కెఎల్ దామోదర్ ప్రసాద్, తెలుగు చలనచిత్ర మండలి కార్యదర్శి టి. ప్రసన్న కుమార్ తదితరులు మాట్లాడారు.




# సత్యదేవ్ 'కృష్ణమ్మ' టీజర్

సత్యదేవ్ గురించి టాలీవుడ్ ప్రేక్షకులకు ప్రత్యేకమైన పరిచయం అక్కర్లేదు. డిఫరెంట్ రోల్స్‌తో మెప్పిస్తూ తనదైన స్థానాన్ని దక్కించుకున్న హీరో ఆయన.. రీసెంట్‌గా గాడ్సే చిత్రంతో ప్రేక్షకులను అలరించారు. చాలా క్రేజీ ప్రాజెక్టుల్లో భాగమైన సత్యదేవ్..చిరంజీవి గాడ్‌ఫాదర్ లో కీలకపాత్రలో నటిస్తున్నారు. ఆయన హీరోగా నటిస్తున్న తాజా చిత్రం కృష్ణమ్మ ..రీసెంట్‌గా సినిమా నుంచి ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో ఇన్‌టెన్స్ లుక్‌కి అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది... గురువారం కృష్ణమ్మ టీజర్‌ను



హీరో సాయిధరమ్‌తేజ్ విడుదల చేశారు. ఇందులో సినిమా ఎంత ఇన్‌టెన్స్‌గా , రస్టిక్‌గా ఉండనుందనే విషయాన్ని రివీల్ చేశారు. టీజర్‌లో సత్యదేవ్ వాయిస్ ఓవర్‌తో కథను వివరించారు. తన వాయిస్ తెలియని ఓ భయాన్ని క్రియేట్ చేస్తోంది.. ఓ చిన్న పట్టణంలో ఉండే ముగ్గురు స్నేహి తులు, ఓ విలన్‌కి మధ్య జరిగే సంఘర్షణే కృష్ణమ్మ సినిమా.. ఓ చిన్న ఘటన వారి ముగ్గురి జీవితాలను ఎలాంటి మలుపు తిప్పిందనేదే సినిమా.. కాలభైరవ బ్యాగ్రౌండ్ స్కోర్, టీజర్‌లో చూపించిన సత్యదేవ్ ఆవేశం ఈసినిమాపై ఉన్న అంచనాలను పెంచేశాయి.. ఇదొక యాక్షన్ డ్రామా అని తెలుస్తోంది.. విడుదల కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.. ప్రముఖ దర్శకుడు కొరటాల శివ సమర్పణలో అరుణాచల క్రియేషన్స్ బ్యానర్‌పై వివి గోపాలకృష్ణ దర్శకత్వంలో కృష్ణ కొమ్మలపాటి నిర్మిస్తున్నారు. త్వరలోనే ఈసినిమాను థియేటర్లలో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.

# స్టార్ డైరెక్టర్ కూతురు తెలుగులోకి ఎంట్రీ!




దేశవ్యాప్తంగా స్టార్ డైరెక్టర్లలో శంకర్ ఒకరుగా ఉన్న విషయం తెలిసిందే.. తాజాగా ఆయన రామ్‌చరణ్‌తో కొత్త సినిమాచేస్తున్నారు.. ఇదిలా ఉండగా శంకర్ చిన్నకూతురు ఆదితి శంకర్ కార్తీ సినిమాతో ఎంట్రీ ఇవ్వబోతున్నారు.. అంతేకాదు శివ కార్తికేయన్‌తో మావీ రన్‌కు సైన్ చేసిన విషయం విదితమే.. ఇపుడు తెలుగు లోకి అరం గేట్రం చేయనున్నారని తెలుస్తోంది. తెలుగులో ప్రముఖ బ్యానర్‌తో ఒక చిత్రానికి సంతకం చేసినట్టు టాక్.. ఇందుకు సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది..

# అందులో నిజం లేదు..



బాలీవుడ్‌స్టార్ హీరోయిన్ కరీనాకపూర్ తాజాగా లాల్‌సింగ్ చద్దా చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది.. అమీర్‌ఖాన్ హీరోగా ఈచిత్రం తెరకెక్కుతోంది.. కాగా ఈనెల 11న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులముందుకు రాబోతోంది.. ప్రమోషన్స్‌లో భాగంగా మీడియా అడిగిన కొన్ని ప్రశ్నలకు కరీనా కపూర్ సమాధానాలిచ్చారు.. కొద్దిరోజులుగా తనపై ప్రచారం అవుతున్న ఒక రూమర్‌పైకూడ ఆమె మీడియా సమక్షంలోస్పందించారు.. త్వరలో భారీగా తెరకెక్కన్ను ప్రతిష్టాత్మకచిత్రం రామాయణంలో నటించేందుకు మీరు దాదాపు రూ.12 కోట్ల వరకు డిమాండ్ చేశారంట గదా అని ప్రశ్నించగా,, ఆమె స్పందిస్తూ నిజానికి తాను ఎక్కువగా మీడియా ముందుకు రానని ఎక్కువసేపు తన కుటుంబంతో గడపటంతోనే సరిపోతుందన్నారు. మధ్యలో ఇటువంటి పుకార్లు ప్రచారం అయితే వాటికి నేను సమాధానం ఇవ్వాలా? వద్దా ? అనేది కూడ ఇబ్బందికరంగా మారిందన్నారు. నిజానికి రామాయణం యూనిట్ నుంచి తన వద్దకు ఏ రోల్ గురించి ఇప్పటి వరకు ఎలాంటి ప్రపోజల్ రాలేదని, అలాంటపుడు నేను అంత భారీ రెమ్యూనరేషన్ డిమాండ్ చేశానని ఎవరైనా ఎలా రాస్తారని అన్నారు. ఇటీవలసోషల్ మీడియా వినియోగం, ఎక్కువవయ్యాక ఎవరికి తోచిన విధంగావారు రాస్తునారని, దయచేసి రాసేటపుడు అందులో ఎంతవరకు వాస్తవం ఉండి ఉండవచ్చు.. అనే ఆలోచన చేసి రాస్తే బాగుటుందని అన్నారు.




# 'పుష్పరాజ్'..రిలీజ్‌కు రెడీ



వ్యాపార రంగంలోబొద్దు అశోక్ ఎదిగారు. ఇపు డు సినిమా రంగంలో కూడ తన సత్తా చాటుకోవటానికి నిర్మాతగా మారారు.. ధ్రువ సర్జా, రచిత రామ్ హరిప్రియ జంటగా కన్నడలో రూపొందిన చిత్రం పుష్పరాజ్ ది సోల్జర్' చిత్రాన్ని ఆర్‌ఎస్ ప్రొడక్షన్స్ ఆర్ .శ్రీనివాస్ నిర్మాణ సారథ్యంలో గ్రీన్ మెట్రో మూవీస్ , వి సినిమాస్ పతాకంపై తెలుగు లోకి అనువదిస్తున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తిచేసుకున్న ఈచిత్రం ఆగస్టు 19న విడుదల కావటానికి సిద్ధమైంది. ఈసం దర్భంగా నిర్మాత బొద్దు అశోక్ మాట్లాడారు. బార్డర్ సినిమా ద్వారా కన్నడ రంగంలో అడుగుపెట్టిన అర్జున్ సర్జా మేనల్లుడుధ్రువ సర్జా అన్నారు. ఆయన హీరోగా కన్నడలో రూపొందిన పుష్పరాజ్ ది సోల్జర్‌చిత్రాన్ని తెలుగులోకి రిలీజ్ చేస్తున్నామని తెలిపారు. ఇదొక లవ్ అండ్ యాక్షన్ ఎంటర్ టైనర్‌గా ఉంటుందన్నారు. ప్రేక్షకులకు కావాల్సిన అన్ని అంశాలుంటాయని తెలిపారు. ఈసినిమా తనకు మంచి నిర్మాతగా పేరు తెస్తుందన్న నమ్మకం ఉందన్నారు. ఈనెల 19న తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నామని ప్రేక్షకులు ఆశీర్వదించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.

# దిల్ రాజుతో 'మా' అధ్యక్షుని భేటీ



తాజాగా టాలీవుడ్‌లో పరిస్థితులు మారుతున్నాయి.. సినిమాల షూటింగ్స్ విషయంలో, బడ్జెట్ విషయంలోనూ, అలాగే ఓటిటి రిలీజ్ పరంగా కూడ కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి.. తాజాగా ప్రమఖ నిర్మాత దిల్‌రాజు సహా మరి కొందరు టాలీవుడ్ నిర్మాతలతో 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు కీలక భేటీలకు సిద్ధమైనట్టు తెలిపారు. 'మా'లోకి మరింత మందిని కొత్త సభ్యులను చేర్చటానికి అలాగే కొత్తవాళ్లను ఆదరించటానికి వర్క్‌చేయటానికి ముందుకు వస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈమేరకు దిల్‌రాజును కలిసిన ఫొటోను విడుదల చేశారు.అయితే దీనిపై అధికారిక సమాచారం తెలియాల్సి ఉంది..

# సినిమా పరిశ్రమకు థియేటరే గుడి

దుల్కర్ సల్మాన్, మృణాల్‌ఠాకూర్ జంటగా, రష్మిక మందన్న కీలకపాత్రలో వైజయంతీ మూవీస్ సమర్పణలో స్వప్న సినిమా పతాకంపై స్టార్ ప్రొడ్యూసర్ అశ్వనీదత్ నిర్మిస్తున్న చిత్రం సీతారామం.. ఆగస్టు 5న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.. ఈచిత్రం ట్రైలర్ చాలా బాగుందన్నారు. ఒక



ప్రేమకథను ఇంత భారీగా తీయటం మామూలు విషయం కాన్నారు.. స్వప్న లాంటి ప్యాషన్ ఉన్న నిర్మాతతోనే ఇది సాధ్యపడుతుందన్నారు. హనుగారు అద్భుతమైన దర్శకుడు అని అన్నారు.. సుమంత్ ఒక పాత్ర చేశారంటే చాలా స్పెషల్‌గా ఉంటుందన్నారు. అశ్వనీదత్‌గారు గొప్ప నిర్మాత అని అన్నారు. తెలుగులో ఆయన ఉండటం మా అదృష్టం అన్నారు.. సీతారామం థియేటర్‌లో చూడాల్సిన సినిమా అన్నారు. దుల్కర్ సల్మాన్ మాట్లాడుతూ, దర్శకుడు సీతారామం అనే గొప్ప కల కన్నారు.. ఆ కలలో నన్ను భాగంగా చేసినందుకు ఆయనకు కృతజ్ఞతలు అని తెలిపారు. ఈసినిమా షూటింగ్‌లో భాగంగా చాలా ప్రదేశాలు చూశానన్నారు. సీతారామం చాలా స్పెషల్ ఫిల్మ్ అన్నారు. దర్శకుడు హను రాఘవపూడి మాట్లాడుతూ, ఈచిత్రం ననన్ను నేను సంస్కరించుకోవటానికి చాలా ఉపయోగపడిందన్నారు. ఫిలిం మేకింగ్‌లో సలహాలు తీసుకోవటం చాలా అవసరం అన్నారు. సీతారామంలో మంచి సలహాలు ఇచ్చిన వాళ్లు చాలా మంది ఉన్నారని అన్నారు. నిర్మాతస్వప్న, మృణాల్ ఠాకూర్, నిర్మాత అశ్వనీదత్, సుమంత్, నాగ్ అశ్విన్, తరుణ్‌భాస్కర్, దర్శకుడు అనుదీప్ మాట్లాడారు.

విజయనగరం వార్త 25
శుక్రవారం, 05 ఆగస్టు 2022 పార్వతీపురం మన్యం

# పార్టీలో సముచిత స్థానం కల్పించాలి

**– మంత్రి బొత్సకు తమ సమస్యలు వివరించాం – సానుకూలంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు – పార్టీ జిల్లా ఇన్‌ఛార్జికి వినతి**



**విజయనగరం (ప్రభాత వార్త) :** విజయనగరం నియోజకవర్గంలో తమకు సముచిత స్థానం కల్పించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిళ్లా విజయకుమార్, వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు అవనాపు విజయ్ డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే తమపై కక్షకట్టి వ్యవహరిస్తున్న తీరును, ఆయన పార్టీకి చేస్తున్న నష్టాన్ని రాష్ట్ర విద్యాశాఖామంత్రి, ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్‌ఛార్జి బొత్స సత్యనారాయణను విజయవాడలో కలిసి వినతిపత్రం అందజేయడంతో మంత్రి బొత్స సానుకూలంగా స్పందించారని విజయ్‌కుమార్ చెప్పారు. అదేవిధంగా జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇన్‌ఛార్జి మజ్జి శ్రీనివాసరావును గురువారం జిల్లా పరిషత్ కార్యాలయంలో కలిసి తమ సమస్యలను వివరించినట్లు వెల్లడించారు. అనంతరం పిళ్లా, అవనాపు విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకులు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఆయన వెంట నడిచి పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశామని స్పష్టం చేశారు. పార్టీలో తమకంటే వెనుక వచ్చిన వారికి అందలమెక్కించి మాపై చిన్న చూపు చూస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విజయనగరం నియజకవర్గంలో వైఎస్ఆర్ పార్టీగెలుపులో తామంతా ఎంతో కృషి చేశామని, అయినప్పటికీ మమ్మల్ని మంత్రి బొత్స వర్గమని చెప్పి స్థానిక ఎమ్మెల్యే పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉంచడంతో పాటు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కష్టపడి పనిచేసిన మమ్మల్ని కార్పొరేషన్ ఎన్నికల్లో పక్కనపెట్టి స్థానిక ఎమ్మెల్యే తన కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులకు, తన వ్యాపారాల్లో భాగస్వాములుగా ఉన్నవారికి, తన చెప్పు చేతుల్లో ఉండేవారికి కార్పొరేషన్ సీట్లను ఇచ్చారని, అయినప్పటికీ పార్టీ అధిష్టానం ఆదేశాలను శిరసావహించి కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపుకోసం తామంతా కృషి చేయడం వల్ల 48 స్థానాలను గెలుచుకోగలిగామని స్పష్టం చేశారు. పార్టీ విజయాలకు తాము ఎంతో కృషి చేస్తున్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే వ్యవహారశైలి మాకు ఎంతో బాధ కలిగిస్తుందన్నారు. ఈ ఎమ్మెల్యే నియోజకవర్గంలో కార్పొరేటర్లు, సర్పంచ్‌లను బినామీలుగా చేసి వారిని ఒక దిష్టిబొమ్మలా చూపించి, ఒక నియంతలా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. నియోజకవర్గంలో ఏ ఫైల్ కదలాలన్నా ముందుగా అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లాలని ఆదేశించడంతో అధికారులు దిక్కుతోచని స్థితిలో ఎమ్మెల్యే ఆదేశాలను శిరసావహిస్తూ మానసిక ఆవేదనకు గురవుతున్నారని తెలిపారు. ఎమ్మెల్యే ఒంటెద్దు పోకడ కారణంగా నియోజకవరగంలో అన్ని వర్గాల ప్రజలతో పాటు అధికారులు, ప్రజా ప్రతినిధులు పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని మండిపడ్డారు. ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నుకోబడిన ఎమ్మెల్యే నియోజకవర్గంలో భూదందాలు, అవినీతి, కబ్జాలు చేస్తూ పార్టీకి తీరని నష్టం కలిగిస్తున్నారని, వారు ఆడిందే ఆట పాడిందే పాటగా ఎమ్మెల్యే తీరు ఉందని విమర్శించారు. నియోజకవర్గంలో పార్టీకి జరుగుతున్న నష్టంపై పార్టీ ఇన్‌ఛార్జిలు దృష్టిపెట్టకపోతే పార్టీకి తీరని నష్టం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు గాడు అప్పారావు, కోరాడ సూర్యప్రభావతి, చందక రమణ, దుక్క లక్ష్మి, పొట్నూరు పద్మ, పార్టీ నాయకులు రౌతు చంటి, పొట్నూరు వెంకటరాజు, కంది అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



**శృంగవరపుకోట, ఆగస్టు 4 ప్రభాతవార్త :** మండలంలో గౌరీపురం గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. రాజీపేట గ్రామానికి చెంది జె.రమణ బొడ్డవరలోని సిమ్మెంటు షాపులో కూలిగా పని చేస్తున్నాడు. రమణ తన పని ముగించుకుని మోటారు సైకిల్‌పై ఇంటికి వెళుతుండగా గౌరీపురం వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొంది. దీంతో రమణ తీవ్రగాయపడి మృతి చెందాడు. రమణకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలి



**దత్తిరాజేరు, ఆగస్టు 4 ప్రభాతవార్త :** మండలంలోని మరడాం పంచాయతీలో గురువారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే బొత్స అప్పల నర్సయ్య పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు సంక్షేమ పథకాలు వివరాలు తెలుసుకోవడానికి అలాగే సంక్షేమ పథకాలు రాని వారి వివరాలు తెలుసుకుని ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందివ్వడం జరుగుతుందని తెలిపారు. హరిజన వీధిలో మొదలైన ఈ కార్యక్రమం కొంత మంది హరిజన నాయకులు కాలువలు బాగోలేవని, వాటర్‌ట్యాంకు బాగోలేదని ఎమ్మెల్యే ముందు గోడు వినిపించుకున్నారు. దానికి బదులుగా ఎమ్మెల్యే అక్కడ ఉన్న అధికారులను పిలిపించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు ఇబ్బంది పడకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎం.సి చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, ఎంపిపి గేదెల సింహాద్రప్పలనాయుడు, జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపిపిలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు, వైఎస్సార్‌సిపి మండల పార్టీ అద్యక్షులు కడుబండి రమేష్ నాయుడు, పిఏసిఎస్ అద్యక్షులు సుమల శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ మంత్రి అప్పలనాయుడు, సర్పంచ్ పోతల రామలక్ష్మి, ఎంపిటిసి కె.లక్ష్మి, సర్పంచ్‌లు ఎంపిటిసిలు మండల వైసిపి నాయకులు పోతల శంకరరావు, కొన్న కృష్ణ, నర్సింగరావు, తింటేరు శ్రీనివాసరావు, దన్నాన త్రినాధరావు, సుంకరి వెంకట్రావు, మంత్రి క్రాంతికుమార్, సోమిరెడ్డి ఈశ్వరరావు, గర్బాపు శ్రీనివాసరావు, సోమల గోవిందా, రెడ్డి సింహచలం, తహశీల్దార్ రమణమ్మ, ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం, మండలంలో ఉండే అధికారులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయజెండాతో కలెక్టర్ సెల్ఫీ

**పార్వతీపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త :** ఆజాద్‌కా అమృత మహోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ జాతీయ జెండాతో సెల్ఫీ పాయింట్‌ను ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ ప్రారంభించి స్వయంగా సెల్ఫీ దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ జెండాతో కూడిన సెల్ఫీ బావోద్వేగానికి గురి చేస్తుందన్నారు. జాతీయ జెండా కింద నిలబడటం ఒకరకమైన ఆనందాన్ని, సురక్షితమైన అనుభూతిని అందిస్తుందని నిశాంత్‌కుమార్ ఉద్బోదించారు. రాష్ట్రానికి చెందిన పింగళి వెంకయ్య త్రివర్ణ పతకాన్ని రూపొందించడం సంతోషకరమన్నారు. తన సెల్ఫీని పోర్టల్‌లో అప్‌లోడ్ చేసి సర్టిఫికేట్‌ను పొందారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, ఐఅండ్‌పిఆర్ అధికారి రమేష్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కె.ఎస్.ఎన్.రెడ్డి, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఆర్.ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.




# నేడు గడప గడపకు మన ప్రభుత్వం

**రామభద్రపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త :** గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం మద్యాహ్నం మూడు గంటలకు జరుగుతుందని ఎంపిడిఒ రమామణి తెలిపారు. మండలంలోని జన్నివలసలో ఈ కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శంబంగి చినవెంకట అప్పలనాయుడు పాల్గొంటారన్నారు. ఈ మేరకు గ్రామ వలంటీరు సమగ్ర సమాచారంతో ప్రతి కుటుంబానికి తెలపాలని ఆమె పేర్కొన్నారు.

# జనం గుండెల్లో జగనన్న ఎప్పుడూ ఉంటారు



**సాలూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అందిస్తూ జనాలు గుండెల్లో జగనన్న ఎప్పుడూ ఉంటారని అందుకే గడపగడపకు వెళితే ప్రలు అపూర్వ స్వాగతం పలుకుతున్నారని డిప్యూటీ సిఎం రాజన్నదొర స్పష్టం చేశారు. గురువారం ఉదయం పట్టణ 26వార్డు కౌన్సిలర్ పాండ్రంకి సన్యాసమ్మ ఆధ్వర్యంలో వెంకటేశ్వర కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించగా ఉప ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ప్రతి ఇంటింకి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేవో ఆరా తీసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటూ పేదల సంక్షేమమే పరమావదిగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అందువలన సిఎం జగన్‌ను ఆశీర్వదించి ఆంధ్రప్రదేశ్‌ను మరింత అభివృద్ధి చేసుకుందామని కోరారు. వైఎస్సార్ పార్టీ నాయకులు జరజాపు ఈశ్వరరావు, సూరిబాబు, కమిషనర్ హెచ్.శంకరరావు, వైస్ చైర్మన్లు జరజాపు దీప్తి, వంగపండు అప్పలనాయుడు, రాపాక మాధవరావు, గిరి రఘు, పపపల లక్ష్మణ, కర్రి అప్పలస్వామి, సచివాలయ సిబ్బంది, వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు సాంకేతికతను జోడించాలి



**పాచిపెంట, ఆగస్టు 4 ప్రభాతవార్త :** సాగుకు అవసరమైన మెళకువలను పాటిస్తూ సాంకేతికతను జోడించినట్లయితే రైతుకు లాభసాటి వ్యవసాయం వీలవుతుందని పాచిపెంట మండల వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. గురువారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో గ్రామస్థాయి వ్యవసాయ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాగులో సహాయపడటానికి ప్రభుత్వం అనేక చర్యలను తీసుకుంటుందని అన్నారు. దీనిలో భాగంగా టోల్‌ఫ్రీ సమీకృత రైతు సమాచారం కేంద్రం 155251 నెంబర్ ఫోన్ చసి రైతుల సమస్యలను రిజిష్టర్ చేసుకోవచ్చని అలాగే వాట్సాప్ నెంబర్ 8331056149 నంబర్లకు ఫోన్ చేసి సాగులో సలహాలను వ్యవసాయ శాస్త్రవేత్తల నుంచి ఉచితంగా పొందవచ్చనని ఆ విషయాన్ని రైతులకు తెలియజేయాలని గ్రామస్థాయి సిబ్బందిని ఆదేశించారు. అలాగే ప్రతి నెల రైతు భరోసా మ్యాగజైన్ల ద్వారా వ్యవసాయ సమాచారాన్ని రైతుభరోసా కేంద్రాలలో అందుబాటులో ఉంచబడుతుందని ఆయన సిబ్బందికి తెలిపారు. పిఎం కిసాన్ లబ్దిదారులందరూ ఆగస్టు 10తేదీ లోపల ఇకెవైసి చేయించుకున్న రైతులకు మాత్రమే వరిస్తుందని కాబట్టి రైతులందరితో ఇకెవైసి నమోదుపై గ్రామస్థాయి వ్యవసాయ సలహామండలి సమావేశాలలో చర్చించాలని ఆర్వైఎస్ఆర్ రైతులను పింకిసాన్ లబ్ధిదారుల జాబితాలో రిజిస్ట్రేషన్లు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ రెడ్డి, హైమ, గ్రామస్థాయి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# విజయనగరం ఆర్డీఓగా సూర్యకళ బాధ్యతల స్వీకరణ



**విజయనగరం (ప్రభాత వార్త) :** విజయనగరం ఆర్డీఓగా ఎం.వి.సూర్యకళ గురువారం బాధ్యతలు స్వీకరించారు. సింహాచలం దేవస్థానం ఈఓగా పనిచేస్తున్న ఈమె బదిలీపై ఇక్కడకు విచ్చేశారు. ఇంతవరకు ఇక్కడ పనిచేసిన ఆర్డీఓ బి.హెచ్.భవానీ శంకర్ నర్సీపట్నం బదిలీపై వెళ్లిపోగా అప్పటి నుంచి కె.ఆర్.ఆర్.సి. ప్రత్యేక ఉప కలెక్టర్ సూర్యనారాయణ ఆ బాధ్యతలు నిర్వర్తించారు. గురువారం నూతన ఆర్డీఓగా జిల్లాకు విచ్చేసిన సూర్యకళ ఆయన నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ కార్యాలయ అధికారులు, సిబ్బంది, తహశీల్దార్లు ఆమెను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా అక్షరాభ్యాస కార్యక్రమం



**కొత్తవలస, ఆగస్టు 4 ప్రభాతవార్త :** స్థానిక రవీంద్రభారతి పాఠశాలలో ఘనంగా అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ సి.హెచ్.వి రవిశంకర్ మాట్లాడుతూ ప్రాచీన భావనలు నవీన విలువలతో కూడి అందరికీ సుపరిచితమైన రవీంద్ర భారతి విద్యాసంస్థలు ప్రతీ సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా శ్రావణమాస శుక్లపక్ష సప్తమి పర్వదినాన రామచరితమానసే రచయిత తులసీదాస్ జయంతి రోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం వెనుక ఎంతో విశిష్టత ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌చార్జి ఎన్.వెంకటేష్, జి.ఎం వసంత, డిజిఎం రమ్య, డీన్ సంతోష్‌కుమార్, డిఐ బాబు, చిన్నారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా విజయరామరాజు జన్మదిన వేడుకలు



**కురుపాం, ఆగస్టు 4 ప్రభాతవార్త :** ఉత్తరాంధ్రలో బొబ్బిలిపులిగా పేరు గాంచిన మాజీ మంత్రి శత్రుచర్ల విజయ రామరాజు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం చిన మేరంగిలో తన కోటలో 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కురుపాం నియోజకవర్గ తెలుగుదేశం కార్యకర్తలు ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. 75 కేజిల అతి పెద్ద కేక్‌ను తయారు చేశారు. విజయరామరాజు సతీమణి శశికళదేవిలు ఇరువురు మొదటగా కేకు కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఈ కార్యక్రమానికి బొబ్బిలి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి బేబినాయన, కురుపాం నియోజకవర్గ ఇన్‌చార్జి తోయక జగదీశ్వరి, అరుకు పార్లమెంటు స్థాయి నాయకులు, కురుపాం నియోజకవర్గ గుమ్మలక్ష్మీపురం, కురుపాం, జియ్యమ్మవలస, గరుగుబిల్లి మండలాల వివిధ స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తల్లిపాలు శిశువులకు సంపూర్ణ ఆరోగ్యం



**గరివిడి, ఆగస్టు 4 ప్రభాతవార్త :** అమ్మపాలు అమృతంతో సమానమని, అన్ని పోషకాలను అందించే తల్లి పాలు శిశువుల సంపూర్ణ ఆరోగ్యానికి దోహదపడతాయని ఐసిడిఎస్ పర్యవేక్షకులు లక్ష్మి అన్నారు. గురువారం గరివిడిలో టీచర్స్ కాలనీ అంగన్వాడీ కేంద్రం వద్ద తల్లిపాలు వారోత్సవాలు జరిగాయి. టీచర్స్ కాలనీ, బంగారమ్మ కాలనీ, రామేశ్వరికాలనీ తదితర అంగన్వాడీ కేంద్రాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గరివిడి పిహెచ్‌సి హెల్త్ విజిటర్ సాయికుమారి, అంగన్వాడీ సూపర్‌వైజర్ లక్ష్మి, ఎఎన్ఎం ఆర్.వి.దుర్గ, స్థానిక మహిళ పోలీస్ లావణ్య, గౌరీ తదితరులు తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పించారు. శిశువు పుట్టిన గంటలోపు తప్పనిసరిగా తల్లిపాలు ఇవ్వాలని, అదేవిధంగా కనీసం ఆరు నెలలు తల్లిపాలు బిడ్డకు ఇవ్వడం క్షేమకరమని వారన్నారు. అన్ని పోషకాలు అందించి బిడ్డను రోగాల నుంచి రక్షించే ఔషధంగా తల్లిపాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఈ సందర్భంగా తల్లిపాల వారోత్సవాల విశిష్టతపై ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ కాలనీ, బంగారం కాలనీ, రామేశ్వరి కాలనీ అంగన్వాడీ కార్యకర్తలు ఎం.జయలక్ష్మి, శోభారాణి, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో విద్యా వ్యవస్థ నిర్వీర్యం



**విజయనగరం (ప్రభాత వార్త) :** నాణ్యమైన విద్యలో మూడో స్థానంలో ఉన్న రాష్ట్రాన్ని వైకాపా పాలనలో 19వ స్థానానికి దిగజార్జారని టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జున విమర్శిం చారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలకు రంగులు వేయడంలో ఉన్న శ్రద్ధ విద్యా ప్రమాణాలు పెంచడంలో లేదన్నారు. నాడు–నేడు పేరుతో ప్రభుత్వం కేవలం పబ్లిసిటీ చేసుకుంటూ క్షేత్ర స్థాయిలో మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. స్కూల్స్ విలీనం అశాస్త్రీయంగా చేయడం వల్ల బడులకు వెళ్లే పిల్లలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. సరైన వసతులు, సదుపాయాలు కల్పించకుండా విలీనం చేయడం వల్ల పిల్లలతో పాటు ఉపాధ్యాయులు కూడా సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. ముఖ్యంగా గ్రామస్థాయిలో ప్రాథమిక స్కూల్స్ విలీనం వల్ల సరైన ట్రాన్స్‌పోర్ట్ వసతులు లేకపోవడం వల్ల గ్రామస్థాయిలో ప్రాథమిక విద్యార్థుల ఇబ్బందులు వర్ణనాతీతమన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజల అభిప్రాయాలకు, ఆలోచనలకు వ్యతిరేకంగా అశాస్త్రీయమైన నిర్ణయాలు తీసుకుని ఇబ్బందుల పాలు చేస్తోందని విమర్శించారు. ఎన్ఇపి పేరుతో రాష్ట్ర ప్రభుత్వం 3, 4, 5 తరగతులను హైస్కూళ్లలో విలీనం చేయడం ద్వారా విద్యను పేదలకు దూరం చేస్తున్నారని ధ్వజమెత్తారు. విద్యార్థుల తల్లిదండ్రుల ప్రమేయం లేకుండానే హైస్కూళ్లలో కలిపే హక్కు ఎవరిచ్చారని ప్రశ్నించారు. నారా లోకేష్‌ను చూసి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎందుకంత భయపడు తోందని ప్రశ్నించారు. అందుకే లోకేష్‌ను టార్గెట్ చేస్తున్నారని విమర్శించారు. తెలుగు వారంతా ఆరాధ్య దైవంగా భావించే ఎన్టీఆర్ కుటుంబ సభ్యులపై వైకాపా నాయకులు దారుణమైన వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ఎన్టీఆర్ కుమార్తె ఉమామహేశ్వరి మరణాన్ని వైసీపీ నేతలు లక్ష్మీపార్వతి, విజయసాయిరెడ్డి రాజకీయం చేయడం అత్యంత నీచమన్నారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు నోరు అదుపులో పెట్టుకోవాలని లేకపోతే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు కర్రోతు నర్సింగరావు, ప్రసాదుల ప్రసాద్, గంటా పోలినాయుడు, విజ్జపు ప్రసాద్, కంది మురళీ, కోండ్రు శ్రీను, వారణాశి మల్లిబాబు, రాజునాయుడు, ఎ.ఎ.రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**వేపాడ, ఆగస్టు 4 ప్రభాతవార్త :** ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రజల కోసమే రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని వావిలపాడు గ్రామంలో గురువారం రెండవ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రజల బాగోగులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం మంజూరు చేసిన పథకాల అందజేతపై ఆరా తీశారు. అలాగే అర్హులై ఉండి ఇంకా ఎవరికైనా పథకాలు అందడం లేదా అని అడిగి తెలుసుకున్నారు. జగనన్న మీ దగ్గరికి నన్ను పంపించారు. ఆయన పరిపాలన బాగుందా, తిరిగి గెలిపిస్తారా అన్న ప్రశ్నలు వేసి సానుకూలంగా సమాధానాలు రాబట్టారు. ఈ కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్త గండి రాధిక సారథ్యంలో ఏడుగురు బాలింతలు, గర్భిణీలకు వైఎస్సార్ పౌష్టికాహార కిట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీల రాజేశ్వరి, ఎంపిపి దొగ్గ సత్యవంతుడు, వైసిపి నాయకులు ముమ్ములూరి జగ్గి బాబు, మెరపల సత్యనారాయణ, ద్వారపూడి గంగునాయుడు, బోజంకి శ్రీను, బొడ్డు శ్రీను, ఈర్లె సన్యాసినాయుడు, సర్పంచ్‌లు, కర్రి యశోద, నౌడు అరుణ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# తల్లిపాల ప్రాముఖ్యతపై విద్యార్ధులకు అవగాహన



**విజయనగరం (ప్రభాత వార్త) :** శిశువులు జన్మించిన గంటలోగా తల్లిపాలు అందకపోవడం వల్ల వివిధ రకాల వ్యాధులతో ఏటా దేశ వ్యాప్తంగా లక్ష మంది శిశువులు మరణిస్తున్నారని సామాజిక, పరివర్తన మార్పు సమాచార వ్యవస్థ (ఎస్‌బిసిసి) జిల్లా సమన్వయ కర్త బి.రామకృష్ణ అన్నారు. జిల్లా కలెక్టర్ సూర్యకుమారి ఆదేశాల మేరకు తల్లి పాల వారోత్సవాలలో భాగంగా బొండపల్లి మండలం నెలివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసవం తరువాత మొదటి గంటలో శిశువులకు తల్లిపాలు ఇవ్వడం ద్వారా శిశువులో రోగ నిరోధక శక్తిని పెంపొందించవచ్చన్నారు. అలాగే ఆరు నెలల పాటు శిశువులకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి హెచ్ఎం జి.పురుషోత్తంరావు, మహిళ సంరక్షణ కార్యదర్శి వి.రాజ్యలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్ భారతి, పలువురు విద్యార్థినులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణుడి ఆలయానికి రూ.50వేలు విరాళం



**నెల్లిమర్ల, ఆగస్టు 4 ప్రభాతవార్త :** మండలంలోని దన్నానపేట గ్రామంలో శ్రీకృష్ణుడి ఆలయ నిర్మాణానికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి, భోగాపురం మాజీ ఎంపీపీ కర్రోతు బంగార్రాజు 50 వేల రూపాయిలను విరాళంగా అందజేశారు. గురువారం ఆ గ్రామానికి చేరుకుని నిర్మాణదశలో ఉన్న ఆలయాన్ని పరిశీలించారు. వెంటనే అక్కడికక్కడే 50 వేల రూపాయిల చెక్కును ఆలయ కమిటి సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, ఆ గ్రామ మాజీ సర్పంచ్ గేదెల రాజారావు, టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు



**బొబ్బిలి, ఆగస్టు 4 ప్రభాతవార్త :** స్థానిక మున్సిపల్ ఆఫీసులో టౌన్ ప్లానింగ్ అధికారి ప్రసాదరావు, తన సిబ్బంది ఏసిబి అధికారులు ఉదయం నుంచి రికార్డులను పరిశీలించారు. ఈ సోదాలలో ఏసీబీ డిఎస్పీ రామ చంద్రరావు, తన సిబ్బంది పాల్గొన్నారు. సోదాలు రాష్ట్రస్థాయిలో నిర్వహించామని, అందులో భాగంగా మున్సిపల్ పరిధిలో టౌన్‌ప్లానింగ్ అధికారుల రికార్డులను పరిశీలించామన్నారు. రాష్ట్రస్థాయిలో టౌన్‌ప్లానింగ్ విభాగంపై ఎక్కువ ఫిర్యాదులు రావడంతో బొబ్బిలి మున్సిపాలిటీలో సోదాలు చేస్తున్నామన్నాని తెలిపారు.

ఆట

# కెప్టెన్సీ నుంచి కోహ్లీయే స్వయంగా తప్పుకున్నాడు..



## బిసిసిఐ ట్రెజరర్ అరుణ్ ధుమాల్

**న్యూఢిల్లీ:** టీమిండియా కెప్టెన్సీ బాధ్యతలనుంచి విరాట్‌కోహ్లీయే స్వయంగా తప్పుకున్నాడని, ఆతడిపై ఎవ్వరూ ఒత్తిడిచేయలేదని బిసిసిఐ కోశాధికారి అరుణ్‌ధుమాల్ స్పష్టంచేసాడు. విరాట్‌ను జట్టునుంచి తప్పించడానికి బిసిసిఐ కుట్రచేస్తోందని జరుగుతున్న ప్రచారాన్ని కండించాడు. ఈ ఏడాది జనవరిలో దక్షిణాఫ్రికాతో టెస్ట్‌సిరీస్ ఓటమి అనంతరం విరాట్ తన కెప్టెన్సీకి గుడ్‌బైచెప్పినసంగతి తెలిసిందే. టి20 ప్రపంచకప్ అనంతరం పొట్టిఫార్మాట్ సారథ్యబాధ్యతలను కోహ్లీ వదులుకోగా వన్డేకెప్టెన్సీ నుంచి బిసిసిఐ తప్పించింది. కోహ్లీని సంప్రదించిన తర్వాతనే ఈనిర్ణయం తీసుకున్నట్లు బిసిసిఐ చీఫ్ గంగూలీ చెప్పాడు. అలాంటిదేమీ జరగలేదని కోహ్లీ మీడియాలో నిష్కర్షగా చెప్పాడు. తనను ఎవరూ సంప్రదించలేదని చెప్పాడు. టెస్ట్‌సారథిగా ఛాన్స్ ఉన్నా కోహ్లీ తప్పుకున్నాడు. అప్పటినుంచి ఈ వివాదంపై బిసిసిఐ మౌనం పాటించింది. ఏడునెలల తర్వాత బిసిసిఐ కోశాధికారి స్పందించి కోహ్లీ సొంతనిర్ణయమని చెప్పాడు. విరాట్ సాదాసీదా ఆటగాడు కాదని అందరూ గ్రహించాలని, ఆతడు భారతక్రికెట్‌కు ఎంతో చేసాడు. అతనో అద్భుత ఆటగాడని, కోహ్లీని తప్పించాలని బోర్డు కుట్రచేస్తోందన్న వార్తలు నిజం కాదని, బోర్డుకు అలాంటిప్రచారంతో ఎలాంటి నష్టం ఉండదన్నాడు. త్వరలోనే కోహ్లీ ఫామ్ అందుకోవాలని ఆశిస్తున్నామని టీమ్ సెలక్షన్ అనేది సెలక్టర్లపని అని బోర్డు జోక్యం ఉండదన్నాడు. కోహ్లీపై సెలక్టర్లే సరైన నిర్ణయం తీసుకుంటారని, కెప్టెన్సీపరంగా చూస్తే కోహ్లీనే స్వయంగా తప్పుకున్నాడని, నేను కెప్టెన్‌గా కొనసాగలేనని చెప్పాడని, ప్రపంచకప్ తర్వాత చాలామంది ఆతడు కెప్టెన్సీనుంచి తప్పుకోవాలని కోరుకున్నారని, బోర్డులోని ప్రతి ఒక్కరికీ కోహ్లీ అంటే గౌరవం ఉందని విరాట్‌మైదానంలో ఉండాలని మేం కోరుకుంటున్నట్లు ధుమాల్ చెప్పాడు.



# కామన్వెల్త్ క్రికెట్‌లో స్వింగ్‌క్వీన్ రేణుకసింగ్

**న్యూఢిల్లీ:** కామన్వెల్త్‌క్రీడల్లో తొలిసారి మహిళా క్రికెట్‌కు ఛాన్స్ ఇస్తే భారత్ జట్టు అద్భుత ప్రదర్శన చూపిస్తోంది. ఆస్ట్రేలియాతో తృటిలో విజయం చేజార్చుకున్నా పాకిస్థాన్, బార్బడోస్‌ను చిత్తుచేసి సెమీస్ బెర్త్ ఖాయంచేసుకుంది. అయితేమూడు మ్యాచ్‌ల్లో సంచలనప్రదర్శన మాత్రం భారత నయా స్వింగ్ క్వీన్ రేణుకాసింగ్‌దే. దిగ్గజ పేసర్ ఝులన్‌గోస్వామి వారసురాలిగా జట్టులోకి వచ్చిన రేణుకాసింగ్‌మూడు మ్యాచ్‌ల్లోనే తొమ్మిది వికెట్లు తీసింది. తొలిమ్యాచ్‌లో భారత్ ఆసీస్ జట్టుచేతిలో ఓడిపోయినా రేణుకాసింగ్ తన బౌలింగ్‌తో వణికించింది. అలిస్సా హీలీ, బెత్‌మూనీ, మెగ్‌లానింగ్, తహ్లియా మెక్‌గ్రాత్ లాంటి అగ్రశ్రేణి బ్యాటర్లను పెవిలియన్‌కు పంపించింది. రెండోమ్యాచ్‌లో పాక్‌పై పొదుపు బౌలింగ్‌చేసి కట్టడిచేసింది. ఇక బార్బడోస్ బ్యాటర్లను చుట్టుముట్టి హడలెత్తించింది. పవర్‌ప్లేలో మూడు ఓవర్లువేసి ఐదుపరుగులు ఇచ్చి మూడు కీలక వికెట్లు తీసింది. కామన్వెల్త్‌గేమ్స్‌లో మొత్తంగా 12 ఓవర్లు వేసిన రేణుక 5.33 సగటు, 4.00 ఎకానమితో తొమ్మిది వికెట్లు తీయడం మంచి ట్రాక్‌రికార్డ్ అని తేలింది. దీనితో భువనేశ్వర్‌తో పోలిస్తూ అభిమానులు స్వింగ్‌క్వీన్ అంటూ ట్వీట్లుచేస్తున్నారు. ఐసిసి జులైనెలలో నామినేట్‌చేసిన బెస్ట్ ఉమన్ క్రికెటర్‌రేసులో రేణూ ఉంది. ఇంగ్లండ్ బ్యాటర్ ఎమ్మా ల్యాంబ్ 234 పరుగులు, నటాలియా స్కవర్ 219 పరుగులు, ఔిదు వికెట్లతో రేణూ 12 వికెట్లుతీసి పోటీపడుతోంది. రేణుది హిమాచల్‌ప్రదేశ్‌లోని రోహ్రూ. ధర్మశాలకు 325 కిలోమీటర్లదూరంలోని చిన్న టౌన్. తన అన్న వినోద్‌ప్రోత్సాహంతోనే తానీస్థాయికి చేరినట్లు రేణుకసింగ్ చెపతున్నది. హిమాచల్‌రాష్ట్రజట్టుకు ఆడుతూ 21 వికెట్లుతీసింది. జాతీయ జట్టు సెలక్టర్ల దృష్టిలోపడింది. ఛాలెంజర్‌ట్రోఫీ, ఇండియా ఎజట్లకు ఎంపికయింది. న్యూజిలాండ్ వేదికగా ముగిసిన వన్డేప్రపంచకప్‌కు ఎంపికయినా ఒక్కమ్యాచ్‌ఊడా ఆడలేదు. శ్రీలంక సిరీస్‌ద్వారా అరంగేట్రంచేసిన ఆమె అక్కడ సత్తాచూపించింది. ఆప్రదర్శనతోనే కామన్‌వెల్త్‌గేమ్స్‌కు ఎంపికయింది. ఆసీస్‌ను అదరేసి అందరినీ ఆకర్షించింది.



## వీధికుక్కలతో ప్రాక్టీస్ చేసి పతకం తెచ్చిన తేజస్విన్

**న్యూఢిల్లీ:** కామన్వెల్త్‌గేమ్స్‌లో ఖతర్నాక్ ఆటతో భారత హైజంపర్ తేజస్విన్ శంకర్ చరిత్రసృష్టించాడు. హైజంప్ ఈవెంట్‌లో బ్రాంజ్ మెడల్‌తో సత్తా చాటి ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో తొలిమెడల్ సాధించాడు. హైజంప్ ఈవెంట్‌లో పతకాన్ని అందించిన తొలి అథ్లెట్‌గా రికార్డుసాధించాడు. 2.22 మీటర్ల ఎత్తు దూకి మూడోస్థానంలో నిలిచాడు. తొలిప్రయత్నంలో 2.10 మీటర్ల హర్డిల్‌ను క్లియర్‌చేసిన తేజస్విన్ రెండోప్రయత్నంలో 2.15 మీటర్లు మూడోప్రయత్నంలో 2.19 మీటర్లు, నాలుగోప్రయత్నంలో 2.22 మీటర్లు క్లియర్‌చేసాడు. ఇక 2.25 మీటర్ల ఎత్తు దూకడంలో విఫలం అయ్యాడు. న్యూజిలాండ్‌కు చెందిన హమీష్‌కెర్‌గోల్డ్‌సాధించగా ఆస్ట్రేలియా స్టార్‌పేసర్ మిచెల్‌స్టార్క్ తమ్ముడు బ్రెండన్ స్టార్క్ కాంస్యపతకం సాధించాడు. కామన్వెల్త్‌లో పాల్గొనేందుకు అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాతో పోరాటమే చేసాడు. అమెరికా స్టేట్ చాంపియన్‌షిప్స్‌లో పాల్గొన్నాడని తేజశ్విన్‌శంకర్‌ను కామన్వెల్త్‌గేమ్స్‌కు ఎంపికచేయలేదు. ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాడు. కోర్టుగ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో మంచి టాలెంట్‌తో బ్రాంజ్ మెడల్ తెచ్చాడు. తేజస్విన్ శంకర్‌కు కోర్టు వివాదంకారణంగా వీసా కూడా జాప్యంజరిగింది. మూడురోజులముందే బర్మింగ్ హామ్‌కు చేరుకున్న శంకర్ తన ఆటతోనే అందరికీ జవాబుచెప్పాడు. వినూత్నరీతిలోప్రాక్టీస్ చేసాడు. జెఎల్‌ఎన్‌గ్రౌండ్‌లో ఉండే మూడు వీధి కుక్కలకు బిస్కెట్లువేసి మచ్చిక చేసుకున్నాడు. తర్వాత వాటితోకలిసి హైజంప్‌చేయడం మొదలెట్టాడు. వీధికుక్కలతో పోటీపడి మరీ హైజంప్‌చేయడం ప్రాక్టీస్‌చేసిన తేజస్విన్ శంకర్ ఎన్నో అవరోధాలు దాటుకుని కామన్వెల్త్‌వేదికపై భారత్‌కు మొట్టమొదటిట్రాక్ అండ్ ఫీల్డ్‌లో పతకం తెచ్చాడు.

## ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్

### రేసులో 'రేణుకసింగ్ ఠాకూర్'!

**దుబాయ్:** అంతర్జాతీయ క్రికెట్‌మండలి ప్రకటించిన ప్లేయర్ ఆఫ్‌ది మంత్ జాబితాలో మహిళా క్రికెటర్లలో బారత్ క్వీన్ రేణుకసింగ్ ఠాకూర్‌కూడా నామినేట్ అయింది. రేణుకసింగ్ జులైలో ఐదు మ్యాచ్‌ల్లో 12 వికెట్లుతీసింది. శ్రీలంకతోజరిగిన వన్డేసిరీస్‌లో ఆమె మొదటి మ్యాచ్‌లో 3/29తో సహా ఏడు వికెట్లు తీసింది. తర్వాత రెండో వన్డేలో 4/28తో ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచింది. 2022 కామన్వెల్త్‌గేమ్స్ ప్రారంభ మ్యాచ్‌లోనూ ఆమె 4/18తో ఆస్ట్రేలియా బ్యాటింగ్ లైనప్‌ను దెబ్బతీసింది. ఇక మహిళా క్రికెటర్ల జాబితాలో ఇంగ్లండ్‌కు చెందిన ఎమ్మాలాండ్, నాట్ స్కివెర్‌లు కూడా రేణుకతోపోటీలో ఉన్నారు. ఇక జులైనెల ఐసిసి మెన్స్, వుమన్స్ ప్లేయర్ ఆఫ్‌ది మంత్ కోసం నామినీలను వెల్లడించింది. ఇంగ్లండ్ ప్లేయర్ జానీ బెయిర్‌స్టో, శ్రీలంక స్పిన్నర్ ప్రభాత్‌జయసూర్య, ఫ్రాన్స్ ప్లేయర్ గుస్తావ్‌మెక్‌కీన్స్ మెన్స్ విభాగంలో పోటీపడుతున్నారు. వీరిలో ఒకరు జులై ప్లేయర్ ఆఫ్‌ది మంత్‌గా నిలుస్తారు. ఫలితాలు 8వ తేదీ తెలుస్తాయి. క్రికెట్ అభిమానులు ఎవ్వరైనా ఓటువేసి వీరిలో ఒకరిని గెలిపించవచ్చు. ఎక్కువ ఓట్లు పడిన వారికి ప్రేక్షకుల కోటా కింద విన్నింగ్ శాతం పెరుగుతుంది. జూన్‌నెలలో పురుషుల్లో జానీ బెయిర్‌స్టో నిలిచాడు. ఇక గుస్తావ్ మెక్‌కీన్ ఒక యువఫ్రెంచ్ బ్యాటర్. ఆతడు కూడా మూడో నామినీగా నిలిచాడు. 18 ఏళ్ల గుస్తావ్ చెక్‌రిపబ్లిక్‌తో అరంగేట్రం మ్యాచ్‌లో 54 బంతుల్లో 76 పరుగులుచేసాడు. టి20 చరిత్రలో బ్యాక్‌టుబ్యాక్ సెంచరీలు చేసాడు. స్విట్జర్లాండ్‌పై 109, నార్వేపై 101 చేసాడు. మెన్స్ టి20ల్లో తొలిమూడు మ్యాచ్‌ల్లో 286 పరుగులుచేసిన ప్లేయర్‌గా నిలిచాడు. ఇక శ్రీలంక కొత్తన స్పిన్ సంచలనం ప్రభాత్ జయసూర్యకూడా ప్లేయర్ ఆఫ్‌ది మంత్ రేసులో ఉన్నాడు. గాలేలో ఆస్ట్రేలియాతో సిరీస్‌ను శ్రీలంక సమయంచేయడంతో స్పిన్నర్ 6/118, 6/59 ప్రనదర్శనలతో సత్తాచూపించాడు. పాకిస్థాన్‌తో జరిగిన మొదటి తెస్ట్‌లో 5/82, 4/135తో రాణించాడు. రెండో టెస్ట్‌లో తొలి ఇన్నింగ్స్‌లో 3/80, 5/117 తీసుకున్న తర్వాత జయసూర్య తన నాలుగో ఫైవికెట్ల హాల్‌రికార్డుసాధించాడు. మూడుటెస్టుల్లోనే నాలుగుసార్లు ఐదేసి వికెట్లు తీసి మంచి ట్రాక్‌రికార్డుసాధించాడు.



## ప్రీక్వార్టర్స్‌కు దూసుకువెళ్లిన సింధు,శ్రీకాంత్

**న్యూఢిల్లీ:** కామన్వెల్త్‌క్రీడల్లో భారత స్టార్ షట్లర్లు పివి సింధు, కిడాంబిశ్రీకాంత్‌లు స్వర్ణపతకం లక్ష్యంగా దూసుకుపోతున్నారు. మహిళల సింగిల్స్‌లో సింధు, పురుషుల సింగిల్స్‌లో శ్రీకాంత్‌ప్రీక్వార్టర్స్‌కు చేరారు. వీరిద్దరు తమ తొలిరౌండ్లలో ప్రత్యర్థులుపై సులువైన విజయాలుసాధించి ముందుకు దూసుకుపోయారు. సింధు ఒలింపిక్‌పతక విజేత మాల్దీవులకు చెందిన ఫాతిమా నబా అబ్దుల్ రజాక్‌పై 21:4, 21:11 తేడాతో వరుససెట్లలో విజయం సాధించింది. శ్రీకాంత్ ఉగాండాకు చెందిన డేనియల్ వానగాలియాపై 21:9, 21:9 తేడాతో సులువుగా విజయం సాధించాడు.

## లాస్‌ఏంజెల్స్ ఒలింపిక్స్‌లో క్రికెట్

### నివేదిక ఇవ్వాలని ఐసిసిని కోరిన ఐఒసి

**న్యూఢిల్లీ:** బర్మింగ్ హామ్ వేదికగా జరుగుతున్న కామన్వెల్త్‌గేమ్స్‌లోక్రికెట్‌కు చోటు దక్కిన విధంగానే ఒలింపిక్స్‌లో కూడా క్రికెట్‌కు స్థానం కల్పించేందుకు భారీ కసరత్తులు ప్రారంభం అయ్యాయి. టి20 ఫార్మాట్‌లో మహిళల క్రికెట్ పోటీలు జరుగుతున్నాయి. ఇక ఒలింపిక్స్‌లో చోటు దక్కించుకోవడమే తదుపరి లక్ష్యంగా అంతర్జాతీయ క్రికెట్‌కౌన్సిల్ కసరత్తులుచేస్తోంది. ఈ క్రమంలో ఐసిసికిమరోఛాన్స్ వచ్చింది. ఒలింపిక్స్‌లోక్రికెట్‌ను ఎందుకు చేర్చాలని భావిస్తున్నారన్న అంశంపై నివేదిక ఇవ్వాలని అంతర్జాతీయ ఒలింపిక్‌కమిటీ (ఐఒసి)ఆహ్వానించింది. లాస్‌ఏంజెల్స్ వేదికగా 2028 ఒలింపిక్స్ పోటీలుజరుగుతాయి. ఈ క్రమంలో 2023లో ముంబయి వేదికగా జరిగే ఐఒసిసెషన్స్‌లో క్రికెట్‌పైనిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉంది. క్రికెట్‌తో పాటు బ్రేక్ డ్యాన్సింగ్(ప్రపంచ డ్యాన్స్ స్పోర్ట్‌ఫెడరేషన్), బేస్‌బాల్/సాఫ్ట్‌వాల్, ఫ్లాగ్ ఫుట్‌బాల్, లాక్రోజ్, కరాటే, కిక్‌బాక్సింగ్, స్క్వాష్, మోటార్‌స్పోర్ట్స్ తదితర క్రీడా సంఘాలుకూడా ఒలింపిక్స్ ఎదుట నివేదికలు ఇవ్వనున్నాయి. ప్రాథమికంగా 28 క్రీడలు లాస్‌ఏంజెల్స్ ఒలింపిక్స్‌లో చోటుసంపాదించాయి.

## తగ్గుతున్న నిరుద్యోగం

**ముంబై, ఆగస్టు 4:** దేశంలో నిరుద్యోగం గడచిన ఆరు నెలల్లో కనిష్టానికి చేరింది. జూన్ నెలలో నమోదైన 7.80 శాతం నుంచి జులైలో 6.80 శాతానికి దిగొచ్చింది. వర్షాకాలంలో సాగు సంబంధిత కార్యలాపాలు పెరగడం ఉపాధి కల్పన పెరిగేందుకు దారి తీసింది. ఈ వివరాలను సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సిఎంఐఇ) విడుదల చేసింది. గ్రామీణ నిరుద్యోగం రేటు 6.41 శాతానికి తగ్గిందని, ఇది అంతకు ముందు నెలలో 8.03శాతంగా ఉందని సిఎంఐఇ తెలిపింది. పట్టణాల్లో నిరుద్యోగం పెరిగింది. జూన్‌లో ఉన్న 7.80 శాతం నుంచి జులైలో 8.21 శాతానికి చేరింది. పరిశ్రమలు, సేవల రంగాల్లో ఉద్యోగాలు తగ్గాయి. నెలవారీగా ఉపాధి కల్పనలో రికవరీ కొద్దిగానే ఉందని, జూన్‌లో 1.3 కోట్ల మందికి ఉపాధి నష్టం ఏర్పడితే, జులైలో కేవలం 63 లక్షల మందికే కొత్తగా ఉపాధి లభించినట్లు సిఎంఐఇ ఎండి, సిఇఒ మహేష్‌వ్యాస్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా వ్యవసాయ రంగ కార్యకలాపాలు పెరగడం జులైలో నిరుద్యోగం తగ్గడానికి ప్రధాన కారణమని సిఎంఐఇ నివేదిక పేర్కొంది. నైరుతి రుతుపవనాలు దేశవ్యాప్తంగా విస్తరించడంతో ఖరీఫ్ సాగు పనులు ఊపందుకున్నట్లు తెలిపింది. అయితే ఉత్తరప్రదేశ్, బీహార్‌లో ఇప్పటికీ సాగు బలహీనంగా ఉందని వ్యాస్ పేర్కొన్నారు. జులై చివరి వరకు ఉన్న డేటాను చూస్తే వరి సాగు 13శాతంమేర బీహార్ యుపి, పశ్చిమ బెంగాల్‌లో తగ్గినట్లు చెప్పారు. ఖరీఫ్ సాగు మెరుగుపడనంత వరకు గ్రామీణ ఉపాధి కల్పనలో పురోగతి కనిపించదు. రానున్న రోజుల్లో రుతుపవనాలు మరింత బలపడతాయి. ఇది గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పనపై సానుకూల ప్రభావం చూపిస్తుంది అని వ్యాస్ చెప్పారు.



# బ్యాంకు రుణాలు మరింత ప్రియం..

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** బ్యాంకులు రుణాల విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. వడ్డీరేట్లు పెంచడంతో రుణాల భారం మరింత పెరగనుంది. దేశంలో రెండో అతి పెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకు అయిన ఐసిఐసిఐ బ్యాంకు, ప్రభుత్వ రంగ ఇండియన్ బ్యాంకు తమ రుణాలు మరింత ఖరీదుగా మారిపోయాయి. ఈ రెండు బ్యాంకులు తమ రుణ వడ్డీరేట్లను పెంచాయి. రెండు బ్యాంకుల రుణ రేటును పెంచారు. దాదాపు అన్ని టర్మ్ లోన్‌ల రేట్లు ఖరీదైనవిగా మారాయి. ఈవారం తర్వాత రిజర్వ్ బ్యాంకు రెపోరేటును పెంచవచ్చు. దీనిని దృష్టిలో పెట్టుకుని రెండు బ్యాంకులు తమ రేట్లను పెంచాయి. రెండు బ్యాంకుల ప్రకారం, ప్రతి టర్మ్‌కు రుణాల రేట్లు మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్ట్ లెండింగ్ రేటు అంటే ఎంసిఎల్ ఆర్ ఆధారంగా పెరిగాయి. బ్యాంకుల ఈ చర్యతో, రుణం యొక్క ఇఎంఐ ఖరీదైనది. ముఖ్యంగా ఎంసిఎల్ఆర్ ఆధారంగా తీసుకున్న రుణాలు చాలా వరకు రుణాలు ఈ రేటుతో తీసుకోబడతాయి. కాబట్టి ఎంసిఎల్ఆర్ పెరిగే కొద్దీ రుణాలు ఖరీదైనవిగా మారతాయి. రెండు బ్యాంకుల కొత్త రేట్లు ఆగస్టు నుంచి అమల్లోకి వచ్చాయి. ఐసిఐసిఐ బ్యాంకు యేడాది ఎంసిఎల్ఆర్‌ను 15 బేసిస్ పాయింట్లు పెంచింది. దీనిని 0.15 శాతంగా చెప్పవచ్చు. ఈ పెరుగుదల తర్వాత ఐసిఐసిఐ బ్యాంకు కనీస ఎంసిఎల్ఆర్ 7.90శాతంగా మారింది. ఈ రేటు కంటే తక్కువకు ఈ బ్యాంకు రుణం ఇవ్వదు. ఎంసిఎల్ఆర్ రేటు 7.65శాతానికి పెరిగింది. ఎంసిఎల్ఆర్ పెరుగుదల కారణంగా గృహ రుణం మరింత ఖరీదైనదిగా మారుతుంది. రిజర్వ్ బ్యాంకు మానిటరీ పాలసీ కమిటీ సమావేశం ఈ వారం చివరిలో జరగనుంది. ఈ సమావేశంలో వడ్డీరేట్లను పెంచే అవకాశం ఉందని భావిస్తున్నారు. మరోవైపు ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన ఇండియన్ బ్యాంకు కూడా ఒక సంవత్సరం ఎంసిఎల్ఆర్‌ను పెంచింది. ఇండియన్ బ్యాంకు ఎంసిఎల్ఆర్‌ను 0.10 శాతం పెంచగా, కొత్త రేట్లు 7.65 శాతంగా మారాయి. ఓవర్ నైట్ నుంచి 6 నెలల ఎంసిఎల్ఆర్‌ను 6.85శాతం నుంచి 7.50శాతానికిపెంచారు. దీనితో పాటు ట్రెజరీ బిల్ బెంచ్‌మార్క్ లింక్డ్ లెండింగ్ రేటు కూడా పెరిగింది. గత వారం ఫైనాన్స్ కంపెనీ హెచ్‌డిఎఫ్‌సి తన రుణ రేటును 0.25 శాతం పెంచింది. అదే సమయంలో ఇండియా బుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ హౌసింగ్, ఎంఎస్‌ఎంఇ రుణాలపై రిఫరెన్స్ రేటును 25 బేసిస్ పాయింట్ల వరకు పెంచింది.




## ఆండ్రాయిడ్ యూజర్ల కోసం అవుట్ లుక్ లైట్ యాప్

**ముంబై, ఆగస్టు 4:** ఆండ్రాయిడ్ ఫోన్ యూజర్ల కోసం మైక్రోసాఫ్ట్ అవుట్ లుక్ లైట్ వెర్షన్ యాప్‌ను తీసు కొచ్చింది. మెయిన్ యాప్‌కు లైట్ వెర్షన్‌గా ఇది ఉంటుందని కంపెనీ తెలిపింది. బడ్జెట్ స్మార్ట్‌ఫోన్ యూజర్ల కోసం దీన్ని రూపొందించింది. అవుట్ లుక్ లైట్ యాప్ సైజు కేవలం 5ఎంబితో ఉంటుంది. దీన్ని వన్ జిబి, టూ జిబి ర్యామ్ ఫోన్లలోనూ ఈ యాప్ చక్కగా పనిచేయనుంది. అయితే అవుట్ లుక్ మెయిన్ యాప్‌తో పోలిస్తే లైట్ యాప్‌లో కొన్ని ఫీచర్లు ఉండవు. ఇక ఐఫోన్ యూజర్లకు లైట్ యాప్‌ను అందుబాటులో ఉండదు. భారత్‌తోపాటు, ఆసియా దేశాల్లో ఈ లైట్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చి నట్లు అవుట్ లుక్ ప్రకటించింది. ఈ మెయిల్స్, క్యాలెండర్, కాంటాక్టులు తదితర సేవలను అవుట్ లుక్ అందిస్తుంటుంది. యాప్ సైజు తక్కువగా ఉన్నందున వేగంగా స్పందిస్తుంది. 2జి, 3జి సహా అన్ని రకాల టెక్నాలజీపైనా పనిచేస్తుంది.




## 22 లక్షల వాట్సాప్ అకౌంట్ల బ్యాన్

**ముంబై, ఆగస్టు 4:** ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సాప్ కీలక నిర్ణయం తీసుకంది. నిబంధనలు ఉల్లంఘనలకు పాల్పడిన యూజర్లపై మరోసారి కొరడా ఝుళిపించింది. భారత్‌లో జూన్ ఒక్క నెలలోనే ఏకంగా 22 లక్షల వాట్సాప్ అకౌంట్లను బ్యాన్ చేసింది. వాట్సాప్‌కు అందిన ఫిర్యాదులు, ఉల్లంఘనలను గుర్తించే మెకానిజం ద్వారా వచ్చిన ఫీడ్ బ్యాక్ ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. కొందరు యూజర్లు నిబంధనలకు విరుద్ధంగా ఫేక్ న్యూస్ షేర్‌చేయడం, అనధికారిక మెసేజ్‌లు వ్యాప్తి, విద్వేషపూరిత ప్రసం గాలు లాంటివి చేస్తున్నారని అందుకే వారి అకౌంట్లను బ్యాన్ చేసినట్లు వెల్లడించింది. కాగా మే నెలలో 19 లక్షలకుపైగా అకౌంట్లకు నిషేధం విధించింది. ఎండ్-టుఎండ్ ఎన్‌క్రిప్టెడ్ మెసేజింగ్ సర్వీస్‌లతో యూజర్ల డేటా సురక్షితంగా ఉంచేందుకు వాట్సాప్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇతరఅత్యాధునిక టెక్నాలజీ వాడుతున్నామని, దీనిపై నిరంతరం నిపుణుల పర్యవేక్షణ ఉంటుందని కంపెనీ ప్రతినిధి తెలిపారు. గతేడాది నుంచి అమల్లోకివచ్చిన ఇన్ఫర్మేషన్‌రూల్స్ 2021 నియమాలప్రకారం 50లక్షలకుపైగా యూజర్లు కలిగినసోషల్ మీడియాలో అవాస్తవాలు, హింసప్రేరేపిత, తప్పుడు వ్యాఖ్యలపై అందిన ఫిర్యాదుల మేరకు చర్యలు తీసుకోవాలి. నిషేధించిన అకౌంట్ల వివరాలు ప్రతి నెలా వెల్లడించాల్సి ఉంటుంది.




## ఈ పెన్నీ స్టాక్‌కు భారీ రిటర్న్లు

**ముంబై, ఆగస్టు 4:** హెచ్‌ఎల్ఇ గ్లాస్ కోట్ ఈ మిడ్‌క్యాప్ షేరు గగత 15 యేళ్లలో పెట్టుబడిదారులకు 9300 శాతం రాబడిని ఇచ్చింది. ఈ స్టోర్ రూ.33స్థాయి నుంచి 3107 స్థాయికి పెరిగింది. ఈ మిడ్‌క్యాప్ స్టాక్ గత యేడాది కాలంలో జీరో రిటర్న్లు ఇచ్చింది. అయితే స్టాక్ చరిత్రను పరిశీలిస్తే, ఈ కంపెనీలో మొదటి నుంచి పెట్టుబడి పెట్టిన పెట్టుబడిదారులను ధనికులుగా మార్చింది. గత 5 సంవత్సరాల్లో ఈ మల్టీ బ్యాగర్ స్టాక్ రూ.160 స్థాయి నుంచి రూ.3107 స్థాయికి పెరిగింది. ఈ సమయంలో స్టాక్ దాదాపు 1850శాతం పెరిగింది. అదే విధంగా గత 10 సంవత్సరాలలో ఈ స్టాక్ ఒక్కో షేరు స్థాయికి దాదాపు రూ.36 స్థాయి నుంచి రూ.3107 వరకు పెరిగింది. ఈ కాలంలో స్టాక్ దాదాపు 8530 శాతం వృద్ధిని సాధించింది. అదేవిధంగా గత 15 యేళ్లలో బిఎస్ఇ లిస్టెడ్ స్టాక్‌లు దాదాపు 33శాతం స్థాయి నుంచి 3107 స్థాయికి పెరిగాయి. ఈ కాలంలో దాదాపు 94 రెట్లు పెరిగింది. ఒక పెట్టుబడిదారుడు ఒక సంవత్సరం క్రితం బిఎస్ఇ స్టాక్‌లో రూ.లక్ష పెట్టుబడి పెట్టినట్లయితే, ప్రస్తుతం రూ.లక్ష ఈ రోజు 90 వేల రూపాయలుగా మారేది. అయితే ఒక ఇన్వెస్టర్ 5 సంవత్సరాల క్రితం ఈ మల్టీబ్యాగర్ స్టాక్‌లో రూ.లక్ష పెట్టుబడి పెట్టినట్లయితే అతని లక్ష రూపాయలు ఈ రోజు 19.50లక్షల రూపాయలకు చేరుకుంది. అయితే గత 10 సంవత్సరాలలో అదే లక్ష రూపాయలు రూ.86.30 లక్షలుగా మారేది. అదేవిధంగా 15 సంవత్సరాల క్రితం బిఎస్ఇలో ఈ మల్టీబ్యాగర్ స్టాక్‌లో పెట్టుబడిదారుడు లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టినట్లయితే అతని రూ.లక్ష ఈ రోజు 94లక్షల రూపాయలుగా మారేది.

## సుంకాలే సూపర్ లగ్జరీ కార్లకు అడ్డంకి

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** దేశంలో సూపర్ లగ్జరీ కార్ల వృద్ధి వేగానికి అధిక పన్నులే అడ్డంకి అని లంబోర్గినీ వెల్లడించింది. వృద్ధి రేటు ఎక్కువగా ఉన్నప్పటికీ మార్కెట్ చిన్నదిగా ఉంటుందని ఆటోమొబిలి లంబోర్గినీ ఛైర్మన్, సిఇఒ స్టీఫెన్ వింకిల్‌మన్ తెలిపారు. 2022 జనవరి-జూన్‌లో కంపెనీ అంతర్జాతీయంగా 4.9 శాతం వృద్ధితో 5,090 యూనిట్లను విక్రయించింది. భారత్‌లో ఈ యేడాది రికార్డుస్థాయిలో అమ్మకాలు ఉంటాయని కృతనిశ్చయంతో ఉన్నట్లు స్టీఫెన్ చెప్పారు. లంబోర్గినీ ప్రారంభ ధర రూ.3.16 కోట్లు. 2021లో కంపెనీ నుంచి 69 కార్లు రోడ్డెక్కాయి. 2019లో 52 కార్లు, 2020లో 37 యూనిట్లను విక్రయించింది. ఖరీదు, బీమా,రవాణా చార్జీలతో కలిపి 40వేల డాలర్లకుపైగా విలువ కలిగిన పెట్రోల్ ఇంజిన్ 3వేల సిసి, డీజిల్ ఇంజిన్ 2500 సిసి తక్కువగా ఉంటే దిగుమతి సుంకం 60 శాతం వసూలు చేస్తారు. 2.5 కోట్ల రూపాయలకుపైగా ఖరీదు కలిగిన సూపర్ లగ్జరీ కార్లు 2021లో 300 యూనిట్లు అమ్ముడయ్యాయి.



# వాణిజ్యం

## మెటల్ షేర్లు మళ్లీ పుంజుకునేనా?

**ముంబై, ఆగస్టు 4:** మెటల్ స్టాక్‌ల షేర్లు ఇటీవల చాలా వరకు క్షీణిస్తున్నాయి. అయితే మళ్లీ మెటల్ షేర్లు పుంజుకుని ఇన్వెస్టర్లకు లాభాలు తెచ్చిపెట్టేనా అనే ప్రశ్న తలెత్తుతోంది. గత మూడు నెలల్లో బిఎస్ఇ మెటల్ ఇండెక్స్ 20 శాతం కంటేఎక్కువ పడిపోయింది. అయితే ఈ కాలంలో బిఎస్ఇ సెన్సెక్స్ కేవలం రెండు శాతం మాత్రమే నష్టపోయింది. జులైలో ఈ రంగం గ్రీన్ మార్క్‌లో కనిపిస్తున్నప్పటికీ, ఈ రికవరీ ఎంత బలంగా ఉంది, ఎంత కాలం కొనసాగుతోంది, అనే ప్రశ్న తలెత్తుతోంది. మెటల్ స్టాక్‌లలో విక్రయించడానికి చాలా కారణాలున్నాయి. అన్నింటిలో మొదటిది ద్రవ్యోల్బణం. కరోనా



తర్వాత గత రెండేళ్లలో చాలా దేశాలు ఆర్థిక వ్యవస్థలో నగదు ప్రవాహాన్ని పెంచాయి. దీని తర్వాత రష్యా-ఉక్రెయిన్ యుద్ధంసరఫరా అడ్డంకులకు దారితీసింది. ద్రవ్యోల్బణం పరిస్థితి మరింత దిగజారింది. ఇదికాకుండా గ్లోబల్ ఎకానమీలో మందగమనం, చైనా నుంచి తక్కువ లేదా అనిశ్చితి మెటల్ డిమాండ్ ఉంది. ఒక విధంగా చెప్పాలంటే వీటన్నింటి వల్ల లోహాలధరలు తగ్గుముఖం పట్టాయి. దీంతో మెటల్ కంపెనీల షేర్లు కుప్పకూలాయి. దేశీయ సరఫరా ను పెంచడానికి 21 మే 2022న భారత ప్రభు త్వం ఉక్కు ఉత్పత్తులపై 15 శాతం ఎగుమతి సుంకాన్ని విధించింది. దీని కారణంగా జూన్ 2022లో ఉక్కు ఉత్పత్తుల ధరలు 12శాతం తగ్గాయి.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 115 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 137 |
| విత్ స్కిన్ | (with skin) | 199 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 226 |

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.